19-2Pg1fV.qxd:19-2Pg1fV.qxd 1/1/02 7:00 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

19-2-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 19 పేజీలు: 16 వెల: 6.50

నంబర్-1 పాపులర్ సిఎంగా నవీన్ పట్నాయక్ 5లో

జైనముని విద్యాసాగర్ మహరాజ్ కన్నుమూత







అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన 'సిద్ధం' మహాసభకు అశేష సంఖ్యలో హాజరైన జనసందోహం

# ఈ ఎన్నికలు ఎంతో కీలకం

- పేదల బతుకులు బాగుపడాలంటే దుష్ట శక్తులను తరిమికొట్టండి..
- చొక్కా మడతపెట్టి బరిలోకి దిగండి
- చంద్రబాబు మోసపు మేనిఫెస్టోను తుంగలో తొక్కండి
- రాప్తాడు 'సిద్ధం' సభలో సిఎం జగన్
- సభకు వెల్లువెత్తిన అశేష జనం

**అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలు ఎంతో కీలకం. ఈ ఎన్నికల్లో పేదల బతుకులు బాగుపడాలన్నా పేదల బతుకులు ఇంకా బాగుపడాలన్నా.. పేద పిల్లలు పెత్తందార్ల పిల్లలతో పోటీ పడి దేశంలోనూ, విదేశాల్లో చదివి రాణించాలన్నా వైఎస్సార్సీ ప్రభుత్వం మళ్లీ రావాలి. ఈ ఎన్నికలు పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న వైఎస్సార్సీకి పెత్తందారుల కొమ్ముకాస్తున్న తెలుగుదేశం పార్టీకి మధ్య జరుగుతున్న కురుక్షేత్ర పోరాటమని ఈ పోరాటంలో మనం గెలవాలంటే వైఎస్సార్సీ ప్రభుత్వంలో మేలుజరిగిన లబ్ధిదారులు, వలం టీర్లు, వైఎస్సార్సీ కార్యకర్తలు, నాయకులు, స్టార్ క్యాంపెయిన్లుగా మారాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ 100 మందిని చైతన్యం చేసే స్థాయికి దిగాలని వైఎస్సార్సీ ప్రభుత్వంలో మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు పోలింగ్ రోజు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.

అనంతపురం జిల్లా రాప్తాడులో లక్షలాది మంది వైఎస్సార్సీ కార్యకర్తలు, అభిమానులు నాయకులతో భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభకు రాయలసీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాల నుంచి ఎమ్మెల్యేలు, మంత్రులు వైఎస్సార్సీ నాయకులుకూడా హాజరయ్యారు. రాయల సీమ నుంచి అన్ని ప్రాంతాల నుంచి కార్యకర్తలు తరలి వచ్చారు. >>2



19-2pg2exHMNWJQE.qxd:19-2pg2exHMNWJQE.qxd 1/1/02 6:42 AM Page 1





ఆదివారం ఉండవల్లి నివాసంలో పూర్ణాహుతిలో పాల్గొన్న చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు

## ఘనంగా ముగిసిన రాజశ్యామల యాగం

**అమరావతి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు నివాసంలో మూడు రోజులుగా జరుగుతున్న రాజశ్యామల యాగం ఆదివారం ముగిసింది.. శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజులపాటు యాగం వైభవంగా జరిగింది. గుంటూరుకు చెందిన వేదపండితులు వి.శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో యాగం జరిపారు. వివిధ ప్రాంతాలకు చెందిన 50 మంది రుత్విజులు చంద్రబాబు, భువనేశ్వరి దంపతులచే పలు పూజా క్రతువులు నిర్వహించారు. మూడవ రోజు మధ్యాహ్నం పూర్ణాహుతి కార్యక్రమంతోనే యాగం ముగిసింది.. ఈ యాగంలో పార్టీ కార్యాలయ సిబ్బంది కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

## రాయలసీమలో అన్ని జిల్లాలనుంచి జగన్ సభకు తరలివచ్చిన జనం

**అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో ఎలా వ్యవహరించాలన్న దానిపై కార్యకర్తలకు దిశ నిర్దేశం ఇచ్చేందుకు రాప్తాడులో సిద్ధం సభను నిర్వహించారు. ఈ సభకు అనంతపురం జిల్లా నుంచి కాకుండా రాయలసీమలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా జనం వచ్చారు. ప్రత్యేక బస్సులు, వాహనాల్లో జనాన్ని సమీకరించారు. సభ ముగిసే సమయంలో కూడా దూర ప్రాంతాల నుంచి జనంతో బస్సులు వస్తూనే ఉన్నాయి. జనసమీకరణలో నేతలు సక్సెస్ అయ్యారు. అయితే మండుటెండలో వైఎస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులు, సామాన్య జనాలు పడిన కష్టాలు అన్నీ ఇన్నీ కావు.
జనం ఎక్కువగా సమీక రించడంతో ఒకరినొకరు తోసుకునేందుకు ఇబ్బందిపడ్డారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం వరకు నిలబడే ఉండాల్సి వచ్చింది. కొన్ని సందర్భాల్లో నీళ్లు, మజ్జిగ దొరక్క ఎన్నో ఇక్కట్లుపడ్డారు. మహిళలు అయితే జనం మధ్య ఇరుక్కుని పడిన కష్టాలు చెప్పలేనివి. స్పృహ తప్పి పడిపోయిన వారు కూడా ఉన్నారు. వేదిక ముందు భాగంలో మీడియా గ్యాలరీ ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఆ గ్యాలరీ వెనుకభాగంలో భారీగా ఉండన్న కారణంగా ఎవరో చెప్పిన మేరకు సామాన్య జనాన్ని గ్యాలరీలోకి వదిలారు. దీంతో మీడియా సిబ్బంది అనేక అవస్థలకు గురయ్యారు. తోపులాటలో మీడియా సిబ్బంది కింద పడిన సంఘటనలు కూడా ఉన్నాయి.
మీడియా గ్యాలరీలో జనాన్ని అదుపు చేయండని, ముందు భాగంలో ఉన్న పోలీసు అధికారులను పదేపదే అడిగినా పోలీసు అధికారులు స్పందించలేదు. పోలీసు అధికారుల నిర్లక్ష్యం కూడా ఇక్కడ అద్దం పట్టినట్లు కనిపిస్తోంది. ఇదే సమయంలో ఎక్కువ జన సమీకరణ వల్ల తోపులాట ఎక్కువ కావడం పలు విమర్శలకు గురి చేస్తోంది. మండుటెండలో వైఎస్సార్సీపీ జెండాలు వైఎస్సార్సీపీ క్యాపులు కప్పుకున్నా ఇబ్బందులు తప్పలేదని మీడియా సిబ్బందిచెబుతున్నారు.

# ఈ ఎన్నికలు ఎంతో కీలకం

>> అనంతపురం జిల్లాలోని వివిధ నియోజకవర్గాలు, రాప్తాడు నియోజకవర్గం నుంచి ఇంకా ఎక్కువ సంఖ్యలో వైఎస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులు సభకు తరలి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. టిడిపి అధినేత, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడుని కూడా ప్రశ్నించారు. రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాక వైఎస్.జగన్‌కు ప్రజా బలంలేదనుకుంటే టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పొత్తుల కోసం ఎందుకు పాకులాడుతున్నారో అన్నది ప్రజలు ఆలోచించాలన్నారు. జగన్ ప్రభుత్వం ఇంటింటికీ మేలు చేయడం వల్ల వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి ప్రజాబలం చెక్కుచెదరలేదు. గ్రామాలతోపాటు పట్టణాల్లో కూడా అభివృద్ధితో, సంక్షేమ కార్యక్రమాల్లో జగన్‌మార్కు కనిపిస్తోంది. అందుకే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పొత్తులకు పాకులాడుతున్నారు. ఒక జాతీయ పార్టీతో ప్రత్యక్షంగా, మరో జాతీయ పార్టీతో పరోక్షంగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పొత్తులు కొనసాగించేందుకు సన్నాహాలు చేస్తున్నారని చంద్రబాబు మాయమాటలను ప్రజలు నమ్మవద్దని సిఎం జగన్మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు మూడు సార్లు ముఖ్యమంత్రిగా, 14 ఏళ్ల రాష్ట్రాన్ని పరిపాలించాడు.. రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదని ప్రజల్లో నమ్మకం కోల్పోయాడన్నారు. చంద్రబాబుకు వృద్ధాప్యం వస్తోందని, ఎన్నికలు దాటితే 80 ఏళ్ల వయస్సు వస్తుందని రాష్ట్రానికి అభివృద్ధి ఏం చేస్తాడని ఆయన ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆయనకు తోడు దత్తపుత్రుడు ఇతర పచ్చ మీడియా కలిసి మోసపు హామీలతో ప్రజలను నమ్మించేందుకు వస్తున్నారు. భవిష్యత్తు గ్యారంటీ పేరుతో ఆరు పథకాలతోపాటు, మరో ఆరు పథకాలు ప్రకటించి టిడిపి అధినేత సరికొత్త మోసానికి తెరలేపారని ప్రజలు ముందుకు వచ్చినా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదన్నారు. వాటిని ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. 2009, 2014, 2019 ఎన్నికల్లో టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో వలనా పనులు చేస్తామని ప్రకటించడంతోపాటు ఎన్నికల సభల్లో చంద్రబాబునాయుడు హామీలు ఇచ్చారని, ఎన్నికల తర్వాత మేనిఫెస్టోలను గాలికి వదిలేశాడని, ఈ మోసపు చర్యలను వైఎస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులు, వాలెంటీర్లు ఇంటింటికీ వెళ్లి తెలియచెప్పాలని సిఎం విజ్ఞప్తి చేశారు.

**జగన్ 125 సార్లు బటన్ నొక్కాను..**

వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాక 57 నెలల్లో 125సార్లు బటన్ నొక్కి 2.55 లక్షల కోట్లు పేదల అక్కౌంట్లకే డ్రేయంగా వారి ఖాతాల్లోకి జమా చేసి చరిత్ర సృష్టించామని సిఎం జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ఇందులో 80శాతం డబ్బులు నాఎస్సీ, నాబీసి, నా మైనార్టీ వర్గాలకు అందించామని, ప్రతి పేద కుటుంబాన్ని పైకి తీసుకొచ్చేందుకు మాకామని ఆయన వెల్లడించారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా ఏ ఇంటిలో చూసినా జగన్ ప్రభుత్వం వల్ల మేలుజరిగిందని, సంక్షేమంలో జగన్‌మార్కు కనిపిస్తోందన్నారు. పల్లెల్లో సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి గ్రామాభివృద్ధికి ఎంతో తోడ్పడ్డామన్నారు. సామాజిక న్యాయం పాటించి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేయడం వల్ల జనం గుండెల్లో జగన్ ఉన్నాడన్నారు. చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఆయన వెల్లడించారు.

**ఎన్నికల్లో రెండు బటన్‌లు నొక్కాలని ప్రజలను కోరుకుంటున్నా..**

రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం 125 సార్లు బటన్ నొక్కి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపామని అందుకు ప్రతిఫలంగా రాబోయే ఎన్నికల్లో ప్రజలు రెండు బటన్లు నొక్కి వైఎస్సార్సీపీకి ఓట్లు వేయాలని ఒక బటన్ ఎమ్మెల్యే వైఎస్సార్సీపీ అభ్యర్థికి, మరో బటన్ ఎంపి వైఎస్సార్సీపీ అభ్యర్థికి ఓటు వేయాలని సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం వివిధ పథకాల రూపంలో ప్రజలకు చేసిన మేళ్లను వివరించాలని, పేదల పార్టీ వైఎస్సార్సీపీకి, పెత్తందార్ల పార్టీ తెలుగుదేశంకు మధ్య జరుగుతున్న వార్‌(యుద్ధం)గా ఎన్నికల్లో రాష్ట్రంలో 175 స్థానాలకు 175 అసెంబ్లీ సీట్లు 25 ఎంపీ సీట్లలో వైఎస్సార్సీపీ అభ్యర్థులు గెలవాలన్నదే మన టార్గెట్‌గా పెట్టుకోవాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఫ్యాన్ ఎప్పుడూ ఇంట్లోనే ఉండాలి.. సైకిల్ ఎప్పుడూ బయట ఉండాలి, తాగిన టీ గ్లాస్ ఎప్పుడూ సింక్‌లో ఉండాలని సిఎం జగన్మోహన్‌రెడ్డి పరోక్షంగా టిడిపి, జనసేనలకు చురకలంటించారు. రాప్తాడు ఎమ్మెల్యేతో పుట్టప్రకాష్‌రెడ్డి తన ప్రసంగంలో వైఎస్సార్సీపీ పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించడంతోపాటు రెండోసారి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సిఎంగా చూసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో రాష్ట్ర డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా, రాష్ట్ర మంత్రి ఉషాశ్రీ చరణ్, 20 జిల్లాల వైఎస్సార్సీపీ జిల్లా ఇన్‌చార్జ్‌లు పైలా నరసింహయ్య, బివి.రామయ్య తదితరులు ప్రసంగించారు. ఈ సభలో డిప్యూటీ సిఎంలు నారాయణస్వామి, అంజాద్‌బాషా, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, రోజా, ఉషాశ్రీ చరణ్ తదితరులు హాజరయ్యారు. ఉమ్మడి అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలకు చెందిన వైసీపీల ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గాల సమన్వయ కర్తలు, జడ్పి చైర్మన్‌లు తదితర కార్పోరేషన్ల చైర్మన్‌లు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో పిసిసి చీఫ్ షర్మిల కుమారుని వివాహ వేడుకల దృశ్యం

## రాష్ట్రంలో టిడిపి, జనసేనతో వామక్షాల పొత్తు ఉండకపోవచ్చు

### సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కొనకళ్ల నారాయణ

### కాంగ్రెస్‌తో కలిసి వామపక్షాలు పోటీ చేసే అవకాశాలున్నాయి

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాని మోడీ ప్రభుత్వానికి ఊహించని ఓటమి తప్పదని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జాతీయ కార్యదర్శి డాక్టర్ కొనకళ్ళ నారాయణ స్పష్టం చేసారు. తాము గెలువబోయే సంఖ్యలు చెప్పి మోడీ, అమిత్‌షాలు వచ్చే ఎన్నికలపై స్పెక్యూలేషన్ చెబుతున్నారన్నారు.
ఆదివారం ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో మోడీని ప్రధానిగా ఇక ఏ వర్గం ప్రజలు అంగీకరించరన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమితో కలిసి ఎన్నికల రంగంలో దిగుతాయని తెలిపారు. దేశంలో రాజకీయ పార్టీలను భయపెట్టి పాలన సాగిస్తున్న బిజెపికి ప్రజలచేతిలో ఓటమి ఖాయమన్నారు. మతం ముసుగులో ఆ పార్టీ గెలవలేదన్నారు. ఇవిఎం టాంపరింగ్‌లను నమ్ముకున్నన బిజెపి 400 సీట్లు మాట మాట్లాడుతుందన్నారు. రాష్ట్రంలో జగన్, చంద్రబాబుతో సహా దేశంలో అనేక మంది సిఎంలు, మాజీ సిఎంలు, బిజెపి లొంగిపోయారన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ, టిడిపిలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో పోటీ చేసేందుకు సిద్ధం అంటున్నారన్నారు. ఈ క్రమంలో నారాయణ ప్రకటనలో బిజెపి చెప్పేది పూజలు, చేసేవి బెదిరింపు రాజకీయాలు దేశంలో ఉన్న ముఖ్యమంత్రులనన బెదిరించి బిజెపి తన దారికి తెచ్చుకుంటుందన్నారు.
ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న బిజెపికి నాలుగు వందల సీట్లు ఎలా వస్తాయి?, వాళ్ళు ఇవిఎం టాంపరింగ్‌ను నమ్ముకున్నారేమో? ఇండియా కూటమిని విచ్ఛిన్నం చేయాలని బీజేపీ ప్రయత్నం చేస్తుందన్నారు. అందుకే అరవింద్ కేజ్రీవాల్ లాంటి నాయకుడిని కుడా బీజేపీ తన గుప్పెట్లో బందించిందన్నారు. జాతీయ స్థాయిలో ఎన్డీఏకి వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు. ఇండియా కూటమితో పనిచేస్తామన్నారు. రాష్ట్రంలో మోడీ అడుగులకు జగన్ చంద్రబాబు అడుగులు మడుగులు వత్తుతున్నారు.. రాష్ట్రంలో వైకాంగ్రెస్‌పార్టీ, టిడిపిలకు వ్యతిరేకంగా పోటీ చేస్తామంటున్నారు. కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం కూటమి ఎన్నికల బరిలో దిగుతామన్నారు.

## రాప్తాడు అడుగుతోంది... జగన్ సమాధానం చెప్పాలి

### -చంద్రబాబు నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్ జగన్ రాప్తాడు సభను టార్గెట్ చేస్తూ, పలు ప్రశ్నలతో చంద్రబాబు ట్వీట్ చేశారు.. వివరాలు ఇలా ఉన్నాయి.. రాప్తాడు అడుగుతోంది.. జాకీ పరిశ్రమను ఎందుకు తరిమేశావని,? అనంత అడుగుతోంది.. కియా అనుబంధ పరిశ్రమలు ఏమయ్యాయని? సీమ రైతన్న అడుగుతున్నాడు.. నాటి డ్రిప్ పథకాలు ఎక్కడవి?.. సమాధానం చెప్పి సభ పెడతావా? సభలో సమాధానంచెబుతావా?అంటూ జగన్‌ను ట్యాగ్ చేసి చంద్రబాబు చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:18/02/24

DAY - SINGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 815818
2nd Prize Rs.7000/- 02898
3rd Prize Rs.3500/-
07063 26508 34897 48087 49751
75426 82037 84272 88282 97842
4th Prize Rs.200/-
0018 0396 2140 3458 4107 4122 4581
5284 8181 9221
5th Prize Rs.100/-
1072 1247 2528 2539 2929 3207 5318
7188 9343 9644
6th Prize Rs.50/-
0008 1950 3047 4418 6522 7354 8738
0226 1962 3062 4542 6543 7534 8798
0401 1967 3108 4612 6680 7597 8813
0415 1979 3557 4624 6696 7802 8919
0483 2134 3670 4918 6701 7860 9012
0530 2152 3697 4927 6746 7958 9039
0654 2322 3815 4954 6778 7981 9167
0833 2338 3818 4968 6885 8014 9255
1165 2382 3863 4988 6911 8210 9597
1187 2555 3960 5212 7059 8224 9780
1334 2575 4159 5236 7072 8268
1425 2606 4183 5416 7100 8342
1552 2615 4344 5443 7241 8419
1766 2781 4345 5719 7308 8494
1830 2963 4359 5764 7319 8683

DAY - KUIL SERIES Dr No:226
1st Prize Rs.100000/- 153545
2nd Prize Rs.7000/- 39205
3rd Prize Rs.3500/-
21485 29125 54253 58944 63309
68187 76540 83835 89386 99550
4th Prize Rs.200/-
0116 0504 1719 3532 3946 5085 8123
8303 8918 9470
5th Prize Rs.100/-
1879 3973 4721 5781 6556 7064 7419
7448 9306 9829
6th Prize Rs.50/-
0039 1778 3106 4928 6378 7744 8860
0051 2067 3426 5260 6661 7759 8862
0077 2296 3851 5348 6689 7947 9004
0186 2339 4187 5443 6692 8003 9098
0265 2564 4216 5466 6950 8031 9110
0472 2588 4280 5518 6980 8138 9270
0586 2666 4374 5535 7006 8164 9351
0627 2686 4400 5586 7014 8192 9502
0693 2690 4444 5631 7118 8234 9582
0840 2691 4606 5717 7139 8281 9630
1057 2825 4781 5815 7278 8477
1418 2869 4820 5833 7317 8600
1448 2870 4880 5948 7369 8602
1495 3049 4889 6130 7372 8630
1561 3089 4909 6182 7731 8682

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:18/02/24

DAY - ROSA SERIES Dr No:226
1st Prize Rs.100000/- 272879
2nd Prize Rs.7000/- 28476
3rd Prize Rs.3500/-
27326 36077 48094 51670 62121
69758 70529 78900 82362 89431
4th Prize Rs.200/-
0287 2005 2063 4281 5107 7810 8181
8657 8811 9476
5th Prize Rs.100/-
0789 2021 3644 3868 4430 5358 5841
6319 6502 7172
6th Prize Rs.50/-
0016 1923 3295 5004 6233 7500 9084
0197 2161 3311 5043 6303 7678 9140
0329 2351 3569 5283 6389 7789 9313
0407 2377 3619 5348 6446 7844 9331
0633 2423 4167 5375 6554 7900 9352
0779 2460 4200 5449 6650 7909 9388
1001 2582 4365 5481 6664 8080 9586
1006 2716 4382 5527 6892 8148 9689
1053 2785 4457 5618 6977 8154 9792
1111 2834 4484 5630 7017 8234 9850
1155 2866 4504 5768 7069 8296
1260 2921 4800 5822 7084 8435
1273 2922 4802 5985 7255 8463
1355 2992 4925 6118 7285 8988
1520 3050 4934 6219 7487 9078

DAY - DEAR SERIES Dr No:226
1st Prize Rs.100000/- 572999
2nd Prize Rs.7000/- 95534
3rd Prize Rs.3500/-
11455 21476 26860 38463 41679
58859 59044 64161 68802 82554
4th Prize Rs.200/-
1024 2997 4150 4968 5431 7202 7590
7824 7836 8904
5th Prize Rs.100/-
2097 2113 2401 2968 6941 6958 8333
8987 9038 9827
6th Prize Rs.50/-
0022 1658 3964 5417 6573 7949 8842
0207 1992 4152 5439 6728 8103 8914
0220 2069 4260 5441 6824 8112 9034
0300 2161 4327 5583 6913 8144 9065
0303 2267 4345 5710 6930 8178 9148
0377 2378 4408 5767 7010 8201 9243
0531 2382 4468 5791 7120 8271 9584
0732 2494 4495 5815 7313 8345 9777
0764 2793 4501 5973 7323 8516 9829
0794 2889 4519 6034 7401 8601 9867
0882 2896 4551 6037 7472 8619
0910 2971 4641 6059 7516 8630
1205 3045 4812 6186 7550 8674
1244 3153 4887 6212 7754 8745
1625 3202 5017 6536 7913 8823

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:18/02/24

DAY - THANGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 499154
2nd Prize Rs.7000/- 54043
3rd Prize Rs.3500/-
00689 02323 02650 12633 24833
69544 74876 75354 76446 92820
4th Prize Rs.200/-
1992 2124 2222 2622 3039 3088 5132
5281 5585 7805
5th Prize Rs.100/-
0091 0600 5042 5591 6761 7150 7175
7999 9194 9874
6th Prize Rs.50/-
0000 1541 3090 5397 6297 7516 8955
0191 1626 3477 5571 6583 7608 9046
0270 1740 3617 5651 6592 7839 9081
0518 1802 3860 5677 6598 7850 9202
0603 1823 4033 5690 6757 7858 9413
0634 1879 4203 5716 6769 7991 9495
0765 2046 4430 5831 6783 8010 9651
0863 2063 4505 5994 6854 8108 9768
0871 2219 4570 6128 6986 8243 9910
0966 2233 4890 6138 7031 8359 9975
1122 2461 4942 6153 7052 8706
1149 2693 4977 6183 7105 8758
1186 2777 5065 6185 7122 8867
1349 3042 5268 6238 7124 8891
1378 3065 5308 6248 7172 8920

DAY - VAIRAM SERIES Dr No:85
1st Prize Rs.50000/- 929712
2nd Prize Rs.7000/- 21640
3rd Prize Rs.3500/-
04265 15746 26488 31080 71071
77061 80787 81575 87353 92536
4th Prize Rs.200/-
1989 4312 4813 6398 6635 7849 7889
9282 9418 9865
5th Prize Rs.100/-
0203 1789 3181 3519 7619 8033 8098
8210 8786 9829
6th Prize Rs.50/-
0165 1370 2625 3831 4877 6761 8078
0313 1491 2707 4013 5272 6854 8386
0398 1520 2731 4034 5456 6938 8533
0555 1580 2749 4101 5459 7225 8671
0805 1656 2756 4103 5538 7243 8808
0811 1800 2875 4136 5541 7304 9076
1025 1822 3081 4388 5575 7435 9080
1070 1918 3168 4410 5709 7462 9126
1090 1934 3204 4454 6205 7531 9488
1129 2011 3216 4456 6433 7553 9804
1205 2022 3540 4469 6435 7608
1236 2182 3548 4621 6463 7872
1260 2263 3574 4735 6483 8030
1264 2344 3599 4865 6597 8070
1273 2468 3643 4872 6630 8076

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:18/02/24

DAY - NALLANERAM SERIES Dr No:226
1st Prize Rs.50000/- 351304
2nd Prize Rs.7000/- 86969
3rd Prize Rs.3500/-
24041 27473 29201 47138 49158
51982 64198 79773 82992 96001
4th Prize Rs.200/-
0226 0936 1852 3330 4139 4224 6410
7470 9360 9706
5th Prize Rs.100/-
0108 2171 4527 5489 5986 7687 8169
9193 9552 9731
6th Prize Rs.50/-
0060 1020 2219 4752 6654 7841 9041
0070 1027 2389 4764 6667 7897 9259
0107 1032 2484 4986 6691 7907 9282
0190 1046 2662 5016 6850 7981 9321
0253 1187 2854 5788 7003 8128 9392
0296 1252 2910 5826 7024 8238 9397
0330 1366 2915 5878 7036 8382 9634
0385 1441 3101 6065 7130 8391 9755
0458 1559 3508 6269 7266 8417 9763
0477 1678 3740 6274 7316 8579 9911
0516 1698 3961 6304 7382 8717
0559 1923 4061 6486 7591 8762
0574 1974 4613 6505 7622 8791
0744 1990 4692 6516 7650 8813
0899 2079 4728 6547 7837 8894

DAY - MANI SERIES Dr No:85
1st Prize Rs.50000/- 697687
2nd Prize Rs.7000/- 52935
3rd Prize Rs.3500/-
00788 18576 24949 51964 62905
64050 64261 76863 77325 96286
4th Prize Rs.200/-
0025 0088 0288 0603 1767 7338 7450
8506 8884 9911
5th Prize Rs.100/-
1082 2994 4437 4761 4790 5452 6305
6451 7313 9201
6th Prize Rs.50/-
0033 1582 3349 4997 6190 7614 9153
0153 1616 3391 5130 6225 7666 9217
0207 1710 3400 5220 6351 7750 9294
0238 1715 3478 5244 6358 8177 9339
0242 1822 3724 5455 6463 8249 9645
0366 1830 3908 5490 6540 8348 9671
0460 1940 3950 5528 6551 8468 9699
0508 1984 4051 5596 6687 8480 9835
0564 2029 4132 5910 6857 8546 9878
0770 2090 4144 5993 6916 8670 9907
0809 2264 4175 6004 7122 8689
0836 2731 4202 6009 7264 8694
1039 2737 4574 6057 7319 8850
1076 3246 4902 6163 7497 8857
1439 3333 4984 6177 7544 9098

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:18/02/24

DAY - KUMARAN SERIES Dr No:226
1st Prize Rs.50000/- 722942
2nd Prize Rs.7000/- 35438
3rd Prize Rs.3500/-
03640 19048 25652 26404 48768
53036 61566 87869 89144 96802
4th Prize Rs.200/-
0137 0582 2058 3215 3684 4657 5691
6548 6611 7271
5th Prize Rs.100/-
0345 2721 3744 5264 5654 5945 6082
6381 7482 9841
6th Prize Rs.50/-
0027 1338 2839 4648 7017 7862 9347
0080 1661 2905 4909 7025 7865 9491
0083 1671 3033 5219 7045 8089 9530
0146 1726 3366 5389 7150 8127 9571
0218 1760 3489 5502 7189 8240 9787
0291 1799 3530 5508 7260 8297 9879
0590 1841 3573 5593 7339 8392 9904
0840 1931 3606 5912 7351 8439 9911
0928 2119 3696 6004 7395 8479 9955
0930 2481 3767 6580 7457 8511 9962
0941 2556 3807 6735 7475 8554
1153 2643 4081 6966 7523 8716
1158 2788 4165 6993 7632 8805
1251 2807 4195 7002 7774 8838
1254 2837 4285 7013 7836 9242

DAY - VISHNU SERIES Dr No:226
1st Prize Rs.50000/- 534158
2nd Prize Rs.7000/- 47375
3rd Prize Rs.3500/-
04563 25762 26555 31508 32997
34888 36513 36857 75194 88589
4th Prize Rs.200/-
1367 1405 1589 2296 2341 3070 4585
6727 8765 9867
5th Prize Rs.100/-
0171 0994 1015 2082 2544 4198 5683
7172 9352 9423
6th Prize Rs.50/-
0039 1133 2767 5278 6786 7953 8993
0109 1291 2789 5359 6824 8057 9263
0213 1305 3521 5372 6876 8122 9331
0223 1334 3561 5699 6899 8192 9347
0282 1702 3654 5808 6944 8241 9399
0296 1710 3717 5839 6959 8331 9616
0370 1719 3962 5895 7200 8357 9684
0572 1757 4031 5948 7356 8379 9690
0739 1899 4200 6037 7446 8420 9860
0754 1998 4477 6144 7561 8421 9864
0777 2088 4745 6259 7602 8423
0975 2216 4996 6368 7608 8843
1038 2445 5000 6373 7670 8895
1042 2466 5083 6394 7836 8901
1085 2614 5218 6684 7939 8917

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:18/02/24

SWARNALAXMI SERIES Dr No:226
1st Prize Rs.50000/- 454913
2nd Prize Rs.7000/- 76550
3rd Prize Rs.3500/-
19328 21455 21667 32187 43457
54404 65368 76226 87584 98704
4th Prize Rs.200/-
0195 0775 1902 2016 2408 4159 8409
8628 8945 9898
5th Prize Rs.100/-
1677 3756 4416 5533 5857 5860 6455
8135 8209 8966
6th Prize Rs.50/-
0025 1481 3191 4521 6536 7858 9078
0110 1723 3193 4556 6735 8018 9368
0144 1834 3309 4633 6777 8072 9475
0162 1918 3386 4778 6788 8112 9526
0166 1995 3476 5005 6908 8282 9548
0225 2003 3580 5059 6969 8352 9673
0326 2115 3670 5081 7049 8394 9717
0367 2195 3705 5093 7212 8456 9743
0381 2256 3771 5144 7337 8633 9842
0523 2313 3970 5185 7379 8661 9955
0640 2339 3981 5477 7535 8760
0739 2488 4014 5851 7548 8877
0867 2925 4378 6215 7575 8891
1083 3045 4418 6286 7713 8996
1305 3180 4425 6394 7812 9032

DAY - LION SERIES Dr No:85
1st Prize Rs.50000/- 564204
2nd Prize Rs.7000/- 86448
3rd Prize Rs.3500/-
18402 29876 31271 42578 53477
53790 64862 75803 86532 97667
4th Prize Rs.200/-
1180 2423 3356 4325 6285 6292 6406
7273 7294 9021
5th Prize Rs.100/-
1212 2135 4598 4965 5064 5151 6199
6570 7017 7167
6th Prize Rs.50/-
0034 1272 2712 4326 6092 7323 8903
0256 1326 2926 4331 6098 7389 8960
0260 1332 2928 4437 6140 7849 9049
0294 1597 2988 4642 6241 7913 9118
0452 1669 3331 4852 6333 7922 9235
0454 1678 3376 4933 6385 7946 9277
0464 1859 3460 5182 6530 8093 9281
0647 1940 3561 5297 6559 8157 9484
0733 1983 3683 5305 6601 8339 9507
0821 2067 3786 5422 6606 8343 9702
0825 2199 3810 5771 6702 8505
0866 2250 3969 5788 6929 8636
1002 2369 4017 5804 7043 8654
1189 2487 4053 6021 7104 8741
1265 2488 4211 6047 7183 8743

## ప్రపంచస్థాయి పర్యాటక నగరాలుగా విశాఖ, విజయవాడ అభివృద్ధి

### విజయవాడలోని అంబేద్కర్ విగ్రహానికి విశ్వవ్యాప్త గుర్తింపు

### రాష్ట్రంలో అన్ని నగరాలను స్మార్ట్ సిటీలుగా తీర్చిదిద్దుతాం: సిఎం జగన్

**విజయవాడ.ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచస్థాయి పర్యాటక నగరాలుగా విశాఖ, విజయవాడల అభివృద్ధి చేస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. పర్యాటకులను ఆకర్షించే దిశలో ఆధ్యాత్మిక, చారిత్రాత్మక, పర్యావరణ విశిష్టత ఉన్న నదీ, సముద్రతీర నగరాలు, పట్టణాలో కనీస మౌలిక సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ, సమస్యలపై సత్వర పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. పట్టణాభివృద్ధి, పురపాలక శాఖలపై నిర్మాణాత్మక వ్యవస్థ ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టిపెట్టినట్లు తెలిపారు. ఇందు కోసం సిఎం ఎంఎస్ (ఏపీ కన్‌సిస్టెంట్ మానిటరింగ్ ఆఫ్ మున్సిపల్ సర్వీసెస్) యాప్‌ను అమలులోకి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. ఈ యాప్‌తో రియల్‌టైం మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. నగరాల, పట్టణాల అభివృద్ధిలో భాగంగా ప్రతి అందివచ్చిన అవకాశాన్ని వినియోగించుకుంటున్నామన్నారు. పర్యాటక అవసరతలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. రోప్‌వేలు ఇతర యువతను ఆకర్షించే అంశాలను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. విశాఖతో పాటు విజయవాడ నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను అందుబాటులోకి వస్తుందన్నారు. జగనన్న స్మార్ట్‌టౌన్‌షిప్(ఎంఐజిలే అవుట్లు) కోసం ఇప్పటివరకు 82 అర్బన్ నియోజకవర్గాల్లో 6791 ఎకరాలను గుర్తించినట్లు తెలిపారు. అమరావతి కరకట్టరోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.
శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరు, వైఎస్సార్ కడపజిల్లా, కర్నూలు, శ్రీసత్యసాయి, తిరుపతుల్లో రెండు చోట్ల మొత్తం 854.9 లేఅవుట్స్‌లో పనులు వేగవంతంగా సిద్ధం చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీలు, కార్పోరేషటనుల్లో రహదారి వ్యవస్థపై పూర్తి దృష్టి పెట్టాలన్నారు. గుంతలు పడితే వెంటనే పూడ్చి వేయాలన్నారు. నాడు, నేడు పథకం కింద మున్సిపాలిటీలు, కార్పోరేషనుల్లో రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు, నిర్వాహణ పనులు అధికారులు దృష్టి పెట్టి పూర్తి చేయాలన్నారు. విశాఖ మెట్రోపాలిటిన్ పనులను ప్రతిష్టాత్మంగా తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికలను రూపొందించాలన్నారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన అన్ని ప్రతిపాదనలను వెంటనే అందజేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రాజెక్ట్‌లోభాగంగా కోచ్‌ల డిజైన్, దీంతో పాటుగా స్టేషన్లలో ఉండే సౌకర్యాలు తదితర వివరాలు సమగ్రంగా ఉండాలన్నారు. విశాఖ, విజయవాడ నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. నగరాల సుందరీకరణ విషయంలో శ్రద్ధ పెట్టాలన్నారు. పర్యాటకులను ఆకట్టుకునే దిశలో రాష్ట్రంలోని అన్ని కార్పోరేషన్‌లు తీర్చిదిద్దబడాలన్నారు. సమగ్రమైన పారిశుద్ధ్య నిర్వహణ ద్వారా ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి పట్టణం, నగరం పర్యాటకులను ఆకర్షించే దిశలో అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని పుర, నగరపాలకల సంస్థల పరిధిలోని రహదారులన్నింటికి అత్యవసరంగా మరమ్మత్తులు చేపట్టాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ప్రతి పట్టణంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత దారులను గమనించి ఎక్కడెక్కడ మరమ్మత్తులు జరపాలి, విస్తరించాలి, కొత్తవి నిర్మించాలనే అంశంపై ప్రణాళికను రూపొందించుకుని తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ ఏడాది మార్చి నాటికి ఈ పనులన్ని పూర్తి కావాలన్నారు.
ప్లాస్టిక్‌ను ప్రభుత్వం నిషేదించినందున, క్లాత్ వైపు దృష్టి మళ్లించడానికి ఆర్థిక వనరుల సమకూర్చుకునేందుకు తోడుగా నిలవాలన్నారు, జగనన్న స్మార్ట్ టౌన్ షిప్పులపై దృష్టిపెట్టాలన్నారు. నియోజకవర్గానికి ఒక టౌన్‌షిప్పు ఉండే విధంగా చర్యలుండాలన్నారు.. జగనన్న స్మార్ట్ టౌన్ షిప్పులు, అర్బన్ క్లినిక్‌లు, టిడ్కో ఇళ్ళ నిర్మాణం, వాటికి కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై సిఎం జగన్మోహనరెడ్డి సమీక్షను నిర్వహించారు. విజయవాడ నగరం నుంచి విమానాశ్రయాని వెళ్ళే దారికి ఇరువైపుల సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. అంబేద్కర్ పార్కుకు వెళ్ళే రోడ్లన్నింటిని అందంగా తీర్చిదిద్దాలన్నారు. అంబేద్కర్ స్మృతి వనంలో ఆయన విగ్రహం 206 అడుగుల ఎత్తుఉండి. ప్రజలను ముఖ్యంగా ప్రపంచదేశాల పర్యాటకులను ఆకట్టుకుందన్నారు. స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్‌గా ఈ విగ్రహం, స్మృతివనానికి మంచి గుర్తింపు వచ్చిందన్నారు. విజయవాడలో కృష్ణానది ముంపు రాకుండా యుద్ధ ప్రాతిపదికన రిటైనింగ్‌వాల్ నిర్మించామన్నారు. గోడకు ఇరువైపుల మురుగు నీరు చేరకుండా చర్యలను తీసుకోవాలన్నారు. రిటైనింగ్‌వాల్ బండ్‌ను చెట్లు, విద్యుత్తు దీపాలతో ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దాలని గతంలో నిర్ణయం తీసుకుని కార్యచరణ చేపట్టామన్నారు. దీనిని అనుకుని అద్భుతమైన పార్కు రూపుదిద్దుకుంటుందన్నారు.
భవాని ద్వీపం అద్భుతంగా తీర్చిదిద్దామన్నారు. మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం అభివృద్ధికి రూ.70కోట్లు కేటాయించామన్నారు. రూ.320కిపైగా కోట్లుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక విశాఖపట్టణంలో సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. ఇందుకు కేంద్రం నుంచి మంచి సహకారం లభిస్తోందన్నారు. రహదారుల విషయంలో ఎంతమాత్రం అశ్రద్ద పనికి రాదన్నారు. వర్షాల అనంతరం దారుల పరిస్థితిని సమీక్షించుకోవాలన్నారు. పనుల విషయంలో జ్యాపం చోటు చేసుకోకూడదన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 19-02-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
దశమి ఉ.8.50, మృగశిర ఉ.10.32
వ.రా.7.31-9.14,దు.మ.12.53-1.39
2) మ.3.12-3.58, శతభిష కార్తె
శుభసమయం ఉ.9.10-9.45
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** వివాదాలలోకి మిమ్మల్ని లాగబడే యత్నాలు సాగుతాయి. జాయింట్ ఖాతాలను ప్రారంభిస్తారు.

**వృషభం :** టెండర్స్, జాబ్ వర్క్స్ ఎగుమతి ఆర్డర్లు అనుకూలిస్తాయి. స్నేహితుల సహకారం లభిస్తుంది.

**మిథునం :** గతంలో దూరమైన వర్గం తిరిగి చేరువవుతారు. ఇష్ట దైవదర్శనం చేసుకుంటారు.

**కర్కాటకం :** లిఖిత పూర్వక ఒప్పందాలు కుదుర్చుకుంటారు. ఆర్థికంగా అనుకూలంగా ఉంది.

**సింహం :** చతురోక్తులతో కూడిన సంభాషణలు సాగిస్తారు. విదేశీయాన యత్నాలు కలిసి వస్తాయి.

**కన్య :** న్యాయంగా మీకు రావలసిన ధనం చేతికందుతుంది. సందర్భోచితంగా వ్యవహరిస్తారు.

**తుల :** సంభాషణలు, చర్చలు, సంప్రదింపులతో జీవితభాగస్వామి సహకారాలను అందుకుంటారు.

**వృశ్చికం :** మీ అంచనాలు చాలా వరకు నిజమవుతాయి. కోర్టు వ్యవహారాలు ఓ కొలిక్కి వస్తాయి.

**ధనుస్సు :** సహోదర, సహోదరీ వర్గానికి మీ వంతు సహాయ, సహకారాలను అందిస్తారు.

**మకరం :** వ్యాపారస్తులకు లాభాలు కలిసి వస్తాయి. వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు సానుకూలపడతాయి.

**కుంభం :** చెల్లింపుల విషయంలో మెలకువ అవసరం. ఆర్థిక విషయాలలో జాగ్రత్తలు అవసరం

**మీనం :** మీ వైఖరిలో మంచి మార్పులు చోటు చేసుకుంటాయి. పోటీపరీక్షలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

19-2pg3exHMNWJQEFF.qxd:19-2pg3exHMNWJQEFF.qxd 1/1/02 6:48 AM Page 1



# విద్య అత్యంతశక్తివంతమైన ఆయుధం: గవర్నర్ నజీర్

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచాన్నే మార్చే అత్యంతశక్తివంతమైనన ఆయుధం విద్య అని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు.కృష్ణా జిల్లాలోని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ కళాశాల రజత ఉత్సవ వేడుకల్లో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అధ్యయనంతో పాటు ఆయా అంశాలపై లోతైన పరిశీలన అవగాహన పెంచుకోవాలన్నారు.శాస్త్ర సాంకేతిక రంగాల్లో నిర్మాణాత్మక భాగస్వాములు కావాలన్నారు.దేశంలోను.రాష్ట్రంలోను విద్యారంగంలో చోటు చేసుకుంటున్న మార్పులను అందిపుచ్చుకోవాలన్నారు.విద్యా,తమ ప్రభుత్వం అనేక ఆధునీక సంస్కరణలను తీసుకుని వచ్చిందన్నారు. కీలకంగా విద్యాసంస్కరణల ద్వారా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అంది స్తోందన్నారు.యువత ఉన్న సమయాన్ని పెంచుకోవడం, అందుబాటులో ఉన్న సమయంలో సాధించగలిగే వాటిని పెంచుకోవడంపై దృష్టి సారించాలని ఏపీ గవర్నర్ జస్టిస్



గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలల్లో మాట్లాడుతున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

అబ్దుల్ నజీర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై రూ.73,417 కోట్లు ఖర్చు చేశాం. చదువుకు పేదరికం అడ్డుకాకుడదని అమ్మఒడి పథకం తెచ్చాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయా లే లక్ష్యంగా నాడు-నేడు కార్యక్రమం. విద్యా ర్థుల ఖాతాల్లో నేరుగా రూ15 వేలు జమ చేస్తున్నాం. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు జగనన్న గోరుముద్ద అమలు చేస్తున్నాం.ఇప్పటి వరకు గోరుముద్దకు రూ.4,417 కోట్లు ఖర్చు చేశాం.జగనన్న గోరు ముద్ద కోసం ఏటా రూ.1,910కోట్లు ఖర్చు చేస్తున్నాం. జగనన్న విద్యాకానుక కోసం ఇప్పటి వరకు రూ.3,367 కోట్లు ఖర్చు చేశాం.

విద్యా సంస్కరణల్లో డిజి టల్ లెర్నింగ్ కీలక మైనది. 8,9 తరగతుల విద్యార్థులకు 9,52,925 ట్యాబ్స్ పంపిణీ చేశాం.వచ్చే ఏడాది జూన్ నుంచి ఒకటో తరగతి నుంచి ఐటీ విధానం.ప్రతీ ఏటా ఒక తరగతికి ఐబీ విధానం పెంచుకుంటూ వెళ్తాం. మన విద్యా ర్థులు ప్రపంచంతో పోటీ పడేలా విద్యాబోధన. విదేశాల్లో చదువుకునే విద్యార్థుల కోసం విదేశీ విద్యాదీవెన పథకం అమలు.అత్యున్నత 50 విద్యా సంస్థల్లో గుర్తించిన 20 ఫ్యాకల్టీలలో ఏ విభాగంలోనైనా విదిశీ విద్యన అభ్యసించవచ్చు. ఇప్పటివరకు రూ.1.25 కోట్ల వరకు మొత్తం రీయింబర్స్ చేస్తున్నాం.ప్రభుత్వ కృషితో స్కూల్స్ లో డ్రాప్‌ఔట్‌లు గణనీయంగా తగ్గాయి. యాక్సెస్,క్వాలిటీ,ఈక్విటీ,స్థోమత,జవాబుదారీతనం అనే స్తంభాలపై నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ-2020 ఆధారపడి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధతో ఉన్న విద్యను అందుబాటులోకి తెచ్చేలా దృష్టి సారిస్తుందన్నారు. వచ్చే 25ఏళ్ళ "అమృత్‌కాల్" సమయంలో భారతదేశం నైపుణ్యం కలిగిన మానవశక్తిగా ప్రపంచం ముందు నిలుస్తుందన్నారు. వికసిత్ భారత్ కార్యక్రమం ద్వారా 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి దేశంగా మార్చాలనే భారత ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.విద్యను అభ్యసించే దిశలో తమ పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు అభ్యసనం,అధ్యయనం దశలోనే సృజనాత్మక శక్తిని బయట పెట్టాలన్నారు.నూతన ఆవిష్కరణ దిశలో ఆలోచన చేయాలన్నారు.సభలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కళాశాల తరపున ఘనంగా సత్కరించారు.ప్రతిభావంతమైన విద్యార్థులకు కళాశాల పక్షాన గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రోత్సాహకాలను అందించారు. కృష్ణా జిల్లా కలెక్టర్ రాజా బాబు,కళాశాల డైరెక్టర్లు పాల్గొన్నారు.

## గుంటూరు-గుంతకల్లు రైలు మార్గంలో డబ్లింగ్ పనులు

# తెలుగు రాష్ట్రాల్లో 26 నుంచి పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో, గుంటూరు-నంద్యాల సెక్షన్, గిద్దలూరు-కిష్టమశెట్టి-దిగువమెట్టల మధ్య తాజాగా పూర్తి అయిన 11.26 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గానికి రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానం చేసే ఎన్ఐ సాంకేతిక పనులను యుద్ద ప్రాతిపదికన చేపట్టనున్నందున ఈమార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి డోన్ వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును, ఈ నెల 26 నుంచి మార్చి 31 వరకు రద్దు చేశారు. అలాగే డోన్ నుంచి గుంతూరు వె ళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల27 నుంచి ఏప్రిల్ 01 వరకు హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎ క్స్‌ప్రెస్‌ను, రైలు మార్చి 17 నుంచి 28 వ తేదీ వరకు, విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 18 నుంచి 28వరకు, గుంటూరు నుంచి కాచిగూడ వె ళ్లే నెంబర్ 17251 ఎ క్స్‌ప్రెస్‌ను మార్చి 17 నుంచి 28 వరకు కాచిగూడ నుంచి గుంటూరు వె ళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్‌ను రైలు మార్చి 18 నుంచి 29 వరకు, కాచిగూడ-నడికూడి- కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07791/92 ప్రత్యేక రైలు సర్వీసులను ఈ నెల 26 నుంచి మార్చి 31 వరకు, గుంటూరు-సికింద్రాబాద్-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17253/54 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మార్చి 18 నుంచి 29 వరకు, గుంటూరు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 17261 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 17 నుంచి 28 వరకు తిరుపతి నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17262 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 18 నుంచి 29 వరకు రైలు ఈ నెల 17 నుంచి 18 వరకు, 17262 నెంబర్ గల తిరుపతి-గుంటూరు రైలు ఈ నెల 18 నుంచి 29 వరకు, కాచిగూడ-మెదక్-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్07577/78 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 18 నుంచి 29 వరకు రద్దు చేశారు.

**దారి మళ్లించిన రైళ్లు :** మచిలీపట్నం నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17215 ఎ క్స్‌ప్రెస్‌ను మార్చి 25 నుంచి 28 వరకు, ధర్మవరం నుంచి మచిలీపట్నం వె ళ్లే నెంబర్ 17216 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 26 నుంచి 29వరకు క్రిష్ణ కెనాల్, తెనాలి, రేణిగుంట,పాకాల స్టేషన్‌లో మీదుగా మళ్లించారు. మచిలీపట్నం నుంచి యశ్వతపూర్ వెళ్లే నెంబర్ 17211 కొండవీడు ఎక్స్ ప్రెస్‌ను మార్చి 25 నుంచి 29 వరకు, యశ్వంతపూర్ నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17212 కొం డవీడు ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మార్చి 26 నుంచి 28వరకు క్రిష్ణ కెనాల్, తెనాలి, రేణిగుంట, మొల్పక్కం, జోలా ర్‌పేట్ మీదుగా మళ్లించారు. అలాగే మార్చి27 హౌరా నుంచి సత్య సాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)కు బయల్దేరే నెంబర్ 22831వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుసర్వీసును క్రిష్ణకెనాల్, గూడూరు, రేణిగుంట, తిరుపతి,పాకాల, ధర్మవరం మీదుగా మళ్లించారు.

## ముగ్గురు యువకులపై మరణాయుధాలతో దాడి

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో ముగ్గురు యువకులపై ప్రత్యర్థులు మరణాయుధాలతో దాడి చేసారు.ఈ ఘటనలో గాయపడిన ఆ ముగ్గురి విషమంగా ఉంది..స్దానిక ప్రాంతీయ ఆస్పత్రిలో వారికి ప్రాథమిక చికిత్స జరిపి, విజయవాడ జీజీహెచ్ తరలించారు.పట్టణానికి చెందిన జ్యోతిషుడు సిహెచ్,రమేష్ ఆచార్యులు,మస్జిద్ ఉస్మాన్ నడమ చోటు చేసుకున్న వాగ్వాదం ఈ ఘర్షణకు దారి తీసిందంటున్నారు.గత కొన్నేళ్ళుగా రమేష్ ఆచార్యులు,ఉస్మాన్‌ల నడుమ మంచి స్నేహసంబంధాలున్నాయి.అయితే నిన్న రాత్రి ఒక విషయమై ఇరువురు నడుమ వాగ్వాదం చోటు చేసుకుంది.ఇది కాస్తా ఇద్దరి మధ్య నువ్వెంత అంటే నువ్వెంత అనే పరిస్దితి చోటు చేసుకుంది.పరస్పరం సవాళ్ళు చేసుకున్నారు. ఇది గమనించి ఇరువర్గాలకు కొందరు సర్ది చెప్పారు.అర్ధరాత్రి సమయంలో ఆకస్మికంగా రమేష్‌ఆచార్యులు వర్గం ఉస్మాన్ వర్గీయులపై ఆర్డీవో కార్యాలయం సమీపంలో మరణాయుధాలతో దాడి చేసారు.ఈ దాడిలో ఆరిఫ్ అనే యువకుడికి కడపులో బలమైన గాయం కావడంతో పేగులు బయటకు వచ్చాయి. ఆఫ్రోజ్ (25)తలకు తీవ్ర గాయమైంది. అతని స్నేహితుడు సయ్యద్(19) చేతికి తీవ్ర గాయాలయ్యాయి, అత్యవసర చికిత్సకోసం విజయవాడ తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


## మార్చి 4న గ్రూప్-2 ప్రిలిమ్స్ రాసే అభ్యర్థులు ఎస్‌బిఐ మెయిన్స్ రాయవచ్చు

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్(ఏపీపీఎస్సీ) ఈ నెల 25న నిర్వహించనున్న గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్షలు కోసం అన్ని ఏర్పాట్లు ఏపీపీఎస్సీ చేసింది.ఇప్పటికే ఈ పరీక్షకు హాల్ టిక్కెట్లు జారీ మొదలైంది.ఇప్పటి వరకు 3.40లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకున్నట్లు ఏపీపీఎస్సీ తెలిపింవంది.ఈ నెల 25న ప్రిలిమ్స్ పరీక్ష రోజే స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) మెయిన్స్ పరీక్ష ఉంది.ఈ దశలో గ్రూప్-2ను వాయిదా వేయాలని పలు విద్యార్ధి,యువజన సంఘాలు డిమాండ్ చేస్తూ వచ్చాయి.ఈ దశలో ఏపీపీఎస్సీ ఉన్నతాధికారులు,ఎస్‌బిఐ అధికారరులతో ఈ అంశంపై చర్చించారు.దీంతో గ్రూప్-2తో పాటు ఎస్‌బిఐ పరీక్ష రాసే అభ్యర్దులకు మార్చి4న పరీక్ష పిర్వహించేందుకు బ్యాంకు అంగీకారం తెలిపింది.దీంతో అడ్డంకి తొలగడంతో ముందే ప్రకటించిన షెడ్యూల్‌ను అనుసరించి పరీక్ష జరుగుతుంది.గ్రూప్-2 ప్రిలిమ్స్‌ను రాసేందుకు 4,83,525మంది దరఖాస్తు చేసారు. 899 పోస్టులకు ఇంతమంది దరఖాస్తులు పెట్టుకున్నారు.ఈ క్రమంలో ఫిబ్రవరి15న ఎస్‌బిఐ ప్రిలిమ్స్ ఫలితాలను వెల్లడించింది. ఫిబ్రవరి25న,మార్చి 4ను మెయిన్స్ తేదీలుగా ప్రకటించింది.దీంతో విద్యార్ధి,యువజన సంఘాలు ఒకే రోజు ఈ పరీక్షలు నిర్వహిస్తే గ్రూప్-2 ప్రిలిమ్స్ రాసే అయిదువేల మంది నష్టపోతారని ఆందోళన చేసాయి. ఈ దశలో ఏపీపీఎస్సీ సంప్రదింపులు ఫలించి గ్రూప్-2 ప్రిలిమ్స్‌ను రాసే అభ్యర్దులు మార్చి5న పరీక్షలు రాసేందుకు అనుమతిని ఇప్పించింది.ఎస్‌బిఐ రాసే గ్రూప్-2 ప్రిలిమ్స్ అభ్యర్దులు తమ వివరాలను ఈ నెల 19వ తేది రాత్రి 12గంటలలుకు సంబంధిత మెయిల్‌కు సమాచారం పంపించాల్సి ఉంటుంది.,

## అంబేడ్కర్ పేరు ముఖ్యం కాదన్న జూపూడిపై కాశి నవీన్ ఫైర్

### తక్షణమే దళిత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** అంబేడ్కర్ విదేశీ విద్య పేరు మార్చడానికి సమర్థించిన ప్రభుత్వ సలహాదారులు జూపూడి ప్రభాకర్‌పై దళిత నాయకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అంబేడ్కర్ లేకుంటే నేటికీ ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాల వారు అంటరానివారు గానే ఉండిపోయే వారని గుర్తుచేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ నామస్మరణ చేస్తేనే జూపూడి ప్రభాకర్‌ని సమాజం గుర్తించిందని అన్నారు. వైసిపి పరిపాలన కాలం పూర్తి కావడం, మరోసారి ప్రజలు జగన్‌కి అధికారం ఇచ్చే అవకాశం లేకపోవడంతో ఆ పార్టీ నాయకులకు మతి భ్రమించిందని ఎద్దేవా చేశారు. నాయకులు మెప్పు కోసం జాతిని తూలనాడే నాయకులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కొదవ లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ అంబేడ్కర్ కంటే గొప్పవాడిగా జూపూడి భావిస్తున్నారా ? అంటూ




ప్రశ్నించారు. టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భారతజాతి గౌరవాన్ని పెంచిన విజ్ఞాన ఘనుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్‌కు మరింత గౌరవం పెరిగేలా కార్యక్రమాలు చేపడతామన్నారు. తక్షణమే తన వ్యాఖ్యలు ఉపసంహరించుకుని దళిత జాతికి క్షమాపణ చెప్పాలని జూపూడిని ఈ సందర్భంగా కాశి నవీన్ కుమార్ హెచ్చరించారు.



## ఘనంగా బషీర్ బీబీ గంధోత్సవం

### హిందూ, ముస్లిం భక్తులతో కిటకిటలాడిన పొన్నాడ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** మత సామరస్యానికి ప్రతీకగా విరాజిల్లుతున్న పొన్నాడ బషీర్ బీబీ ఔలియా (బంగారు పాపమ్మ) ఉర్సు ఉత్సవాలు చివరి రోజైన ఆదివారం వైభవంగా జరిగాయి. బషీర్ బీబీని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో పొన్నాడ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం నుంచి నిర్వహించిన గంధోత్సవం కన్నుల పండుగగా సాగింది. మూలపేటకు చెందిన షేక్ మౌలాసాహెబ్ ఇంటి వద్ద నుంచి పెద్ద బొడ్డేపల్లికి చెందిన తాజుద్దీన్బాబా సమర్పించిన గ్రంధాన్ని (సంధల్) ప్రత్యేకంగా అలంకరించిన గుర్రంపై ఫకీర్ మేళతో మూలపేట నుంచి పొన్నాడ బషీర్ బిబి ఆలయం వరకు ఊరేగించారు. గంధోత్సవం బషీర్ బిబి ఆలయానికి చేరుకున్న వెంటనే ఫాతేహాఖాని నిర్వహించి అనంతరం గంధాన్ని పూశారు. సంప్రదాయ ప్రార్ధనలు నిర్వహించి భక్తులకు గంధాన్ని పంపిణీ చేశారు. బషీర్ బిబి 69వ ఉర్సు ఉత్సవాల సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో పొన్నాడ కిటకిటలాడింది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్థానికంగా తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ఉత్సవాలలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పిఠాపురం సీఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో కొత్తపల్లి ఎస్సై స్వామి నాయుడు ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పరిష్కరించారు.



జగ్గయ్యపేటలో జనసేన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్.




## రక్తంతో చంద్రబాబు కటౌట్‌కు అభిషేకం చేసిన బుద్దావెంకన్న

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టీడీపీ టిక్కెట్టు కోసం నానా పాట్లు పడుతున్నారు ఆ పార్టీకి చెందిన మాజీ ఎంఎల్సీ బుద్దవెంకన్న. ఆ మధ్య శ్రీకనక దుర్గమ్మకు పూజలు,టీడీపీ నేత చంద్రబాబుకు తనకు టిక్కెట్లు ఇవ్వాలని అభ్యర్ధించారు బుద్దావెంకన్న,ఇక ఆదివారం ఏకంగా తన రక్తంతో చంద్రబాబు కటౌట్‌ను రక్తంతో అభిషేకించారు.గోడపై సీబీఎన్ జిందాబాద్ అని రక్తంతో రాసారు.అంతే కాదు నా ప్రాణం మీరే అంటూ నినాదాలు చేసారు.అనంతరం బుద్దావెంకన్న మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు తనకు దేవుడని, ప్రాణం ఉన్నంత వరకు ఆయనకు విదేయుడిగా ఉంటానని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయవాడ వెస్ట్ లేదా అనకాపల్లి టిక్కెట్టు ఇవ్వాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేసానని తెలిపారు.అనకాపల్లి విషయంలో ఎవర్వెవరి పేర్లు విన్పిస్తున్నానయన్నారు.విజయవాడ పశ్చిమలో తాను తప్ప ఎవ్వరు సీటు ఆశించడం లేదని.అక్కడ తన గెలుపు ఖాయమని ఆయన వ్యాఖ్యానిం చారు. రాష్ట్రంలో దేశంలో సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడబోతున్నాయన్నారు. పార్టీ టిక్కెట్లు కీలకమైన విశ్వాసపాత్రైన వారికి ఇవ్వాలన్నారు.ఈ విషయాన్ని పార్టీ అధిష్టానానికి ఆయన సూచించారు. చివరగా తనకు టికెట్టు ఇచ్చినా ,ఇవ్వకపోయినా "జైచంద్రబాబు" అనే అంటానని ఆయన స్పష్టం చేసారు. పార్టీని ఎవ్వరైనా ఎమన్నా అంటే సహించేది లేదన్నారు.చంద్రబాబును అన్నా ఊరుకోనని తెల్చి చెప్పారు.

## ఇర్రిపాకలో అద్భుతం

### శివలింగం వద్దకు సర్పం

**జగ్గంపేట /గండేపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం ఇర్రిపాకలో అద్భుతం చోటు చేసుకుంది. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ తలపెట్టిన కోటి మట్టి శివలింగాల రుద్రాభిషేకం వద్ద జ్యోతిర్లింగాల ప్రాంగణంలోకి వచ్చిన సర్పం శివలింగంపై చుట్టుకుని పడుకుంది. ఈ వింతను చూడ్డానికి జ్యోతిర్లింగాల దగ్గరికి జనం పోటెత్తారు. ఈనెల 14వ తేదీన జ్యోతిర్లింగాల ప్రతిష్టను శ్రీ పీఠం పీఠాధిపతులు పరిపూర్ణానంద స్వామిజీ చేతుల మీదుగా మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు ప్రతిష్టించారు.



## ఎవరి చరిత్ర ఏంటో తెలుసుకుందాం రా!

# చంద్రబాబుకు కరణం బలరాం సవాల్

**ఒంగోలు, ప్రభాతవార్త** ఎవరి చరిత్ర ఏంటో 1975 నుండి ఎవరు ఎలాంటి వారో తేల్చుకునేందుకు సిద్దం.. అంటూ చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు సవాల్ విసిరారు. ఆదివారం ఒంగోలులోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎదుటి వారిపై నిందలు మోపే ముందు తామెంత సచ్చీలురో తెలుసుకోవాలని హితవు పలికారు. 1978లో నారా చంద్రబాబు నాయుడు ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవి ఇప్పించేందుకు ఎన్జీ రంగా గారితో పాటు తాను కూడా ఢిల్లీ వెళ్లి మరీ ప్రయత్నం చేసినట్లు తెలిపారు. చీరాల నియోజకవర్గంకు వెళ్లాలని తాను అనుకోలేదని, తనను వ్యక్తిగత దూషణలు చేసిన వారిపై గెలవడం ద్వారా తన ఈగోను సంతృప్తిపరుచుకునేందుకు తనను అక్కడికి పంపించారని చంద్రబాబుపై ధ్వజమెత్తారు. బల్లికురవ మండలంలో టీడీపీ కార్యకర్తలను హత్య చేస్తే కనీసం పరామర్శకు కూడా రాని చరిత్ర చంద్రబాబుదని దుయ్యబట్టారు. దివంగత స్పీకర్ కోడెల శివప్రసాద్‌రావు ఇబ్బందులకు గురైన సమయంలో ఆయనను పరామర్శించే సమయం కూడా చంద్రబాబుకు లేకపోవడం విచారకరమన్నారు. అటువంటి వ్యక్తి తానేదో ఎటువంటి మరకలు లేని నాయకుడిగా చెప్పుకుంటూ ఉండటం సిగ్గుచేటు అని అన్నారు. చీరాలలో అస్తవ్యస్తంగా, ఎవరు భరోసా కల్పించలేని విధంగా ఉన్న టీడీపీ కేడర్‌ను తాను ఒక్క తాటిపై తీసుకురాగలిగా 2019 ఎన్నికల్లో గెలవగలిగానని అన్నారు. 2014లో 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను టీడీపీలోకి తీసుకోవడంపై తానుఅభ్యంతరం వ్యక్తం చేశానని, పైగా ఆనాడు



జగన్‌మోహన్‌రెడ్డిని వ్యక్తిగత దూషణలు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు తనపై వ్యక్తిగత దూషణలు చేస్తున్నారంటూ వ్యాఖ్యానిస్తున్నారంటూ చంద్రబాబు మాట్లాడుతుండడాన్ని బట్టి చూస్తే తాను చేసింది మాత్రం మంచి ఇతరులు చేసింది ఏదైనా తప్పు అనే ఆలోచనతో చంద్రబాబునాయుడు ఉన్నాడని ఎద్దేవ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్యకర్తలే మా బలం మా దైవం అంటూ కల్లబొల్లి మాటలు చెప్పడం, వారిని పట్టించుకోకపోవడం చంద్రబాబు నాయుడుకి మొదటి నుంచి ఉన్న అలవాటేనని ఎద్దేవ చేశారు. డబ్బు సంచులు తీసుకువచ్చే వారికి ఇచ్చే ప్రాధాన్యత పార్టీలో ఏళ్ల తరబడి ఉంటూ సర్వం అనుకునే వారికి టీడీపీలో ఎప్పటికి ప్రాధాన్యత దక్కదని స్పష్టం చేశారు. తన రాజకీయ చరిత్ర గురించి, చంద్రబాబు నాయుడు రాజకీయ చరిత్ర గురించి ఏ ప్రదేశంలోనైనా ఏ సమయంలోనైనా చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. ఇంకొల్లు సభలో చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యల్ని పూర్తిగా ఖండిస్తున్నానని తాను ఇంతకంటే లోతుగా వెళ్తే చాలా విషయాలు బహిర్గతం చేయగలనని, అయితే ఇది సందర్భం కాదని అన్నారు.

## శ్రీదుర్గామల్లేశ్వరునికి శ్రీకాళహస్తీశ్వరుని పట్టువస్త్ర సమర్పణ

### కుంభాభిషేక మహోత్సవం పరిసమాప్తి



శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న శ్రీకాళహస్తీశ్వర స్వామి వార్ల దేవస్థానం చైర్మన్

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై కొలువైన దేవాది దేవుడు శ్రీ మల్లేశ్వరస్వామి వారి ఆలయ పునర్నిర్మాణ సందర్భంగా అయిదవ రోజైన ఆదివారం ఉదయం 8 నుండి 3 గంటల వరకు జరిగిన పలు వైదిక క్రతువుల్లో శాంతిపాఠము, గణపతి పూజ పుణ్యాహవచనం, అధివాస హోమాలు గర్తన్యాసము, ధాతున్యాసము భీజన్యాసము



కుంభాభిషేకాల్లో స్వర్ణగోపురం ప్రతిష్టించి అభిషేకిస్తున్న వేద అర్చకులు


రత్నన్యాసము యంత్ర స్థాపన, విగ్రహ స్థాపన, కళాన్యాసము, కళాహోమాలు, పూర్ణాహుతి అవభృతము కళ్యాణోత్సవం అనంతరం ఆశీర్వచనంతో ఆలయ పునర్నిర్మాణ నూతన ధ్వజస్తంభసహిత స్వర్ణశిఖర కుంభాభిషేక మహోత్సవ క్రతువు పరిసమాప్తి అయ్యింది. ధ్వజ స్తంబ ప్రతిష్ట కుంభాభిషేక తదితర కార్యక్రమాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు కంకణదారులై పాల్గొనగా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు విశేష దాతసంగా నరసింహారావు దంపతులు కార్యనిర్వాహణాధికారి కెఎస్ రామారావు దంపతులు, స్థానాచార్య శివప్రసాద్ శర్మ దంపతులు పాల్గొన్నారు. ఈ దైవిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మల్లాది విష్ణు మేయర్ భాగ్యలక్ష్మి ధర్మకర్తల మండలి సభ్యులు, దేవదయ శాఖ సిబ్బంది దేవస్థాన సిబ్బంది ప్రత్యేక అతిధులుగా విచ్చేశారు.

**శ్రీదుర్గామల్లేశ్వరునికి శ్రీకాళహస్తీశ్వరుని పట్టువస్త్ర సమర్పణ :** ఇంద్రకీలాద్రి శ్రీ దురా ్గమల్లేశ్వర స్వామివారికి శ్రీ భ్రమరాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివార్ల దేవస్థానం తరపున ఆలయ చైర్మన్ అంజూరి శ్రీనివాస్, అధికారులు, ప్రధానార్చకులు పట్టవస్త్ర సమర్పణకు విచ్చేయగా ఇంద్రకీలాద్రి ఈవో కెఎస్ రామారావు శ్రీ భ్రమరాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివార్ల దేవస్థానం వారికి ఆలయ మర్యాదలతో మంగళవాయిధ్యముల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికి శ్రీదుర్గమల్లేశ్వర స్వామివార్ల దర్శన ఏర్పాట్లు చేసి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## తెలుగు ప్రజల రుణం తీర్చుకునేందుకే ఆవిర్భవించిన టిడిపి

### రఘురామ్, రాజగోపాల్, కేశినేని శివనాథ్

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** తెలుగు ప్రజల రుణం తీర్చు కోవాలని అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని వ్యవస్థాపించారని నేతలు ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి సమగ్రాభివృద్ధికి పాటుపడు తున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పరిపాలన కొనసాగుతుందని, పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా



సోమవరం గ్రామంలో ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న నెట్టెం రఘురామ్, శ్రీరాం రాజగోపాల్, కేశినేని చిన్ని, బొద్దులూరి రామారావు.

అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), విజయవాడ టిడిపి నేత కేశినేని శివనాథ్ (చిన్ని) ముక్తకంఠంతో ఉద్ఘాటించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోగల నందిగామ మండలం సోమవరం గ్రామంలో ఆదివారం ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ వేడుక అట్టహాసంగా జరిగింది. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 15 కుటుంబాల వారు ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీలో చేరగా రఘురామ్, రాజగోపాల్, చిన్ని పార్టీ కండువాలతో స్వాగతించారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ స్త్రీలకు ఆస్థి హక్కు, బలహీన వర్గాలకు రాజకీయాల్లో ప్రాధాన్యత, కిలో రెండు రూపాయల పథకం వంటి ఎన్నో చారిత్రాత్మక కార్యక్రమాలకు ఎన్‌టిఆర్ శ్రీకారం చుట్టారన్నారు. అదే స్ఫూర్తితో నేడు చంద్రబాబు నాయుడు రాష్ట్ర కృషిచెయ్యాలని నేతలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ బొద్దులూరి రామారావు, పలువురు స్ధానిక నాయకులు పాల్గొన్నారు.

**జగ్గయ్యపేటలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం:** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఆదివారం నూతన జనసేన పార్టీ కార్యాలయాన్ని ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)తో కలిసి ప్రారంభించారు. కోదాడ రోడ్‌లోని ఏఎస్ఆర్ కాంప్లెక్స్‌లో జరిగిన ఈకారయక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు బోలియాశెట్టి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి, రామిశెట్టి తిరుమలదేవి, టిడిపి కౌన్సిలర్లు నకిరికంటి వెంకట్, పేరం సైదేశ్వరరావు, టిడిపి నేతులు వేదులాపురి సైదేశ్వరరావు, కర్ల జోజి, జనసేన నేతలు తుడుము శైలజ, ప్రియా, ఈమని కిషోర్, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

విద్యకు మించిన శక్తివంతమైనదేదీ లేదు.
అందుకే విద్యావంతుడు అజేయుడు.

-మాక్సింగోర్కీ

# కొత్త సర్కారుకు తప్పని రిగ్గింగ్ భయం!

ఎన్నికల్లో అక్రమాలు జరగడం, అధికారంలోకి వచ్చేందుకు అవసరమైన అన్ని అడ్డదారులు తొక్కడం ఇటీవలి కాలంలో కొన్ని రాజకీయ పార్టీలకు అలవాటుగానే మారిపోయింది. లేదా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చి తాము అధికారంలోకి రావడం తద్వారా విపక్ష గొంతును నొక్కివేయడం వంటివి ప్రపంచదేశాల్లో కొత్తేమీకాదు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతాయని చెపుతూనే అవసరమైనన్ని అక్రమాలు ఎన్నికల్లో జరుగుతుండటం ఇటీవలికాలంలో మనం చూస్తూనేఉన్నాం. అయినప్పటికీ కూడా స్వపక్షంమేలు కోసమో, లేక పార్టీ మెజార్టీకోసమో కానీ అవసరమైనన్ని అడ్డదారులన్నీ తొక్కుతున్నారు రాజకీయ పార్టీల నాయకులు. భారత్‌లో కొంతవరకూ నియంత్రణాత్మక వ్యవస్థలు కొనసాగుతున్నా ప్రస్తుత ప్రభుత్వం విపక్షాలను తొక్కిపెట్టేందుకు కేంద్ర దర్యాప్తుసంస్థలను ప్రయోగిస్తోందన్న వాదన పెరిగింది. సరిగ్గా మన పొరుగుదేశం పాకిస్థాన్‌లో కూడా ప్రస్తుతం ఇదే విధానం అమలవుతోందన్న వాదన అక్కడ కూడా వినిపిస్తోంది. మాజీ ప్రధాని పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ పార్టీ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్ పదవి నుంచి దిగిపోవడంతోపాటు ఆయన ఇప్పుడు సుమారు 175కిపైగా వివిధ అవినీతి, అక్రమాలు, అవకతవకలు కేసులు ఎదుర్కొంటున్నారు. ఎన్నికల్లోపోటీకి అనర్హత వేటుపడినప్పటికీ స్వతంత్ర అభ్యర్థులుగా ఆయన మద్దతుదారులు తమ సత్తాను చాటిచెప్పారు. సుమారు వందకు పైగా స్థానాలు గెలిచి ఏకైక అతిపెద్దపార్టీగా అవతరించింది. అయితే సంకీర్ణం వైపు అడుగులు వేయడం, పాక్ సైన్యం కూడా సంకీర్ణానికి మద్దతు ఇచ్చే సంకేతాలు ఇవ్వడంతోఇప్పుడు పాక్‌లో పాకిస్థాన్ ముస్లింలీగ్ నవాజ్‌పార్టీ, బేనజీర్‌భుట్టో స్థాపించిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీలు సంయుక్తంగా సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసాయి. అంతవరకూ బాగానే ఉంది. ఎన్నికల్లో భారీఎత్తున అవకతవకలు జరిగాయని సాక్షాత్తూ ఒక ఉన్నతాధికారి ఆరోపించారు. అంతేకాకుండా ప్రధాన ఎన్నికల కమిషనర్, పాక్ సర్వోన్నత న్యాయస్థానం ప్రధానన్యాయమూర్తిలప్రమేయం ఉందని చేసిన ఆరోపణలు సంచలనం కలిగించాయి. రావల్పిండి మాజీ కమిషనర్ లియాఖత్ ఆలీ ఛత్తా వ్యాఖ్యలు ఇటీవలి కాలంలో పాకిస్థాన్‌ను కుదిపేసాయి. అందులోనూ అధికార కూటమిని ఇబ్బందుల్లోకి నెట్టాయనే చెప్పాలి. ఎన్నికల్లో భారీఎత్తున రిగ్గింగ్‌కు పాల్పడ్డారని, ఈవారంలో జరిగిన ఎన్నికల్లో తమ పార్టీ మద్దతుదారులనే లక్ష్యంగా చేసుకుని రిగ్గింగ్‌కు పాల్పడినట్లు ఆరోపిస్తూ పెద్దఎత్తున నిరసనలకు దిగిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో ఓటమిపాలైన అభ్యర్థులు నిజానికి గెలవాల్సిన నేతలని లియాఖత్ ఆలి ఛత్తా పేర్కొనడం అధికార కూటమికి చిక్కులు తెచ్చింది. ఈ అవకతవకలన్నింటికీ తానే బాధ్యత వహిస్తానని ఇందులో చీఫ్‌జస్టిస్, ప్రధాన ఎన్నికల కమిషనర్ల ప్రమేయం ఉందని మరీ ఆరోపించారు. దేశానికి వెన్నుపోటు పొడవడం అనేది తనకు నిద్రపట్టని అంశంగా మారిందని చెపుతూ ఈ అన్యాయానికి తాను శిక్షార్హుడినేనని తనతోపాటు ఈ రిగ్గింగ్‌లో ప్రమేయం ఉన్న అందరిని కూడా శిక్షించాల్సిందేనని అన్నారు. ఎన్నికల్లో అవకతవకలకుగాను తనపై భరించలేని ఒత్తిడి వచ్చిందని, ఒకదశలో ఆత్మహత్యచేసుకోవాలనిపించిందని చెప్పాడంటే పాకిస్థాన్ ఎన్నికల్లో మొత్తం రిగ్గింగ్ భారీ ఎత్తున జరిగిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఎన్నికల్లో పిటిఐ మద్దతిచ్చినస్వతంత్రులు 101 మందికిపైగా గెలిచారు. 265మంది ఉన్న నేషనల్ అసెంబ్లీలో పిఎంఎల్ ఎన్, పిపిపిలు ఇతర స్థానాలను పంచుకోగా మరికొన్ని చిన్నపార్టీలకు కొన్నిస్థానాలు లభించాయి. వీటన్నింటినీ ఏకంచేసి నవాజ్‌షరీఫ్ సోదరుడు షెహబాజ్‌షరీఫ్ ప్రభుత్వం ఏర్పాటుచేసారు. అయితే ఇప్పుడు ప్రభుత్వమనుగడ ఎలా ఉంటుందన్నదే చిక్కుప్రశ్నగా మారుతోంది. సాక్షాత్తూ ఒక కమిషనర్‌స్థాయి అధికారిచేసిన ఆరోపణలకు విలువ లేదా? వీటిపై ప్రభుత్వ వ్యవస్థలు ఎలా స్పందిస్తాయి? పాక్ సుప్రీం చీఫ్‌జస్టిస్‌పైనే చేసిన ఆరోపణలకు ఆధారాలున్నాయా? వీటిపై ప్రభుత్వం ఏరీతిన స్పందిస్తుందన్నది ఇప్పుడు అంతుబట్టకుండా ఉంది. పిఎంఎల్, పిపిపి, ఎంక్యూఎం పార్టీలు మద్దతుతో ఏర్పడుతున్న సంకీర్ణ ప్రభుత్వంలో ఇప్పుడు ఈ ఆరోపణలకు బలంఉంటుందా అన్నదే ప్రశ్నార్థకంగా మారింది. పాకిస్థాన్‌లో గత పిటిఐ ప్రభుత్వ హయాంనుంచి కూడా ఎన్నికల నిర్వహణపై సందేహాలు మిన్నంటాయి. ఒకదశలో సైన్యం మళ్లీ పాలన పగ్గాలుచేపడుతుందన్న ఊహాగానాలు కూడా మెండుగా వచ్చాయి. అందుకు తగినట్లుగానే మొత్తం 13 పార్టీలు కూటమిగా ఏర్పడి నాటిప్రధాని క్రికెటర్ ఇమ్రాన్‌ఖాన్‌ను గద్దెదించేందుకు అవిశ్వాసం అస్త్రం ప్రయోగించి విజయం సాధించాయి. తమ ప్రభుత్వం కూల్చివేతలో విదేశీ శక్తుల ప్రచ్ఛన్న హస్తం ఉందని చెపుతూ వచ్చిన ఇమ్రాన్‌ఖాన్ తనవంతుగా పార్టీఉనికి, మనుగడకోసం పోరాటాలుచేస్తూనే ఉన్నారు. జైలునుంచే తన మద్దతుదారులను నిరసన ప్రదర్శనలు, ర్యాలీలో ఆందోళనలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపును అనుసరించి చేసిన ఎన్నికలప్రచారానికిఇమ్రాన్‌పై సానుభూతి పవనాలు కురిసినట్లు ఫలితాలు స్పష్టం చేసాయి. ఎన్నికలు ముగిసి, ఫలితాలు వెలువడి కొత్తప్రభుత్వం ఏర్పాటవుతున్న తరుణంలో ఒక కమిషనర్ చేసిన ఆరోపణలు ఇప్పుడు పగ్గాలుచేపట్టే పాలకులకు శిరోభారాన్ని పెంచేసాయి. ప్రభుత్వాన్ని నడిపించనున్న ఈ కొత్త పాలకులు ఈఆరోపణలపై ఏరీతిన స్పందిస్తారోకానీ, భవిష్యత్తులో విమర్శలతోనే కాపురం చేయాల్సిన పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయనడంలోఎలాంటి సందేహంలేదు.

ఎంత సైంటిస్ట్ అయినా ఫార్ములాస్‌తో మాట్లాడలేడు కదా! ప్రధానంగా భాష సహాయంతోనే మాట్లాడాలి.



ఐన్‌స్టయిన్

అదును తెలిసి వ్యవహరించటమంటే ఎంతో శ్రమను, సమయాన్ని, వ్యయాన్ని ఆదా చేయటమే.



ఆస్కార్‌వైల్డ్

## ప్రజావాక్కు



### ఎన్నికల బాండ్లు రహస్య బంధాలు

ఎన్నికలబాండ్లు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఇది పారదర్శక ఎన్నికలకు, ఓటరు హక్కులకు, పార్టీల మధ్యలెవెల్ ప్లేయింగ్‌కూ ఊతమిచ్చే మంచితీర్పు. ప్రజాస్వామ్యప్రియులు ఆహ్వానించదగ్గ పరిణామం. కేంద్రప్రభుత్వంప్రవేశపెట్టిన ఎన్నికల బాండు విధానం ఎన్నికల్లో నల్లధనం ప్రవాహాన్ని అరికట్టడానికి అంటూ ప్రవేశపెట్టబడింది. అయితే ఆ గమ్యానికి పూర్తి వ్యతిరేక దిశలో దాని గమనం సాగుతూ వచ్చింది. స్టేట్ బ్యాంకు ద్వారా వ్యక్తులు, సంస్థలు బాండ్లు కొని వాటిని తమకు నచ్చిన పార్టీకి ఎన్నికల విరాళంగా ఇవ్వడం ఈ విధానం. వారిపేర్లు, తీసుకున్నపార్టీపేరు రహస్యంగా ఉంటుంది. ఆ వివరాలు ఎవరికీ తెలియకపోయినా, ప్రభుత్వానికి అంటే పాలక పక్షానికి తెలుస్తుంది. అంటే ఎవరు ఎవరికి విరాళాలు ఇస్తున్నారో పాలక పక్షానికి ఎరుక అని తెలిసిన వాళ్లు సాధారణంగా ప్రతిపక్షానికి ఇవ్వడానికి భయపడతారు. లేదా పాలక పక్షానికి ఇవ్వడానికే మొగ్గు చూపుతారు. ఒకప్పుడు కంపెనీ లాభాల్లో ఏడున్నర శాతానికి మించి విరాళాలు ఇవ్వకూడదని ఉండేది. ఆ నిబంధనఎత్తేసినష్టాల్లో ఉన్నకంపెనీ అయినాఇవ్వొచ్చు. ఎంతైనా ఇవ్వొచ్చు. వివరాలు చెప్పక్కరలేదు అని మార్చారు.

-డా.డి.వి.జి శంకరరావు, విజయనగరం

### అతి విశ్వాసం

నరేంద్రమోడీ మూడోసారి గెలుస్తున్నారని హ్యాట్రిక్ పి.ఎమ్‌గా ప్రయాణం చేస్తారని, చాలా నమ్మకంతో చెప్పుకుంటున్నారు. ఎన్నికలు జరిగిపోయి నరేంద్రమోడీ ప్రధాని అయిపోయినట్టే మాట్లాడుతున్నారు. అయితే ముందు ముందు ఏం జరగనుందో ఓటరు మనసులో ఏముందో ఎన్నికల సమయం వచ్చేసరికి పరిస్థితులు ఎవరికి అనుకూలంగా ఉంటాయో ఎవరు చెప్పగలరు?

- మిథునం, హైదరాబాద్

### అందలమెక్కడమే లక్ష్యం

స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న ఆనాటి కాంగ్రెస్, కమ్యూనిస్టు నాయకులు నిస్వార్థపరులు. త్యాగబావులు, ప్రాణాలనుపణంగా పెట్టి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టినవారు ప్రజానాయకులు. ఇప్పుడు దేశాన్ని పాలిస్తున్న వారు ఫక్తు రాజకీయ నాయకులు. పదవులు, అధికారం కోసం ఏమైనాచేసేవారు. ఇలాంటివారిని ప్రజలు తిరస్కరించాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మకం

ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగవిరుద్ధమంటూ పేర్కొంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం. రాజ్యాంగం కల్పించిన భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు, సమాచార హక్కు చట్టంకి వ్యతిరేకం అని తీర్పు ఇవ్వడం అభినందనీయం. ఆయా పార్టీలకు ఇచ్చే విరాళాల జాబితా ఓటర్లు తెలుపాలని పేర్కొనడం ప్రజాస్వామ్య బలోపేతానికి మార్గం సుగమం అవుతుంది. పాలక పార్టీకి అజ్ఞాత కార్పొరేట్ దాతలు నిధులు అందించేందుకు ఉద్దేశించిన చిత్తశుద్ధిలేని, అనాలోచిత పథకం ఈ తీర్పుతో పూర్తిగా రద్దు అయింది. ఈపథకం అవినీతిని చట్టబద్ధం చేస్తున్నందున ఎన్నికల బాండ్లను ఆమోదించబోదంటూ ప్రారంభంలోనే. కొన్ని పార్టీలు ప్రకటించడం జరిగింది. ఇతర పిటిషనర్లతో కలిసి ఎన్నికల బాండ్ల పథకాన్ని సుప్రీంలో సవాలు చేసింది. ఎట్టకేలకు సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం అభినందనీయం. ప్రతి ఒక్కరూ ఈ తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ముందుంది మరో ఓటమి

కోరిక తీరకపోయినా అనుకున్నది జరక్కపోయినా మనిషి తీవ్ర నిరాశకు గురవుతారు. స్థిమితంగా ఉండలేడు. తలకిందులైపోతాడు. ఇలాంటి పరిస్థితుల్లోనే బి.ఆర్.ఎస్ పార్టీ ఉంది. శాసనసభ ఎన్నికల్లో ఓడిపోవటంతో ఆ పార్టీ నాయకులు అయోమయంలోపడిపోయారు. అందుకే కాంగ్రెస్ రెండు నెలలపాటున వారికి అయో మయంగా కనబడుతూ అంతా ఉల్టాపల్టాగా అనిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఓడితే వారి పరిస్థితి ఇంకెంత దారు ణంగా ఉంటుందో!

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### అల్లరి మూకలను శిక్షించాలి

ఊరి పెద్దలు తప్పు చేసే పిల్లలను దండించే రోజులు రావాలి. అప్పట్లో పెద్ద తప్పులు చేస్తే ఊరి నుండి బయటకు పంపించేవారు. ఆ రోజులు మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. అలాంటి రోజులే గొప్ప రోజులు. నేడు తప్పు చేసే పిల్లలను మందలించే పెద్దలు కరవైనారు. అందుకనే పిల్లలు అల్లరి రౌడీలుగా తయారవుతున్నారు. ప్రతిఒక్కరు గమనిస్తున్నారు. అల్లరి పిల్లలు మోటార్ బైక్ దొంగతనాలు చేయడం, పెట్రోలు దొంగతనాలు చేయడం, దారిలో ఆడవారి మెడలో చైన్ లాగి ఇబ్బందికి గురి చేయడం, దారిలో పోతున్న చదువుకునే ఆడపిల్లలను ఎగతాళి చేయడం అత్యధికంగా దారుణంగా ఉంది.

-కె. సుబ్బరాయుడు, కడప

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# జల జగడాలు రాజకీయ ప్రయోజనాల కోసమా?

**రాష్ట్రంలో కృష్ణాజలాల పంపిణీకి సంబంధించిన ఒప్పందాలన్నీ గత పదేళ్లకాలంలో తెరసా పాలనలో చేసుకున్నవేనంటూ రాష్ట్రనీటిపారుదల శాఖమంత్రివర్యులు అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శాసనసభ ముందుంచడంతో పాటు తెలంగాణ శాసనసభ కె.ఆర్.బి.యమ్ నిర్వహణను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించే ప్రసక్తే లేదంటూ తీర్మానం చేసి పంపడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శంగా భావించడంతప్పదు. ఐతే ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యను పరిష్కరించే అత్యున్నత రాజ్యాంగ వేదికగా గుర్తించబడిన చట్టసభకు ప్రతిపక్షనేత హాజరై తమపార్టీ వాదనను సాక్ష్యాధారాలతో రుజువు చేసే ప్రయత్నం చేయకపోగా మరుసటి రోజు రాష్ట్రంలోని ఓ జిల్లా కేంద్రంలోతమ పార్టీ జరపబోతున్న బహిరంగ సభలో పాలు పంచుకోవడం ద్వారా ప్రభుత్వ తప్పిదాలను బద్ధలు కొడతామని చెప్పడం ప్రజల సమస్యల పరిష్కారంపట్ల చిత్తశుద్ధితో కాకుండా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసం చేస్తున్నట్లుగా భావించక తప్పదనే భావన సర్వత్రా వెల్లివిరుస్తోంది.**



డాక్టర్ నీలం సంపత్

రాష్ట్రంలో గత డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో పదేళ్ళపాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన ఉద్యమ పార్టీని వివిధ కారణాల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కుద్వారా తిరస్కరించి అదే పదేళ్ల క్రితం తెలంగాణ రాష్ట్రాన్ని రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటు చేసిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అధికారాన్నిచ్చిన నేపథ్యంలో అసెంబ్లీలోపల, బయటఅధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఓ యుద్ధ వాతావరణం నెలకొన్న వైనం బహిరంగ రహస్యమే. ఆరు దశాబ్దాలుగా సమైక్యవాదుల పాలనలో చిక్కి పూర్తి వివక్షకు గురై అభివృద్ధికి నోచుకోని తెలంగాణ రాష్ట్రం ఉద్యమ పార్టీ నేతృత్వంలో గత పదేళ్లకాలంలో అభివృద్ధితో పరవళ్లుతొక్కుతూ బంగారు తెలంగాణగా రూపాంతరం చెందిందని ఆ పార్టీ వాదిస్తోంది. కాదు పరాయి పాలకుల పాలనలో కన్నా గత పదేళ్లపాటు కొనసాగిన బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ పూర్తిస్థాయి విధ్వంసానికి గురైనందునే చైతన్యవంతులైన రాష్ట్ర ప్రజలు వారిని తిరస్కరించి అధికారాన్ని తమకు అప్పగించినారంటూ కాంగ్రెస్ పార్టీ వాదిస్తోంది. తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రెండింటిని ఇప్పటికే అమలు చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వంద రోజుల్లో మిగతా గ్యారంటీలను గ్యారంటీగా అమలు చేస్తామని చేసినహామీకి వందశాతం కట్టుబడి వుంటామని కుండబద్ధలు కొడుతోంది. ఈ క్రమంలో ప్రారంభమైన నూతన ప్రభుత్వం తొలి అసెంబ్లీలో రాష్ట్రంలోని వివిధ శాఖల్లో గత పదేళ్లకాలంలో ఉద్యమపార్టీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, అందుకు ఉదాహరణగా ఆ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరంతోసహా ఇతర అనేకశాఖల్లో పెట్టిన పెట్టుబడులపై శ్వేతపత్రాన్ని విడుదల చేయడం గతంలో దీనికి ప్రతిచర్యగా విపక్షం సైతం బ్లాక్ పేపర్‌ని విడుదల చేయడంద్వారా తమను తాము సమర్థించుకుంటూ అధికారపక్షం ఎన్నికల్లో గెలుపుకోసం చేసిన ఆరు గ్యారంటీలతో పాటు ఇతర వాగ్దానాలను 420 వాగ్దానాలేనంటూ వాటిని నెరవేర్చాల్సిన బాధ్యతను ఇంకా నెరవేర్చడం లేదంటూ గోల చేస్తోంది. దానితోపాటు సభా నాయకుడ్ని శాసన సభలోపలా, బయటా పరుష పదజాలంతో దూషిస్తుండడంతో పాటు ఆ ప్రభుత్వం ఆరు నెలల్లో కూలిపోతుందని, మళ్లీ బి.ఆర్.యస్ పార్టీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందంటూ ఆ పార్టీముఖ్యనేతలు ఘోషిస్తుండడం ప్రజాస్వామ్యంలో ప్రజాభీష్టాన్ని అవమానించడమేననే సాధారణ సత్యం. దశాబ్దాల పాటు చట్టసభల్లో సభ్యులుగా కొలువు తీరినవారికి తెలియకపోవడం విషాదమేనని చెప్పక తప్పదు. రాష్ట్ర బడ్జెట్‌లో సింహభాగాన్ని ఆక్రమించుకొన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు, కోట్ల రూపాలయల అవినీతి, ఆర్థిక వనరుల దుర్వినియోగాన్ని, అందులో ఉద్యమనేత కుటుంబ జోక్యాన్ని ఎత్తిచూపుతూ ఒకప్పుడు ప్రధాన ప్రతిపక్షంతోసహా, మేధావులకు, బుద్ధిజీవులకు సైతం దానిని సందర్శించే వీలు లేకపోయిందని సత్యం లోకవిదితమే. కానీ నేడు పారదర్శకతకు పెద్దపీట వేస్తున్న రాష్ట్రపరిషత్తు సభ్యులతోపాటు ఎన్నికల్లో గెలిచి తమ ప్రతినిధులను చట్టసభలకు పంపలేని రాజకీయ పార్టీలు సైతం కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శనలో పాలు పంచుకోవాలని ఆహ్వానాన్ని అందించడం గమనార్హం. ఈ చర్యలకు ప్రతిచర్యగా ప్రధాన ప్రతిపక్షం తెలంగాణ ప్రజల నీటి అవసరాలకు గండి కొట్టి విధంగా నేటి రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా జలాల పంపణీలో




తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరగడానికి ఆస్కారంకలిగే ప్రజల నీటి అవసరాలకు గండికొట్టే విధంగా నేటి రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా జలాల పంపిణీలో తెలంగాణలో రాష్ట్రానికి అన్యాయం జరగడానికి ఆస్కారం కలిగే విధంగా కె.ఆర్.బి.యమ్ నిర్వహణను బేషరతుగా కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ రహస్య ఒప్పందాలు చేసుకున్నదంటూ ఆరోపణలు ప్రారంభించింది. ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు నదీ జలాలకొరతలో సతమతమయ్యే ప్రమాదం ముంచు కొస్తుందంటూ గగ్గోలుపెడుతోంది. రాష్ట్రంలో కృష్ణాజలాల పంపిణీకి సంబంధించిన ఒప్పందాలన్నీ గత పదేళ్లకాలంలో తెరసా పాలనలో చేసుకున్నవేనంటూ రాష్ట్రనీటిపారుదల శాఖమంత్రి వర్యులు అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శాసన సభ ముందుంచడంతో పాటు తెలంగాణ శాసనసభ కె.ఆర్.బి.యమ్ నిర్వహణను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించే ప్రసక్తే లేదంటూ తీర్మానం చేసిపంపడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శంగా భావించడంతప్పదు. ఐతే ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యను పరిష్కరించే అత్యున్నత రాజ్యాంగ వేదికగా గుర్తించబడిన చట్టసభకు ప్రతిపక్షనేత హాజరై తమపార్టీ వాదనను సాక్ష్యాధారాలతో రుజువు చేసే ప్రయత్నం చేయకపోగా మరుసటి రోజు రాష్ట్రంలోని ఓ జిల్లా కేంద్రంలోతమ పార్టీ జరపబోతున్న బహిరంగ సభలో పాలుపంచుకోవడం ద్వారా ప్రభుత్వ తప్పిదాలను బద్ధలు కొడతామని చెప్పడం ప్రజల సమస్యల పరిష్కారంపట్ల చిత్తశుద్ధితో కాకుండా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసం చేస్తున్నటుగా భావించక తప్పదనే భావన సర్వత్రా వెల్లివిరుస్తోంది. మరోవైపు నేడు రాష్ట్రంలో, దేశంలో అమలులోవున్న రాజ్యాంగ నిబంధనల ననుసరించి ఒకసారి ఎన్నికల్లో గెలిచిన రాజకీయపార్టీ ఏదైనా నిస్సందేహంగా ఐదేళ్లపాటు అధికారంలో కొనసాగే వెసులుబాటు వున్నప్పటికీ దానిని తోసిరాజని ఈ రాష్ట్రంలోని ప్రధాన పక్షంతో సహా పొరుగు రాష్ట్రపార్లమెంట్ సభ్యుడొకరు ఈ ప్రభుత్వం ఏడాది లోపే కూలిపోతుందని ప్రకటన చేయడం భారత రాజ్యాంగాన్ని, ఎన్నికల కమిషన్‌ను అపహాస్యం చేసేదిగా భావించక తప్పదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో ఆనాటి ఉద్యమనేత ఉపయోగించిన భాష ఉద్యమంలోపాలు పంచుకోవడానికి ప్రజలను సిద్ధం చేయడానికి ఎంతగానో ఉపయోగపడిందని అంగీకరించకతప్పదు. ఐతే ఆశ్చర్యకరంగా ఈధోరణి ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పలు సందర్భాల్లో ఇటు రాష్ట్రంలో ప్రతిపక్షపార్టీ నేతలను, అటు కేంద్రంలో మంత్రులనేకాదు. సాక్షాత్తు ప్రధానమంత్రిని సైతం ఉటంకిస్తూ ఉపయోగించేవరకూ దారితీసింది. దేశంలో ఉవ్వెత్తున ఎగసిపడిన రైతాంగ పోరాటంతోపాటు వరిధాన్యం కొనుగోలుపట్ల మన రాష్ట్రానికే చెందిన పార్లమెంటు సభ్యుడు, కేంద్ర మంత్రి నిష్క్రియాత్మక వైఖరిని ప్రశ్నిస్తూ ఆనాటి ముఖ్యమంత్రి ఉపయోగించిన ఓ అభ్యంతరకరమైన పదం కృష్ణాజలాల పంపిణీకి సంబంధించి కె.ఆర్.బి.యమ్ నిర్వహణను రాష్ట్ర ప్రజల ఆసక్తికి భంగం కలిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో ఒప్పందాలను చేసుకుందనే ఆరోపణల నేపథ్యంలో నేటి ముఖ్యమంత్రి నోటినుండి ఎలాంటి సవరణలు లేకుండా యధాతథంగా అదే పదం జాలువారడం జరిగింది. దీనికి స్పందనగా ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రభుత్వ విప్‌గా, ఎంపీగా పని చేసిన బిఆర్ఎస్‌కు చెందిన ఓ యువ రాజకీయ నాయకుడు ఓ ప్రెస్‌మీట్లో మాట్లాడుతూ అదే పదాన్ని అత్యంత పరుష పదజాలంలో సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రిని దూషించిన వైనంతో పాటు ఆయన గతంలో ఓ ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్‌లో చర్చాగోష్టి సందర్భంగా ప్రత్యర్థిపై విరుచుక పడిన సంఘటనను గుర్తుకు తెచ్చుకోవడం ద్వారా బుద్ధి జీవులేకాదు సామాన్య ప్రజలు సైతం ఆ భాషని అసహ్యించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో బహిరంగ సభల్లో, ప్రెస్‌మీట్లలో అధికార విపక్షపార్టీలకు చెందిన నాయకులు ఉపయోగిస్తున్న భాషను తప్పుపడుతూ కవులూ, సాహితీవేత్తలూ, బుద్ధిజీవులు అలాంటి అత్యంత అభ్యంతరకరమైన భాషను ప్రజాజీవనంలో నేతలు కొనసాగుతున్న వారెవ్వరూ ఉపయోగించకూడదంటూ తీవ్రంగా ఖండించడం గమనార్హం. మరోఅడుగు ముందుకేసి పత్రికలు, ప్రసారాల సాధనాలు సైతం నాయకులు ఉచ్చరిస్తున్న సదరు భాషను ప్రచురించకుండా, ప్రసారం చేయకుండా నిషేధించాల్సిందేనని చేసిన ప్రతిపాదన అభినందనీయమే ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో సామాన్య ప్రజలు సైతంవారిని ఈసడించుకుంటూ సదరు రాజకీయ నాయకులను నిర్ద్వంద్వంగా ప్రజా జీవనం నుండి వెలివేస్తారో లేదో కాలమే తేల్చిచెప్పాల్సి వుంది. ●

# పాక్‌లో ప్రభుత్వం మూన్నాళ్ల ముచ్చటేనా!

కనుమ ఎల్లారెడ్డి

మన పొరుగున ఉన్న దాయాది దేశం అనేక సవాళ్లు ఎదుర్కొంటోంది. మనం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అనుసరిస్తే, దానికి విరుద్ధంగా పాక్‌లో సైన్యం పెత్తనం ఉంది. సైన్యానికి అన్ని అధికారాలు ఇవ్వటంతప్పు. అధ్యక్షుడే సైన్యాధికారి అయినా భారత్‌లో ప్రభుత్వ ఏర్పాటులో అధ్యక్షుడు ఎక్కడా జోక్యం చేసుకోడు. మెజారిటీ పార్టీని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానిస్తాడు. అంతేకానఈ పాక్‌లో పేరుకు ప్రధాని అయినా అంతా సైన్యం అజమాయిషీలో జరుగుతుంది. ప్రస్తుతం పాక్‌లో ఎన్నికలు జరిగినా ఏ పార్టీకి సుస్పష్టమైన అధిక్యత లభించలేదు. పోటీ చేసిన ప్రధాన పార్టీలకు, మాదే అధికారం అని చెబుతున్న పార్టీలకు చుక్కెదురైంది. ఎన్నికల సర్వేలు పి.యం.యల్-యన్ పార్టీదే అధికారం అని చెప్పినా అది ఫలించలేదు. ఆ పార్టీకి కేవలం 75 స్థానాలే వచ్చాయి. ఫలితంగా ఇది ఇతర పార్టీలపై ఆధారపడవలసి వస్తోంది. ఈ దిశలో ఇమ్రాన్ పార్టీ 101 స్థానాలు గెలవడం గమనార్హం. అతిపెద్ద పార్టీఅదే. వాస్తవానికి ఇమ్రాన్‌పార్టీకి పి.పి.పి మద్దతు ఇచ్చి వుంటే పరిస్థితి మరోలాగా ఉండేది. కానీ అన్ని పార్టీలు ఇమ్రాన్ నేతృత్వంలోని తెహ్రీకు ఏ ఇన్సాఫ్ పార్టీని దూరం పెట్టాయి. ఆ పార్టీలు పాక్‌ను ఏ విధంగా సంక్షోభం నుంచి గట్టెక్కియాలి అని ఆలోచించడం లేదు అన్నట్లు కనిపిస్తోంది. అధికారం చేపట్టాలని ఆ పార్టీలు ఆసక్తి కనబరుస్తున్నాయి. పాక్‌లో ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరచినా అది ఎక్కువ కాలం మనజాలదు. అది తెలిసే నావాజ్ షరీఫ్ ప్రధాని పదవిపై ఆసక్తి కనపరచక అతని సోదరుడు అయిన షాబాజ్ షరీఫ్‌ను ప్రధాని చేయాలి అని ప్రతిపాదించాడు. ఇది కేవలం లోగుట్టే. నిజానికి నవాజ్ షరీఫ్ గద్దెనెక్కడం అటు బిలావల్ భుట్టో జర్దారీకి ఇష్టం లేదు. అందుకే తెరపైకి నవాజ్ తన సోదరుడిని ఎంపిక చేశాడు అనేది నిజం. సంకీర్ణం పాక్‌లో ఎక్కువ కాలం ఉండలేదు. మళ్లీ ఎన్నికలు రావచ్చు అనే సంకేతాలు కనిపిస్తున్నాయి. అదే నవాజ్‌కు కావాల్సింది. ఈసారి ఎన్నికల్లో మెజారిటీ సాధించవచ్చని అతని ఆలోచనగా ఉంది. ఇప్పుడు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా పార్టీలను బుజ్జగించడం, వారి కోరికలు తీర్చడం, కుర్చీని కాపాడుకోవడంతోనే కాలం సరిపోతుంది. ఇంకా దేశ సంక్షేమం, పౌరుల క్షేమం గురించి ఆలోచించే సమయం ఉండదు. అది ఎప్పటికైనా విదేశీ సహాయం ఆర్జించవలసిందే. ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ధనవంతులు కాలం నెగ్గుకొస్తున్నారు. కాని సామాన్యులు గడ్డు స్థితిని ఎదుర్కొంటున్నారు. పెరిగిన నిత్యావసరాలు ఒక కొలిక్కి రావడం లేదు. భారత్ అన్ని రంగాలలో ముందంజలో ఉంటే అది చూసి పాక్ తాళలేకపోతోంది. అందుకే భారత్ సహాయం కోరడంలేదు. పాక్ ఎక్కువగా అమెరికా, చైనాలపై ఆధారపడుతోంది. అమెరికా కంటే చైనా పైఎక్కువగా ఆధారపడింది. మా పార్టీ అధికారంలోకి వస్తేపాక్‌లో సంస్కరణలు మొదలుపెడతామని, సంక్షోభం నుంచి సంక్షేమ బాట పయనిస్తామని, దౌత్య మార్గాల ద్వారా దేశాల సహాయసహకారాలు తీసుకుంటామని భారత్ అని చెప్పక దేశాలు అనే మాట ఉపయోగించడంఅంటే పరోక్షంగా భారత్ సహాయం లభిస్తుందనే. ఒంటరిగా మెజారిటీ సాధిస్తేనే ఏపార్టీ అయినా దేశాభివృద్ధిపై, ప్రగతిపైదృష్టి పెడుతుంది. పాక్‌లో సంకీర్ణం ఎక్కువ కాలం మనుగడ సాగించలేదు. కారణం ఏమంటే నాయకులు భావాలు, ధోరణి అభిప్రాయాలు రకరకాలుగా ఉంటాయి. ఒకవేళ సంకీర్ణ ప్రభుత్వం నిర్ణీతకాలం వరకుఉంటే దేశానికి క్షేమం. కాని ఐదేళ్లు ఉంటుందా? మున్నాళ్ల ముచ్చటనా అనేది త్వరలోనే తెలుస్తుంది. ●

# సమాజంలో కుల వ్యవస్థ అంతర్భాగం!

పాకల శంకర్ గౌడ్

కులం అనేది సమాజంలోని వ్యక్తులను వివిధ సామాజిక దొంతరలుగా విభజించే వ్యవస్థ. కులవ్యవస్థ వ్యక్తి పుట్టుకతో నిర్ణయించబడిన వర్గ నిర్మాణం. వ్యక్తిగత జీవనశైలి ద్వారా సాధించే సామాజిక గౌరవం ద్వారా కులం ప్రాథమికంగా నిర్వచించబడుతుంది. భారత ప్రభుత్వం పార్లమెంటులో తెలిపిన వివరాల ప్రకారం దేశంలో 3000 కులాలు 25000 ఉపకులాలు ఉన్నాయి. నిజానికి భారతదేశంలో పనిచేస్తున్న కుల వ్యవస్థను జాతి అంటారు. సామాజిక చారిత్రక సిద్ధాంతం ప్రకారం భారతదేశంలో కులవ్యవస్థ ఆర్యుల రాకతో ప్రారంభమైంది. భారతదేశం మొట్టమొదటిసారిగా 1872లో జనాభా లెక్కలు ప్రారంభం అయ్యాయి. సామాజిక ఆర్థిక, కులగణన -ఎస్ఇ సిసి మొట్టమొదట 1931లో నిర్వహించారు. ఇది గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని భారతీయ కుటుంబాల ఆర్థిక స్థితుగతులపై సమాచారాన్ని సేకరించడం, లేమి సూచికలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుంది. 1941లో కూడా కులగణన చేయాలనే అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించిన సమాచారం సేకరించింది. కానీ రెండో ప్రపంచ యుద్ధంవల్ల ఆ సమచారాన్ని బయటపెట్టలేకపోయింది. 1951 తర్వాత జాతీయ ఐక్యతను పెంపొందించడానికి కులగణన సేకరణను నిలిపివేయాలనీ అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. 1951నుండి 2011 వరకు స్వతంత్ర భారతదేశంలోని ప్రతీ జనాభా గణనలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన సమాచారం సేకరించి ప్రచురించారు. దేశవ్యాప్తంగా బిసిలు 52శాతం ఉన్నారన్న మండల్ కమిషన్ రిపోర్ట్‌కూడా 1931 కులగణనన ఆధారంగా చేసుకుని చేసినవే. రిజర్వేషన్లు 50 శాతం ఉన్నారన్న మండల్ కమిషన్ రిపోర్ట్‌కూడా 1931 కులగణనన ఆధారంగా చేసుకుని చేసినవే. రిజర్వేషన్లు 50% దాటకూడదని నిబంధన దృష్టిలో ఉంచుకొని ఓబిసిలకు 27శాతం రిజర్వేషన్లను మండల్ కమిషన్ సిఫారసు చేసింది. నేషనల్ శాంపిల్‌సర్వే 2011-12 లెక్కల ప్రకారం అగ్ర కులాలతో పోల్చినప్పుడు బీసీఎస్సీ ఎస్టీ చాలా వెనుకబడిన వారు ఉన్నారని తెలుస్తుంది. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 2016-17 ప్రకారం దేశంలో 28 శాతం ప్రజలు మల్టీడైమెన్షనల్ పార్టీ పరిధిలో ఉన్నారు. ఎస్టీలు 50%ఎస్సీలు 33% ఓబీసీలు27% పేదరికంలో ఉన్నారు. నేషనల్ శాంపిల్ సర్వే 2017-18 ప్రకారం విద్యారంగంలో ఎస్టీలు 3% ఎస్సీలు 4% ఓబిసిలు 6జనరల్ క్యాటగిరి 12 % గ్రాడ్యుయేట్స్ ఉన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్స్‌లో జనరల్ కేటగిరీ 3% ఓబిసిలో 1% మాత్రమే ఉన్నారు. ఉపాధి రంగం జనరల్ కేటగిరిలో 30%ఓబిసిలో 20%



ఎస్టీలు 12శాతం మాత్రమే స్థిరమైన ఉద్యోగాలు పొందుతున్నారు. రోజువారి కూలీలు ఎస్టీలు 29% ఎస్సీలు 38% ఓబీసీలు 20% జనరల్ కేటగిరీలో 11% మాత్రమే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 2021 లెక్కల ప్రకారం 52.7% మంది జనరల్ కేటగిరి చెందిన వారే ఉన్నారు. అందులో కూడా అధిక వేతనం అందుకునే ఉన్నత ఉద్యోగాల్లో 64% పైగా జనరల్ కేటగిరి వారు ఉన్నారు. ఈ గణాంకాలన్నీ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సంస్థలు అధికారికంగా వెల్లడిం చినవే వీటిని క్షణ్ణంగా పరిశీలిస్తే అన్నిరంగాల్లో జనరల్ కేట గిరి వారితో పోల్చితే ఓబీసీలు ఎస్సీఎస్టీలు ఆర్థికంగా సామాజికంగా చాలా వెనుకబడ్డారని అర్థమవుతుంది. భార తీయ సమాజం సమగ్ర చిత్రాన్ని రూపొందిచాలన్న, సమా జంలో గల సామాజిక ఆర్థిక వెనుకబాటుతనాన్ని నిర్మూలిం చి అసమానతలు తగ్గించాలన్నా, దేశంలో కుల నిర్మూలన చేయాలన్నా వనరుల సమానపంపిణీ, పథకాల రూపకల్పనకు కులాల సమగ్ర సమాచారం అవసరం. ఆర్టికల్ 340 ప్రకారం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల పరిస్థితులను పరిశోధించడానికి, ప్రభుత్వాలు తీసుకోవలసిన చర్యలు సంబంధించి సిఫార్సులు చేయడానికి ఒక కమిషన్‌ను నియమించాలని ఆదేశించింది. 2018లో పార్లమెంట్ సాక్షిగా అప్పటి రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారత కులగణనను వ్యతిరేకిస్తుంది. 2021లో పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం రాబోయే జనాభా గణాల్లో ఎస్సీ ఎస్టీకుల గణన మాత్రమే చేస్తామనిస్పష్టం చేసింది. ఓబీసీలు కులగణన చేయబోమని స్పష్టంగా తెలియజేసింది. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లోతాము గెలిస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని బీసీల రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. 2011లో యుపిఎ హయాంలో కులగణన కోసం ప్రణాళికలు తయారుచేసే నిధులు కూడా కేటాయించింది. వామపక్ష పార్టీలైన సిపిఐ సిపిఎంలు కులగణ మద్దతుగా తీర్మానాలు చేశాయి. తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేస్తామని ప్రకటించారు. బీహార్ రాష్ట్రం జనవరి 2023లో మొట్టమొదట కులగణన చేసి ఫలితాలను ప్రకటించిది. రాష్ట్ర జనాభాలో మూడింట రెండు వందుల (63%) మంది 'వెనకబడిన' వర్గాలకు చెందిన వారున్నారని సర్వేలో తేలింది. కులగణన వల్ల సమాజంలో కుల వ్యవస్థనుబలోపేతం అవుతుందని, కులాల వారిగా ప్రజలను వర్గీకరించడం అంటే వ్యక్తిగత హక్కులు హరించడమే అని, కులాలను నిర్వచించడం కష్టమని ఇది సమాజంలో గందరగోళం, వివాదాలకు దారితీసి దేశ సమగ్రతకు భంగం కలిగిస్తుందనే వాదన కూడాఉంది. కుల గణనకు అనుకూలంగా, వ్యతిరేకంగా వాదనలు ఉన్నప్పటికీ, సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడానికి, వనరుల సమాన పంపిణీని నిరాధరించడానికి వెనుకబడిన కులజనాభా సమాచారం అవసరం. సమగ్రకులాల సమాచారం సామాజిక అసమానతలను పరిష్కరించడంలో, సమానత్వ సమాజాన్ని రూపొందించడంలో సహాయపడుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే ద్వారా కులాల వివరాలు సేకరించింది. దీనికి చట్టబద్ధత లేకపోవడంతో న్యాయస్థానంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనపై చట్టం చేసి సర్వే ప్రారంభించాలి. ●

# కాంగ్రెస్‌నుంచే జార్ఖండ్ సిఎంకు తలపోటు!



## ఎనిమిది మంది ఎమ్మెల్యేలు నిరసనగళం

**రాంచి, ఫిబ్రవరి 18:** జార్ఖండ్‌లోమరోసారి రాజకీయ సంక్షోభం తలెత్తే అవకాశాలున్నాయి. మంత్రివర్గంలో చోటు ఆశించి భంగపడిన ఎనిమిది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీకి చేరడంతో మళ్లీ కథ మొదటికి వచ్చింది. జార్ఖండ్ సిఎం చంపై సొరెన్‌కు కొత్త తలనొప్పి వచ్చిపడింది. తమ డిమాండ్లుపూర్తికాకపోతే బడ్జెట్ సమావేశాలకు కూడా తాము హాజరుకాబోమని కొందరు ఎమ్మెల్యేలు హెచ్చరించడంతో జార్ఖండ్ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఇడి కేసులో అరెస్ట్‌కావడానికి కొద్దిసేపటిముందే జార్ఖండ్ సిఎం పదవికి హేమంత్‌సొరెన్ రాజీనామాచేయడం ఆ తర్వాత చంపైసొరెన్ నేతృత్వంలో కొత్తసర్కారు జార్ఖండ్‌లో కొలువుదీరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సిఎం చంపై సొరెన్ మంత్రివర్గ విస్తరణచేసారు. మంత్రిపదవులు ఆశించి భంగపడ్డ కాంగ్రెస్ నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. జెంఎం, కాంగ్రెస్, ఆర్జేడి పార్టీలకూటమి ప్రభుత్వం కొనసాగుతోంది. కొత్తగా ఏర్పడిన మంత్రివర్గంలో జెంఎంఎంపార్టీకి చెందిన నలుగురు మంత్రులను తొలగించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్‌చేస్తున్నారు. ఈనెల 23 నుంచి ప్రారంభం అయ్యే శాసనసభ సమావేశాలుకూడా బహిష్కరిస్తామని సుమారు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చంపైసొరెన్‌కు అల్టిమేటమ్ ఇచ్చారు. అంతేకాకుండాఎనిమిది మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఢిల్లీకి చేరుకున్నారు. పార్టీ హైకమాండ్ వద్ద తమ నిరసన వ్యక్తం చేయాలని ఎమ్మెల్యేలు నిర్ణయించారు. జెంఎంఎంకు చెందిన ఆలంగిర్ ఆలమ్, రామేశ్వర్ ఓరోన్, బన్నాగుప్తా, బాదల్ పత్రలేఖక్‌లకు ఇటీవలే చంపై సొరెన్ తన కేబినెట్‌లో స్థానం కల్పించారు. ఈ నలుగురిపేర్లను ప్రకటించిన వెంటనే కాంగ్రెస్‌ఎమ్మెల్యేలు హెచ్చరికలుచేసారు. వారికి మంత్రిపదవులు ఇస్తే రాజ్‌భవన్‌లో జరిగే ప్రమాణ స్వీకారాన్ని బహిష్కరిస్తామని హెచ్చరించారు. సంకీర్ణ ప్రభుత్వానికి 476 మంది ఎమ్మెల్యేల మద్దతుండగా వారిలో 29 మంది జెంఎంఎం ఎమ్మెల్యేలు ఉన్నారు. మరో 17 మంది కాంగ్రెస్, ఆర్జేడిపార్టీలకు చెందినవారున్నారు. మొత్తం జార్ఖండ్ అసెంబ్లీలో 81 స్థానాలంటే 47 మంది ఎమ్మెల్యేల మద్దతుతో చంపై సొరెన్ అధికారంలో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ నేత గులాం అహ్మద్‌మిర్; జార్ఖండ్ పిసిసి చీఫ్ రాజేష్ అసంతృప్తి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సముదాయించే పనిలో ఉన్నారు. తమకు ఒక్కోడివిజన్‌నుంచి మంత్రిపదవికావాలని అసంతృప్త కాంగ్రెస్ ఎమ్మెల్యే కుమార్‌జైమంగళ్ స్పష్టంచేసారు. జార్ఖండ్‌లో ఐదు డివిజన్లను తాము కవర్‌చేస్తామని ఒక వ్యక్తికి ఒకేపదవి అన్న నిబంధన అమలుచేయాలని కోరారు. ఆలంగిర్‌ఆలం మంత్రివర్గంలో ఉంటే సీఎల్పీ పదవిని వదులుకోవాలని అన్నారు. రాష్ట్రకేంద్ర నాయకత్వం తమ మాటపట్టించుకోకపోతే రాజస్థాన్‌లోని జైపూర్‌కువెళ్లిపోతామని మరో ఎమ్మెల్యే అనూప్‌సింగ్ చెప్పారు. ఇప్పటికే 12 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ హైకమాండ్:కు లిఖితపూర్వకంగా డిమాండ్లకు సంబంధించిన లేఖను అందించారు.



# నంబర్‌వన్ పాపులర్ సిఎంగా నవీన్ పట్నాయక్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** దేశంలో అత్యంత పాపులారిటీ ఉన్న ముఖ్యమంత్రుల జాబితాలో ఒడిశా సిఎం నవీన్‌పట్నాయక్ అగ్రస్థానంలో నిలిచారు. ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ ఒకర్యాంకు దిగువకుచేరారు. ఒక ఆంగ్లపత్రిక సర్వేలో ఆసక్తికర అంశాలు వెల్లడి అయ్యాయి. భారత్‌లో అత్యధిక కాలం సిఎంగా ఉన్న నవీన్ పట్నాయక్ 562.7శాతం ప్రజాదరణతో అగ్రస్థానంలో ఉన్నారు. 2000నుంచి ఆయన ఈ పదవిలో కొనసాగుతున్నారు. 51.3శాతం పాపులారిటీతో ఉత్తరప్రదేశ్ సిఎం ఆదిత్యనాథ్ రెండోస్థానంలో ఉన్నారు.

2017 నుంచి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. అసోం సిఎం హిమంత బిశ్వశర్మ 48.6 శాతం ప్రజాదరణతో మూడోస్థానంలో ఉన్నారు. 2021లో ఆయన బాధ్యతలు చేపట్టారు. 42.6శాతంతో గుజరాత్ ముఖ్య మంత్రి భూపేంద్రపటేల్ నాలుగోస్థానంలో నిలిస్తే త్రిపుర సిఎంం మాణిక్‌సాహా 41.4శాతం ప్రజాదరణతో ఐదోస్థానంలో నిలిచారు. 2016లో కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరిన సాహా 2022లో సిఎం పీఠం ఎక్కారు.



## ఆధార్‌ను డీయాక్టివేట్ చేస్తోన్న కేంద్రం

### బెంగాల్ సిఎం మమత ఫైర్

**కోల్‌కత్తా, ఫిబ్రవరి 18:** బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ ఎన్నికలకుముందు పశ్చిమబెంగాల్‌లో ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేస్తోందని సిఎం మమతా బెనర్జీ ఆరోపించారు. దానివల్లప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరనీయడంలేదని విమర్శించారు. భీర్‌భూమ్‌జిల్లాలో నిర్వహించిన ఒక ప్రజాపంపిణ 'కార్యక్రమంలో సీఎం మమతా ఈమేరకు మాట్లాడారు. ఆధార్‌కార్డు లేకపోయినా లబ్ధిదారులకు తమ ప్రభుత్వ పథకాలను అందిచేస్తామని స్పష్టంచేసారు. మీరు జాగ్రత్తగా ఉండాలని, బెంగాల్‌లోని అనేక జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వం ఆధార్‌కార్డులను డీయాక్టివేట్ చేస్తోందని, ప్రభుత్వ పథకాలతో వాటిని డీలింక్ చేస్తోందని అన్నారు. అయితే ఏ ఒక్క లబ్ధిదారుడికి కూడా సంక్షేమఫలాలను దూరంచేయబోమని దీదీ అన్నారు. హరియాణా, పంజాబ్‌లలో రైతులు చేపడుతున్న ఆందోళనలు ప్రస్తావిస్తూ బెంగాల్‌లోని అన్నిదాతలకు ఎటువంటి సమస్యలు లేవని చెప్పారు. కర్షకుల నిరసనకు సెల్యూట్‌చేస్తున్నానని వారిపై దాడులను ఖండిస్తున్నానని తెలిపారు.

# పాక్ ఎన్నికల్లో రావల్పిండి రగడ



## దేశవ్యాప్తంగా 'ఎక్స్' సేవలు బంద్

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 18:** పాక్ ఎన్నికల్లో భారీగా రిగ్గింగ్ జరిగినట్లు ఆరోపిస్తూ.. సీనియర్ అధికారి రాజీనామా చేయడంతో పరిస్థితి ఒక్కసారిగా వేడెక్కింది. దీంతో సోషల్ మీడియాపై అప్రకటిత ఆంక్షలు అమలవుతున్నాయి. ఎన్నికల్లో అక్రమాల వ్యవహారంలో ఏకంగా సిఇసి, సిజె హస్తం ఉందని ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఆ దేశ ఎన్నికల కమిషన్ వీటిని తోసిపుచ్చింది. వీటిపై దర్యాప్తు చేయడానికి ఓ అత్యున్నత స్థాయి కమిటీని ఎన్నికల కమిషన్ నియమించింది. ఈ అంశంపై చర్చించేందుకు జరిగిన సమావేశంలో ఇసి సికిందర్ సుల్తాన్ రజా పాల్గొన్నారు. దర్యాప్తు నిమిత్తం ఏర్పాటు చేసిన కమిటీ ఆయా జిల్లాల్లోని ఎన్నికల అధికారుల వాంగ్మూలాలను నమోదు చేసుకొని మూడు రోజుల్లో నివేదికను ఎన్నికల కమిషన్‌కు అందజేయనుంది.

మరోవైపు ఈ ఆరోపణలను రావల్పిండి కమిషనర్ సయీఫ్ అన్వర్ జప్పా పూర్తిగా తోసిపుచ్చారు. తమ ప్రాంత ఎన్నికల్లో కేవలం సమన్వయం వరకే పరిమితం అవుతుందన్నారు. ముఖ్యంగా సైనిక నాయకత్వం కొలువుదీరి ఉండే రావల్పిండిలో దాదాపు 13 మంది అభ్యర్థులను బలవంతంగా విజేతలుగా ప్రకటించామని రావల్పిండి మాజీ కమిషనర్ లియాఖత్ అలి ఛత్తా ఆరోపించడం సంచలం సృష్టించింది.

**'ఎక్స్' సేవలకు అంతరాయం**

పాకిస్థాన్‌లో సామాజిక మాధ్యమం 'ఎక్స్' సేవల్లో తీవ్ర అంతరాయం ఏర్పడిందని నెట్‌బ్లాక్స్ అనే సంస్థ వెల్లడించింది. ప్రస్తుతం ఎన్నికల అవకతవకలపై దేశ వ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో ఈ పరిస్థితి తలెత్తడం గమనార్హం. ఎన్నికల్లో అవకతవకలపై ఓ సీనియర్ అధికారి రాజీనామా చేసిన తర్వాత ఇలా జరిగిందని ఆ సంస్థ వెల్లడించింది. ఈసారి ఎన్నికల్లో ఇమ్రాన్‌ఖాన్ నాయకత్వంలోని పిటిఐ మద్దతున్న 93 మంది అభ్యర్థులు అత్యధికంగా విజయం సాధించారు. వాస్తవానికి తమకు పూర్తి మెజార్టీ వచ్చినా.. ఫలితాలను ప్రకటించకుండా జాప్యం చేసి ఆపై తారుమారు చేశారని ఆరోపించారు. తాజాగా వీటిపై పిటిఐ ఆందోళనలు చేపట్టింది.

# హర్యానా, రాజస్థాన్‌లకు యమునా నదీజలాల సరఫరా

**ఛండీఘర్, ఫిబ్రవరి 18:** యమునా నదీజలాలను రెండు రాష్ట్రాలు పంచుకునేందుకు వీలుగా ఒప్పందం చేసుకున్నాయి. హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలు ఇందుకు సంబంధించి ఒక సమగ్ర నివేదికను రూపొందించుకున్నాయి. రాజస్థాన్ వాటా యమునా నదిని హత్నికుండ్ రిజర్వాయరునుంచి రాజస్థాన్‌కు పంపించేందుకు నిర్ణయించారు. జుంఝును, చురు ప్రాంతాలకు ఈ నీటిని సరఫరాచేస్తారు. హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మలు ఇందుకు సంబందించి ఒప్పందంపై సంతకాలుచేసారు. కేంద్ర జలశక్తిమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సమక్షంలో ఈచర్చలు ఒప్పందాలు జరిగాయి. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ నదీజలాల వాటా పంపిణీసమస్యకు పరిష్కారం లభించిందని, రాజస్థాన్‌లోని చురు, సికర్, ఝుంఝును ప్రాంతాలకు తాగునీటిని సరఫరాచేసేందుకు కూడా వీలవుతోందన్నారు. భూగర్భపైపులైన్ల ద్వారా ఈ నదీజలాలను పంపిణీచేయాలని నిర్ణయించారు. జులై నుంచి అక్టోబరు వరకూ 577 మెట్రిక్ క్యూబిక్ మీటర్లు పంపిణీచేస్తారు. 24వేల క్యూసెక్కుల జలాలు పూర్తిగా వినియోగించుకున్న తర్వాత ఢిల్లీ వాటాను హత్నికుండ్ మొదటిదశ ప్రాజెక్టుద్వారా పంపిణీ అవుతాయి. నాలుగునెలల్లోనే ఈ పంపిణ ఈప్రాజెక్టులకు సంబంధించి సమగ్ర నివేదికలు, డిపిఆర్‌లు తయారుచేయాలని నిర్ణయించారు.

ఎగువ యమునా బేసిన్, రేణుకాజీ, లఖ్వార్ కిషౌ వంటిప్రాంతాల్లో నీటిని స్టోరేజి చేయాలని నిర్ణయించారు. రాజస్థాన్, హర్యానా రాష్ట్రాలు యమునా జలాలను గరిష్ట స్థాయిలో వినియోగించుకునేందుకు ఈ ఒప్పందం జరిగిందని అధికారవర్గాలు తెలిపాయి.

## రష్యాలో పుతిన్ విమర్శకుల అంతుబట్టని మరణాలు!



**మాస్కో:ఫిబ్రవరి 18:** ప్రతిపక్ష నేత అలెక్సీ నవాల్ని మృతి ఇపుడుప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది ఆయన మృతికి పుతిన్ కారణమని ఆయన భార్య మద్దతురుల సహా అమెరికా, కెనడాదేశాలు ఆరోపించాయి. మరోవైపు రష్యాలో రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు వరుసగా ప్రాణాలు కోల్పోవడం అత్యంత మిస్టరీగా మారింది. పుతిన్ హయాంలో అనుమానాస్పద రీతిలోమృతిచెందిన వారు కోకొల్లలుగా ఉన్నారు. వారిలో ముఖ్యులు ఒకప్పుడు పుతిన్‌కు విధేయులు కూడా ఉన్నారు. రష్యన్ ఫెడరల్‌సెక్యూరిటీ ఏజెంట్‌గా పనిచేసిన అలెగ్జాండర్ లిట్వినెంకో 1999 మాస్కో అపార్టుమెంట్ బాంబు దాడులకు పుతిన్ కారణమని ప్రశ్నిస్తూ ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించేవారు. 2006లో లండన్‌లో ఇద్దరు రష్యన్ ఏజెంట్లతో కలిసి టీ తాగిన తర్వాత ఆయన మరణించారు. అలెగ్జాండర్ తాగిన టీలో విషం కలిపారన్న వాదనలు అప్పట్లో వినిపించాయి. కిరాయి సైన్యంగాపేరుపొందిన వాగ్నార్ గ్రూప్ అధినేత యెవగినీ ప్రిగోజిన్ పుతిన్‌పై తిరుగుబాటుతో అంతర్జాతీయంగా పాపులర్ అయ్యాడు. ఉక్రెయిన్‌పై యుద్ధంలో ఈ గ్రూప్ కీలకంగా ఉంది. గత ఏడాది చివరిలో రష్యా సైనిక నాయకత్వంపై ప్రిగోజిన్ తిరుగుబాటుచేయడం సంచలనం కలిగించింది. దీనిపై వెనక్కితగ్గిన ఆయన బెలారస్‌లో ఆశ్రయం పొందారు. పుతిన్ ప్రిగోజిన్‌మధ్య గొడవ సద్దుమణిగిందని బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో ప్రకటించారుకూడా ఆ తర్వాత కొద్దిరోజులకే ప్రిగోజిన్ విమాన ప్రమాదంలో మరణించారు. పైలెట్లు సహా ఆతడి అంగరక్షకులు పదిమంది ఈ ప్రమాదంలో మరణించారు. అలాగే రష్యా ప్రధానిగా పనిచేసిన బోరిస్‌పై 2015లో క్రెమ్లిన్ దగ్గర్లోని మాస్కో వంతెన వద్ద కొంతమంది వ్యక్తులు కాల్పులుజరపడంతో మృతిచెందాడు. ఈ ఘటనలో చెచెన్‌కు చెందిన ఐదుగురిని రష్యాభద్రతా బలగాలు అరెస్టుచేసాయి. అయితే దీనివెనుక ఎవరున్నారనేది మాత్రం కనిపెట్టలేకపోయాయి. 2014లో క్రిమియాను ఉక్రెయిన్‌నుంచి రష్యా స్వాధీనంచేసుకోడంపై ప్రతిపక్షాలు చేపట్టినినిరసనల్లో బోరిస్ పాల్గొన్నాడు. అంతేకాకుండా పుతిన్ నిర్ణయాలను తరచూ విమర్శించేవాడు. ఇక రష్యా జర్నలిస్టు అన్నాను 2006లో ఆమె అపార్టుమెంట్‌లో కొందరు దుండగులు అతికిరాతకంగా హత్యచేసారు. దేశాధ్యక్షుడు పుతిన్, చెచెన్ నాయకుడు రంజాన్ కదిరోవ్‌లపై తరచూ విమర్శలుచేసేవారు. అప్పట్లో అన్నా మృతి తర్వాత రష్యాలో పత్రికా స్వేచ్ఛపై పలువురు ఆందోళన వ్యక్తంచేసారు. వీరు మాత్రమే కాకుండా ఎందరో నాయకులు, వ్యాపారవేత్తలు అనూహ్యంగా ఆత్మహత్యలుపాలవగా మరికొందరు ప్రమాదాల్లోప్రాణాలు కోల్పోయారు.

రష్యా వ్యాపారవేత్త ఎంపీ ఆంటోవ్ 2022 డిసెంబరులో ఒడిశాలోని రాయగడ హోటల్‌లో మరణించారు. అంతకు కొద్దిరోజులముందు నౌకారంగ దిగ్గజ వ్యాపారవేత్త అలెగ్జాండర్ బుజెకోవ్ ఒక సబ్‌మెరైన్ ఫ్లోటింగ్ ఫంక్షన్‌లో హఠాత్తుగా మరణించారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరినలుక్ ఆయిల్ చైర్మన్ రావిల్ మాగ్నోవ్ గది కిటికీనుంచి దూకి ప్రాణాలు తీసుకున్నాడు. ఉక్రెయిన్‌తో యుద్ధంమొదలైన రెండోరోజే గ్యాజ్‌ప్రామ్ యూనిఫైడ్‌సెటిల్మెంట్ డిప్యూటి డైరెక్టర్ అలెగ్జాండర్ ట్యూల్కోవ్ అనుమానాస్పద స్థితిలోమరణించారు.





## ఖరీదైన కారులో వచ్చి బిజెపినేత మేక చోరీ

**నయారాయ్‌పూర్, ఫిబ్రవరి 18:** ఖరీదైన కారులో వచ్చిన కొందరు దుండగులు బిజెపి నేతకు చెందిన మేకను చోరీచేసారు. మటన్‌షాపు వ్యక్తికి దానిని అమ్మేశారు. అయితే అదృశ్యమైన తన మేకకోసం ఆ బిజెపి నేత పోలీసులకు ఫిర్యాదు చేసాడు. ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపూర్‌లో ఈసంఘటన జరిగింది. ఈనెల 8న 18 లక్షల విలువైన కారులో కొందరు వచ్చారు. బిజెపి నేత సురేష్‌గుప్తాకు చెందిన మేకను ఆయన ఇంటి నుంచి చోరీచేసారు. అనంతరం ఖరీదైన ఆ కారులో పారిపోయారు. దీనిపై సురేష్‌గుప్తా ఆయన కుటుంబానికి ఆమేకతో చాలా అనుబంధం ఉంది. కుటుంబంలో ఒకసభ్యుడి మాదిరిగా దాన్ని పెంచారని, అంత అనుబంధం ఉన్న 120 కిలోల బరువున్న మేక అదృశ్యంపై సురేష్‌గుప్తా పోలీసులకు ఫిర్యాదు చేసాడు. స్థానిక పోలీసులు అంతగా పట్టించుకోకపోవడంతో కొందరితో కలిసి అదనపు ఎస్పీని కలిసాడు.

దీనితో మేకను వెతికేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసారు. మరోవైపు ఆప్రాంతంలోని సిసిటివి ఫుటేజ్‌ను పరిశీలించిన పోలీసులు ఖరీదైన కారులో వచ్చిన వ్యక్తులు మేకను చోరీచేసినట్లు గుర్తించారు. 120 కిలోల బరువున్న మేకను మటన్‌షాపు వ్యక్తికి 27 వేలకు అమ్మేయగా దానిని కోసి మాంసంగా విక్రయించినట్లు దర్యాప్తులో తేలింది. మేకచోరీకి సంబంధించి ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసారు. అయితే తమ మేకను మటన్‌షాపులో అమ్మేయడందానిని కోసి మటన్‌గా విక్రయించినట్లు తెలుసుకున్న సురేష్‌గుప్తా కుటుంబం తల్లడిల్లిపోయింది.

## పోర్చుల్ ప్రధాని 'కోస్టా' రాజీనామా




**లిస్బన్, ఫిబ్రవరి 18:** పోర్చుగల్‌లో తక్షణ రాజకీయ పరిణామాలు శరవేగంగా మారిపోతున్నాయి. ఆదేశ ప్రధాన మంత్రి ఆంటోనియా కెఒస్టా రాజీనామాచేసారు. తనపై అవినీతి ఆరోపణలు వచ్చిన తరుణంలో ఆయన ఈ సంచలన నిర్ణయం ప్రకటించారు. గ్రీన్‌హైడ్రోజెన్ ప్రాజెక్టు, లిథియం గనుల కుంభకోణాలకు సంబందించి పోలీసులు ఆయన ఇంటిపై దాడులుచేసారు. ఆయనవద్ద ఉన్న చీఫ్ ఆఫ్ స్టాఫ్ సన్నిహిత సలహాదారుడిని కూడా అదుపులోకి తీసుకుని విచారణచేస్తున్నారు. ఈకేసులో భాగంగా తనపై దర్యాప్తు జరుగుతుండటంతో అవమానంగా భావించిన కోస్టా ప్రధానిపదవికి అకస్మాత్తుగా రాజీనామాచేసారు. అదేసమయంలో చట్టవిరుద్ధంగా తాను ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదని నిజాయితీగానే ఉన్నానని చెప్పారు. దర్యాప్తులో ఏంతేలినా తాను మళ్లీప్రధాని పదవిని చేపట్టనని తేల్చిచెప్పారు. మరోవైపు ఆయన రాజీనామాను ఆమోదించడం జరిగిందని పార్లమెంటును రద్దుచేసేప్రక్రియను కూడాప్రారంభించినట్లు దేశ అధ్యక్షుడు మార్సెలో రెబెలో తెలిపారు. ఆంటోనియా కోస్టా ఆధ్వర్యంలో పోర్చుగల్ యూరోపియన్ ఎంతో అభివృద్ధిని సాధించింది. దేశ ఆర్థికవ్యవస్థ ఐరోపా లోనే అత్యుత్తమ పనితీరుచూపింది. ఈ ఏడాది రెండుశాతం వృద్ధితో ముగుస్తుందని కూడా అంచనావేసారు. పర్యాటకరంగంతో పాటు సాంకేతికరంగాలుకూడా పరుగులు తీసాయి. దీనితో పెట్టుబడిదారులు పోర్చుగల్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిచూపుతున్నారు. ఇదంతా కోస్టా హయాంలోనే జరిగింది. కానీ అవినీతి ఆరోపణలు ఆయన్ను చుట్టుముట్టాయి. అందుకే అవమానభారంతో ప్రధాని పదవినుంచి తప్పుకున్నారు. కాగా 2015నుంచి అధికారంలో ఉన్న కోస్టా తొలుత వామపక్ష పార్టీలతో సంకీర్ణానికి నాయకత్వం వహించారు.

అనంతరం మైనార్టీప్రభుత్వం నడిపించారు. 2022లోజరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీకి సంపూర్ణ మెజార్టీని సాధించి ఏకైక అతిపెద్దపార్టీప్రభుత్వంగా పదవినిచేపట్టారు.

## జైనముని విద్యాసాగర్ మహరాజ్ కన్నుమూత

### ప్రధాని మోడీ సంతాపం



జైనముని ఆశీస్సులందుకుంటున్న ప్రధాని మోడీ (ఫైల్)

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 18:** జైనమత గురువు, నగ్నముని ఆచార్య విద్యాసాగర్‌జీ మహరాజ్ ఇకలేరు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దొంగార్‌గఢ్‌లోని చంద్రగిరి తీర్థంలో మూడురోజుల క్రితం సజీవ సమాధి అయిన ఆయన శనివారం మధ్యాహ్నం 2.35 గంటలకు తన దేహాన్ని విడిచివెళ్లారు. సజీవసమాధిలోకి వెళ్లినప్పటి నుంచి దేహాన్ని విడిచే వరకు ఆయన నిరంతరాయ నిశ్శబ్దాన్ని పాటించారు. ఆచార్య విద్యాసాగర్ మహరాజ్ మరణవార్త ఆదివారం ఉదయం వెలుగులోకి రావడంతో జైనమతానికి చెందిన ప్రజలు తండోపతండాలుగా ఆయన సమాధిని దర్శించేందుకు తరలివెళ్తున్నారు.

విద్యాసాగర్ మహరాజ్ గురువు జ్ఞాన్‌సాగర్ మహరాజ్ కూడా తన 77వ యేట చంద్రగిరి తీర్థంలోనే సజీవంగా సమాధిలోకి వెళ్లి మూడు రోజులకు దేహాన్ని విడిచారు. సజీవ సమాధికి మూడు రోజుల ముందే విద్యాసాగర్ మహరాజ్ కూడా జ్ఞాన్‌సాగర్ మహరాజ్ జైనమత గురువు స్థానాన్ని కట్టబెట్టారు. అప్పటికి విద్యాసాగర్ మహరాజ్ వయసు 26 యేళ్లు. ఇప్పుడు విద్యాసాగర్ మహరాజ్ కూడా సజీవ సమాధికి ముందు తన శిష్యుల్లోంచి ఒకరిని తదుపరి ఆచార్యగా ప్రకటించారు. నిర్యాపక శ్రామన్ ముని సమయ్‌సాగర్‌కు ఆచార్య హోదా కట్టబెట్టారు.

కాగా, గత యేడాది నవంబర్ 5న ప్రధాని నరేంద్రమోడీ విద్యాసాగర్ మహరాజ్‌ను దర్శించుకుని ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. విద్యాసాగర్ మహరాజ్ 1946 అక్టోబరు 10న కర్ణాటక రాష్ట్రం బెల్గాం జిల్లాలోని సదల్గా గ్రామంలో జన్మించారు. ఆయనతో ముగ్గురు అన్నలు, ఇద్దరు అక్కలు ఉన్నారు. అందరూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతోనే గడిపారు. దాదాపు 500 మందికిపైగా ఆయన దగ్గర శిష్యరికం చేశారు. కాగా, విద్యాసాగర్ మహరాజ్ మరణవార్త తెలియగానే ఛత్తీస్‌గఢ్ సిఎం విష్ణుదేవ్ సాయ్ సోషల్ మీడియా ద్వారా తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

**ప్రధాని మోడీ సంతాపం**

ఆచార్య విద్యాసాగర్ మహరాజ్ మరణవార్త తెలుసుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ సంతాపం వ్యక్తం చేశారు. 'ఆచార్య విద్యాసాగర్ మహరాజ్ మరణం దేశానికి తీరనిలోటు. ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం కోసం ఎంతో కృషి చేశారు. ఆయన సేవ చిరస్మరణీయం. పేదరిక నిర్మూలన, సమాజ ఆరోగ్యం, విద్యను ప్రోత్సహించడానికి జీవితాన్ని అంకితం చేశారు. గతేదాది ఆయనను కలిసి ఆశీస్సులు తీసుకోవడం నా అదృష్టం. సమాజాభివృద్ధికి ఆయన అందించిన సహకారం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినిస్తుంది' అని 'ఎక్స్' వేదికగా ప్రధాని పేర్కొన్నారు.

## మాజీ బాయ్‌ఫ్రెండ్‌ను కాల్చి చంపిన యుఎస్ మహిళా జడ్జి

**వాషింగ్టన్,ఫిబ్రవరి 18:** అమెరికాలోనిపెన్సిల్వేనియాలో మహిళా జడ్జి ఆమె మాజీ బాయ్‌ఫ్రెండ్ నిద్రిస్తుండగా ఆతని తలలోకి కాల్పులు జరపినట్లు పోలీసులు అభియోగాలు మోపారు. కేపు అఫిడవిట్‌ప్రకారం ఈ సంఘటన ఈనెల 9వ తేదీ జరిగింది. హ్యారిస్‌బర్గ్‌లోని ఒక ఇంట్లో బాధితుడు మిచెల్ మెక్‌కాయ్ మెజిస్ట్రీరియల్ జిల్లాజడ్జి సోన్యా మెక్‌నైట్‌తో ఏడాదిపాటు చేసిన సంబంధానికి ముగింపు పలికేందుకు సిద్ధం అయ్యాడు. 54 ఏళ్ల మెక్‌కాయ్ తన బాయ్‌ఫ్రెండ్‌తో సంబంధం ముగిసిన తర్వాత మెక్‌నైట్‌ను తన ఇంటినుంచి వెళ్లిపోవాలని పదే పదే కోరింది. రెస్టారెంట్‌నుంచి ఆతడు ఇంటికి వచ్చాడని, ఆమెను ఇంటినుంచి పంపించేసేందుకు ఆమె తల్లి సాయం తీసుకుంటున్నట్లు చెప్పడంతో మెక్‌కాయ్ ఆగ్రహంతోఊగిపోయింది. అయితే తాను నిద్రపోతున్నానని, మెక్‌నైట్ పెద్దగాఅరుస్తు కేకలుపెడుతున్నాడని, గాయంతో ఉండటంతో 911కి కాల్‌చేసినట్లు చెప్పింది. అంతేకాకుండా పరీక్షల్లో వైద్యులు మెక్‌నైట్‌కు బుల్లెట్ గాయంతగిలిందని, ఆ కాల్పులవల్లనే ఆతడు ఒకకంటికి పూర్తిగా గుడ్డి వాడుగా మారిపోయాడని తెలిపారు. బాధితుడు తనకు తాను కాల్చుకోలేదని, మెక్‌కాయ్ చేతికి గన్‌షాట్ అవశేషాలు ఉన్నాయని గుర్తించారు. అందువల్లనే ఆమెను అరెస్టుచేసి ఫస్ట్‌డిగ్రీ హత్య ఆరోపణలు నమోదుచేసామని, హింసాత్మకంగా వేధించిందన్న ఆరోపణలతో కేసులు నమోదుచేసినట్లు పోలీసులుతెలిపారు. డాఫిన్‌కౌంటీకి ఎంపికయిన జడ్జిగా ఆమె హోదాను సస్పెండ్‌చేసారు.

## ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లపై కేంద్రానికి నోటీసులు

**భోపాల్, ఫిబ్రవరి 18:** ఆర్థికంగా వెనుకబడిన తరగతులు అంటే ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లపై మధ్యప్రదేశ్ హైకోర్టు కీలక వ్యాఖ్యలుచేసింది. ఆర్థికంగా వెనుకబడిన జనరల్ కేటగిరీ కులాల వారికి మాత్రమే ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు వర్తిస్తాయా అని కేంద్రాన్ని ప్రశ్నించింది.

ఇతర కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు వర్తించడంలేదని అడ్వకేట్స్ యూనియన్ ఫర్ డెమొక్రసీ అండ్ సోషల్ జస్టిస్ సంస్థ మధ్యప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఆపిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది.

ఈ డబ్ల్యుఎస్ రిజర్వేషన్లు కేవలం జనరల్‌కేటగిరీ అభ్యర్థులకే వర్తిస్తాయా లేదంటే ఇతర కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి కూడా వర్తిస్తాయా అనే విషయంలో స్పష్టత ఇవ్వాలంటూ చీఫ్‌జస్టిస్ రవి విజయమలిమత్ జస్టిస్ విశ్‌మిశ్రాలతోకూడిన ధర్మాసనం కేంద్రప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఆరువారాల్లో స్పందన తెలియజేయాలని కోరింది.

# రూ.4కోట్లతో శివయ్య ఆలయ లీకేజీల కట్టడి

## పనులకు శ్రీకారం: శాస్త్రోక్తంగా పూజలు



ఆలయం పైభాగంలో లీకేజీల అరెస్టు పనులను చేపట్టిన పూణే నిపుణులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో వెలసిన అతి పురాతనమైన పంచభూతలింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసని దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీ శ్వరాలయం సుమారు వెయ్యి సంవత్స రాలకు ముందు నాటి ఆలయం. ఈ ఆలయాన్ని 1905లో అప్పటి తమిళనాడుకు చెందిన నాటుకోటు చెట్టియార్లు మరమ్మత్తులు చేపట్టారు. తరువాత ఆలయ నిర్మాణానికి సంబందించి ఎవ్వరూ పట్టించుకోలేదు. గత 20సంవత్స రాలు గా శ్రీకాళహస్తీశ్వరాలయ ఉపరితలంలో లీకేజీలు వెలుస్తున్నాయి. వర్షా కాలం ఆలయంలో జారుడు బండగామారుతుంది.

**అంజూరు చొరవ:** వైకాపా అధికారంలోకి వచ్చాక 2022లో స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి పట్టుబట్టి ధార్మిక కార్యక్రమాలపై అవగాహన ఉన్న యువకుడు అంజూరు తారక శ్రీనివాసులుకు ధర్మకర్తల మండలి పగ్గాలను పట్టించారు. ఈ నేపథ్యంలోనే ఆలయం ఉపరి తలంలో ఏర్పడ్డ 'లీకేజీలు' అరెస్టుకు పటు బట్టారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర పూణేకు చెందిన ఆర్కాలజిస్ట్ శాఖకు చెందిన ఐటి నిపుణులు బాంబవత్తు కన్స లైంట్స్ ను సంప్రదించారు. ఆ శాఖ నిపుణులు పరిశీలించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ఉపరితలంలో లీకేజీలు అరెస్టుకు సంబధించి సుమారు రూ. 4కోట్లు కావాలని ప్రతిపాదించారు. ఈ నిధులను ఉత్తరాదేవి ఛారిటబుల్ అండ్ రిసేర్చ్ ఫౌండేషన్ అధినేత బి.వెంకటేశ్వరరావు వారి సొంత నిధులతో లీకేజీల అరెస్టుకు ముందుకు వచ్చారు. వారు వచ్చినపుడు వారికి సుదర్శనం ఏర్పాటు చేసిన చైర్మెన్ చొరవకు సంతసించిన వెంకటేశ్వరరావు కుటుంబం లీకేజీల అరెస్టుకు సంబధించి సొంత నిధులు అందించటానికి ముందుకు వచ్చారు. ప్రస్తుతం లీకేజీల అరెస్టుకు సంబధించి పురాతన కాలంలో ఆచరించిన విధానాలను అచరించాలని సూచించారు. కాంక్రీట్ పద్ధతిలో కాకుండా సంప్రదాయ పద్ధతిలో చేపట్టాలని సూచించిన మేరకు వారు అంగీ కరించారు.

ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులతో పాటు ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఇఇ నూకారత్నం, ఎఇఓ ధనపాల్, ఏఇఇ శివకిషోర్, టెంపుల్ ఇన్సెపెక్టర్ హరియాదవ్, వర్కింగ్ ఇన్సెపెక్టర్ ప్రతాప్, బాలాజి తదితరులు పాల్గొన్నారు.



# రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు

## సామాన్య భక్తుల పరిస్థితి అగమ్యగోచరం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీ శ్వరాలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. ఓ వైపు ఆదివారం భక్త జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. దాంతో ఎటు చూసినా భక్త జనులే కనబడ్డారు. అయితే ఆలయంలో నిబంధనలు కొందరికే పరిమితంగా మారింది. ఆదివారం ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు పాతిక వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు తెలిపారు. ఇక ప్రతి ఒక్కరు టిక్కెట్లు తప్పని సరిగా కొనాలనే నిబంధనలతో కొంత రాబడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆదివారం సుమారు 5 వేల మంది దర్శనం ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు. కాగా ఆలయ భద్రతకు సంబంధించి ఆదివారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు. కొత్తగా నియమించబడిన ఇఓ నాగేశ్వరరావు ఇక్కడి పరిస్థితిపై సమీక్షిస్తున్నారు. భక్తుల తాకిడిని గమనించి పర్యవేక్షిస్తున్నారు.

**గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది. ఆదివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2541 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1110, రూ.1500ల టిక్కెట్లుతో 283మంది., రూ.2500ల టిక్కెట్లు 214, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 76 మంది పూజలుజరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది. ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 75 మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రా భిషేకం 37. రికార్డు స్థాయిలో నిర్వహించారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలు సుమారు 5వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిటితో కిట కిట లాడింది.

# అంబేద్కర్‌కు వైఎస్సార్సీ చేసిన అవమానాన్ని దళిత జాతి క్షమించదు

## టిడిపి నేత, మాజీ మంత్రి కెఎస్ జవహర్



**అమరావతి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** అంబేద్కర్ విద్యకు తమ అధినేత చంద్రబాబు 5 వేల మందిని విదేశాలకు పంపారని, జగనన్న విదేశీ విద్యకు 5 ఏళ్ల పాలనలో విదేశాలకు పంపించింది 300మందిని మాత్రమే అని మాజీ మంత్రి, టిడిపి నేత కెఎస్ జవహర్ తెలిపారు.. అంబేద్కర్ పేరుకన్నా డబ్బే ఎక్కువ అంటూ జగన్ తన మనసులోని మాటను జూపూడి బహిరంగ పరిచారని అనానరు. అంబేద్కర్ విదేశీ విద్య పథకంలో అంబేద్కర్ పేరు తొలగించి ఆ స్థానంలో జగనన్న విదేశీ విద్యగా మార్పు చేయటాన్ని సమర్థించుకోవటాన్ని జూపూడి ఆత్మవంచన చేసుకుని దిగజారుడు వాదం తెరపైకి తెచ్చారన్నారు. జగన్ రెడ్డి దొడ్డిలో డబ్బుకు తప్ప మనుషలకు, మహాత్ములకు విలువ లేదన్నారు. జగన్ ధన ఉన్మాది ప్రభావంతో జూపూడి ప్రభాకర్ అంబేద్కర్ కన్నా డబ్బే ఎక్కువ అంటూ జగన్ మనసులోని మాటను బహిరంగ పరిచారన్నారు. పిడికెడు ఆత్మగౌరవం కోసం దళితులు ఆత్మ బలిదానాలకు సైతం వెరవకుడా పోరాడుతున్న సమయంలో ఇలా అంబేద్కర్‌ను అవమానపరచటం దళిత ద్రోహం అవుతుందన్నారు. చంద్రబాబు అంబేద్కర్ విదేశీ విద్య పథకం ప్రవేశపెట్టి తన ఐదేళ్ల పాలనలో ఐదువేల మందిని ఉన్నత విద్యకు విదేశాలకు పంపారన్నారు.. దళితుల్ని వారి కాళ్లపై నిలబెట్టారని తెలపిఆరు. జగన్ అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని రద్దుచేశారన్నారు.

దళితులు నిలదీయటంతో అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్య పథకం అని పేరు మార్చి కేవలం ఐదేళ్ల పాలనలో మూడు వందల మందిని మాత్రమే విదేశాలకు పంపారని అన్నారు. అనేక షరతులు పెట్టి పేదల దళితుల్ని విదేశీ విద్యకు దూరం చేశారని విమర్శించారు. ఏరకంగా చూసినా , జగన్ చేసింది దళిత ద్రోహమే అని అన్నారు.. దీన్ని నిలదీయకుండా అబద్ధాలతో సమర్ధించటం ఆత్మవంచన మాత్రమే జవహర్ పేర్కొన్నారు. అంబేద్కర్‌కు వైకాపా చేసిన అవమానాన్ని దళిత జాతి క్షమించదని జవహర్ తెలిపారు.

# జగన్‌కు చంద్రబాబు ఫోబియా: మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి



**అమరావతి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌కు చంద్రబాబు ఫోబియో పట్టుకుందని టిడిపి నేత, మాజీ మంత్రి అమర్ నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. 'సిద్ధం' అంటూ సభ పెట్టి గంట ప్రసంగంలో 300 సార్లు చంద్రబాబు నామస్మరణతోనే ఆయనకు సరిపోయిందన్నారు. తన పాలన గురించి చెప్పటానికి ఏమీ లేనపుడు ..ఇలాంటి తప్పుడు ప్రచా రాలకు దిగటం జగన్‌కు 'వెన్నతో పెట్టిన విద్య' అని అమర్ నాథ్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# పురాతన ఆలయాలకు నూతనత్వం కల్పించాలి

## ఆధ్యాత్మిక శోభతో విలసిల్లిన కోరుకొండ

## భక్తులనుద్దేశించి అనుగ్రహ భాషణం చేసిన చినజీయర్ స్వామి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** కొత్త ఆలయాలను నిర్మించడం కంటే ఉన్న వాటికి నూతనత్వం, కల్పించడం, పురాతన ఆలయాల పునరుద్ధరణ చేయడం అవసరమని త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామి అన్నారు. కోరుకొండ గ్రామంలో రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో చేపట్టిన పలు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చిన్నజీయర్ స్వామి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ పాల్గొన్నారు. ముందుగా మధురపూడి ఎయిర్‌పోర్టు నందు చిన్న జీయర్ స్వామికి ఎమ్మెల్యే రాజా ఘన స్వాగతం పలికి రోడ్డు మార్గం ద్వారా కోరుకొండ స్వగృహం చేరుకున్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా భక్తులకు తీర్థగోష్టి కార్యక్రమం చేపట్టారు. తిరుపతి తిరుమల దేవస్థానం మరియు శ్రీవాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక్క కోటి 40 లక్షల రూపాయలతో చేపడుతున్న శ్రీ రంగనాథ స్వామి ఆలయ పునం నిర్మాణంలో భాగంగా కళాపకర్షణ, బాలలయ మహా సంప్రోక్షణ ప్రతిష్ట కార్యక్రమం చిన్న జీయర్ స్వామి చేతులమీదుగా నిర్వహించారు. కోరుకొండ గ్రామ అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్లు , సిసి డ్రైన్లు 3కోట్ల 80లక్షలు రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు త్రిదండి చిన్న జీయర్ స్వామి మంత్రి శ్రీ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ చేతులమీదుగా శంకుస్థాపన చేశారు. అనంతరం 60 లక్షలతో కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ మెట్ల మార్గం పునరుద్దరణ పనులకు చిన్న జీయర్ స్వామి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కోరుకొండ ఆలయ ప్రాంగణం నందు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామిచే భక్తుల కోసం అనుగ్రహ భాషణం చేశారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ వైష్ణవ సంప్రదాయంలో ఎంతో విశిష్టత గల ఆలయాల్లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఒకటన్నారు. సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో ఈనెల 20 నుంచి మార్చి 1వ తేదీ వరకు రెండవ బ్రహ్మోత్సవాలు సమతా కుంభ్ జరపడానికి నిర్ణయం చేశారని, అక్కడికి వెళ్లాల్సి ఉన్నప్పటికీ కోరుకొండలో భగవంతుని సేవకు సంభవించిన కార్యక్రమాలు కావడంతో జక్కంపూడి రాజా ఆహ్వానం మేరకు వచ్చినట్లు ఆయన తెలిపారు.

కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి పరిచి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , అన్నవరం దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫొటో గ్రాఫర్‌పై వైఎస్సార్సీ కార్యకర్తలు దాడి



**అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త బ్యూరో :** రాప్తాడులో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభ సందర్భంగా ఒక దినపత్రిక ఫోటో గ్రాఫర్ కృష్ణపై వైసీపీ కార్యకర్తలు తీవ్రంగా దాడి చేశారు. ఈ సంఘటనలో తీవ్ర గాయాలైన కృష్ణను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యచికిత్స లు నిర్వహించి తర్వాత ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స లు నిర్వహిస్తున్నారు. దాడి జరిగిన సమయంలో కొందరు అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పటికీ అల్లరి మూకలు విడిచిపెట్టకుండా దాడికి పాల్పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. సభ బయట జనానికి సంబంధించి ఫోటోలు చిత్రీకరించే సమయంలోనే దాడి చేసినట్లు తెలుస్తోంది. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, టిడిపి నాయకులు జెఎం జకీవుల్లా, జెఎల్.మురలీ, రాయల్ మురళీ తదితరులు ఆసుపత్రికి వెళ్లి ఫోటోగ్రాఫర్ కృష్ణను పరామర్శించారు. ఈ సంఘటనను ఏపియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి అయూబ్‌తోపాటు, జర్నలిస్టు అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పున్నమిరాజు, రాష్ట్రప్రధాన కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, వేరువేరు ప్రకటనల్లో ఖండించారు. ఈ సంఘటనకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగకుండా అధికారులు గట్టిచర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ఫొటోగ్రాఫర్‌పై అల్లరిమూకల దాడిని ఖండిస్తున్నాం: లోకేష్

**అమరావతి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** అనంతపురం 'సిద్ధం' సభలో పత్రికా ఫోటో గ్రాఫర్‌పై వైకాపా అల్లరి మూకల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని ఆదివారం రాత్రి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిలోకేష్ పేర్కొన్నారు. 'సిద్ధం'సభకు సంబంధించి ఫొటోలు తీయటం నిషిద్ధమనా? నేరామా? అని ప్రశ్నించారు.. ఇది మీడియాపై జగన్ చేసిన ఫ్యాక్షన్ దాడి అని పేర్కొన్నారు. ఇవాళ ఒక పత్రిక ఫొటోగ్రాఫర్‌పై దాడి చేయించారని, ఒక పత్రిక,ఛానల్ యజమాని అయిఉండి లాంటి దాడులు ప్రోత్స హించటం,మీసంస్థల్లో పనిచేసే వారందరినీరిస్క్‌లో పెట్టటమే అవుతుందని లోకేష్ పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

## ఒకరికి తీవ్ర గాయాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** అయినవిల్లి మండలం మాగం నుండి అమలాపురం పల్సర్ మోటార్ సైకిల్‌పై వెళుతున్న ముగ్గురు యువకులు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కొబ్బరి చెట్టును ఢీకొనడంతో ఇద్దరు యువకులు మృతి చెందగా ఒక యువకుడు తీవ్రంగా గాయపడ్డారు.

సిరిపల్లి మునిపల్లి రోడ్‌లోని ముమ్మిడివరం మండలం అనాతపురం పంచాయతీ పరిధిలో గుబ్బల వారి పాలెం వద్ద ఆదివారం సాయంత్రం ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో అమలాపురంకు చెందిన అడబాల హర్ష (23) అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడిన కోమ్ముల హానీ (23) పెదపట్నం లంక మరో యువకుడు లోకేష్‌లను అమలాపురం తరలించగా కొమ్ముల హానీ ఆసుపత్రికి చేరే సమయానికి మృతిచెందగా లోకేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతిచెందిన అడబాల హర్ష మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ముమ్మిడివరం ఎస్సై డి.సురేష్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాప్తాడులో మీడియా ప్రతినిధులపై దాడి దుర్మార్గం

## నిందితులపై వెంటనే చర్యలు చేపట్టాలి: అచ్చెన్నాయుడు



**అమరావతి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన మీడియాను జగన్‌రెడ్డి కక్షతో కూలగొడుతున్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు.. రాప్తాడులో మీడియా ప్రతినిధులపై వైకాపా మూకలు దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.. మీడియా పై దాడి ఏంటని ఆయన నిలదీశారు.. జగన్ సభలకు ఆయన మీడియా , నీలిమీడియా తప్ప మిగతా మీడియా రాకూడదా? అంటూ నిల దీశారు.. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులపై దాడులు నిత్యకృత్యమయ్యాయని తెలిపారు.. వైకాపా పాలన వైఫల్యాలు, ఆపార్టీ నేతల అవినీతిని వెలికితీసిన వారిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొనానరు.. రాప్తాడు ఘటనలో నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయడు డిమాండ్ చేశారు.

# సిఎం సభలంటే ప్రజలు భయపడిపోతున్నారు

## బస్సులు లేక ప్రయాణికుల అగచాట్లు

### 'మండలి' మాజీ సభ్యుడు మంతెన సత్యనారాయణరాజు విమర్శ



**అమరావతి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** గతంలో ముఖ్యమంత్రులు బహిరంగ సభలు పెడితే ఏం చెబుతారు? అని ప్రజలు తండోపతండాలుగా సభలకు వెళ్లి వినేవారని, కానీ గత అయిదేళ్లుగా అటువంటి పరిస్థితి లేదని సిఎం సభ అంటే ప్రజలు భయబ్రాంతులకు గురికావాల్సి వస్తోందని 'మండలి' మాజీ సభ్యుడు మంతెన సత్యనారాయరాజు పేర్కొన్నారు. ప్రజారవాణా ఎక్కడికక్కడ స్థంభించి పోతోందన్నారు.. సుదూర ప్రాంతాలకు ప్రయాణికులు వెళ్లాలంటే బస్సు లు లేక అగచాట్లు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ ఇబ్బందితో ప్రజలు నరకం చూస్తున్నారని అనుభవిస్తున్నారని, మరోవైపు స్కూళ్లకు సెలవులు ఇస్తున్నారని చెప్పారు విద్యాసంస్థల బస్సు లు లాక్కొని ఇబ్బందులు పెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. ఏ ప్రాంతంలో సిఎం సభలు జరగుతుంటే ఆ దరిదాపుల్లో ఉన్న విద్యాసంస్థల నుంచి సాక్షాత్తూ అధికారులే చట్ట వ్యతిరేకంగా బలవంతంగా బస్సు లు తీసుకుటున్నారని చెప్పారు.. ఇదేంటని ప్రశ్నించిన యాజమాన్యంపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని మంతెన పేర్కొన్నారు.. ఇప్పటికే విద్యా వ్యవస్థను అస్తవ్యస్థం చేశారన్నారు.. ఇపుడు వైకాపా సభలు పెట్టి విద్యా సంస్థలకు సెలవులు ఇస్తున్నారని తెలిపారు. ఆఖరికి పరీక్షలను సైతం వాయిదా వేస్తున్నారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్ కంటే , వైకాపా సభలే మిన్న ..అన్నట్టుగా భావిస్తున్నారని అన్నారు.. విశ్వవిద్యాలయాల్లో వైకాపా పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారని, అదేవిధంగా, సభలకు రాకపోతే పథకాలు కట్ అవుతాయంటూ సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. జగన్‌రెడ్డి సభలో ప్రజలు బయటకు వెళ్లిపోకుండా పోలీసులను కాపాలా పెట్టిస్తున్నారని మంతెన సత్య నారాయణరాజు పేర్కొన్నారు.

# అభివృద్ధి ఎవరిదో.. విధ్వంసం ఎవరిదో జగన్‌రెడ్డితో చర్చించేందుకు సిద్ధం

## బూటకపు ప్రసంగాలు కాదు.. దమ్ముంటే నాతో బహిరంగ చర్చకు సిద్ధమా?

## ఎవరి పాలన స్వర్ణయుగమో? ఎవరి పాలన రాతి యుగమో.. తేలుద్దాం చర్చకు వచ్చే దమ్ముందా?

## 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క ఛాన్సే.. జగన్‌కు రాజకీయంగా చివరి ఛాన్స్

## సిఎం జగన్‌కు టిడిపి అధినేత చంద్రబాబు కౌంటర్



**అమరావతి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అరాచక, విధ్వంస పాలనపై సిఎంతో చర్చకు తానుసిద్ధం అని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నారు.. వందల కోట్లు ఖర్చు చేస్తూ, అధికార దుర్వినియోగంతో 'సిద్ధం' అని సభలు పెడుతూ జగన్ చెబుతున్న అసత్యాల నిగ్గుతేల్చేందుకు తాను సిద్ధం అని చంద్రబాబు ప్రకటించారు.. బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు కాదు.. దమ్ముంటే నాతో బహిరంగ చర్చకు జగన్ సిద్ధమా? అని ప్రశ్నించారు.. ఏ అంశం మీదైనా .. ఎక్కడైనా.. ఏ రోజైనా చర్చకు నేను సిద్ధమే సిద్ధమే అనిచంద్రబాబు ప్రకటించారు.. ఎవరి పాలన స్వర్ణయుగమో? ఎవరి పాలన రాతియుగమో? చర్చిద్దామని అన్నారు.. చర్చకు వచ్చే దమ్ముందా జగన్ అంటూ చంద్రబాబు సవాల్ విసిరారు.. 2019లో ప్రజలకు ఇచ్చిన ఒక్క ఛాన్సే జగన్‌కు చివరి ఛాన్స్ కానుందని అన్నారు. ఓటమిపై జగన్‌కు స్పష్టత రావటంతో మళ్లీ ప్రజలను ఏమార్చాటానికి పరదాలు కాస్తా పక్కకు జరిపి ఎన్నికల ముందు రోడ్డెక్కారని చంద్రబాబు దుయ్యబట్టారు. రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమం గురించి చెప్పడమా? అంటూ నిలదీశారు.. సహజ వనరుల దోపిడీతో ,స్కాం కోసమే స్కీం పెట్టిన విధానాలతో అత్యంత ధనిక సిఎంగా మారిన జగన్..పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిది? అని ప్రశ్నించారు.. రాష్ట్రంలో జగన్ పాలనలో ఏ మూలన చూసినా అభివృద్ధికాదు.. ఏ ఊరుకెళ్లినా జగన్ 5ఏళ్ల విధ్వంస పాలనతో నష్టపోయిన ప్రజలు కన్పిస్తున్నారని అన్నారు. సిద్ధం..అని సభలు పెడతూ, జగన్‌నోటి వెంట అశుద్ధ పలుకులు పలికారని చంద్రబాబు తీవ్రంగా మండిపడ్డారు..

ఓటిమి భయంతో 77 మంది ఎమ్మెల్యేలను బదిలీలు అంటూ జగన్ ఇప్పటికే మడతపెట్టిరని, మిగిలిన వైకాపా ఎమ్మెల్యేలను 50 రోజుల్లో ఇక జనం మండత పెడతారని ఎద్దేవా చేశారు.. అన్నివర్గాలను మోసం చేసి, సామాజిక ద్రోహం చేసిన జగన్‌కు సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హత లేదన్నారు. జగన్‌చెప్పినట్టు రేపు ఎన్నికల్లో ప్రతి బాధిత కుటుంబం వైకాపాను ఓడించేందుకు స్టార్ క్యాంపెయినర్ కాబోతోందని అన్నారు.

రాయలసీమలో 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్టీసీ, స్కూల్ బస్సుల్ని లాక్కొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకుతరలించారని అన్నారు.. సభ నిజంగా సక్సెస్ అయ్యి ఉంటే జగన్‌రెడ్డి రౌడీ గ్యాంగ్ వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బందిపై ఫ్రస్టేషన్‌తో దాడులు ఎందుకు చేయించారు? అని ప్రశ్నించారు..

వచ్చే ఎన్నికలు నిజమైన పెత్తందారు జగన్‌కు 5 కోట్ల ప్రజలకు మధ్య యుద్ధం అని అన్నారు.. టిడిపి తెచ్చిన 120 సంక్షేమ పథకాలను రద్దుచేసిన జగన్ ప్రభుత్వాన్ని రద్దుచేయటానికి జనం కసితో ఉన్నారని అన్నారు. ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలను దారిమళ్లించిన జగన్‌పై పేదలు యుద్ధానికి సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు..

తెలుగుదేశం పేరు, నా పేరు చెబితే దళితులకు ఇచ్చిన సబ్‌ప్లాన్ నిధులు, ఇన్నోవా కార్లు, నిరుద్యోగ భృతి , 11 డీస్సీలతో ఇచ్చిన 1.50 లక్షల టీచర్ పోస్టులు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ , పసుపు కుంకుమ, చంద్రన్న బీమా , పండుగ కానుకలు, పెళ్లికానుకలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, అమరావతి, 16 లక్షల కోట్ల పెట్టుబడులు, 10 లక్షల ఉద్యోగాలు గుర్తుకొస్తాయని చంద్రబాబు తెలిపారు.. మహిళల కోసం 22 పథకాలు తెచ్చిన పార్టీ టిడిపి అని అన్నారు. జగన్‌రెడ్డి పేరు చెబితే , బాబాయిపై గొడ్డలివేటు, కోడికత్తి శ్రీను, ప్రభుత్వ టెర్రరిజం , క్విడ్ ప్రోకో, ల్యాండ్ , శాండన, వైన్, మైన్ మాఫియా గుర్తొస్తాయన్నారు. జగన్ పేరు చెబితే.. అధిక ధరలు, పన్నులు, చార్జీల పెంపు, అప్పులు, బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు గుర్తొస్తాయని చంద్రబాబు దుయ్యబట్టారు..

**విశ్వసనీయత గురించి జగన్ చెబితే ప్రజలు నమ్మాలా?:** మేనిఫెస్టోలో మద్యనిషేధం.. అని చెప్పి.. తర్వాత దాన్ని మద్య నియంత్రణ అని మార్చి రూ.1.50 లక్షల కోట్ల మద్యం అమ్మిన జగన్ విశ్వసనీయత గురించి చెబితే జనం నమ్మాలా? అని అన్నారు. 98 శాతం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు అని జగన్ చెబుతున్న మాటలు పూర్తిగా బూటకం అని అన్నారు. ధరలు, పన్నులు, చార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై రూ.8లక్షల భారం మోపటం నిజం అనిఅన్నారు.. నిన్నటి వరకు పరదాల్లో తిరిగిన జగన్ .. 9 సార్లు కరెంట్ చార్జీలు పెంచి, పేదల గురించి ఎన్నికల సమయంలో మాయమాటలు చెబుతున్నారని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

**కుట్రలు చేసింది నిజం కాదా?:** రైతుభరోసాలో జగన్ ఇచ్చింది రూ.37 వేలు మాత్రమే అని, రైతు రుణమాఫీ ద్వారా ఒకేసారి మేం రూ.50 వేలు ఇచ్చింది వాస్తవం కాదా? అని నిలదీశారు.. ఎన్నికల సమయంలో మిగిలిన మొత్తం అందకుండా నాడు జగన్ కుట్రలు చేసింది నిజం కాదా? అని చంద్రబాబు ప్రశ్నించారు.. ఇరిగేషన్ ప్రాజెక్టులను రివర్స్ చేసి, రైతుల సబ్సిడీలు నిలిపివేసిన జగన్‌కు అసలు రాయలసీమలో సభ పెట్టే అర్హత లేదని అన్నారు.

**విభజన అనంతరం సవాళ్లను అధిగమించి అభివృద్ధి పథంలో నడిపించాం:** లీవిభజన తర్వాత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అనేక అడ్డంకులు, సవాళ్లు అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళితే.. జగన్ తన హయాంలో 14 శాతం ఉండే వృద్ధిరేటు, ఈ ప్రభుత్వం వచ్చాక 10.93 శాతానికి పడిపోయిందన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో వృద్ధిరేటు 4.06 శాతం తగ్గిందన్నారు.. టాక్స్ రూపంలో ప్రభుత్వానికి ఏడాదికి రూ.30వేల కోట్లు ఆదాయానికి గండిపడిందన్నారు. విభజన జరిగినపుడు మనకంటే తెలంగాణ 35శాతం అధికంగా తలసరి ఆదాయం ఉంటే, 2014 తర్వాత ఎపిలో సుపరిపాలన ద్వారా వ్యత్యాసాన్ని 27.5శాతానికి తగ్గించామని చంద్రబాబు తెలిపారు. ఇపుడు జగన్ నిర్వాకం వల్ల ఎపి తలసరి ఆదాయం తెలంగాణతో పోల్చితే 44శాతం తకునకవగా ఉందని అన్నారు. అభివృద్ధి లేక జ్రలు జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోవటమే దీనికి కారణమని చంద్రబాబు అన్నారు.

**అక్రమ కేసులు, అధికార దుర్వినియోగం తప్ప జగన్ ప్రభుత్వం సాధించింది శూన్యం:** రాష్ట్రంలో అక్రమ కేసులు, అధికార దుర్వినియోగం తప్ప జగన్ సాధించింది శూన్యం అని బాబు పేర్కొన్నారు.. ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నించిన ప్రతిపక్షాలకు సమాధానం చెప్పలేనే కేసులతో వేధిస్తున్నారని అన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై తాజాగా కేసు పెట్టటాన్ని ఆయన ఈసందర్భంగా ఖండించారు.. జగన్ కేసులు పెట్టినా, దాడులు చేసినా,, ప్రశ్నించే గళాలను అణచివేయలేరని, ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తునానరని, తమ జీవితాలను నాశనం చేసిన ఫ్యాన్ రెక్కలు విరగొట్టటానికి జనం కసితో ఉన్నారని చంద్రబాబు అన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం, 19 ఫిబ్రవరి, 2024


# శ్రీ కోదండ రామాలయం తీర్థ (పరస) మహోత్సవం

ముఖ్య అతిథిగా ఆడారి ఆనంద్‌కుమార్





8లో

# సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్‌టీఆర్




8లో

## వైసీపీ మెడకు మరో భూ దందా



60ఎకరాల డి-ఫారం భూముల చదును -విలువ 150కోట్లపై మాటే -సూత్రధారులు రెవెన్యూ అధికారులే..?

8లో

## థాంక్యూ లోకేష్ ...!

విశాఖలో టీడీపీ యువనేతని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఐటీ ప్రొఫెషనల్



8లో

## మాడుగుల ఎంపిపిగా తాళ్లపు రెడ్డి వెంకటరాజారాం

డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు స్ఫూర్తి,సహకారంతో బాధ్యతలు స్వీకరణ



8లో

## నేడు జీవీఎంసీలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహణ



8లో

## 58వ వార్డులో రజకుల బల్లల పండుగలో పాల్గొన్న ఆడారి



8లో

## భీమిలి నియోజకవర్గంలో పలు అభివృద్ధికి శంకుస్థాపనలు

భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు




8లో

## టీడీపీ జనసేన నుంచి వైసీపీలోకి చేరికలు

డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సమక్షంలో చేరిక



8లో



కొణతాల రామకృష్ణ స్వగృహమునందు పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా శాలువా కప్పి సన్మానిస్తున్న కొణతాల రామకృష్ణ తదితరులు

## భార్య కోసం భర్త.. భీమిలి నుంచి బొత్స

విశాఖ ఎంపిగా టార్గెట్ -నెల్లిమర్ల నుంచి అవంతి




11లో

## మిలాన్ నేపథ్యంలో బీచ్‌రోడ్డులో రిహార్సల్స్ 11లో

## ఆంధ్రప్రదేశ్ భూమి యాజమాన్యం హక్కుల చట్టం 2022 నిరసన

విశాఖ న్యాయవాదులు నిరసన ప్రదర్శన




8లో

## లోకేష్ శంఖారావం సభ అట్టర్ ఫ్లాప్



లోకేష్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడు-భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి మండిపాటు

8లో

## పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన ఆడారి

అభివృద్ధికి మారు పేరు విశాఖ పశ్చిమ నియోజకవర్గం -వైసీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్



8లో

## పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన ఆడారి

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ఆదివారం 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణ సురేష్ వార్డు అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో గణపతి నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం రోడ్డులో కొండపైన భరత్ ఇంటి దగ్గరలో సుమారు 35లక్షల రూపాయలతో సీసీ రోడ్లు మెట్లు మరమ్మత్తులకు, శాంతి నగర్‌లో వాలంటీర్ నాగమణి ఇంటివద్ద కొండపైన సుమారు 20లక్షల రూపాయలతో రీటైనింగ్ వాల్ సీసీ రోడ్లు మరమ్మత్తులకు, నెహ్రూ నగర్‌లో సీసీ రోడ్లు రిటైనింగ్ వాల్ డ్రైనేజీల మరమ్మత్తులకు నక్కవాని పాలెంలో మంజూరు అయిన సీసీ రోడ్డు డ్రైనేజీల మరమ్మత్తులకు, మాజీ సైనికులు కాలనీలో మంజూరు అయిన గంగా నగర్‌ను అనుకుని వున్న అంబేద్కర్ ఎస్‌సి భవనముకు భూమి పూజ కార్యక్రమాల్లో ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి మారుపేరుగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం అన్నారు. నియోజకవర్గంలో మౌళిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ కొన్ని కోట్ల రూపాయలతో రహదారులు కాలువలు కల్వర్టులను కొండ ప్రాంతాల్లో మెట్ల మార్గాలను నిర్మాణం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ప్రజలకు తెలిపారు. భవిష్యత్తులో మిగిలి వున్న అభివృద్ధి పనులను కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదరణలో పూర్తి చేయడం జరుగుతుంది హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వైఎస్‌ఆర్టియుసి యూనియన్ అధ్యక్షులు పుర్రె సురేష్ 60వ వార్డు కార్పొరేటర్ పివి సురేష్, లాయర ప్రసాద్, సీనియర్ నాయకలు అపాపరావు పైడ్రాజు బంగార్రాజు ఎక్స సర్వీస్మెన్ కాలనీ నాయకులు నాగూర్, భరత్ నాగబాబు రమణ బాబు, గీతిక త్రివేణి సచివాలయం సిబ్బంది ఆర్పీలు వాలంటీర్లు వైఎస్‌ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ భూమి యాజమాన్యం హక్కుల చట్టం 2022 నిరసన

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

భూమి యాజమాన్య హక్కుల చట్టం 2022ను నిరసిస్తూ న్యాయవాదులు నిరసన ప్రదర్శన చేశారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమి యాజమాన్యం హక్కుల చట్టం 2022 తీసుకురావడాన్ని నిరసిస్తూ న్యాయవాదులు ఆదివారం ఉదయం బీచ్ రోడ్డులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆర్కే బీచ్ రోడ్డులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆర్కే బీచ్ నుంచి వైఎంసిఏ వరకు ఈ నిరసన ప్రదర్శన కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ న్యాయవాదులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విశాఖ బార్ అసోసియేషన్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ సీనియర్ న్యాయవాది బెవర సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం భూమి యాజమాన్య హక్కుల చట్టం ప్రకారం రెవిన్యూ, ప్రత్యేక అధికారులు స్థిరాస్తులకు సంబంధించిన కేసులు పరిష్కారం చేస్తారని దీనిపైన టైటిల్ అథారిటీ అప్పిలేట్ ఆధారిటీ ఉంటుందని అప్పటికి న్యాయం జరగకపోతే హైకోర్టు వారికి రివిజన్ పవర్ ఇస్తుందన్నారు. ఈ నేపథ్యంలో సివిల్ కోర్టుల్లో సిర్థాస్తుల కేసులు పరిష్కరించే అవకాశం లేదని ఈ నేపధ్యంలో ఆస్తి తాకట్టు పెట్టాలన్న అమ్మాలన్న గిఫ్ట్ రాయాలన్న టైటిల్ రిజిస్టర్ ఆధారిటీ అనుమతి ఉండాలని దేశంలో అత్యున్నత న్యాయస్థానాలు చెప్పిన తీర్పులను కూడా ఈ టైటిల్ రిజిస్ట్రార్ అధికారి ధ్రువీకరించాల్సి ఉంటుందని ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. న్యాయ వ్యవస్థ పై ఇది ఒక రకమైన దాడని రాష్ట్రంలో సుమారు 66శాతం కేసులు స్థిరాస్తులకు సంబంధించినవి మాత్రమేనని చెప్పారు. ఈచట్టంపై పరిజ్ఞానం లేని రెవెన్యూ లేదా ప్రత్యేక అధికారులు ప్రజలకు ఏ విధంగా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. ఈ చట్టం రద్దు చేయాలని కోరుతూ న్యాయవాదుల గత 68రోజులుగా కోర్టులను బహిస్కరించినట్లు తెలిపారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022ను రద్దు చేసే వారకు సమ్మెచ, నిరసనలు కొనసాగుతాయిని బెవర సత్యనారాయణ తెలిపారు. ఈనిరసన ప్రదర్శనలో విశాఖ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పైలా శ్రీనివాసరావు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భీమిలి నియోజకవర్గంలో పలు అభివృద్ధికి శంకుస్థాపనులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం 7వ వార్డులో భరత్ నగర్‌లో 58లక్షలు వ్యయంతో డ్రైన్స్ అండ్ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ఎన్జీవోస్ కాలనీ, బింద్రా నగర్ కాలనీలో 62లక్షల రూపయాలు వ్యయంతో కమ్యూనిటీ హాల్ డ్రైను అండ్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావు నాలుగున్నర సంవత్సరాలు జగనన్న ప్రభుత్వం పరిపాలనలో 7వ వార్డులో సుమారు 72కోట్లు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్ధాపనలు ప్రారంబోత్సవాలు తాను ఆధ్వర్యంలో తన చేతుల మీదుగా జరగడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజకవర్గాలలో అబివృద్ధి జరగాలన్న... సామాన్య మధ్య తరగతి పేదవారికి అవినీతి లేకుండా సంక్షేమ పధకాలు అందాలన్నా మరల మన జగనన్న ప్రభుత్వమే రావాలి అని మరల మనజగనన్న గెలవాలంటే లబ్ది పొందిన ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తు పై ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మధురవాడ జోన్ 2 జోనల కమిషనర్ శైలజ ఏ.ఈ.సురేష్, అధికారులు 7వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు 5వ వార్డు అధ్యక్షులు పోతిన హనుమంతరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్పీలు ప్రజలు పాల్గొన్నారు.

## లోకేష్ శంఖారావం సభ అట్టర్ ఫ్లాప్

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం శాషనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు సీతమ్మధార కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం జరిగిన లోకేష్ శంఖారావం సభలో తనపై చేసిన విమర్శలను ఖండించారు ఈసందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు లోకేష్ శంఖారావం స్పందన జీరో కావడంతో ఎవరో రాసిన స్క్రిప్ట్ లోకేష్ చదువుతున్నాడని లోకేష్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డారు. రెండు వేల ఎకరాలు భీమిలిలో కబ్జా అంటున్న లోకేష్ నిరూపిస్తే ఆ భూమి లోకేష్‌కి రాస్తానని లోకేష్ ధైర్యం ఉంటే భీమిలిలో పోటీ చేయాలని విశాఖ నగరంలో భూ కబ్జాలకు పాల్పడింది టీడీపీ నేతలే అని అన్నారుజ జూనియర్ ఎన్టీఆర్‌కు ఎందుకు దూరంగా పెట్టి పవన్ కళ్యాణ్‌ని ఎందుకు దగ్గరకు తీసుకున్నారో ప్రజలకు చెప్పండని రాజ్య సభ సీట్లతో వ్యాపారం చేసింది చంద్రబాబు లోకేష్‌ది ఒక దళితుడుకి రాజ్యసభ సీటు ఇచ్చిన చరిత్ర సీఎం జగన్మోహన్‌రెడ్డికే సాధ్యం అని లోకేష్‌ది ఎర్ర బుక్ కాదు, ఎర్రి బుక్ లాంటి వాడని సీఎం ధైర్యం ముందు చంద్రబాబు, లోకేష్ ఎంతని సీఎం జగన్మోహన్‌రెడ్డి ధైర్యవంతుడు కాబట్టి ఎమ్మెల్యే సీట్లు మార్చారని తెలిపారు. భూ కబ్జాలు మీ ప్రభుత్వంలో జరిగాయి. కాబట్టే ప్రజలు మిమ్మల్ని కుర్చి మడతపెట్టి మరి కొట్టారని అది గ్రహించని లోకేష్ మాలోకం పిచ్చిగా మాట్లాడుతున్నాడని మీకు దమ్ముంటే మేము కానీ మా ప్రభుత్వం కానీ మా నాయకులు కార్యకర్తలు కానీ సెంటు భూమి కబ్జా చేసినట్లు నిరూపించాలని సవాల్ విసిరారు.

## టీడీపీ జనసేన నుంచి వైసీపీలోకి చేరికలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

టీడీపీ జనసేన పార్టీ నుంచి మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన కర్రీ తమ్మినాయుడు, బలబోయిన అప్పారావు కర్రీ లక్ష్మిలు, ఇల్లపు గంగరాజు 4కుటుంబాలు వైసీపీ లో చేరారు. స్థానిక నాయకుల ఆధ్వర్యంలో డిప్యూటీ సిఎం సమక్షంలో పార్టీలో చేరారు. వారికి మంత్రి కండువాలలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామధర్మజా, స్థానిక ప్రజాప్రతి నిధులు కర్రీ గణేష్, నాగేశ్వరరావు, నాగరత్నం చల్లం నాయుడు, ఫణింద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేడు జీవీఎంసీలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం 2024ఫిబ్రవరి 19వ తేదీ న (సోమవారం) ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహిం చబడుతుందని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ తెలిపారు.

## మాడుగుల ఎంపిపిగా తాళ్లపు రెడ్డి వెంకటరాజారాం

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మాడుగుల మండల పరిషత్ అధ్యక్షునిగా జమ్మాదేవి పేట గ్రామానికి చెందిన తాళ్లపురెడ్డి, వెంకట రాజారాం బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈకార్యక్రమానికిముఖ్య అతిధిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొని రాజారాంకి అభినందనలు తెలిపారు. డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు స్ఫూర్తి సహకారంతోబాధ్యతలు నిర్వహణ శ్రద్ధగా నిర్వహిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో జెడ్పిటీసీ కిముదు రమణమ్మ, మాజీ ఎంపీపీ రామధర్మాజ, ఎంపీడీఓ ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, పాల్గొని ఎంపీపీకి అభినందనలు తెలిపారు.

## 58వ వార్డులో రజకుల బల్లల పండుగలో పాల్గొన్న ఆడారి

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

కుంచమ్మ కోలనీ ఆదిపరాశక్తి రజకకుల సంఘం వారి ఆహ్వానం మేరకు ఉదయం 10గంటలకు పాల్గొని రజకులకు పూర్వం నుంచి వస్తున్న ఆచారాలను ఆదరిస్తూ రజకులకు తమ కులదైవమైన మహా శివుడు, వీరభద్రుడుని కొలుస్తూ బల్లల పండుగ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా ఆదివారం 58వ వార్డు నందు గల శ్రీరామ్ నగర్ కుంచమ్మ కాలనీ రజకుల రేవులులో స్థానికంగా ఉన్న రజక సంఘం వారి ఆధ్వర్యంలో బల్లల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ పండుగకి ముఖ్య అతిథిగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గులివెందుల లావణ్య 60వ వార్డు కార్పొరేటర్ పివి సురేష్ 58వ వార్డు అధ్యక్షులు దాట్ల శ్రీనివాసరాజు, జేసిఎస్ కన్వీనర్ పిల్ల కన్నబాబు రజక సంఘాల నాయకులు చూచుకొండ శ్రీనుబాబు వంగా ముసలి నాయుడు వంగ సూరిబాబు, వంగా ముసలినాయుడు, వంగ సూరిబాబు పెద్ద ఎత్తున రజక సంఘ సభ్యులు స్థానిక పార్టీ సీనయర్ నాయుకులు గొందేసి సత్యనారాయణరెడ్డి, ధర్మల వేణుగోపాల్ రెడ్డి చుక్క వరలక్ష్మి, గొందేసి చిన్న సత్యనారాయణ రెడ్డి సాల్మన్ రాజు జి కృష్ణమూర్తి, కరకవలస సంతోష్ సచివాలయం కన్వీనర్లు, పిట్ట అప్పల రెడ్డి, పిలక సూర్యప్రసాద్‌రెడ్డి, సిరిపురం సత్యవతి, కోటా సుబ్బలక్ష్మి, చిప్పల సంతోష్, కన్నబాబు, రామచంద్రరెడ్డి పోతా బత్తుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాంక్యూ లోకేష్ ...!

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

నిస్వార్ధంగా అభివృద్ధి కోసం పనిచేసిన నాయకుడికి అభివృద్ధి ఫలాలు ఎదురై కృతజ్ఞుతలు చెబితే పట్టరాని ఆనందంతో ఉబ్బితబ్బిబవుతారు. విశాఖ శంఖారావం పర్యటనలో టీడీపీ యువనేత నారా లోకేష్‌కి ఇదే అనుభవం ఎదురైంది ఐటీ మంత్రిగా నారా లోకేష్ కృషితో విశాఖకి కాద్యుమెంట్ కంపెనీ వచ్చింది. ఇందులో మెరుగైన ప్యాకేజీకి ఉద్యోగం సాధించాడు వెలివెల రాజేశ్ తనకి ఉద్యోగం ఇచ్చిన సంస్థని తీసుకొచ్చిన యువనేత నారా లోకేష్ ని విశాఖలో కలిసి కృతజ్ఞుతలు తెలియజేశారు.

## సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్‌టీఆర్

### విశాఖను విషాదపట్నంగా మార్చారు -బాబు హయాంలో విశాఖ మోస్ట్ హ్యాపనింగ్ సిటీగా ఉండేది -భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఉత్తమ పనితీరు కనబర్చిన 50 మందికి ప్రశంసాపత్రాలు -స్వంత ఎంపీ కుటుంబ సభ్యులనే వైకాపా నాయకులు కిడ్నాప్ -భూకజ్జాలకు అడ్డుపడుతున్నారనే రమణ్యని చంపేశారు : తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్

విశాఖసిటీ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

టీడీపీ నారాచంద్రబాబు హాయాంలో విశాఖ మోస్ట్ హ్యాపనింగ్ సిటీగా ఉండేదని జగన్ వచ్చిన తరువాత ప్రసాంతంగా ఉండే నగరం విషాదపట్నంగా మారిందని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. శంఖారావం లో భాగంగా ఆయన నగరానికి చేరుకున్నారు ముందుగా ఆయన ఉదయం సింహాచలం చేరుకొని శ్రీ వరాహానరసింహా స్వామి వారి దర్శినం చేసుకొని ఆశీసులు తీసుకున్నారు. అనంతరం ఆయన శంఖారావం సభలో పాల్గొనేందుకు తూర్పు నియోజవర్గం చేరుకున్నారు. అక్కడ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఉత్తమ పనితీరు కనబర్చిన 50 మంది పార్టీ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలను లోకేష్ అంద జేశారు. బాబు సూపర్ సిక్స్ కార్యక్రమాలను కూడా బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని యువనేత సూచించారు. మంచి పనితీరు కనబరి చ్చన కార్యకర్తలకు ఎన్నికల అనంతరం తగిన గుర్తింపు నిస్తా అని ఆయన అన్నారు. రెండు నెలల్లో రాబోయేది మన ప్రభుత్వమే కార్యకర్తలంతా కష్టపడి పనిచేయాలని యువనేత పిలుపునిచ్చారు.

### విశాఖ తూర్పు శంఖారావం సభ.....

విశాఖ తూర్పు నియోజవర్గం శంఖారావం సభలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ ప్రశాంతమైన విశాఖ నగరాన్ని వైసీపీ ప్రభుత్వం వచ్చాక గంజాయిమయం చేశారని, రుషికొండను గుండుకొట్టించి 500 కోట్ల ప్రజాదనంతో ప్యాలెస్ కట్టారని ఆయన తెలిపారు. పేదప్రజలకు 50 కిలోమీటర్లు అవతల సెంటు భూమి , ముఖ్యమంత్రికి మాత్రం వందలకోట్లతో ప్యాలెస్‌లు అని ఆయన ఎద్దేవాచేశారు. జనసేన నాయకుడు ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖపట్నంలో దేశంలోనే అత్యంత చారిత్రాక ప్రాధాన్యత కలిగిన రుషికొండను నాశనం చేసి సీఎం కోసం ప్యాలెస్ కట్టారని అత్యక బీచ్ ను కాపాడాల్సిన బాధ్యత రాబోయే ప్రభుత్వం పై ఉందని తెలిపారు. హైదరాబాద్ కంటే సుందరమైన విశాఖలో ఐటీ పరిశ్రమలు ఏర్పాటుచేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని ఆయన డిమాండ్‌చేశారు. అనంతరం రాబోయే ప్రజా ప్రభుత్వంలో రావాణారంగాన్ని ఆదుకోవాలని యువనేతకు టూరిస్ట్ బస్ ఓనర్ల వినతి పత్రం అందజేశారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ త్వరలో టీడీపీ జనసేన అధ్వర్యంలో అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక గత ఉమ్మడి జిల్లాలను రెండు, మూడు జిల్లాలుగా విభజించి ప్రతిజిల్లాకు ట్యాక్స్ కట్టాలని జీఓ ఇచ్చారని తెలిపారు. విశాఖను సిటీ ఆఫ్ డెస్టినీ అంటారని ఏపీ ఆర్థికరాజధాని అంటారని టీడీపీ హాయాంలో విశాఖను జాబ్ కెపిటల్ ఆఫ్ ఇండియా మారిస్తే జగన్ గంజాయి క్యాపిటల్‌గా ఆఫ్ ఇండియా మార్చారని ఆయన దుయ్యబట్టారు. సోంత ఎంపీ కుటుంబ సభ్యులనే వైకాపా నాయుకులు కిడ్నాప్ చేసే పరిస్థివచ్చిందని ఎందుకు కిడ్నాప్ చేశారో ఎంపి చెప్పాలని ఇప్పుడు హైదరాబాద్‌కు పారిపోయి బతుకుతానని చెప్పి ఇప్పుడు నీతులు చెబుతున్నారని తెలిపారు. తాను సింహాచలం స్వామి వారి దర్శినంకోసం వెళ్ళితే అక్కడ వారు జగన్ ఒక్కసారికూడా రాలేదని చెప్పారనితెలిపారు. జగన్ ఎన్నో పాపాలు చేశారని అందుకే ఈ మధ్య జగన్‌పచ్చి అబద్దాలు చెబుతున్నారని తనకు టీవి, పేపర్ లేదని చెబుతున్నారని నిజమే ఆపేపర్ టీవి ప్రజల డబ్బుతో పెట్టారని ఆయన ఆరోపించారు. జగన్ ను చూస్తే బిల్డప్ ఆబాబాయ్ గుర్తుకువస్తారని ఆయన తెలిపారు.

### విశాఖ దక్షిణ నియోజవర్గం సభ....

దక్షిణ నియోజవర్గంలో ఎక్కడ చూసినా దుర్గంధం , పిషింగ్ హార్బర్‌లో బోట్లు కాలిపోతే వర్కర్లకు ఇప్పటికీ ఎటుంటి సహాయం అందించలేదని దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ గండి బాబ్జి అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన విశాఖ అధికారంలోకి వచ్చాక పోర్టు పొల్యూషన్ తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దక్షిణనియోజవర్గంలో ఒక నాయకుడ్ని గెలిపించుకుంటే ప్రభుత్వం వద్ద నుండి పదెకరాల భూమి , ఇతర లబ్ది పొంది వెనుపోటు పొడిచి వైసీపీ లో చేరారని చెప్పారు. వైసీపీ లోకి వెళ్లిన ఆయన పథకాలు రావలని బెదింపులకు వెళ్ళి ప్రజలను సభకు రాకుండా అడ్డుకున్నారని తెలియజేశారు. జనసేన ఇన్చార్జి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ జనసేన– టీడీపీ మైత్రిని భగ్నం చేయడానికి సజ్జల భార్గవరెడ్డి ప్రయత్నిస్తున్నారని ఎవరూ ఆవలలో పడకుండా 2024లో టీడీపీ జనసేన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన సూచించారు. నారా లోకేష్ మాట్లాడుతూ జగన్ అర్జునుడు అభిమాన్యుడు కాదు జగన్ ఒక సైకో అని భస్మాసురుడు ఎవరి నెత్తిమీద చేయిపెట్టినా నాశనమే అని చెపాపరు. విశాఖ రాజధాని అన్నారని ఆనాటి నుంచి కష్టాలు మొదలయ్యాయని ఎప్పుడు లేని విషాదాలు జరిగాయని కెమికల్, ఫార్మా ఫ్యాక్టరీల్లో విషవాయువలు లీకయ్యాయి బాయిలర్లు కూడా పేలిపోయాయనలి అందుకే భస్మాసురుడు అన్నారు. అబద్దానికి ఫ్యాంట్, షర్ట్ వేస్తే అచ్చం జగన్ అని సంపూర్ణ మద్యపాన నిషేదం చేసి ఓట్లు అడుగుతామన్నారని చేయలేదు పోగా వీధివీధి బూమ్ బూమ్ షాపులు పెట్టి విక్రయిస్తున్నారని తెలిపారు. అసలు పెత్తందారు అంటే జగన్‌రెడ్డి 2024 ఎన్నికలు జగన్ అహంకారానికి ప్రజల ఆత్మగౌరవం మధ్య జరిగే యుద్ధం అని చెప్పారు.

### విశాఖ పశ్చిమ నియోజకవర్గం లో .....

విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పివిజిఆర్ నాయుడు (గణబాబు) నేతృత్వంలో వెంకటాపురం ఓపెన్‌గ్రాండ్ కు భారీగా టీడీపీ జనసేన శ్రేణులు చేరుకున్నారు. ఈసందర్భంగా గణబాబు మాట్లాడుతూ అరాచకపాలనపై శంఖారావం పూరించడానికి మన ముందుకు యువనేత వచ్చారని తెలిపారు. చంద్రబాబునాయుడు విశాఖను ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దారని జగన్‌ప్రశాంత విశాఖను క్రిమినల్ క్యాపిటల్‌గా మార్చేశారని ఆయన దుయ్యబట్టారు. మన నాయకుడు విజనరీ లీడర్ అయితే ఇప్పుడున్న నాయకులు ఏమిటో ప్రజలు తెలుసుకోవాలని సూచించారు. విశాఖలో భూములు దోచుకోవడానికి మాత్రమే రాజధాని పేరుతో నాటకాలాడారు తప్పా అయిదేళ్ల పూర్తియ్యాక కూడా ఒక్క ఇటుక కూడా వేయలేదని ఆయన తెలిపారు. జనసేన సమన్వయకర్త ప్రశాంతి మాట్లాడుతూ జగన్‌సీఎం అయ్యాక రాజధాని లేని రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగులకు ఉపాధి లేని రాష్ట్రంగా మార్చారని తెలిపారు. జాబ్ క్యాలండర్ ఇస్తానని చెప్పిన సీఎం ప్రతి సంవత్సరం సాక్షిక్యాలెండర్ ఇచ్చి మోసం చేశారని తెలియజేశారు. ఉత్తరాంధ్ర స్త్రీ శక్తి అదిరిపోయిందని వీటిని చూస్తే తాడేపల్లి కొంపలో టీవీలు పగులుతున్నాయని జగన్ ఈమధ్య జోకులు ఎక్కువ వేస్తున్నాందుకే జోకర్ అయ్యారని పేదలకు ,పెత్తందార్లుకు మధ్య యుద్ధం అంటున్నారని లక్ష కోట్ల ఆస్తీ దోచుకుని లక్ష రూపాయలు చెప్పులు వేసుకుని తిరిగేవాడని వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగేవాడు హైదరాబాద్ బెంగళూరు, తాడేపల్లి ,ఇడుపులపాయ, విశాఖప్యాలెస్ లు కట్టుకున్న వ్యక్తి పేదవాడా అని ఆయన ప్రశ్నించారు. అసలు పెత్తందారు అంటే జగన్‌రెడ్డి 2024 ఎన్నికలు జగన్ అహంకారానికి ప్రజల ఆత్మగౌరవం మధ్య జరిగే యుద్ధం అని అన్నారు. జగన్ రెడ్డి సైలెంట్‌గా గంగవరం పోర్టు , కృష్ణపట్నం, పోర్టు కొట్టేశారని గూగుల్ లో 6093 అని కొడితే చాలు జగన్ ఫోటోలు వస్తారని జగన్ కటింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టార్ అనిచెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో 9 సార్లు కరెంటు ఛార్జీలు 9 సార్లు ఆర్టీసీ చార్జీలు 3 సార్లు పెంచారని నిత్యావసర ధరలు పెంచి బాదుడే బాదుడే అని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేస్తారని వాలంటీర్లు దుష్ప్రాచారం చేసారని అసలు దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్‌టీ ఆర్ అని గుర్తుచేశారు.

## వైసీపీ మెడకు మరో భూ దందా

అనకాపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

వైసీపీ నాయకులు మరో భూ దందా కు తెర తీసారు. కశంకోట మండలం విసన్నపేట భూముల వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేగడం అధికార పార్టీని ఇరుకున పెట్టడం తెలిసిందే అదిఇంకా సద్దుమణగకుండానే ప్రభుత్వ ప్రతిష్టను మంట కలిసేలా మరో భూ దందాకు వైసీపీ నాయకులు తెరతీశారనే విమర్శలు వినిపిస్తునాన్యఇ ఈ భూదందా విలువ 150కోట్ల పై మాటేనని అంచనా వేస్తున్నారు. అనకాపల్లి మండలం పిసినికాడ రెవెన్యూ పరిధిలోని బీఆర్టీ కాలనీలో సర్వే నెంబర్లు 362 నుంచి 371 వరకు సుమారు 80ఎకరాల భూమిపై నాయకుల కన్నుపడింది వాస్తవానికి ఈ భూమి యజమానులు గవరపాలెం కు చెందిన వారు చిన్నచిన్న గుట్టలు, దిబ్బలు తో వ్యవసాయానికి అనువుగా లేకపోవడం వీరి వారసులు దూర ప్రాంతాలలో ఉండడంతో సదరు భూమిని ప్రభుత్వ రికార్డుల్లో గయాళ్‌గా నమోదు చేసారు. రెవెన్యూ సిబ్బంది లో ఒక వ్యక్తి కన్ను ఈ భూములపై పడింది. బినామీ పేర్లతో కొందరకి డి పట్టాలు స ృష్టంచడం అది బయటపడడం జరిగింది. సదరు ఉద్యోగి ఈసారి పకడ్బందీగా స్కెచ్ వేసి వైసీపీ నాయకులుకు బహూమతిగా ఇచ్చారట దీనిలో భాగంగా మరి కొందరు డి పట్టాలతో పుట్టుకొచ్చారు. వెంటనే వాటాలు పంపకాలు జరిగిపోయాయి. ఐదు జేసీబీలు, ప్రొక్లయినర్లతో సదరు భూమిలోకి వారం రోజులలో మొత్తం చదును చేశారు. వీరిలో 90శాతం డి పట్టాకు అనర్హులే అనరు ్హలకే తెలియాలి. ఈ భూమిపై కన్నుపడిన ముగ్గురు వైసీపీ నాయకులు రెవెన్యూ అధికారులకు కూడా వాటాలు ఇస్తూ ఒక మహా స్కెచ్ కు రూపకల్పన జరిగిపోయిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెర వెనుక వైసీపీ నాయకులు, రెవెన్యూ అధికారులు కాగా తెర ముందు మాత్రం కొంతమందికి డి పట్టాలు ఇచ్చి షెడ్యూల్ కులాలకు చెందిన వారిని పెట్టి ఒక మహా నాటకానికి తెర తీసారు. మొత్తం 60ఎకరాలను చదును చేసేసారు. ప్రభుత్వానికి చెందిన కొండ గెడ్డలు కాలువలను కూడా కలిపేసుకున్నారు. వాస్తవానికి నిబంధనల ప్రకారం వ్యవసాయ భూములను ఇతర అవసరాలకు వినియోగించాలంటే రెవెన్యూ శాఖ, పంచాయితీ అనుమతులు తప్పనిసరి కనీసం వీరు దరఖాస్తు కూడా చేసుకోకుండా ఇంత భారీ స్థాయిలో దందాకు పాల్పడడం విశేషం ఇంత భారీ స్థాయిలో వ్యవహారం జరుగుతుంటే పాపం గ్రామంలో ఉండే వీఆర్వోకు తెలియదట, అలాగే వీఆర్వో తో పాటు తహశీల్దార్, పాత్రికేయులు విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం తో తాత్కాలికంగా పనులు నిలిచాయి. అలాగే టీడీపీ మాజీ ఎమ్మెల్యే గోవింద సత్యనారాయణ కూడా ఈ దందాపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ వేసే భారీ వెంచర్ లో ఎవరూ ఫ్లాట్లు కొనుగోలు చేయరాదని దీనిపై ముందు ముందు శాఖా పరమైన విచారణ జరిగి అక్రమాలకు పాల్పడినవారిని జైలుకు పంపడం జరుగుతుందని అలాగే న్యాయస్ధానాలలో భూ యజమానులు కేసులు వేస్తున ఒదున కొనుగోలు దారులు నష్టపోతారని విపక్షాలు హెచ్చరిస్తున్నాయి.

## పెందుర్తి నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ రాజకీయ పరిశీల కులుకులుగా మేడేటి

నక్కపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న పెందుర్తి నియోజకవర్గానికి రాజకీయ పరిశీలకులుగా నక్కపల్లికి చెందిన జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మేడేటి శంకర్‌ను జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ శ్రీనివాసరావు సిఫార్సు మేరకు పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి నియమించారు. ఆదివారం జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో శంకర్‌కు జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగతా శ్రీనివాసరావు, పార్లమెంట్ పార్టీ నాయకులు అన్నాజీల సమక్షంలో అందజేశారు. పెందుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు ముఖ్యనాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు, యూత్ కాంగ్రెస్ నాయకత్వాన్ని, మహిళలను, అనుబంధ సంఘాలను కలుపుకొని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా శంకర్ స్థానిక విలేకరులకు తెలిపారు. తనపై నమ్మకంతో పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి రఘువీరా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగత శ్రీనివాస్, పార్లమెంట్ పరిస్థితులు అన్నాజీ, జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## కలెక్టర్ సుమిత్ కుమార్‌కి వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా తొలి కలెక్టర్ సుమిత్ కుమార్ పశ్చిమగోదావరి జిల్లాకు బదిలీ అయిన నేపథ్యంలో ఆయన కు పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన ఎక్కడ పనిచేసినా ఆ జిల్లా ప్రజల కు అత్యుత్తమ సేవలు అందుతాయని ఎమ్మెల్యే అభిప్రాయ పడ్డారు. జిల్లా ఏర్పడిన దగ్గర నుంచి నేటి వరకు ఆయనతో చేసిన ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ గిరిజనులకు సుమిత్ కుమార్ ఎంతగా దగ్గరయ్యారన్న విషయాలను చర్చించుకుం టూ ఇదే ప్రయాణాన్ని పశ్చిమ గోదావరిలో కూడా కొనసా గించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మీడి యాతో మాట్లాడుతూ కొత్తగా జిల్లా ఏర్పాటు అయిన తర్వాత తొలి కలెక్టర్‌గా వచ్చిన సుమిత్ కుమార్ గిరిజన ప్రజలంద రితోనూ సత్సంబంధాలను మెరుగుపరచుకోవడంలోనూ ఇక్కడ ప్రాంత సమస్యల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని గిరిజన ప్రజలకు ఈ ఎన్నడూ అందించని సేవలను కలెక్టర్ అందించారని ఆమె అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రతి ఒక్కరి హృదయా లలో సుమిత్ కుమార్‌ని ప్రజా శ్రేయస్సును కోరుకునే అధికారిగా స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఆయన బదిలీ గిరిజన ప్రాంతంలో ప్రతి ఒక్కరి వాట్సాప్ స్టేటస్‌లో కనిపించడమే దీనికి సాక్ష్యం ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.

## ఓం వాకర్స్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మాధవధార, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



ఓం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సెవెన్ హిల్స్ హాస్పిటల్ సౌజన్యంతో మురళీనగర్, బృందావన్ పార్క్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సెవెన్ హిల్స్ హాస్పిటల్ ప్రముఖ జీర్ణాశయ ప్రేగుల వైద్య నిపుణులు డా.ఎన్.గౌతమ్ కుమార్, జనరల్ ఫిజీషియన్ డా.హర్ష, మార్కెటింగ్ మేనేజర్ మింది లోకేశ్ పర్యవేక్షణలో జరిగిన ఈ వైద్య శిబిరంలో 140 మంది అవసరార్థులు పాల్గొనగా రక్తపోటు, మధుమేహం తదితర పరీక్షలను నిర్వహించారు. ప్రాథమిక వైద్య మనంతరం, పలు ఆరోగ్య సలహాలను వైద్యులు సూచించారు. ఓం వాకర్స్ క్లబ్ అధ్యక్షులు వి.ప్రమీల, కార్యదర్శి డి.నిర్మల నేతృత్వంలో విశేష స్పందన లభించిన ఈ శిబిరంలో ముఖ్య అతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ టి.రంగారావు, ఎలక్ట్ గవర్నర్ కె.ద్వారకానాద్, క్యాబినెట్ టీమ్ డి.సత్యనారాయణ, టి.మురళి, యూనివర్సల్ యూత్ వాకర్స్ అధ్యక్షుడు వంశీ చింతలపాటి, వనిత వాకర్స్ అధ్యక్షులు పి.ప్రభావతి, కార్యదర్శి జయ, సిహెచ్.జ్యోతి బృందావన్ పార్క్ మురళీ తదితరులు పాల్గొన్నారు. వైద్య బృందాన్ని ప్రమీల ఘనంగా సత్కరించారు.

## శంఖారావం సభ స్థల పరిశీలన...





నక్కపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన శంఖారావం సభ విజయవంతం చేసేందుకు టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ వంగలపూడి అనిత ఆది వారం అటు కార్యకర్తలను నాయకులను కలవడంతోపాటు సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించి కోటవురట్ల గ్రామంలో ఈనెల 20వ తేదీ సాయంత్రం మూడు గంటలకు పెద్ద ఎత్తున లోకేష్ బాబు శంఖారావం సభ జరగనున్నదని తెలిపారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు సభ ప్రాంగణాన్ని జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడుతో కలిసి పరిశీలించారు. టీడీపీ శ్రేణులు భారీ స్థాయిలో తరలి రావాలి అని అనిత పిలుపునిచ్చారు ఈ మేరకు కోటవురట్ల మండలం రామచంద్రపురం, పందూరు, చౌడువడా, కైలాస పట్నం గ్రామాల టీడీపీ నాయకుల కలసిన చర్చించారు. ఆమెతోపాటు మండల పార్టీ అధ్యక్షులు జానకి శ్రీను, ఎస్.రాయవరం మండల పార్టీ అధ్యక్షులు అబద్ధం, గొట్టువాడ బాబ్జి, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## ఉపమాక వెంకన్న స్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ మురళీకృష్ణ





నక్కపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక వేంకటేశ్వరస్వామి వారిని ఆదివారం ఉదయం జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ కుటుంబంతో కలిసి దర్శించుకున్నారు. సీఐలు అంబటి విజయ్ కుమార్, జి.అప్పన్న, ఆలయ అధికారులు, అర్చకులు ఎస్పీ దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామి వారికి పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మురళీకృష్ణకు ఆలయ చరిత్రను పురోహితులు తెలియజేశారు. స్వామివారిని దర్శించుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఎస్పీ అన్నారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రాలు, చిత్ర పటాన్ని, ప్రసాదాలను అర్చకులు కృష్ణమాచార్యులు అందజేశారు.

## గోవిందు, భార్గవ్‌లను అభినందించిన వైకాపా రాష్ట్ర నాయకులు వీసం...

నక్కపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం నుంచి వైఎస్ ఆర్సిపి బీసీ విభాగం యువజన విభాగం నుంచి జిల్లా ఉపాధ్యక్షు లుగా గొర్ల గోవిందు, యువజన విభాగం నుంచి తల్లా భార్గవ్ లకు జిల్లా స్థాయిలో సముచిత స్థానం కల్పించిన సందర్భంగా వారిని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అభినందించారు. అభివృద్ధి కోసం పార్టీ కోసం కష్టపడి పని చేయాలని ప్రోత్సహించారు. వారితోపాటు జడ్పిటిసి సభ్యురాలు గోసలకాసులమ్మ, పార్టీ నాయకులు అభినందించారు.

## శ్రీ కోదండ రామాలయం తీర్ధ (పరస) మహోత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

బీజీ జంక్షన్ చిన బుచిరాజుపాలెంలోని కోదండ రామాలయ తీర్థ పరస మహోత్సవంలో జీవీఎంసీ కోఆప్ ్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు వైఎస్‌ఆర్సిపీ పశ్చిమనియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ముందుగా ఆలయంలో సీతరాములవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దైనందిక జీవితంలో అధ్యాత్మికతను అలవాటు చేసుకోవాలని అన్నారు. ముందుగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో గునిశెట్టి శ్రీనివాసరావు గేదెల మురళీకృష్ణ స్థానిక నాయకులు గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# లోకేష్ శంఖారావం సభ దృశ్యాలు

**విశాఖను విషాదపట్నంగా మార్చారు -బాబు హయాంలో విశాఖ మోస్ట్ హ్యాపెనింగ్ సిటీగా ఉండేది -భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఉత్తమ పనితీరు కనబర్చిన 50 మందికి ప్రశంసాపత్రాలు -స్వంత ఎంపీ కుటుంబ సభ్యులనే వైకాపా నాయకులు కిడ్నాప్ -భూకజ్జాలకు అడ్డుపడుతున్నారనే రమణ్ని చంపేశారు... : నారా లోకష్**








## 11న బౌద్ధ మహాసమ్మేళనంను జయప్రదం చేయాలి

**హాజరుకానున్న వందలాదిగా బౌద్ధభిక్షులు, అంబేద్కరీయులు కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ**



జగదాంబ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

విశాఖ పెదగంట్యాడ జంక్షన్లో వైఎస్సార్సీపి నేత తిప్పల దేవన్‌రెడ్డిచే 11వ బౌద్ధ మహాసమ్మేళనం కార్యక్రమాన్నిఈనెల 25వ తేదీ ఉదయం9గంటల నుంచి విశాఖనగరం రామాటాకీస్ సమీపంలో గల డాక్టర్ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించనున్నట్టు ఆంధ్ర రాష్ట్ర ఆర్గనైజింగ్‌కార్యదర్శి బోరేవింగోపాల్ గౌతమ్ జిల్లా జాయింట్ సెక్రటరీ పెయిల్ల సిద్దార్ధ తెలిపారు. ఈ సందర్భంగా 25వ తేదీన జరగనున్న బౌద్ధ మహాసమ్మేళనం కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలకు 29 రాష్ట్రాల నుంచి ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున బౌద్ధ భిక్షువులు, బౌద్ధులు, అంబేద్కరీయులు భారీగా తరలివస్తున్నారన్నారు. ఈ సందర్భంగా బౌద్ధ ధమ్మ జ్యోతిర్యాలీ, ధమ్మదీక్షా,ధమ్మ మహాసభ, వలు సాంస్కృతిక కార్యక్రమాలు,డాక్టర్ అంబేద్కర్ జీవితచరిత్ర బంజారికథలు పెద్దఎత్తున నిర్వహించనున్నట్టు బోరేవింగోపాల్‌గౌతమ్,ఎయిల్లసిద్దార్ధ తెలిపారు.

## ఎంపీ ఎంవీవీ కోసం మాట్లాడే అర్హత నీకు లేదు

**పల్లా ఉమారాణి వ్యాఖ్యలు పై మండిపడ్డ వైసీపీ మహిళా విభాగం**



అరిలోవ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణపై తూర్పు టీడీపీ మహిళా అధ్యక్షురాలు పల్లా ఉమారాణి చేసిన వ్యాఖ్యలపై వైసీపీ తూర్పు మహిళా విభాగం నాయకులు మండిపడ్డారు. ఎదుటివారిపై వ్యక్తిగత దూషణలు చేసేముందు వారి స్థాయి ఏంటో తెలుసుకోవాలని మాట్లాడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం లాసన్స్ బే కాలనీ ఉన్న పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన నాయకుడు ఎంవీవీ సత్యనారాయణ అని, విశాఖలో లక్షల మంది ప్రజల అభిమానం చొరగున్నా నాయకుడని, ఆయనపై వ్యక్తిగత దూషణలు చేసే అర్హత మీకు లేదన్నారు. ఏ రోజు ఏ ప్రాంతంలో గాని ఎక్కడైన ఎవరిపైన వ్యక్తిగత దూషణలు ఎంవీవీ చెయలేదని, మాకు యాదవ కులంతో పాటుగా అన్ని కులాలు మాకు సమానమేనని, యాదవ కులాన్ని అవమానించలేదని, కేవలం వ్యక్తిగతంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ చేసిన వ్యాఖ్యలకు మాత్రమే ఆయన ఖండించే దిశగా వ్యాఖ్యలు చేశారన్నారు. ఎదుటి వారిపై వ్యక్తిగత దూషణలు చేసినప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని మహిళలు ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ పీలా జోషిలా, 13, 16వ వార్డు మహిళా అధ్యక్షురాలు కె. శిరిషా, ఒమ్మి పోలరత్నంతో పాటు పిల్లా సత్యవతి, చందకరత్నం, కె. సంధ్య, ఇప్పిలి పార్వతి, సకీనా, వెంకటలక్ష్మి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## జేసిఐ ఆధ్వర్యంలో పబ్లిక్ స్పీకింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



సమాజానికి సేవ చేసే సంస్థల యాజమాను లు సభ్యులు ముందస్తుగా నాయక త్వ లక్షణాలు అన్ని అంశాలపై అవగాహ న కలిగి ఉండాలని జోన్ 4జేసిఐ మెంటర్ కేవీ రావు అన్నారు. జేసీఐ వాల్టెయర్ జేసీఐ విశాఖ వ్యాలీ, జేసిఐ సంయుక్తంగా ఆదివారం నగరం లోని రాక్ డెల్ హోటల్‌లో సమర్ధవంతమైన ప్రజా ప్రసంగ శిక్షణ కార్యక్రమానిన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రసంగ లో పాటు ఇతర అంశాలపై అవగాహన కలిగి ఉండడం వల్ల సత్వరమే పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు. జేసీఐ విశాఖ వ్యాలీ అధ్యక్షురాలు ఇంద్రజ శంకు మాట్లాడుతూ అనిన రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళలు సమాజంపై అవగాహన పెంచుకుని నిర్భయంగా ఎదగాలన్నారు. జేసిఐ వైజాగ్ అచీవర్స ప్రెసిడెంట్ దీలీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్ధి దశ నుంచే నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ పెంపొందించుకుని భావి తరాలకు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా నిలుస్తారన్నారు. జోన్ 4 అధ్యక్షుడు సురేష్ గొంపా శిక్షణ ముఖ్య అతిధిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా కార్యక్రమానికి మాజీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ జోన్ 4 జేసిఐ మెంటార్ కె వి రావు, జోన్ 4 జోన్ ట్రైనర్ రామరాజు కోపైలట్‌గా వ్యవహరించారు దాదాపు 30మంది శిక్షణ కార్యక్రమంలో హాజరవ్వగా ఈసందర్భంగా సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ వరాహ లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్న నారా లోకేష్



విశాఖసిటీ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆదివారం శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మినరసింహ స్వామిని దర్శించుకున్నారు. శంఖారావం యాత్రలో భాగంగా ఆయన ఆదివారం తూర్పు నియోజకవర్గంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా స్వామివారి దర్శించుకో వడానికి వెళ్ళారు. లోకేష్‌కు ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికి ముందుగానే తదుపరి బేడా మండపం ప్రదక్షణ అనంతరము స్వామివారి దర్శనము చేసుకున్నా అనంతరం వేదపండితులు ఆశీర్వచనం చేసారు. ఈ సందర్భంగా ఆలయ డిప్యూటీ కమిషనర్ సుజాత సహాయకార్యనిర్వహణ అధికారి భ్రమరాంబ స్వామివారి ప్రసాదాలను అందజేశారు. వీరితో ఏఈఓ నరసింగరావు ఆలయ పర్యవేక్షణ అధికారి పిల్లా శ్రీనివాస్ కనకరాజు, టీడీపీ నాయకుల తోపాటు తదితరులు ఉన్నారు.

## మరిడిమాంబ అమ్మవారి విగ్రహా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన ఎంవివి



అరిలోవ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

విశాఖ స్థానిక జీవీఎంసీ 9వ వార్డు జోడుగుళ్ల పాలెంలో ఆదివారం శ్రీ మరిడిమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరిగాయి ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా హాజారైన పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ,వార్డు కార్పొరేటర్ ఉమ్మిడి స్వాతిదాస్‌తో కలిసి అమ్మవారి విగ్రమ ప్రతిష్ట మహో త్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా విగ్రహప్రతిష్ట మహోత్సవం పురస్క రించుకొని అమ్మవారికి వేకువజామునుంచి విశేష పూజలు హోమాలు, యంత్ర, సహిత దృవమూర్తి ప్రతిష్ట దర్పదర్శనం తొలిదర్శనము పూర్ణాహూతి స్వస్తి ఆలయ ప్రధాన అర్చకులచే నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఎంవివికి ఆలయ ప్రధాన అర్చకులు దర్శనానంతరం తీర్ధప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చంద్ర తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, 18వ వార్డు వైసీపీ ఇంచార్జి పుక్కళ్ళ ధనలక్ష్మి, శంకర్, ఉమ్మిడి దాస్, దూడ అప్పన్న అధిక సంఖ్యలో మహిళలు భక్తులు జోడు గుళ్ళ పాలెం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామ స్వామి పుష్ప యాగం

**రారండోయ్ స్వామి వారి వేడుక చూద్దాం పూలమాలలతో ముత్యాల హారాలతో స్వామి అలంకరణ**



విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ఘనంగా శ్రీ సీతారామ స్వామి పుష్ప యాగం రారండోయ్ స్వామి వారి వేడుక చూద్దాం ఎంత కమనీయం పూలమాలలతో ముత్యాల హారాలతో స్వామివారి అలకరణ పుష్పయాగంలో పాల్గొన్న వేలాది మంది కె కోటపాడు మండలంలోని రామయోగి అగ్రహారం గ్రామంలో ఆదివారం శ్రీహనుమాన్ లక్ష్మణ్ సమేత సీతారామ స్వామి పుష్పయాగం ఘనంగా నిర్వహించారు. మండవారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితులతో 1500కేజీల పువ్వులతో పూలమాలతో ముత్యాల హారంలతో అలంకరణ చేసి స్వామివారికి పూజల నిర్వహించి పాలాభిషేకం .ఉదయం నుంచి చుట్టుప్రక్కల గ్రామ లా భక్తులు వందల సంఖ్యలో దంపతులు పాల్గొని స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించారు. వేల సంఖ్యలో జననీకం పాల్గొని స్వామివారి ఆశీస్సు లు పొందారు. మధ్యాహ్నం 12గంటల నుంచి అన్నసమారాధన కార్యక్రమం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వార తీర్ధప్రసాదాలు స్వీకరించారు .ఈకార్యక్రమంలో మండవారి కుటుంమ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు, మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీసీతారామ చంద్రుల కరుణ కటాక్షములు పొందారు.

## వైభవంగా జరిగిన స్టార్ట్ డం స్కూల్ ప్రధమ వార్షికోత్సవ వేడుకలు

అగనంపూడి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి పునరావాస కాలనీ దిబ్బపాలెం స్కూల్ గ్రౌండ్ లో స్టార్ స్టార్ డం స్కూలు ప్రధమ వార్షికోత్సవ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సంభంగ రంగారావు పాఠశాల వార్షిక నివేదిక చదివి వినిపించారు ముఖ్య అతిధులు జిల్లా ఇన్స్టిట్యూషనల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ వైస్ ప్రిన్సిపాల్ బోడ్డు రవి విశాఖ జిల్లా డిప్యూటీ విద్యాశాఖ అధికారి ఏ గౌరీ శంకర్ అతిధులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను నేర్పాలని దానితోపాటు క్రమశిక్షణ అంకితభావం ఉండే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కరస్పాండెంట్ ఎస్ రంగారావు స్కూలు లో విద్యార్థులు ఉత్తమంగా తయారు చేస్తారని చాలా అనుభవం ఉందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంకటరమాయ్య రాష్ట్ర జనసేన ప్రధాన కార ్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ రావు మాట్లాడుతూ ఎస్ రంగారావు మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో వివిధ ప్రాంతాల్లో ఏడు శాఖలు పాఠశాలలో ప్రారంభించడం బట్టి పిల్లలకు భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లతారనే తల్లిదండ్రులు కు భరోసా ఇవ్వడమే కారణమైన అన్నారు. ప్రిన్సిపాల్ సంభంగి నాగభూషణ్ సభ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గాజువాక నియోజకవర్గం వైయస్సార్సీపీ ఇంచార్జి ఉరుకుటి రామచంద్రరావు 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు రాష్ట్ర బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి పూర్ణానంద శర్మ 85వవార్డు వైఎస్ఆర్సిపీ అధ్యక్షులు బొర్ర సోమినాయుడు సి మధుసూధన్ కర్రీ రమణమ్మ, స్థానిక నాయకులు,విందుల వెంకటరమణ ఎల్వి రమణ, ఎలమంచిలి పెద్ద అప్పారావు, చిన్న అప్పారావు, దాన దబాల నాయుడు, బంధం అప్పలరాజు,మామిడి రాము పిల్లల రామకృష్ణ తోకాడ రాము తోటాడ చంద్రమౌళి,విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. యాజమాన్యం వచ్చిన అతిధులను సత్కరించడం జరిగింది. పాఠశాల కరస్పాడెంట్ సంభంగి రాంగా రావుని వచ్చిన అతిధులు ఘనంగా సన్మానించారు పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సంస్కృత ప్రదర్శనలు అబ్బురపరిచాయి.

## 20న స్వరకర్త పాలగుమ్మి రాజ్‌గోపాల్‌కు ఘంటసాల సేవా పురస్కారం



జగదాంబ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

అమరగాయకుడు ఘంటసాల 50వ వర్ధంతి సందర్భగా ప్రముఖసినీ గాయకులు, సంగీత దర్శకులు పాలగుమ్మి రాజగోపాల్‌కు ఘంటసాల సేవా పురస్కారం ప్రదానం చేయనున్నట్టు ఘంటసాల స్పోర్ట్స్ అండ్‌కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నాతిరుమలరావు తెలిపారు. ఈనెల 20వ తేదీ సాయంత్రం 6 గంటలకు డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రంలో నిర్వహించే ఘంటసాల సినీ సంగీత విభావరిలో ప్రఖ్యాతిగాంచిన గాయనీ, గాయకులు ఘంటసాల గీతాలు ఆలపిస్తారని తెలిపారు. ఆరోజున సాలూరి రాజేశ్వరరావు వద్ద సహ సంగీత దర్శకుడిగా పనిచేసిన పాలగుమ్మి రాజగోపాల్‌ను ఆత్మీయ సత్కారం జరుగుతోందని చెన్నాతిరుమలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత డా.కంచర్ల అచ్యుతరావు, బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు డా.కె.సుహాసిని ఆనంద్ తదితరులు పాల్గొననున్నారు.సంగీతప్రియులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చెన్నాతిరుమలరావు కోరారు.

## శ్రీ నీలమాంభేశ్వరి అమ్మవారి పరస మహోత్సవం



విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

శ్రీ నీలమాంభేశ్వరి అమ్మవారి పరస మహోత్సవం అల్లిపురం, అచ్చియ్యపేట యాతరోడ్డు నందు వేంచేసిన శ్రీ నీలమాంభేశ్వరి అమ్మవారి పరస కార్యక్రమం ఈనెల 19వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరుగునని సోమవారం తోళ్ళేళ్ళు రాజున శ్రీ నీలమాంభేశ్వరి అమ్మవారి రాతి విగ్రమునకు జలాభిషేకం ఉదయం నుంచి జరుగునని, 20వ తేదీ మంగళవారం జాతర (పరస) మహోత్సవం నిర్వహిస్తామని పరస సందర్భంగా ఉదయం 6గంటల నుంచి సన్నాయి మేళాలతో దీప ధూప ఆరాధనంతో అమ్మవారిని అలకరిస్తారు అని తెలిపారు. అదే రోజు సాయంత్రం వినోద కార్యక్రమాలు,రేలా రేరేలా,ఎన్టీఆర్ ఏఎన్ఆర్ కృష్ణ డూప్ డ్యాన్స్‌లతో సంస్కృతిక కార్యక్రమాలు వుంటాయని, మార్చి 5వ తేదీన మంగళవారం మహాఅన్నదానం జరుగునని శ్రీ నీలమాంభేశ్వరి ఆలయకమిటీ ప్రెసిడెంట్ రీను చంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## విశాఖ దక్షిణ నియోజకవర్గం టిక్కెట్ కేటాయించాలని నారా లోకేష్‌కు వినతి

జగదాంబ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



టిడిపి విశాఖ పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్‌చక్రవర్తి, జివిఎంసి 33వ వార్డుక్లస్టర్ ఇన్‌చార్జి టిడిపిరాష్ట్ర బిసి గవర సామాజికవర్గం సాధికారిక సమితి సభ్యురాలు తిరుమలదేవి చక్రవర్తి ఆధ్వర్యంలో శంఖారావం యాత్రలో విచ్చేసిన టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్‌ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి విశాఖదక్షిణ నియోజ కవర్గం టిడిపి టిక్కెట్‌కోసం దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా లోకేష్‌బాబును శాలువాతో సత్కరించి విల్లూరి చిన్నతల్లి ట్రస్టు జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా ట్రస్టు ద్వారా జరుగుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. న అనంతరం విల్లూరి మాట్లాడుతూ తమ ట్రస్టు ద్వారా చేపడుతున్న సేవాకార్యక్రమాలను లోకేష్‌బాబు ప్రశంసించారన్నారు. తమ అభ్యర్థనలపై రాజ కీయ, సామాజిక స్థితిగతులను పరిగణలోనికి తీసుకుని తగిన నిర్ణయం తీసుకుంటామని సానుకూ లంగా స్పందించారని తెలిపారు. అధిస్టానం తమకు టిక్కెట్ ఇస్తే తమ గెలుపు ప్రమాణస్వీకారం చేసి నియోజకవర్గంలో పర్యటించి ప్రధానసమస్యలైన పోర్టుకాలుష్య సమస్య, మౌలిక వసతులు, ఉత్తరాంధ్ర సంజీవని ,కజిహెచ్ నవీకరణ, మోడరన్ ఫిష్టింగ్ హార్బర్ తదితర సమస్యలపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అంతేకాకుండా నియోజకవర్గం రూపురేఖలు మార్చివేస్తానని చక్రవర్తి హామి ఇచ్చారు.

## ఆంధ్రప్రదేశ్ భూమి యాజమాన్య హక్కుల చట్టం

**2022ను నిరసిస్తూ న్యాయవాదులు నిరసన ప్రదర్శన**

విశాఖసిటీ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



భారతదేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమి యాజమాన్య హక్కుల చట్టం 2022 తీసుకురావడాన్ని నిరసిస్తూ న్యాయవాదులు ఆదివారం ఉదయం బీచ్‌రోడులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆర్ కె బీచ్ నుండి వైఎంసీఏ వరకు ఈ నిరసన ప్రదర్శన కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ న్యాయవాదులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం బార్ అసోసియేషన్ స్టీరింగ్ కమిటీ చైర్మన్,సీనియర్ న్యాయవాది బెవర సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమి యాజమాన్యహక్కుల చట్టం 2022 తీసుకొచ్చిందని తెలిపారు. ఈ చట్టం ప్రకారం రెవిన్యూ,ప్రత్యేక అధికారులు స్థిరాస్తులకు సంబంధించిన కేసులు పరిష్కారం చేస్తారని దీనిపై టైటిల్ అధారిటీ,అప్పిలెట్ అధారిటీ ఉంటుందని అప్పటికీ న్యాయం జరగకపోతే హైకోర్టు వారికి రివిజన్ పవర్ ఇస్తుందన్నారు. ఈ నేపధ్యంలో సివిల్ కోర్టుల్లో సిరాస్తుల కేసులు పరిష్కరించే అవకాశం లేదని ఈ నేపధ్యంలో ఆస్తి తాకట్టు పెట్టాలన్న అమ్మాలన్న గిఫ్ట్ రాయాలన్న టైటిల్ రిజిస్టర్ అధారిటీ అనుమతి ఉండాలని దేశంలో అత్యున్నత న్యాయస్థానాలు చెప్పిన తీర్పులను కూడా ఈ టైటిల్ రిజిస్టర్ అధికారి ధ్రువీకరించాల్సి ఉంటుందని ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. న్యాయ వ్యవస్థ పై ఇది ఒక రకమైన దాడని రాష్ట్రంలో సుమారు 66 శాతం కేసులు స్థిరాస్తులకు సంబంధించినవి మాత్రమేనని చెప్పారు. ఈ చట్టం పూ పరిజ్ఞానం లేని రెవెన్యూ లేదా ప్రత్యేక అధికారులు ప్రజలకు ఏ విధంగా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. ఈ చట్టం రద్దు చేయాలని కోరుతూ న్యాయవాదులు క గత 68 రోజులుగా కోర్టులను బహిష్కరించినట్లు తెలిపారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు 2022ను రద్దు చేసే వరకు సమ్మె, నిరసనలు కొనసాతాయని బెవర సత్యనారాయణ తెలిపారు. ఈ నిరసన ప్రదర్శనలో విశాఖపట్నం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పైల శ్రీనివాసరావు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు.



ఆదివారం దొండపర్తిలోని శ్రీ ఎరుకమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ దక్షిణ నియోజకవర్గం సభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ నీలాపు సర్వేశ్వరరెడ్డి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జీవీ రమాబాయి, అర్చకులు శ్రీనివాసరావు -విశాఖపట్నం, ప్రభాతవార్త

## దుర్గాదేవి అమ్మవారి ఆలయ ప్రారంభం



యలమంచిలి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో సైతార్ పేట రోడ్డు రెల్లివీధిలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు ప్రజలు దాతలు సహాయంతో శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయం నిర్మించి అమ్మవారిని నెల కొల్పారు. ఈ సందర్భంగా దుర్గాదేవి అమ్మవారి ఆలయ ప్రారం భోత్సవాన్ని ఆదివారం మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ పల్ల శ్రీని వాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి మున్సిపల్ చైర్పర్సన్ రమాకుమారి ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్‌చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అమ్మవారి ఆలయం ఏర్పాటులో పారిశుధ్య కార్మికులను ప్రోత్సహించి ఆలయం నిర్మించడంలో కీలక పాత్ర వహించిన మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావుని ప్రత్యేకంగా అభినందించారు.

## యలమంచిలి మండల టైలర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ సమావేశం



యలమంచిలి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో పి.వి.కాంప్లెక్స్‌లో యలమంచిలి మండల టైలర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ సమావేశం ఆదివారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా న్యూ నవ్యంధ్ర టైలర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అతికినసెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ టైలర్స్ అందరు ఐక్యంగా ఉండాలని టైలర్ వృత్తిదారులకి ఎటువంటి కష్టం వచ్చిన సంఘ సభ్యులు వారికి అండగా ఉండాలని అన్నారు. టైలర్స్ అందరు ప్రధాన మంత్రి విశ్వకర్మ పదకంలో పేర్లు నమోదు చేసుకోవాలని ఆ పథకం టైలర్స్‌కు ఎంతో ఉపయోగంగా ఉంటుందని అందరు చేరే విధంగా సంఘ సభ్యులు కృషి చేయాలని అన్నారు. ఫిబ్రవరి 28వ తేదీన టైలర్స్ డే సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించాలని, సీనియర్ టైలర్స్‌కు వారి సేవలకు గుర్తింపుగా వారికి సన్మానాలు చేయాలని సూచించారు. అతికినిసెట్టి సత్య నారాయణకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి వచ్చినందుకు సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు. అధ్యక్షులు వియ్యపు సత్యనారాయణ, పిల్లా శివ,మళ్ల నాగేశ్వరరావు, డి.శేసుబాబు, వి.రమేష్, కారుకొండ భద్రరావు, వెంకటరావు, జి.అప్పారావు, బొడ్డేటి అప్పారావు, కట్టా సత్యనారాయణ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షునిగా ఆదిమూర్తి



మునగపాక, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షునిగా మునగపాక మండలం నాగలాపల్లి గ్రామానికి చెందిన పోలమరశెట్టి ఆదిమూర్తి నియమితుల య్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాసరావు నియామక పత్రాన్ని అందజేశారని ఆదిమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, పీసీసీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు రాకేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు, పరిశీలకులు అన్నాజీ రావు, అనకాపల్లి పార్లమెంట్ ఇన్చార్జి శ్రీనివాస్, నియోజకవర్గ పరిశీలకులు వేగి దివాకర్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

## కబడ్డీకి పూర్వ వైభవం తేవాలి : తెదేపా పట్టణ అధ్యక్షుడు నాగజగదీష్







మునగపాక, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

కబడ్డీ ఆటకు పూర్వ వైభవం తీసుకురావలసిన భాధ్యత క్రీడాకారులుపై ఉందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు బుద్ద నాగ జగదీశ్వరావు పిలుపునిచ్చారు. మండలం లో నాగులాపల్లి గ్రామంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి మహిళలు, పురుషులు కబడ్డీ పోటీలను ఆదివారం ఆయన తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదరణ కరువు అవుతున్న ప్రస్తుత రోజుల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో దొడ్డి శ్రీను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. మండల తెదేపా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు దాడి ముసిలినాయుడు, భీమర శెట్టి శ్రీనివాసరావు, కర్రి సాయి కృష్ణ, మురళి, యోగి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి


### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్



పాడేరు,ఫిబ్రవరి18, ప్రభాతవార్త

స్థానిక ఐటీడీఏ పరిధిలో అనంతగిరి, ముంచింగి పుట్టు పాడేరు ఆశ్రమ పాఠశాల విద్యార్థిని విద్యా ర్థులు స్థానిక జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారని తెలిసి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ శనివారం రాత్రి ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై అరతీసి ఆశ్రమ విద్యార్థులకు ప్రత్యేక వార్డు కేటాయించాలని విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆస్పత్రి సూపరిండెంట్‌కు సూచించారు. రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలు వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు అనారోగ్య బారిన పడితే ప్రధానోపాధ్యాయులు, డిప్యూటీ వార్డులు వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఆస్పత్రిలో అన్ని వార్డులు వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూపరింటెండెంట్‌కు ఆదేశించారు. వైద్య సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిరుపయోగంగా ఉన్న వైద్య పరికరాలను వినియోగించాలని సూచించారు. సిబ్బంది కొరతపై తమ ద్వారా వైద్య కమిషనర్‌కు లేఖ రాసి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ముగ్గురు పాఠశాల విద్యార్థులకు చికిత్స అందించగా ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో కేజీహెచ్‌కి తరలిస్తున్నామని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వసతి గృహాలలో వైద్య శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. ఉపాధ్యాయులు విద్యతోపాటు విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సాధించాలని తెలిపారు. విద్యార్థుల వరుస మరణాలను అరికట్టేందుకు పాఠశాల నిర్వహకులు బాధ్యత వహించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఎటువంటి అనారోగ్యం సంభవించిన తమదృష్టికి తీసుకువచ్చి వైద్య సేవలు మెరుగుగా అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు డిడి కొండలరావు, ఏటీడబ్ల్యులు రజిని, వెంకటరమణ పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు పురస్కారాలు ఇవ్వడం ఆనందదాయకం



పాడేరు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త

పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వినూత్న ఆలోచనలకు నాంది పలికి గడప వద్దకే పాలన అందాలని గ్రామ సచివాలయం వ్యవస్థను తీసుకువచ్చారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం జగన్మోహన్ రెడ్డి ద్వారా సాధ్య మయ్యింది, అని చెప్పడంలో అతిశయోక్తి లేదని గ్రామ వాలంటీర్ల అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము సురేష్ బాబు, జిల్లా అధ్యక్షులు రాంబాబు తెలిపారు. పేదలకు సంక్షేమ పథకాలను అందిం చడంలో వాలంటీర్స్ పాత్ర కీలకమని లంచాలు లేని పాలన జరుగుతుందని అన్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తూ పేదల పక్షాన నిలబడి సేవా భావం కలిగిన వ్యక్తులు వాలంటీర్లు అని కొనియాడారు. నిష్పక్షపాతంగా ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లను ప్రభుత్వం గుర్తించి మూడు రకాల సేవా పురస్కారాలు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్రతో పాటు నగదు ప్రోత్సాహకం ఇవ్వడం వల్ల మరింత ఉత్సాహవంతంగా పనిచేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు.

## నేడు కొమ్మాది జంక్షన్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

19న సోమవారం ఉదయం 9నుండి మధ్యాహ్నం 3గంటల వరకు మధురవాడ సబ్‌స్టేషన్ నందు గల 11కేవి నవోదయ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం కొమ్మాది జంక్షన్, వైభవ్ నగర్, ప్రశాంతి నగర్, రిక్షా కాలనీ, అష్టలక్ష్మి టెంపుల్ ఏరియా, గాయత్రి కాలేజ్ ఉమెన్స్, గాయత్రి కాలేజ్ కో-ఎడ్యుకేషన్, అన్నమరాజు నగర్ లేఔట్, డిఆర్‌కే రాజు లేఔట్, జిసిసి లేఔట్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా వుండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3 విశాఖపట్నం తెలిపారు.

## ఘనంగా బల్లల పండుగ



నక్కపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సంక్రాంతి వెళ్ళిన అనంతరం మళ్లీ వారి వృత్తిలోకి వెళ్లే ముందు నిర్వహించే బల్లల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. శక్తి వేషాలతో పెద్దఎత్తున గ్రామంలో కుటుంబాల సమేతంగా ఊరేగింపు నిర్వహించి స్థానిక నూకాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పండుగను తిలకించేందుకు పెద్ద ఎత్తున చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు చేరుకున్నారు.

## భారతదేశాన్ని మెరినేషన్-స్టేట్‌గా చూడటం పొరపాటు...




పీఎం పాలెం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

పాశ్చాత్యులు మనం విశ్వసిస్తున్నట్లు భారతదేశాన్ని మెరినేషన్-స్టేట్‌గా చూడటం చాలా పెద్ద పొరపాటు అని డాక్టర్ వేమాదవ శాస్త్రి డేవిడ్ ఫ్రాలీఈ అభిప్రాయ పడ్డారు. భారతదేశం అంటే భారతదేశం, గొప్ప, సజీవ మైన నాగరికతకు సరిపోతుంది. విశ్వ గురువు అని.. శివానంద సుపథ ఫౌండేషన్ ఆదివారం ఇక్కడ రీకన్ స్ట్రక్టింగ్ ది కల్చరల్ హిస్టరీ ఆఫ్ భారత్‌పై నిర్వహించిన రెండు రోజుల సింపోజియం ప్రారంభ రోజున ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇది ఇంటిగ్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్‌లో జరిగింది. ఐఐఎం ఎంవిపి కాలనీలో, వామదేవ శాస్త్రి మాట్లాడుతూ సద్గురు శివానంద మూర్తి సాంప్రదాయ సనాతన సంస్కృతిలో గొప్ప ఋషి, యోగి అని ఆయన భారతదేశం, ప్రపంచవ్యాప్తంగా ఎందరో పండితులకు, మేధావులకు, విద్యావేత్తలకు స్ఫూర్తిని, స్ఫూర్తిని కొనసాగిస్తూనే ఉన్నారని అన్నారు. అయోధ్యలో ప్రతిష్ట భారతదేశ సందేశాన్ని ప్రపంచానికి తీసుకెళ్లడంలో ఒక గొప్ప అడుగు అని అంతకుముందు ప్రొఫెసర్ వై.సుదర్శన్ రావు ముఖ్యోపన్యాసం చేస్తూ సింపోజియం లక్ష్యాలను వివరించారు. భారతీయ ఇతిహాస సంకలన యోజన ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బల్ముకుంద్ పాండే మాట్లాడుతూ సనాతన ధర్మం భారతదేశ చరిత్రకు పునాది కావాలని అన్నారు. ఆధునిక భారతీయుల ఆత్మగౌరవాన్ని దోచుకోవడానికి యూరోపియన్లు భారతీయ చరిత్రను వక్రీకరించారు. భారతీయ నాగరికత ఏకాత్మ చరిత్రకారులచే గుర్తించబడాలని ఆయన అన్నారు. సూడో సెక్యులరిజాన్ని తరిమికొట్టాలని సద్గురు శివానంద మూర్తి మిషన్ గురించి ప్రొఫెసర్ ఆర్ రాఘవేంద్రం మాట్లాడారు. డాక్టర్ రేమెళ్ల అవధానులు పౌరాణిక సాహిత్యం భారత చరిత్రపై విమర్శనాత్మక విశ్లేషణ ఇచ్చారు. యోగిని శాంభవి, నీలేష్ నీలకంఠ్ ఓక్, డాక్టర్ కోయెన్‌రాడ్ ఎల్స్ట్ కూడా మాట్లాడారు.

## జలజీవన్ మిషన్ పనులు అడ్డుకున్న స్థానికులు...



ఎటపాక, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

స్థానిక ఎస్సీ కాలనీ యువకులు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల జీవన్ మిషన్ పథకం కింద మంచినీటి పైపులైన్ మోటర్‌ను కన్నాయి గూడెం పంచాయతీ సిబ్బంది అమరుస్తుండగా సదరు పనులు స్థానికులు అడ్డుకోవడం జరిగింది. గ్రామంలో ఇంటింటికి పైప్లైన్ కనెక్షన్ ఇచ్చి ఊరు మధ్యలో ఉన్న దళిత కాలనీలో ఉన్నటువంటి 50 కుటుంబాలకు కనెక్షన్లు ఇవ్వలేదని ఇష్టం వచ్చినట్లు సదరు జల జీవన మిషన్ పనులు కాంట్రాక్టర్లకు మేలు చేసే విధంగా అంచనాలు వేసి పనులు ముగించారని ఈ విషయమై స్థానిక ప్రజాప్రతినిధులు కూడా అడగగా సరైన సమాధానం చెప్పలేదని అంతేకాక మా గృహాలకు మంచినీటి కనెక్షన్ ఇచ్చేంతవరకు ఎవరికి మంచినీటి కనెక్షన్లు ఇవ్వద్దని సంబంధిత అధికారులు దిగివచ్చి వెంటనే దళిత కాలనీలో ఉన్నటువంటి 50 కుటుంబాలకు మంచినీటి కనెక్షన్ ఇవ్వాలని వేసవి కాలం వస్తున్నందున నీటి కొరత తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని అదేవిధంగా జలజీవన్ మిషన్ ఉద్దేశం నెరవేర్చే విధంగా పనులు జరగట్లేదని తెలిపారు.

## రూ.20లక్షలతో ముంచంగిపుట్టు చెరువు సుందరీకరణ

### శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు చెరువు సుందరీకరణకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర నడుంబిగించారు. రూ.20లక్షలతో చెరువు సుందరీకరించనున్నారు. ముందుగా జిల్లా పరిషత్ నుంచి రూ.10 లక్షల నిధులు కేటాయించి ఆదివారం కొబ్బరికాయ కొట్టి సుందరీకరణ పనులకు సుభద్ర శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఎంతో అద్భుతంగా ఆహ్లాదకరంగా ఉండాల్సిన చెరువు నేడు చెత్తతో నిండిపోయి ఉందని వాటన్నింటినీ తొలగించి ఆహ్లాదకరంగా చుట్టూ గార్డెన్‌ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. అత్యంత ఆకర్షణీయంగా రాతికట్టును నిర్మించబోతున్నట్లు పేర్కొన్నారు. చెరువు మధ్యలో పోరాట యోధులు, మన గిరిజన హక్కుల కోసం మనకు కూడు, గూడు దక్కాలని పోరాటం చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్న స్థానికుల అభిప్రాయం మేరకు దాని నిర్మాణానికి కూడా ప్రణాళికను సిద్ధం చేసినట్లు సుభద్ర పేర్కొన్నారు. ఈ చెరువు సుందరీకరణకు సుమారుగా రూ.20 లక్షలు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేసినట్లుగా తెలిపారు. తొలిత తన జెడ్పీ నిధుల నుంచి రూ.10 లక్షల కేటాయించినట్లుగా చెప్పారు. ఈ నిధులతో పనులు ప్రారంభించి దశలవారీగా అన్ని సుందరీకరణకు కావలసినటువంటి అన్ని పనులను చేపట్టేందుకు ప్రత్యేకంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లుగా సుభద్ర వెల్లడించారు. మిగిలిన నిధులను కూడా రాబట్టేందుకు తాను ప్రయత్నాలు చేస్తున్నట్లుగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రమేష్, గ్రామ స్థానిక సర్పంచ్ సుభాష్, రత్న, ఎంపిటిసి, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచ్ వెంకట రమేష్, పెదగూడ సర్పంచ్ బాబురావు, సుజన కోట ఎంపిటిసి సుబ్బలక్ష్మి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండలరావు, అర్జున్, పద్మారావు, జల్లిపల్లి మూర్తి, వంతల మోహన్, వెలుగు ఏపిఎం దేవమంగ, సోషల్ మీడియా కన్వీనర్ పులిరాజు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి కమిటీలు ఏర్పాటు



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయితీ సెల్లుమ్ గ్రామంలో శ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ నిర్మాణానికి సంబంధించి ఆదివారం జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర స్వగృహం వద్ద సన్నాహక సమావేశం నిర్వహించారు. అన్ని పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, మీడియా మిత్రులు, శ్రీమన్నారాయణ భక్తులు ఇలా అన్ని వర్గాల వారితో ఈ సమావేశం నిర్వహించారు. ఇటీవల ఈ ఆలయ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి దేవాదాయశాఖ మాత్యులు కొట్టుసత్యనారాయణ నిధుల నుంచి రూ.60 లక్షలు మంజూరు చేయించిన జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్రలికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తొలి సమావేశంలో ఆలయ నిర్మాణానికి సంబంధించి కమిటీలపై చర్చించారు. కమిటీలో ఎవరెవరు సభ్యులుగా ఉండాలి? ఈ కమిటీ విధివిధానాలు, మార్గదర్శకాలపై చర్చించారు. అనంతరం కమిటీ సభ్యులు ఎన్నికపై చర్చించారు. త్వరలోనే నిర్మాణ పనులు చేపట్టాలనే లక్ష్యంతో ఈ కమిటీ పని చేస్తుందని సుభద్ర వెల్లడించారు. కమిటీ వివరాలను త్వరలోనే తెలియజేస్తామని పేర్కొన్నారు.

## సిసి రోడ్లు డ్రైనేజీలు సమస్యలు తీర్చకపోతే రానున్న సర్వత్రిక ఎన్నికలను ఏ రాజకీయ పార్టీలకు ఓటు వేయకుండా బహిష్కరణకు సిద్ధమని గ్రామస్తులు ఆవేదన?



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

గేదల బంద గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు సమస్య పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపిన గ్రామస్తులు ముంచంగిపుట్టు మండలంలో గలా కరీముఖిపుట్ పంచాయితీ గేదెల బంద ఆదివాసి గిరిజన గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు సమస్య పరిష్కారం చేయాలని గత రెండు నెలల క్రితం అరుకు ఎమ్మెల్యే, జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ గడపగడపకు మన ప్రభుత్వం పేరుతో గేదల బంధం పర్యటన సందర్భంగా హామీ ఇచ్చి నేటికి మూడు నెలలు గడుస్తున్న ఈరోజు వరకు సిసి రోడ్లు డ్రైనేజీలు లేదు 250 మీటర్లు బండి ఆపి ఇగుడు దిగుడు రోడ్డుల్లో నడక కొనసాగిస్తున్నారు చాలా కష్టమైన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు సిపిఎం పార్టీ నాయకులు దృష్టికి తీసుకొని వచ్చారు ఈ సందర్భంగా జి.నారాయణ జి.జీనభందు మాట్లాడుతూ గ్రామంలో సుమారు 70 కుటుంబాలు నివసిస్తున్నారు. పైనుంచి కిందికి దిగి వెళ్లడానికి కష్టాలు పడే పరిస్థితి ఏర్పడుతుందని సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించాలని నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. తక్షణమే సిసి రోడ్లు డ్రైనేజీలు సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ అధికారులకు పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామస్తులను సమీకరించి పోరాటం ఉధృతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గలేల నాగేశ్వరరావు గల్లెల రామకృష్ణ గలేల ఆనందరావు వణుకు చిన్న వీరన్నతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ విజయమే లక్ష్యంగా పని చేయాలి : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయమే లక్ష్యంగా పని చేయాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. ఆదివారం మన బూత్ మన భవిష్యత్తు కార్యక్రమం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అధ్వర్యం లో నిర్వహించారు. ఈ సంద ర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లా డుతూ వైసీపీ ప్రభుత్వం అరాచకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓటమే లక్ష్యంగా, టీడీపీ గెలుపే ధ్యేయం ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలోని టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సుమిత్ కుమార్‌కి వీడ్కోలు పలికిన జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా ఇంతకాలం సేవలు అందించిన సుమిత్ కుమార్ పశ్చిమగోదావరి జిల్లాకు బదిలీ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆదివారం సుమత్ కుమార్‌ని కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాకు తొలి కలెక్టర్‌గా సుమిత్ కుమార్ అందించిన సేవలను కొనియాడారు. ఆయనతో గిరిజనులు పెంచుకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సుభద్ర గుర్తు చేశారు. గిరిజనుల హృదయాలలో ఓ నిజాయితీగల అధికారిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. 100 కిలోమీటర్ల దూరం వెళితే తప్ప కలెక్టర్ కార్యాలయమే తెలియని గిరిజన ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వల్ల అల్లూరి సీతారామరాజు పేరిట గిరిజనులకు ప్రత్యేకంగా జిల్లా ఏర్పడడం ఈ జిల్లాకు తొలి కలెక్టర్‌గా సుమిత్ కుమార్ రావడం ఆయన ఆదివాసీలకు అత్యంత చేరువయ్యే దిశగా సేవలను అందించడం అనేది ఇక్కడ ప్రజలు చేసుకున్న అదృష్టంగా పేర్కొన్నారు. అందుకే ఓ అధికారిని ప్రజలు ఇంత ఎక్కువగా ప్రేమించడం, అభిమానించడం జరిగిందని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో కూడా సుమిత్ కుమార్ ఈ తరహా సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సుభద్ర ఆకాంక్షించారు. కలెక్టర్‌కి వీడ్కోలు పలికిన వారిలో జల్లిపల్లి మూర్తి, సుజన కోట సర్పంచ్ రమేష్, దామోదరం, పద్మారావు, జెసిఎస్ మండల కన్వీనర్ కొండలరావు తదితరులు ఉన్నారు.

## ఏపీ ఐటీ మంత్రి అమరనాథ్ ఇంటి ముట్టడి

### వుయ్ వాంట్ మెగా డీఎస్సీ -ఎన్ఎస్‌యుఐ నాయకులు -ఆందోళన కారులను అరెస్ట్ చేసిన పోలీసులు



గాజువాక ఫిబ్రవరి 18,ప్రభాతవార్త

ఏపీ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ నిరుద్యోగుల సెగ తగి లింది. దగా డీఎస్సీ వద్దు.. మెగా డీఎస్సీ ముద్దు అంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా యూత్ కాంగ్రెస్‌తో పాటు ఎన్ఎస్‌యుఐ నాయకులు ఆదివారం గాజువాక మండలం మింది గ్రామంలో మంత్రి ఇంటిని ముట్టడించారు. డీఎస్సీ పేరుతో వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తుందని వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఎల్.రామారావు మాట్లాడుతూ వెంటనే30 వేల డీఎస్సీ పోస్టులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పది లక్షల నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలో ఉన్న అందరూ మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. అవసరం అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంటిని కూడా ముట్టడిస్తామని కాంగ్రెస్ నేతలు తెలిపారు. దీంతో ఆందోళన చేస్తున్న 60 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ప్రస్తుతం మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇంటి వద్ద భారీ భద్రత ఏర్పాటుచేశారు. కాగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇస్తామని చెప్పిన వైసీపీ ఇటీవల కేవలం 6,100 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకుంది. దీంతో జగన్ ప్రభుత్వంపై అంతటా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## నేడు జరగబోవు ఎన్నికల శంఖారావసభను విజయవంతం చేయండి

### మాజీ ఎమ్మెల్యే పల్లా పిలుపు



గాజువాక, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలో లోకేష్‌బాబు చేపట్టిన ఎన్నికల శంఖారావసభను చూసి వైకాపా నాయకులు గుండెల్లో ప్రకంపనలు మొదలయ్యాని, సోమవారం గాజువాకలో జరగబోవు ఎన్నికల శంఖారావసభను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం గాజువాక పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి జనసేన, తెలుగుదేశం పార్టీ కుటమి గెలుపు చారిత్రాత్మకమైన అవసరమని, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయ కత్వంలో నవ్యాంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్గా మారుతుంది అన్నారు. పుర ప్రజలు, మీడియా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు జనసేన కుటుంబ సభ్యులు, ప్రతి ఒక్కరూ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్. నాయకులు పులి వెంకటరమణారెడ్డి, నల్లూరి సూర్యనారాయణ, సీనియర్ నాయకులు మొలకలపల్లి పెంటయ్య, బుల్లెట్ శీను, గణపతి బండారు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో సోము వీర్రాజుని కలసిన కరణంరెడ్డి నరసింగరావు



గాజువాక, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త

ఢిల్లీ ప్రగతి మైదానం భారత్ మండపంలో రెండవ రోజు జరిగిన బీజేపి జాతీయ కార్యవర్గ సమావేశంలో మాజీ రాష్ట్ర అధ్యక్షులు జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, రాష్ట్ర సహఇంచార్జ్ సునీల్ దేవదర్ వంటి పలువురు ప్రముఖులను గాజువాక బీజేపీ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ రెండు రోజుల పాటు ఘణంగా జరిగిన బీజేపి జాతీయ కార్యవర్గ సమావేశంలో ప్రధాని మోది మరొకసారి ప్రధాని కావాలని అందుకు అనుగుణంగా అందరూ వంద రోజులు పాటు నిరంతరం కృషి చేయాలని జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా పిలుపు నిచ్చారని అన్నారు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజుని కలిసిన వారిలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మలా కిషోర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయరాజు, లక్ష్మీప్రసన్న, వంశీయాదవ్, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో యువకుడు దుర్మరణం



గాజువాక, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త

హై టెన్షన్ విద్యుత్ స్తంభం ఎక్కిన యువకుడు విద్యుత్ ఘాతంతో దుర్మరణం చెందాడు. మల్కాపురం పోలిస్టేషన్ పరిధి పారిశ్రామిక ప్రాంతం ఐఓసి పెట్రోల్ బంక్ ప్రధాన రహదారి వద్ద ఈ సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు, మల్కాపురం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..... ఓ మతిస్థిమితం లేని యువకుడు ఆదివారం సాయంత్రం ఐఓసీఎల్ పెట్రోల్ బంకు పక్కన ఉన్న హైటెన్షన్ వైర్లు ఉండే స్తంభాన్ని ఎక్కి కరెంటు తీగలను తాకడంతో ఒకసారిగా కుప్పకూలిపోయాడు. ఘటనా స్థలంలోనే మృత్యువాత పడ్డాడు. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఈ ఘటనపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని కేజిహెచ్ హాస్పిటల్‌కి తరలించారు. మృతుడు మల్కాపురం జాలరి వీధికి చెందిన మోదు నవీన్ (23) మానసిక పరిస్థితి బాగోలేకపోవడంతో ఈ ఘటనకు పాల్పడినట్లు తెలిపారు. సి ఐ సన్యాసి నాయుడు పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్కాపురం పోలీసులు తెలిపారు.

## శ్రీ కృష్ణ దేవరాయ కళ్యాణ మండపంను ప్రారంభించిన ఎమ్మెల్యే



నర్సీపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ 28వ వార్డు అయ్యన్న కాలనీలో ఆదివారం శ్రీకృష్ణ దేవరాయ కళ్యాణ మండపంను ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రారంభించారు. ముందుగా శ్రీకృష్ణ దేవరాయ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయ పేరు మీద కళ్యాణ మండపం ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో డా.అధికారి గోపాలరావు, ప్రముఖ వ్యాపారవేత్త వెలగా నారాయణరావు, టౌన్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు ఏకా శివ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, వైసిపి నాయకులు గుడబండి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బిసి, మైనారిటీ, యువజన విభాగాల్లో నక్కపల్లి మండలానికి అధిక ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణతోపాటు జడ్పీటీసి సభ్యురాలు గోసలకాసులమ్మ, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొర్ల గోవిందు తదితరులు ఉన్న దృశ్యం... (నక్కపల్లి, ప్రభాతవార్త)

## 559 గిరిజన గ్రామాల్లో 4,409 గిరిజన కొండరెడ్డ కుటుంబాల్లో ఉచిత విద్యుత్ వెలుగులకు రూ.16 కోట్లు : ఇఇ ఎం.డి.యూసఫ్



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో గల 11 మండలాల్లో ఎటపాక మండలంలో మినహా మిగతా 10 మండలాల్లో జనమన్ (కొండరెడ్లు) ఉచిత విద్యుత్ పథకంలో 4,409 కుటుంబాలను తమశాఖ సిబ్బంది పథకానికి అర్హులుగా గుర్తించడం జరిగిందని రంపచోడవరం ఎపిఇపిడిసియల్ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీర్ యం.డి.యూసప్ ప్రభాతవార్తకు తెలిపారు. 559 గ్రామాల్లో కేవలం కొండరెడ్ల కుటుంబాలకు విద్యుత్ సౌకర్యానికి రూ.16 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. ఈఉచిత విద్యుత్‌లో 2,800 విద్యుత్ స్ధంబాలుతో140 కి.మీ.అన్ని ప్రాంతాలు కలిపి ప్రణాళిక వేసామన్నారు. ఇంటివరకూ విద్యుత్ సౌకర్యం ఉండి విద్యుత్ మీటరు ఏర్పాటు చేసుకోలేని 2,020 గృహాలకు తమ శాఖ ఉద్యోగులు వెంటనే ఏర్పాటు చేసారన్నారు. పొలాల్లో నివాసం ఉంటూ విద్యుత్ సౌకర్యం లేనివారి కోసం కూడా సౌకర్యం ఏర్పాటు చేయాల్సి ఉందని, రంపచోడవరం, దేవీపట్నం, గంగవరం మండలాల్లో పూర్తిగా అందరికీ విద్యుత్ ఏర్పాటు చేసామని వివరించారు. 10 మండలాల్లో మండలాలలు వారీగా సర్వే చేసి గుర్తించిన కొండరెడ్ల కుటుంబాలకు సంఖ్య ఇలా ఉంది. అడ్డతీగల మండలంలో 241 కుటుంబాలు, దేవీపట్నం మండలంలో 60 కుటుంబాలు, గంగవరం మండలంలో 107 కుటుంబాలు,మారేడుమిల్లి మండలంలో 912 కుటుంబాలు,రాజవొమ్మంగి మండలంలో 550 కుటుంబాలు,రంపచోడవరం మండలంలో 534 కుటుంబాలు,వై.రామవరం మండలంలో 1,313 కుటుంబాలు,కూనవరం మండలంలో 183 కుటుంబాలు,విఆర్‌పురం మండలంలో 362 కుటుంబాలు,చింతూరు మండలంలో 252 కుటుంబాలను సర్వేలో గుర్తించారన్నారు.17 తేదీనాటికి గుర్తించిన వివరాలను మాత్రమే వెల్లడిస్తున్నట్లు ఇఇ యం.డి,యూసప్ వివరించారు.11 మండలాల్లో విద్యుత్ ఉద్యోగులు అందరూ సంయుక్తంగా ఈపనులను వేగవంతంగా చేస్తున్నారన్నారు.



## నేడు రెండు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం : డా.ఉషశ్రీ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ చీడిపాలెం, బూసిలిపాలెం గ్రామాల్లో సోమవారం ఫ్యామిలీ డాక్టరుకార్యక్రమం జరుగుతుందని లాగరాయి డా.ఉషశ్రీ తెలిపారు. అనారోగ్య సమస్యలతో ఉన్నవారు వైద్యపరీక్షలను చేయించుకుని మందులను పొందాలని డా.ఉషశ్రీ కోరుతున్నారు.

## 20న దూసరపాములో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం దూసరపాము యంపిపి పాఠశాల ఆవరణలో ఈనెల 20 తేదీన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంజరుగుతుందని రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.సుష్మ, డా.నాగార్జున అన్నారు. దూసరపాము పంచాయతీలో గల అన్ని గ్రామాలకు చెంది అనారోగ్య సమస్యలుతో ఉన్నవారు ఈవైద్యశిబిరానికి వచ్చి సేవలను పొందాలన్నారు.

## విద్యాప్రగతిపై అన్ని కాంప్లెక్స్‌ల పాఠశాలలో సమావేశాలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల అన్ని స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలల్లో విద్యాప్రగతిపై ఉపాధ్యాయులుతో సోమవారం సమావేశాలు జరుతాయని యంఇఓ .2 తూము సూరయ్యరెడ్డి తెలిపారు. పరీక్షలు నిర్వహణ, విద్యార్ధులు వెనుకబడిన అంశాలు, మోడల్ లెసెన్, గ్రూపుగా చర్చ,సామూహిక చర్చ, విద్యార్ధులు సామర్ధ్యాలను పెంచడానికి ఏవిధంగా చర్యలు తీసుకోవాలనే అంశాలు, ఎఫ్ఏ 4 పరీక్షలుపై సమావేశాలులో ప్రదాన అంశాలని సూరయ్యరెడ్డి తెలిపారు.

## గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇన్ ఇండియా వియాట్రిస్ మూడవ సంవత్సరం ధృవీకరణ

### సాటిలేని కార్యాలయం, సంస్కృతి, ఉద్యోగి సంతృప్తి కోసం గుర్తింపు

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మైలాన్ లేబరేటరీస్ లిమిటెడ్ వరుసగా మూడవ సంవత్సరం భారతదేశంలో ప్రతిష్టాత్మకమైన గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ టిఎంతో గుర్తించబడింది. తమ ఉద్యోగుల ప్రొఫెషనల్ అభివృద్ధి సంక్షేమానికి విలువనిచ్చే ఆనుకూలమైన పాల్గొనే, సమీకృత కార్యాలయ సంస్కృతిని ప్రోత్సహించడానికి వియాట్రిస్ నిబద్ధతకు ఈ గుర్తింపు ఒక యోగ్యతగా నిలిచింది.తమ ఉద్యోగులు విలువ గలగి మద్దతు చేయబడుతూ తమ సమస్యలు పరిష్కరించబడుతున్నాయని భావించడానికి ఈ ధృవీకరణ వియాట్రిస్ నిబద్ధతను పునరుద్ఘాటిస్తోంది.ఎంప్లాయూసర్వే ప్రకారం వియాట్రిస్ ఇండియా ఉద్యోగం చేయడానికి ఒక గొప్ప ప్రదేశంగా 89శాతం రెరస్పాండెంట్స్ తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.ధృవీకరణ పై వ్యాఖ్యానిస్తూ ఉద్భవ్ గంజూ హెచ్‌ఆర్ ప్రధాన అధికారి గ్లోబల్ ఆపరేషన్స్ ఇండియా ఎమర్జింగ్ అసియా యాకెసస్ మార్కెట్స్ ఇలా అన్నారు 2022 నుంచి వరుసగా సర్టిఫికేషన్ టిఎం ఇన్ ఇండియా పొందదడానికి మాకు గౌరవప్రదంగా భావిస్తున్నాం, ఈ విజయం మా అంకిత భ్యావంతో పని చేసే బృంద సభ్యుల యొక్క ఉమ్మడి ప్రయత్నాలకు ఒక నిరూపణ మా ఉద్యోగుల అభివృద్ధి ,సామర్ధ్యాన్ని ప్రోత్సహించే ఉద్యోగి కేంద్రీకృత సంస్కృతిని మేము స్ధాపించాము వియాట్రిస్ లో మేము సామర్ధ్యం నిమగ్నత సమగ్రతలకు ప్రాధాన్యతనిచ్చే సంస్కృతిని అలవరించాం ఇతరులు జీవితాలపై అర్ధవంతమైన ప్రభావం చూపించడానికి తమ విలోణమైన అనుభవాలు అభిప్రాయాలు నైపుణ్యాలను ఉపయోగించుకుని ప్రామాణికంగా ఉండవలసిందిగా సహోద్యోగులను మేము ప్రోత్సహిస్తాం అని తెలిపారు.

## భక్తులతో కిక్కిరిసిన పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారి ఆలయం

పాడేరు,ఫిబ్రవరి18,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత ,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి వివి ద ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ఆదివారం భక్తులు రావడంతో ఆలయం లోపట బయట భక్తులతో ఆలయం కిక్కిరిసి పోయింది.అమ్మవారిని దర్శించు కోవడానికి వచ్చిన భక్తులు అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను తీర్చుకున్నారు.అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఆలయ ప్రసాద కమిటీ ఉచితంగా భక్తులకు ప్రాసాదాన్ని పంపిణీ చేసారు.దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు పర్యవేక్షణలో కమిటీ సభ్యులు కొట్టగుల్లిరామారావు ఏర్పాట్లు చేసారు.

## నారా లోకేష్‌ను కలిసినవిశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు:

పాడేరు,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:



ఉత్తరాంధ్ర టిడిపి శంఖారావం కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ మంత్రి నారాలోకేష్ పర్యటనలో తెలుగుదేశం పార్టీ విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు మర్యాధపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పరిస్థితిపై నారాలోకేష్ ఆరా తీసినట్టు తెలిసింది.

## వనవాసీ కళ్యాణ ఆశ్రమ నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

పాడేరు,ఫిబ్రవరి18,ప్రభాతవార్త



ఆంధ్రా వనవాసీ కళ్యాణ ఆశ్రం పాడేరు శాఖ ఆధ్వర్యంలో పాడేరు ఎబివిపి హైస్కూల్ లో నిర్వహించిన మెగావైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది.ఈ శిబిరానికి అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొనివైద్య పరీక్షలు నిర్వహిం చుకున్నారు.అలాగే శిబిరంలో పలువురుకి మందుల ను ఉచితంగా నిర్వాహకులు అందజే సారు.ఈ శిబిరానికి చోడవరం ,విశాఖపట్న ం నగరాలకు చెందిన కార్పోరేట్ ఆస్పత్రి వైద్య నిపుణులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు.మెగా వైద్య శిబిరానికి భారతీయ జనతాపార్టీ గిరిజనమోర్చ మేదావుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కురుసా పార్వతమ్మ పాల్గొని వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు.ఈకార్యక్రమంలో వనవాసీ కళ్యాణ ఆశ్రం నిర్వాహకులు శ్రీనివాసరావు ,నాగేశ్వరరావు ,గిరిజన మోర్చ ఉత్తరాంధ్రజోనల్ఇన్‌చార్జి లకే భాస్కర్,బివికె హైస్కూల్ ఉపాధ్యాయులు ,సిబ్బంది,ఆశ్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## పాపాల జగన్‌కు కాలం తీరిపోయింది :తెదేపా జాతీయ కార్యదర్శి లోకేష్

### జగన్ ఆస్తులను జప్తు చేస్తాం... ప్రజలకు పంచుతాం



గోపాలపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్తః

ప్రస్తుతం రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాపాలకు చరమ గీతమం పడే రోజు దగ్గరలోనే వుందని, అక్రమంగా కూడబెట్టిన జగన్ ఆస్తులన్ని తమ ప్రభుత్వం వచ్చాక జప్తు చేస్తామని, వాటిని ప్రజలకు పంచుతామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష అన్నారు. ఉత్తరాంధ్రను జగన్మోహన్‌రెడ్డి జలగలా పట్టి పీడిస్తున్నాడని, గంజాయి రవాణాకు కేంద్రంగా తీర్చిదిద్దాడని ఎద్ధేవా చేసారు. స్థానిక పెట్రోల్‌బంకు దరి ఆదివారం ఏర్పాటు చేసిన పశ్చిమ నియోజకవర్గం "శంఖారావం" కార్యక్రమంలో లోకేష్ ప్రసంగిస్తూ పక్కా కమర్షియల్ అయిన జగన్మోహన్‌రెడ్డి విశాఖపట్నం జిల్లాను మర్డర్లు, కిడ్నాప్‌లకు కేంద్రబిందువుగా తయారుచేసి వేల కోట్ల ఆస్తులను కూడబెట్టుకున్నాడని విమర్శించారు. ముఖ్యంగా వైవి సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, బొత్స సత్యనారాయణలను తన సామంతులుగా మలచుకుని భూకబ్జాలు, రియల్ దందాలకు తెరలేపి దసపల్లా భూముల వంటి వందలాది ఎకరాలను దోచుకున్నారన్నారు. జగన్ నడక, నవ్వు, వ్యవహారశైలి నియంత మాదిరిగా, సైకోలను తలదన్నే రీతిన వుండడం రాష్ట్ర ప్రజలు గమనించారన్నారు. లక్షల కోట్ల రూపాయలు దొడ్డిదారిన కూడబెట్టిన జగన్ ప్యాలెస్‌లు కట్టుకుని, లక్షల రూపాయల విలువ చేసే చెప్పులు తొడుక్కుని పైశాచికానందం పొందుతారని విమర్శించారు. ఒక పక్క బటన్ నొక్కుతూ పది రూపాయిలు పంచుతూ బిల్డప్‌లిచ్చే జగన్ బల్ల కింద రెడ్ బటన్ నొక్కుతూ మన నుంచి వంద రూపాయలు దొచేస్తాడని ఎద్ధేవా చేసారు. కరెంట్, పన్నులు, మద్యం ధరల రూపంలో వేల కోట్ల రూపాయలు పెంచేసి సామాన్య మధ్య తరగతి వర్గాల వెన్ను విరిచాడన్నారు. క్విజ్ ప్రోగ్రాంః శంఖారావానికి హాజరయిన తేదేపా నాయకులు, కార్యకర్తలకు లోకేష క్విజ్ ప్రోగ్రామ్ నిర్వహించి కాస్సేపు రక్తి కట్టించారు. రోజూ జగన్మోహన్‌రెడ్డి ఏం తింటాడని మూడు ఆప్షన్ ఇచ్చి ఇసుక తింటాడంటూ చెప్పించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రస్తుత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ మరిన్ని కొత్త పథకాలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. 6 వాగ్ధానాలుఃతేదేపా, జనసేన ఉమ్మడి 6 వాగ్ధానాలలో భాగంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన, రైతులకు ఏటా 20 వేల ఆర్ధిక సాయం, ఇంటింటికి 3 గ్యాస్ సిలిండర్ల ఉచిత పంపిణీ, 18 నుంచి 50 ఏళ్ళ మహిళలకు నెలకు 1500 వందల రూపాయలు, ఫీజు రిఎంబర్స్‌మెంట్, మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం కార్యక్రమాలను చేపడతామన్నారు. విజన్ వున్న నాయకుడిగా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని ఆర్ధిక పరిపుష్టి దిశలో తీర్చిదిద్దుతారని, మంచి మనిషిగా గుర్తింపు పొందిన పవన్ కళ్యాణ్ అండగా నిలవడం ఆనందదాయకమన్నారు. పశ్చిమ ఎమ్మెలే గణబాబు మాట్లాడుతూ త్వరలోనే జగన్మోహన్‌రెడ్డి పెట్టే బేడా సర్దుకుని పలాయనం చిత్తగించడానికి సిద్ధమయ్యారని ఎద్ధేవా చేసారు. చంద్రబాబునాయుడు సహకారంతో పశ్చిమ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో పయనింపజేసేలా పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రశాంతి, పి.శ్యాం, కార్పొరేటర్లు దాడి రమేష్, ఎస్.రాజశేఖర్, బి.రమణ, గల్లా చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ శంఖారావం సభలో ముత్తంశెట్టిపై చేసిన విమర్శలను ఖండించిన సూర్యానారాయణ



విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లోకేష్ శంఖారావం సభలో ముత్తంశెట్టి పై చేసిన విమర్శలను ఖండించారు. ఈసందర్భంగా యలమంచిలి సూర్యానారాయణ మాట్లాడుతూ లోకేష్ శంఖారావం సభ అట్టర్ ప్లాప్ , లోకేష్ సభకు స్పందన జీరో కావడంతో ఎవరో రాసిన స్క్రిఫ్ట్ లోకేష్ చదువుతున్నాడని లోకేష్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డారు. ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేసిన అభివృద్ధి గ్రామాలలో చూస్తే తెలుస్తుంది అని అన్నారు. కోరాడ వెంకట్రావు మాట్లాడుతూ తప్పుడు మాటలు మాట్లాడితేఏ ఊరుకునేది లేదని హెచ్చరించారు. శిలాఫలకాలు పెట్టి పారిపోయే బ్యాచ్ టీడీపీ వాల్లదని మీరు పలకలు పెట్టి పారిపోయిన వాటికి కూడా నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయించారని మీకు దమ్ముంటే సెల్ఫీ చాలెంజ్‌కి రావాలని సవాల్ విసిరారు. జగ్గపల్లి ప్రసాద్ మాట్లాడుతూ తరగపువలస రైతు దబజార్ ప్రారంభం మీకు కనబడలేదు ఇండోర్ స్టేడియం మరమత్తులు పూర్తి చేసి అందులో క్రీడలు ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. అవి మీకు కనబడలేదు, చిల్లపేట చెరువును పనులు మీకు కనబడలేదా అని పాండ్రంగి వంతెన నిర్మాణ పనులను ప్రారంభించారు. అవి మీకు కనబడలేదు ఎర్రిపువ్వు ఎర్రబుక్ పట్టుకొని ఎవడో రాసి ఇచ్చిన పిట్ట కధలు చదువుతూ ఊరు మీదకు బయలుదేరాడు. అని లోకేష్ నీకు దము ్మంటే అవంతి శ్రీనివాస్ పోటీకి రావాలని లేకపోతే మీ చంద్రబాబు లేదా నువ్వు ఉత్తి పుత్రుడువి కాబట్టి మీ దత్త పుత్రుడని రమ్మని అన్నారు. జీరో వెంకటరెడ్డి మాట్లాడుతూ టీడీపీ ఎన్నిక కుయుక్తిలు చేసిన ఎంతమంది కలిసి వచ్చిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఎదిరించలేరని లోకేష్ చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికుల సమస్యపై ఎమ్మెల్యే అవంతి ని మిమర్శించేనైతిక విలువ వారికిలేదు టీడీపీ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఆనాటి కార్మిక మంత్రి అచ్చెంనాయుడు కార్మిక సంఘాలతో చర్చిలు పెట్టి మరి పట్టించుకున్న దాఖలాలు లేవు ఆ తర్వాత గంటా శ్రీనివాసరావు కార్మిక సంఘాలతో చర్చలు మొదలుపెట్టి సాగదీసి నీరు గార్చారు ఆరరువాత టీడీపీ అధికారంలో ఉన్నప్పడు అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు చిట్టివలస జూట్ మిల్ ఫుట్బాల్ గ్రౌండ్లో మీటింగ్ పెట్టిన సందర్భంగా కార్మిక సంఘాలన్నీ కలిసికట్టుగా చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికుల సమస్యలపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు కే వినతి పత్రం ఇచ్చినా పట్టించుకున్నదాఖాలాలు లేవు అటువంటి మీరు మీ నాయకులు చిట్టివలస జూట్ మిల్ కార్మికుల సమస్యలపై మాట్లాడే అర్హత లేదన్నారు. వైఎస్ఆర్ సిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికుల సమస్యలు పట్టించుకున్న నాయకుడు వైయస్సార్సీపీ ఎమ్మెల్యే ముత్తంశెట్టి ని , టీడీపీ నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని టీడీపీ పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నారా లోకేష్ ప్రజలకు చేసింది ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. బంక సత్యం మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గం పథకాలు ద్వారా 300కోట్ల రూపాయల నేరుగా ప్రజలకు అందించే ఘనత జగన్మోహన్‌రెడ్డి ముత్తంశెట్టి శ్రీనివాసరావుని మీకు దమ్ముంటే ఓపెన్ డిబేట్ కు రావాలని అవంతి ని రాజకీయాల్లోకి వచ్చిన తరువాత డబ్బులు సంపాదించలేదని కొన్ని ఏళ్లుగా విద్యాసంస్థలు నడిపి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో రాజకీయాల్లోకి వచ్చారని వివరించారు. భూ కబ్జా చేసి సంపాదించుకునే కర్మ అయనకు లేదని గతంలో గంటా శ్రీనివాసరావు మీ ప్రభుత్వంలో భూకబ్జాలు చేసి కొంత మంది ఎమ్మార్వో ఆర్‌డిఓ లు సస్పెండ్ అయిన విషయం మీరు మరిచారా అని లోకేష్ ని , నీకు దమ్ముంటే డిబేట్ కు రౌడీసీటర్‌లను పంపిస్తావా మీరే వస్తారా మేము సిద్ధం అన్నారు. అదేవిధంగా పంచకర్ల సందీప్ నీకు కనీసం సర్పంచ్ అంటే తెలియదు ముందు తెలుసుకొని నోరు అదుపులో పెట్టుకో నువ్వు పవన్‌కళ్యాణ్ వెనుక పక్కలు వేసుకొని బ్రతుకులు పత్ప నీకు అవంతితో మాట్లాడే అర్హత లేదు అని అన్నారు. మేము కానీ మా ప్రభుత్వం కానీ మానాయకులు, కార్యకర్తలు కానీ సెంటు భూమి కబ్జా చేసినట్లు నిరూపించాలని అన్నారు. ఈ విషయంమై అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో అక్కరమానిరామనాయుడు గాడు వెంకటప్పడు బోని బంగారు నాయుడు, చిల్లా కరుణాకర్ రెడ్డి, కదిరి యాల్లాజి చిప్పాడ రఘు, బొడ్డు దుర్గారావు, కొండ్రు రామసూరప్పడు, అనపర్తి, సూర్యప్రకాష్ చిల్లా వంశీ పాల్గొన్నారు.

## భార్య కోసం భర్త.. భీమిలి నుంచి బొత్స?

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

భార్య కోసం భర్త, భర్త కోసం భార్య ప్రచారం చేయడం, ఎన్నికల నిర్వహణా బాధ్యతలను తీసుకోవడం చూశాం. కానీ ఉత్తరాంధ్రలో గెలుపే ధ్యేయంగా పరుగులు పెడుతున్న వైఎస్సార్సీపీ కొత్త ప్రయోగాలు చేస్తోంది. భార్యకు అండగా భర్తను రంగంలోకి దింపుతున్నారు. బొత్సకు స్థానంచలనం కల్పిస్తున్నారు. సీనియర్ నేత, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్సా సత్యనారాయణ ఈ పర్యాయం విశాఖ జిల్లా భీమునిపట్నం నియోజక వర్గం నుంచి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. విజయనగరం జిల్లాలోని చీపురుపల్లి నియోజకవర్గానికి ప్రస్తుతం ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎంపీగా, ఎంఎల్‌ఏగా పలుపర్యాయాలు గెలిచిన ఆయన ఇప్పటి వరకూ విజయనగరం జిల్లా దాటలేదు. అయితే, బొత్సా సతీమణి మాజీ ఎంపీ ఝాన్సీని వైఎస్సార్ కాంగ్రెస్ విశాఖ లోక్‌సభ అభ్యర్ధిగా వైఎస్సార్ కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసింది. ఆమె ఇప్పటికే విశాఖ పార్లమెంటు పరిధిలో పని ప్రారంభించి సన్నిహితులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఝాన్సీ విశాఖ ఎంపీగా పోటీచేస్తున్న సమయంలో భర్త భొత్సా విశాఖకు వంద కిలోమీటర్ల దూరంలో వుండే చీపురుపల్లి నుంచి తిరిగి పోటీ చేయించడం సమంజసం కాదనే అభిప్రాయానికి పార్టీ అధిష్టానం వచ్చినట్లు తెలిసింది. విశాఖ ఎంపీ సీటు ప్రతిష్టాత్మకంగా మారినందున ఎలాగైనా గెలవాలని అధిష్టానం భావిస్తోంది. భార్యతో పాటు భర్త కూడా విశాఖ పార్లమెంటు పరిధిలో పోటీ చేస్తే ఆయన ఇక్కడే అందుబాటులో వుంటారని, అదే మంచిదనే అభిప్రాయానికి పార్టీ వచ్చింది. ఈ కారణంగా విజయనగరం జిల్లాను ఆనుకొని వుండి, కాపు సామాజిక వర్గానికి బలమైన దైన భీమునిపట్నంను ఎంపికచేసినట్లు తెలిసింది. భీమిలి నుంచి గతంలో విజయనగరం గజపతి రాజులు విజయం సాధించారు. అంతేగాక, భీమిలి నియోజక వర్గ పరిధి విశాఖ నగరం వరకూ విస్తరించివుంది. సిటీలో భాగమైన సాగర్ నగర్, మధురవాడ, సింహాచలం భీమిలిలో వున్నాయి. కొద్ది సంవత్సరాలుగా బొత్సా కుటుంబం విశాఖలోనే నివాసం వుంటుంది. ఈ పరిణామాల నేపధ్యంలో బొత్సా సత్యానారాయణను భీమిలి నుంచి బరిలోకి దించితే లోక్‌సభ అభ్యర్ధి విజయావకాశాలు మరింతగా మెరుగౌతామని అధిష్టానం అంచనాకు వచ్చిందని తెలిసింది. ఇప్పటికే లోక్ సభలో భార్య విజయం కోసం బొత్సా రంగంలోని పలువురితో సంప్రదింపులు ప్రారంభించారు. రాజ్యసభ ఎన్నికల పోలింగ్ తరువాత ఇందుకు సంబంధించిన ప్రకటన వుంటుందని తెలిసింది.

### విజయనగరం జిల్లా నెల్లిమర్లకు అవంతి...

ప్రస్తుత భీమిలి శాసనసభ్యుడు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ (అవంతి)ను ఆ పక్కనే వుండే నెల్లిమర్లకు మార్చనున్నారని తెలిసింది. భీమిలిలో ఆయనకు వ్యతిరేకత పెద్దగా లేకున్నా, ఇప్పటికే రెండు పర్యాయాలు అక్కడి నుంచి విజయం సాధించడం వల్ల కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆ కారణంగా ప్రస్తుతం బొత్సా మేనల్లుడు బడ్డుకొండ అప్పల నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లిమర్లకు పంపాలని యోచిస్తున్నారు. విపరీతమైన సెటిల్మెంట్లు, పర్సంటేజీలు, బలవంతపు వసూళ్ల కారణంగా నియోజక వర్గంలో అప్పల నాయుడుకి బాగా చెడ్డ పేరు వచ్చింది. వైఎస్సార్ కాంగ్రెస్ సర్వేలతో పాటు స్వతంత్ర సర్వేలలో కూడా ఆయన విజయం కష్టమని నివేదికలు వచ్చాయి. ఈ నేపధ్యంలో అవంతి శ్రీనివాస్‌ను అక్కడకు పంపించాలని అధిష్టానం ఒక నిర్ణయానికి వచ్చింది. ఆ నియోజక వర్గంలో బొత్స పలుకుపడి వుంటుందని, అవసరమైతే ఆయనతో ప్రచారం చేయించాలని నిర్ణయించినట్లు తెలిసింది.


## మిలాన్ నేపథ్యంలో బీచ్‌రోడ్డులో రిహార్సల్స్ దృశ్యాలు






















# శిరోజాలకు వంట సోడా

ఆయా సీజన్లకు తగ్గట్లు శరీరమెలా స్పందిస్తుందో, జుట్టు ఆరోగ్యం కూడా మారుతూ ఉంటుంది. చలికాలంలో చుండ్రు సమస్య వేధిస్తుంది. దీన్ని దూరంగా ఉంచాలంటే కొన్ని చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు.



★ చలికాలంలో మాడుపై చర్మం పొడారి, చుండ్రు ఎక్కువగా పెరగడానికి కారణమవుతుంది. దీనివల్ల దురద, ఇన్ఫెక్షన్లూ వస్తాయి. నిర్లక్ష్యం చేస్తే శిరోజాలు రాలే ప్రమాదాన్ని ఆపలేం. అందుకే, ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి. అలాగని గాఢత ఎక్కువగా ఉన్న షాంపూల వినియోగం సమస్యను రెట్టింపు చేస్తుంది.

★ వంటసోడాలో తగినన్ని నీళ్ల కలిపి మాడుకి రాసి అయిదు నిమిషాలుంచాలి. ఆ తర్వాత మృదువుగా చేతులతో రుద్దుతూ గోరువెచ్చని నీటితో శుభ్రపరిస్తే మృతకణాలు దూరమవుతాయి. చుండ్రు సమస్య వదిలిపోవడంతో దురద, శిరోజాలు రాలడం వంటివాటికీ చెక్ పెట్టొచ్చు.

★ తలస్నానానికి ముందు తాజా కలబంద గుజ్జును మాడు నుంచి చివర్ల వరకే రాసి అరగంట ఆరనివ్వాలి. తరువాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇలా వారానికి రెండు సార్లైనా చేస్తే.. చుండ్రు దూరమవుతుంది. రక్తప్రసరణ బాగా జరిగి జుట్టు రాలడాన్ని అరికడుతుంది. కలబంద గుజ్జులోని యాంటీ ఫంగల్ గుణాలు పొడారడం, దురద వంటివన్నీ దూరం చేస్తాయి.

★ తలస్నానానికి పది నిమిషాల ముందు నిమ్మరసాన్ని రాసి తర్వాత శుభ్రపరిస్తే చాలు. ఇందులోని ఎసిడిటీ మాడుపై పిహెచ్ స్థాయులను సమన్వయం చేస్తుంది. చుండ్రు పోవడానికి దోహదపడుతుంది.

★. పెరుగును తలకు పట్టించి అరగంట ఆరనివ్వాలి. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉన్న షాంపుతో తలస్నానం చేస్తే చాలు. పెరుగులోని లాక్టిక్ యాసిడ్ చుండ్రును తరిమికొడుతుంది. జుట్టుకు మాయిశ్చరైజర్‌లా పనిచేసి మృదుత్వాన్నిస్తుంది.

**చెలి చిట్కా**

బజ్జీలు కరకరలాడాలంటే శనగపిండిని బియ్యపు పిండిని తీసుకోండి దానిలో తగిన మోతాదులో ఉప్పు కారం వేయండి తర్వాత చిటికెడు సోడా ఉప్పు కొద్దిగా బేకింగ్ పౌడర్ కొద్దిగా బొంబాయి ర్వ, వేడినీరుపోసి బాగా కలపాలి ఆ మిశ్రమంలో బంగాళాదుంప అరటికాయ నేతిబీరకాయ కాలీఫ్లవర్ ముక్కలను ముంచి దోరగా వేయించండి.

# చీకటి నిండిన కళ్లలో వెలుగులు..




**ఏడు కోట్ల మందికి కంటి పరీక్షలు.. అరకోటిమందికి శస్త్ర చికిత్సలు.. 160 దేశాలకు ఎగుమతవుతోన్న నేత్ర సంరక్షణ ఉత్పత్తులు.. సాధారణ పల్లె యువతులే అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా వైద్య నిపుణులుగా మారుతున్న వైనం.. డాక్టర్ జి.నాచ్చియార్ సంకల్ప ఫలాల్లో ఇవి మచ్చుకు కొన్నే. 'అరవింద్ ఐకేర్ సిస్టమ్'ని ముందుండి నడిపిస్తున్న నాచ్చియార్ పద్మశ్రీ అందుకున్న సందర్భంగా పంచుకున్న అనుభవాలివి..**

చీకటి నిండిన కళ్లలో వెలుగులు నింపాలనే సంకల్పం.. తమిళనాడులోని మా సొంతూరు వడమలాపురంలో మొదలైంది. మాది రైతు కుటుంబం. చిన్నతనంలోనే నాన్నని కోల్పోవడంతో.. అన్నయ గోవిందప్ప వెంటకస్వామే అన్నీ అయి పెంచారు. మొదట్లో పిల్లల డాక్టర్ అవ్వాలనేది నా కల. ఓ రోజు అన్నయ్య నన్ను పిలిచి.. నీతోపాటు చదువుకోవాల్సిన ఆ పిల్లలు.. చూపులేక ఎలా కర్రల సాయంతో నడుస్తున్నారో చూశావా? నవ్వు ఆప్తల్మాలజిస్ట్ అయితే వాళ్ల కళ్లల్లో వెలుగు నింపొచ్చు అన్నారు. ఆయానా కంటి వైద్య నిపుణుడే. డాక్టర్ వి'గా పేరొందిన ప్రజా వైద్యుడాయన. అలా అన్నయ్య సలహాతో.. ఎంబిబిఎస్, ఎంఎస్ చేశా. చికాగో వెళ్లి ప్రత్యేక శిక్షణ తీసుకున్నా. అప్పటికే అన్నయ్య ఆధ్వరనయంలో 12 పడకల అరవింద్ ఐ ఆసుపత్రి నడుస్తోంది. లక్షలమంది అంధత్వంతో బాధపడుతుంటే మా ప్రయత్నం చిన్నదనిపించింది నాకు. అందుకే కంటి-మెదడు సమస్యల అధ్యయనం కోసం హార్వర్డ్ యూనివరినసటీకెళ్లి న్యూరో ఆప్తల్మాలజీలో ఫెలోషిప్ చేశా. దేశంలోనే తొలి న్యూరో-ఆప్తల్మాలజిస్ట్‌ని నేను.

**మహిళా సైన్యంతో...** గ్రామాల్లో చూపులేనివారు లక్షల్లో ఉన్నారు. మా సిబ్బంది చూస్తే తక్కువ. అప్పుడే నాకు పారామెడికల్ ప్రోగ్రామ్ ఆలోచన వచ్చింది. పెద్ద చదువులు చదువుకునే స్థోమతలేక ఇంటిపట్టునే ఉన్న యువతులని నా బలంగా మార్చుకోవాలనుకున్నా. అంధత్వంపై మే చేస్తోన్న పోరాట యజ్ఞంలో భాగమవ్వాలని వాళ్లకు పిలుపునిచ్చా. మరో పక్క ఆసుపత్రులూ, అనుబంధ పరీక్షా కేంద్రాలూ పెంచుకుంటూ అందుకనుగుణంగా ఏటా 500 మంది యువతులకు ఉద్యోగాలిస్తూ వచ్చాను. ప్రతి ఒక్కరికీ రెండేళ్ల శిక్షణ అందించి, మిడ్‌లెవెల్ ఆప్తాల్మిక్ పర్స నల్ (ఎంఎల్‌ఓపి)గా మార్చాం. వీరంతా కంటి పరీక్షలు, ఆపరేషన్లప్పుడు సహకరిస్తారు. గ్రామాల్లో క్యాంపులు పెట్టడం, అవగాహన పెంచడం లోనూ వీళ్లే కీలకం. అలా తమిళనాడు, ఎపిల్లో 14 స్పెషాలిటీ ఆసుపత్రుల్నీ, ప్రపంచ వ్యాప్తంగా 400 కంటిపరీక్ష తెరిచాం. ఈ మొత్తం వ్యవస్థలో ఆరువేలమంది సిబ్బంది పనిచేస్తుంటే అందులో 90 శాతం మహిళలున్నారు.

ఈ సైన్యమే మా అరవింద్ ఐకేర్ వ్యవస్థకి బలం, బలగం, రోగులని ఎంతో ప్రేమగా చూసుకుంటారు. మా ఆసుపత్రుల్లో పేద మధ్యతరగతి వర్గాలకు వైద్యం ఉచితం ఇప్పటివరకూ 7.78 కోట్ల మంది రోగుల్ని పరీక్షించి.. 87 లక్షల మందికి సర్జరీలు చేశాం.



అందులో 48 శాతం మందికి ఉచిత, సబ్సిడీ విధానంలో శస్త్ర చికిత్సలు చేశాం. ప్రపంచవ్యాప్తంగా 4వేల మందికి పైగా కుంటివైద్యులు మాతో కలిసి పనిచేస్తున్నారు. అరో ల్యాబ్‌ని ప్రారంభించి.. తక్కువ ధరకే కంటి సంరక్షణా ఉత్పత్తులు తయారుచేసి 160 దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. ఆసక్తి ఉన్నవారు పిజి మొదలుకుని వివిధ కోర్సులు చేసే అవకాశమూ మా సంస్థలో ఉంది.

**80 ఎకరాల్లో సాగు చేస్తూ...** డైరెక్టర్‌గా ఓ పక్క సంస్థను నడిపిస్తూనే.. మరోపక్క నా కిష్టమైన వ్యవసాయాన్నీ చేస్తున్నా. 80 ఎకరాల్లో సేంద్రియసాగు చేస్తూ ఇక్కడ పండిన పండ్లు, కూరగాయలు, ధాన్యాలని ఆసుపత్రి సిబ్బందికీ, క్యాంటీన్‌కీ పంపిస్తున్నా. సేంద్రియ సాగులో శిక్షణ ఇచ్చే 'అరోఫామ్'నీ ఏర్పాటుచేశా. ఇక్కడా యువతులకే ప్రాధాన్యం. అన్నట్టు నా వయసు ఎంతో చెప్పనే లేదు కదూ! 84 ఏళ్లు. ప్రపంచవ్యాప్తంగా ఇంకా ఎన్నో కంటి ఆసుపత్రులు తెరవాలనీ, నాణ్యమైన ఆహార ఉత్పత్తుల్ని అందివ్వాలన్నదే నా లక్ష్యం. ఆ కల నెరవేరేవరకూ నేను అలసిపోను.

# కాల్షియం అందించే ద్రాక్ష..

సీజన్‌తో సంబంధం లేకుండా దొరికే పండ్లలో ద్రాక్ష ఒకటి! పండైనా, ఎండినదైనా ఇది మనకు అందించే పోషకాలెన్నో! శారీరకంగానే కాదు.. మానసికంగానూ ఆరోగ్య ప్రయోజనాలు అందించే దీని గురించి తెలుసుకుందాం..



★. 30 దాటాక కొందరు మహిళల్లో ఎముక బలం తగ్గుతుంది. ద్రాక్షను తరచూ తీసుకోండి. దీనిలో క్యాల్షియం పొటాషియం, మెగ్నీసియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉండి, ఎముకలను దృఢంగా చేయడంలో సాయపడతాయి. పాలిఫినాల్ రక్తంలోని చెడుకొవ్వులను కరిగించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

★. ద్రాక్షలోని మెలటోనిన్ ప్రశాంతమైన నిద్రను అందిస్తుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. దీనిలోని పోషకాలు అల్జీమర్స్‌నీ దరి చేరనీయవు.

★ యాంటీఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్, ఎండవల్ల జరిగే నష్టం నుంచి కాపాడతాయి. విటమిన్ సి చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా తయారయ్యేలా చేయడమే కాదు. రోగనిరోధకతనూ అందిస్తుంది.

★ కెలోరీలు తక్కువ, నీటి శాతం ఎక్కువ. అధిక మోతాదులో ఉండే

# కరివేపాకుతో పచ్చడి

కావలసినవి

: కరివేపాకులు- రెండు కప్పులు, ఎండుమిర్చీ-10, చింతపండు-పెద్ద ఉసిరికాయ అంత పరిమాణం, పొట్టు తీసిన మినపగుళ్ల - ఒకటిన్నర టేబుల స్పూను, నువ్వులు, టీ స్పూను, ఉప్పు రుచి సరిపడా, పచ్చికొబ్బరి తురరుము-ముప్పావు కప్పు, బెల్లం-టేబుల్ స్పూను,



తయారీ :

★ బాణలిలో నూనెవేసి కాగనివ్వాలి. కాగిన నూనెలో మినపగుళ్లు, ఎండు మిర్చి వేయించి పక్కన పెట్టుకోవాలి.

★ ఇదే బాణలిలో నువ్వులు వేసి దోరగా వేయించాలి. ఇవి వేగిన తరవుఆత కరివేపాకు ఆకులు, చింతపండు , రుచి సరిపడా ఉప్పువేసి వేయించాలి.

★ కరివేపాకు వేగిన తరువాత దించేసి, కొబ్బరి తురుము వేసికలిపి పక్కన పెట్టుకోవాలి.

★ కరివేపాకు మిశ్రమం వేడి తగ్గిన తరువాత బెల్లం వేసి మెత్తగా నూరుకుంటే కరివేపాకు పచ్చడి రెడీ. అన్నం, చపాతీ, ఇడ్లీ, దోశవల్లోకి బావుంటుంది.

# రాతి పాత్రలు వాడేద్దాం !







రోటి పచ్చళ్ల కోసమో.. మసాలాలు దంచుకోవడానికో చిన్న చిన్న రోళ్లను వంటగదిలో ఉంచుకోవడం మామూలే! ఆహారాన్ని సర్వ్ చేసుకోవడానికీ, మసాలాలు దాచుకోవడానికీ వాడొచ్చని తెలుసా? ఇవి అలాంటివే! మసాలా డబ్బాలు, రోటీ ఉంచే డబ్బా, ఫ్రూట్ బౌల్, ఇలా భిన్న రూపాల్లో దొరుకుతున్నాయి. త్వరగా పాడవ్వవు, అనారోగ్యాలకు దారి తీస్తాయన్న బెంగా ఉండదు. ఆరోగ్య స్పృహ ఉన్నవారికీ, ప్రకృతికి హాని కలిగించకూడదు అనుకునేవారికీ చక్కని ఎంపిక. కావాలనుకుంటే మీరూ ప్రయత్నించేయండి.











# జిడ్డుదనాన్ని దూరం చేసే..

జిడ్డు చర్మంతో బాధపడే అమ్మాయిలు చాలామందే ఉంటారు. ఈ చర్మతత్వం మొటిమలు, మచ్చలకు కారణమవుతుంది. అందుకే కొన్ని ఇంటి చిట్కాలతో జిడ్డుదనాన్ని దూరం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు.



✸ పాలను ముఖానికి అప్లై చేసుకొని పావుగంటయ్యాక గడిగేసుకోవాలి. తద్వారా చర్మంపై జిడ్డుదనం తొలగుతుంది. జిడ్డుకు కారణమయ్యే సీబమ్ ఉత్పత్తి కూడా అదుపులోకొస్తుంది.

✸ తేనెతోనూ ముఖంపై జిడ్డుదనాన్ని తొలగించచ్చు. ఇందుకోసం తేనెను ముఖానికి పూతలా పూసుకోవాలి. 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఫలితం ఉంటుంది.

✸ ముఖాన్ని శుభ్రపరుచుకునే నీళ్లలో నిమ్మరసం కలుపుకొన్నా, నిమ్మరసంతో తయారుచేసిన ఐస్‌క్యూబ్‌లతో ముఖాన్ని రుద్దుకున్నా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

✸ గుడ్డులోని తెల్లసొన, ద్రాక్షరసం, నిమ్మరసం.. ఈ మూడింటినీ కొద్ది మొత్తాల్లో తీసుకొని మిశ్రమంగా చేసుకోఎవాల. దీన్ని ముఖానికి పూసుకొని పావుగంట తర్వాత కడగేసుకోవాలి. నిమ్మరసం సహజసిద్ధమైన కేన్సర్‌గా పనిచేస్తుంది. గడ్డులోని తెల్లసొన చర్మం బిగుతుగా మారడానికి, ద్రాక్షరసం చర్మం మృదువుగా మారడానికి ఉపకరిస్తాయి.

✸. సాధారణంగా ఆయిలీ స్కిన్ ఉన్నవారు ఎక్కువసార్లు ముఖం కడుక్కుంటూ ఉంటారు. ఇది మంచిది కాదు. ఎందుకంటే ఈ క్రమంలో పదే పదే సోప్ లేదా ఫేస్‌వాష్ వాడతే.. వాటిలో ఉండే రసాయనాలు చర్మాన్ని పొడిబారేలా చేస్తాయి. కాబట్టి సాధారణ నీటితో రోజుకు రెండు లేదా మూడు సార్తు ముఖం శుభ్రం చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.



✸ నీళ్లలో చెంచా ఉప్పు కలిపి ఒక స్ప్రే బాటిల్‌ఓ పోసుకుని దగ్గర పెట్టుకోండి. రోజులో ఒకటి లేదా రెండుసార్లు ఆ నీటిని ముఖం మీద స్ప్రే చేసుకుని ముఖం అంతా సమానంగా పరచాలి. కాసేపు అలాగే ఆరనివ్వాలి. దీనివల్ల కూడా జిడ్డుదనం క్రమంగా తగ్గుముఖం పడుతుంది.

# నెలసరి నొప్పుల్ని తగ్గించే బీన్స్..

బలంగా ఉండాలంటే చికెన్, మటన్‌లే కాదు..చిక్కుడు జాతికి చెందిన బీన్స్ తిన్నా మంచిదే అంటారు పోషకాహార నిపుణులు. రోగనిరోధక శక్తిని పెంచే వీటి గురించి మరినిన విశేషాలు తెలుసు కుందామా!



✸ బీన్స్ తినడం వల్ల శక్తి స్థాయులు మెరుగ్గా ఉండి.. శరీరం, మెదడు చురుగ్గా పనిచేస్తాయి. వీటిల్లో ఉండే సంక్లిష్ట పిండి పదార్థాలూ, ప్రొటీన్లూ.. మధుమేహం బారిన పడకుండా కాపాడతాయి.


✸ ఈ గింజల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, కాపర్, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్ వంటి మినరల్స్ ఖనిజాలు.. పోషకాల లోపాన్ని ఎందురుకానివ్వవు. ముఖ్యంగా నెలసరి క్రమం తప్పనివ్వవు. ఆ సమయంలో వచ్చే నొప్పులనూ నియంత్రిస్తాయి.

✸ విటమిన్ బి6, థయామిన్, పాంతోథేనిక్ యాసిడ్, నియాసిన్ వంటి పోషకాలు. బీన్స్‌లో పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని మెరుగుపరచడమే కాదు, రక్తాన్ని శుద్ధి చేయడంలోనూ కీలకంగా పనిచేస్తాయి.

✸ బీన్స్‌లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు.. జీర్ణ ప్రక్రియను వేగవంతం చేస్తాయి. క్యాన్సర్ కారకాలను అడ్డుకుంటాయి. ఫలితంగా అధిక బరువు అదుపులో ఉంటుంది.

# ఆది దైవం

**మానవ లోకంలో, మనుషులకుసాధారణంగా** ఎదురయ్యే ఆటంకాలను అడ్డుకుంటూ, నిర్విఘ్నంగా జీవితం సాగాలంటే, గణాధిపతి అయిన గణపతే శరణ్యం ఏ పుణ్యకార్యాలు జరిగినా పూజలు ఉన్నా మొదటగా, అర్చాంచబడే దేవుడు వినాయకుడు. ఏటేటా వినాయక చతుర్థి జరగని చోటు ఉండదు. ఉత్సవాలతో, ఊరేగింపులతో, తొమ్మిదిరోజులు గణపతి నవరాత్రులను నిర్వహణలతో, ఆటపాటలతో మారుమ్రోగుతూ, కళాకారుల సందళ్ళతో వినాయక చవితి పందిళ్ళు కలకలాడుతూ, భక్తులందరికీ కనువిందు చేస్తాయి. వ్రతాలు, వివాహాలు మొదలుగా ప్రతి ఇంటిపండుగల్లో, ప్రాతి నిధ్యం వహిస్తూ వారి వారికోరికలను తీర్చే ఆది దైవం వినాయకుడు ఆయనే లంబోదరుడు. తల్లియైన పార్వతి చేసిన పసుపు ముద్దతో రూపుదిద్దుకున్న బాలుడు, తండ్రిని అడ్డుకున్న ఆగ్రహానికి గురై తదుపరి ఏనుగు తలతో గుజ్జు రూపంతో, ఎలుక వాహనంగా, అవతరించి అందరినీ ఆదుకునే గజముఖుడిగా, నవగ్రహాధిపతిగా నిలిచి, నీరాజనాలు అందుకునే, ప్రథముడే గణేశుడు. పార్వతీ పరమేశ్వరులు కుమారులైన కుమారస్వామిని, వినాయకుడిని, త్రిలోక ప్రదక్షిణచేసే పరీక్షలో, తెలివిగా సోదరుడితో ఎదురైన పోటీలో, తల్లిదండ్రుల చుట్టూ మూడుసార్లు తిరిగి గెలిచి సకల గణాధిపతిగా, ఆధిక్యం పొందిన విజయుడు వినాయకుడు. ప్రపంచంలో మాతాపితరులను సేవిస్తే దొరికే ఫలితాలు, ఎలా ఉంటాయో, వినాయకుడి ఈ చరిత్ర వింటే అర్థం అవుతుంది. తనను చూసి వికటంగా హేళనగా నవ్విన చంద్రుడికి, కోపంతో శపించిన తల్లి కారణంగా చవితినాడు చంద్రుడిని చూసిన వారు నీలాపనిందలకు గురికాగలరని, గణపతి పూజచేసి ఆయనను చూస్తే ఆ ఆపద ఉండదని వినాయక వ్రతకథలో విశదంగా వివరంగా అందరికీ తెలుస్తుంది. పాలలో చంద్రుడిని చూసిన దోషానికి శ్రీకృష్ణుడు, శమంతకమణిని ఆపహరించిన వాడిగా, నీలాపనిందపాలనడం, తదుపరి మణిని తెచ్చినిందను బాపుకున్న వైనంవిని, కృష్ణుడికి సాధ్యమయిన విషయం సామాన్యులకు ఎలా అని వేడుకొనగా పార్వతీదేవి వినాయక చవితపూజానంతరం , ఆయన కథ చదివి అక్షింతలు వేసుకుని చంద్రుడిని చూస్తే నీలాపనిందలు తొలగిపోతాయని అభయంతో అనుగ్రహిస్తుంది.



ఆధ్యాత్మికం

# తప్పు చేస్తే సారీ చెప్పండి !

అమ్మానాన్నల దగ్గర మాత్రమే సురక్షితం అని భావిస్తారు పిల్లలు. కానీ అలాంటి ప్రదేశమే గొడవలతో గందరగోళంగా మారిపోతే? చిన్ని మనసులు అభద్రతాభావానికి లోనై బంధాలు, విలువల మీద నమ్మకాన్ని కోల్పోతారు. మానసిక రుగ్మతలకు గురయ్యే ప్రమాదమూ ఉందంటున్నారు నిపుణులు...



✸. ప్రతి ఇంట్లోనూ ఏదోక సమస్య ఉంటుంది. అభిప్రాయ భేధాలు, గొడవలూ సహజమే కానీ చిన్నారుల ముందు మీ సమస్యలను సామరస్యంగానే పరిష్కరించుకోవడం నేర్చుకోవాలి. ఈ తీరు పిల్లలు భవిష్యత్తులో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతాయి.

✸. ఆవేశంలో ఏం మాట్లాడుతున్నామో చూసుకోకుండా పరుష పదజాలం వాడుతుంటాం. అలాంటి మాటలకి తావివ్వకూడదు. శాంతంగా ఉండటానికి ప్రయత్నిస్తే ఎంతటి కఠినమైన పరిస్థితులు అయినా సామరస్యంగా సద్దుమణుగుతాయి.

✸. చిన్నారులు ఏ విషయానైనా చెబితే విని నేర్చుకోవారు. మనల్ని చూస్తే నేర్చుకోరు. మనల్ని చూసే నేర్చుకుంటారు. మీరు కోపంతో మీ భాగస్వామిపై అరవడం వంటివి చేస్తే సారీ చెప్పాడానికి వెనకాడొద్దు. ఇది వారికి మీరు బంధానికి విలువ ఇస్తున్నారనే విషయాన్ని తెలియచెబుతుంది ఇవన్నీ పిల్లల్ని మానసికంగా శారీరకంగా దృఢంగా మారుస్తాయి.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## నేడు విశ్వసాహితి సమావేశం

ఆముదాలవలస, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త




బి.ఆర్.నగర్‌లోని పొన్నాడ చిన్నవాడు, అప్పలనరసమ్మ గ్రంధాలయంలో పివిఎస్ మాస్టారు విశ్వసాహితి అధ్యక్షులు అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం (ఫిబ్రవరి 21) గూర్చి తొలి పలుకులతో సభను ప్రారంభించారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ప్రాముఖ్యత గూర్చి భాషా పరిణామాలు గూర్చి మాతృభాషగా తెలుగు భాష అభివృద్ధి గూర్చి బగాది వెంకటరావు, విశ్రాంత ఉపాధ్యాయులు తన ఉపన్యాసంలో పేర్కొన్నారు. అలాగే కుప్పిలి చంద్రమౌళి ఎంఈఓ, ఎల్.ఎన్.పేట మాతృభాష తెలుగు ఆవశ్యకత గూర్చి అభివృద్ధి దశలు గూర్చి భాషా నైపుణ్యాలు, వ్యక్తి వికాసానికి దోహదం చేసే క్రమం గూర్చి తెలియజేశారు. పివిఎస్ మాస్టారు వాడుక భాషలో తెలుగు ప్రాముఖ్యత తెలిపారు. విశ్వసాహితి ముఖ్య కార్యదర్శి కర్నేన జనార్ధనరావు తెలుగు అక్షరాలు, తెలుగు సంధులు, వ్యాకరణం, చందస్సు గూర్చి వివరించారు. స్వీయ కవితా పఠనంలో భాగంగా మట్నూరి సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులు చదివిన మంచం కవిత ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎస్.చంద్రశేఖరం మాస్టారు, తమ్మినేని సూర్యనారాయణ, ఎన్.వాసుదేవరావు, పూజారి సూర్యనారాయణ, పూజారి వెంకటరమణలు తెలుగు బోధన భాషగా వ్యాప్తి ఎంతైనా అవసరం ఉందని తెలిపారు.

## నేటి నుంచి శ్రీజగన్నాధస్వామి ఆలయం పునఃప్రతిష్ట మహోత్సవం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో శ్రీజగన్నాధస్వామి ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం సోమవారం నుంచి ఐదు రోజులు పాటు జరగనుంది. గ్రామ పురోహితులు సుసరాపు దుర్గారావు శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు విశ్వనాధశర్మ (పలాస), రాంప్రసాద్ శర్మ (అంపోలు), నాగరాజు శర్మ (ఖండ్యాం)ల పర్యవేక్షణలో వేదపండితులతో జగన్నాధుని ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నారు. సోమవారం ఉదయం స్వామి వారి విగ్రహాలు, తిరువీధితో ప్రారంభం కానున్న ఈ ఉత్సవాలు వినాయక పూజ, దీక్ష వస్త్రధారణ, అఖండ దీపారాధన, జలాధివాసం, అగ్నిప్రతిష్ట, ప్రధాన దేవతో హోమం వేద స్వస్తి జరగనున్నాయి. అలాగే రెండో రోజున క్షీరాధివాసం సూర్యనమస్కారాలు, స్వామివారి మూర్తులకు పంచసూత్ర పారాయణ పూర్వక అభిషేకం, కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా శనివారం నుంచి ఆదివారం వరకు 24 గంటల పాటు హారేరామ హారేకృష్ణ, అఖండ నామ సంకీర్తన జరగనుంది. ఈ ఉత్సవాలు సందర్భంగా మహాఅన్నసమారాధన కార్యక్రమం పెద్దఎత్తున జరగనుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు సంతబొమ్మాళి గ్రామస్తుల సహకారంతో జరుగుతున్న ఈ ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్ధప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.

## 1997-98 పదవ తరగతి స్నేహితులు ఆత్మీయ కలయిక



రాజాం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

1997-98 సంవత్సరంలో 10 తరగతి చదువుకున్న స్నేహితులు ఆత్మీయ కలయిక ఎచ్చెర్ల పోలీస్ క్వార్టర్స్‌లో తాము చదువుకున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఈ ఆత్మీయ కలయిక వలన స్నేహితులు యొక్క కష్టసుఖాలను గురించి, ఒకరినొకరు తెలుసుకుని ఆనందంతో కేరింతలు కొట్టారు. ముఖ్యంగా మన బ్యాచ్‌లో ఉన్న స్నేహితులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తెలియజేస్తే తమ వంతుగా సాయం చేస్తామని తెలిపారు. ఈ ఆత్మీయ కలయికకు మేము చదువుకున్న పాఠశాలలోనే అనుమతినిచ్చిన హెచ్‌ఎం గట్టు శ్రీరాములు, మా స్నేహితుడు నుంచి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం ఇంత దిగ్విజయంగా జరగడానికి సహకరించిన స్నేహితులు పొందూరు సత్యన్నారాయణ, అరసాడ హరిబాబు, పెద్దపూడి రవి, వంజినాయుడు, గుప్త,పరమేష్‌కు మిగతా స్నేహితులు అభినందనలు తెలిపారు.

## సంపులో పడిన ఎలుగుబంటి పిల్ల

### ఒడ్డుకు తీసి కొండపైకి వదిలేసిన అధికారులు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం శివరాంపురం గ్రామ సమీపంలోని కొండ పక్కనున్న ఒక సంపులో శనివారం రాత్రి ప్రమాదవశాత్తు ఎలుగుబంటి పిల్ల జారిపడింది. నీరు ఉన్న ఈ సంపులో మధ్య పెద్ద బండరాయి ఉండడంతో దానిపైకి ఎక్కి కూర్చుంది. ఉదయం అటుగా వెళ్లిన గ్రామస్తులు ఇది గమనించి కర్రలు సాయంతో బయటకు తీసే ప్రయత్నం చేశారు. అది సాధ్యం కాకపోవడంతో సంతబొమ్మాళి పోలీసులకు ఆదివారం సమాచారం అందించారు. ఈ మేరకు అటవీశాఖ అధికారులకు సమాచారం అందడంతో పోలీసులు, అటవీ శాఖ అధికారులు వల సాయంతో బంటి పిల్లను ఒడ్డుకు చేర్చి కొండపైకి విడిచిపెట్టారు. పిల్లను తల్లి నుంచి వేరు చేసి జూలో పెట్టలేమని అటవీశాఖ అధికారులు గ్రామస్తులకు తెలిపారు. పిల్ల ఎలుగుబంటి కోసం తల్లి వచ్చి తమపై ఎక్కడ దాడి చేస్తుందేమోనని గ్రామస్తులు భయాందోళన చెందారు. కొన్నేళ్లు తర్వాత ఇటీవల ఈ ప్రాంతంలో ఎలుగుబంటుల సంచారం ఎక్కువైంది. ఫారెస్ట్ అధికారులు వెంటనే స్పందించి ఎలుగుబంట్లు నుంచి రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## చెట్లతాండ్ర ఉత్సవాలకు తిలక్‌కు ఆహ్వానం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం చెట్లతాండ్ర గ్రామంలో ఈ నెల 20వ తేదీ నుంచి జరగనున్న శ్రీపరావస్తు అయ్యావారి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఉత్సవాలకు పలువురు ప్రముఖులకు కమిటీ సభ్యులు ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు ఆదివారం వైకాపా పార్లమెంటరీ ఇన్‌చార్జ్, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్‌కు కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పంగ అప్పన్న, పంగ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలి

ఆముదాలవలస, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

నిరుద్యోగులు ఎన్నాళ్ల నుంచో అతృతగా ఎదురు చూస్తున్న గ్రూప్ 2 నోటిఫికేషన్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 సంవత్సరాల తర్వాత జారీ చేయడం జరిగింది. నోటిఫికేషన్ జారీ చేసిన 70 రోజుల్లో ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ తక్కువ సమయంలో పరీక్షకి ప్రిపేర్ అవ్వడం నిరుద్యోగులకు, గ్రామ సచివాలయం ఉద్యోగులకు, గ్రామ సచివాలయం ఉద్యోగులకు కష్టతరంగా ఉంది. సచివాలయంలో ఎలక్షన్ వర్క్, నవరత్నాలు పేదలందరికి ఇల్లు రిజిస్ట్రేషన్స్ ఉండడం వలన తీరిక లేకుండా ఉంటుంది. పరీక్షకు సమయపాలన తక్కువగా ఉన్నందున 30 రోజులు గ్రూప్2 పరీక్షని వాయిదా వేయమని పలువురు కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి ఎంఎల్‌సి దువ్వాడ పరామర్శ



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండలం కొత్తపేట పంచాయతీ మాజీ సర్పంచ్ మరియు వైసిపి నాయకుడు ఆర్.ముకుందరెడ్డి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో తన కుటుంబానికి టెక్కలి నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్ ఆదివారం పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మృతుని చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ పరామర్శలో ఈయన వెంట మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు తదితరులు ఉన్నారు.

## శైవక్షేత్రంగా భక్తులకు దర్శనభాగ్యం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండలంలోని చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలో 17-2-2007లో షిరిడీ సాయిబాబా ఆలయానికి శంకుస్థాపన జరిగి దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెంది నేడు మనముందు పంచదామ క్షేత్రంగా శైవ క్షేత్రంగా భక్తులకు దర్శన భాగ్యం కలుగుతుంది. నాడు ప్రారంభమైన నిర్మాణాలు సకల దేవత నిలయాలుగా శైవక్షేత్రంగా ప్రసిద్ధికెక్కింది. అలాగే లక్ష శివలింగాల ప్రతిష్ట మహాసంకల్పానికి చేరువయ్యారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రిరోజు ప్రముఖ ప్రవచనకారులు, వివిధ పీఠాధిపతులు హాజరవుతున్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నారు. దాంట్లో భాగంగా తెలుగు రాష్ట్రాల అభిమాన కళాకారులు జబర్దస్ బృందం ప్రేక్షకులకు ఎంతగానో అలరిస్తారు. పరిసర ప్రాంత భక్తులే కాక రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన భక్తులు పంచదామ క్షేత్రాన్ని దర్శించుకుంటారు. క్షేత్ర అభివృద్ధి సేవాసంస్థాన్ ఉప్పాడ కనకరాజు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తు వస్తున్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

విద్యార్థులు కృషి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు కోరారు. ఆదివారం స్థానిక వంశధార ప్రైవేటు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమం ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచి దినదిన ప్రవర్ధమానంగా ఉన్నత విద్యను అభ్యసించే స్థాయికి విద్యాసంస్థ ఎదిగిందని ఇంత ఎదుగుదలకు కారకులైన కరస్పాండెంట్ చింతాడ అనిరుద్రుడు కృషి, పట్టుదల ఎంతైనా ఉందని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో లకందిడ్డి సర్పంచ్ ప్రతినిధి బమ్మిడి గణపతిస్వామి, ఎఎంసి ఉపాధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ, వ్యాపారి లాడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాఉలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## కెబి నౌగాంలో అగ్నిప్రమాదం



కంచిలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

కంచిలి మండలం పరిధిలో గల కెబి నౌగాం గ్రామంలో నివశిస్తున్న కిషోర్ గౌడో, ఖగేష్ గౌడో, మరో రెండు కుటుంబాలకు చెందిన గడ్డిపాక, పశువుల శాల, పశువుల గ్రాసం వరి గడ్డికుప్పలు ఆదివారం సంభవించిన అగ్నిప్రమాదంలో దగ్ధమయ్యాయి. సమాచారం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. బాధిత కుటుంబాలను కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, ఎఎంసి చైర్మన్ లడ్డుకేశవపాత్రో, సర్పంచ్ హారిబందు జన్ని, మాజీ సర్పంచ్ జగన్నాధ్ బెహరా తదితరులు పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## అందుబాటులో అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నేడు సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటారని క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. అలాగే సాయంకాలం 4.30 గంటలకు బంజీరుపేటలో పర్యటించారు. 5 గంటల నుంచి సంతబొమ్మాళి మండలం తోటాడ, నరసాపురం గ్రామపంచాయతీల్లో ఎం.నరసాపురం, ఆకుల సత్యవానిపేట, ఎర్నాగులపేట గ్రామాల్లో పర్యటిస్తారని వారు తెలిపారు.

## గురవాం గ్రామంలో ఘనంగా శివాలయ వార్షికోత్సవం

రాజాం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రాజాం మండలం గురవాం గ్రామంలో శ్రీఉమాలింగేశ్వర దేవాలయంలో 19వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం నుంచి భక్తులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శివపార్వతులకు కళ్యాణాన్ని పురోహితులు జాడ సంతోష్‌కుమార్ నిర్వహించారు. ఈ కళ్యాణంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## టీడీపీ-జనసేన వస్తేనే మెరుగైన భవిష్యత్తు

సారవకోట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సారవకోట మండలం మాజీ శాసనసభ్యులు టీడీపీ ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి ఆదేశాల మేరకు బాబు సూపర్ సిక్స్‌లో భాగంగా గోపాలపురంలో ఇంటింటికి స్వయంగా వెళ్లి టెలిగ్రామ్ బాట్ యాప్‌లో శంఖారావం రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని సారవకోట మండల తెలుగుదేశం పార్టీ వెంకటరమణ అన్నారు. మళ్లీ జగన్ సీఎం అయితే మన ఆస్తులు ఏమీ మిగలవన్నారు. అదే చంద్రబాబు సీఎం అయితేఅందరూ హాయిగా జీవించగలరన్నారు. బాబు సూపర్‌సిక్స్‌లో భాగంగా రైతులు, కౌలు రైతులకు ఏడాదికి రూ.20వేల ఆర్థిక సాయం ప్రతి విద్యార్థికి రూ.15 వేలు, ఆడబిడ్డ నిధి కింద ఇంటిలోని 18 ఏళ్ల పైబడిన ప్రతి మహిళకు నెలకు15వేలు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు, ఉపాధి/ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి రూ.3వేలు బీసీల రక్షణ చట్టం పూర్‌టూరిచ్ పథకాలు గురించి ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ జనసేన ప్రభుత్వం ఏర్పడ్డాక ఏ కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందో వివరించడంతో పాటు పార్టీ ముద్రించి ఇచ్చిన టీడీపీ జనసేన మినీ మేనిఫెస్టో సంక్షేమ పథకాలతో కూడిన టేబుల్ క్యాలెండర్ పంపిణీ చేశామన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో శాసనసభ్యులుగా శ్రీ బగ్గు రమణమూర్తి సహకారంతో గోపాలపురం గ్రామంలో ఎల్ఈడి విద్యుత్ దీపాలు, ఎక్కడ లేని విధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌తో కూడిన సిమెంట్ రహదారులు, బీటి రోడ్డు, కొత్తగా స్మశానవాటిక నిర్మాణం, మంచినీటి చెరువుకు స్నానపు మెట్లు, అన్ని చెరువులు, మదుములు, ఛానల్స్ మరియు చెక్‌డ్యాంలు అభివృద్ధి చేయడం జరిగిందని ఈ సందర్భంగా మరోసారి గుర్తు చేసిన మండల టీడీపీ అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ.

## ఎల్ఐసిలో కృష్ణకుమార్‌ది అరుదైన ముద్ర



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

జీవితబీమా సంస్థ (ఎల్ఐసి)లో మూడు దశాబ్దాలకు పైగా డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా సేవలందించిన ఎం.వి.కృష్ణకుమార్‌ది అరుదైన ముద్ర అని పలాస బ్రాంచ్ చీఫ్ మేనేజర్ టి.బిసాయి అన్నారు. డిఓగా విశేష సేవలందించి పదవీ విరమణ చేసిన సందర్భంగా స్థానిక రోటరీ హాలులో కృష్ణకుమార్, దుర్గారాణి దంపతులను ఘనంగా సన్మానించారు. ఏజెంట్ల యూనియన్ ఆధ్వర్యంలో సోంపేట, పలాస, ఇచ్ఛాపురం ఏజెంట్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. చీఫ్ మేనేజర్‌తో పాటు సోంపేట బ్రాంచ్ మేనేజర్ వెంకటేష్, ఇచ్ఛాపురం శాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ ఎంఎస్ఆర్ మూర్తి, డెవలప్‌మెంట్ ఆఫీసర్ల యూనియన్ నాయకులు రాజు, ఏజెంట్ల యూనియన్ నాయకులు రాజేంద్రనాయుడు, చిన్నారావు, కృష్ణకుమార్ కుమార్తె నవ్య పాల్గొన్నారు. డాక్టర్ జ్యోతిరాజురెడ్డి, డాక్టర్ సుబ్బారెడి, డాక్టర్ నాగేశ్వరరావు, తదితరులు హాజరయ్యారు.

## ఉత్సాహంగా స్వర్ణభారతి జూనియర్ కళాశాల ఫేర్‌వెల్‌డే వేడుకలు



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

స్థానిక స్వర్ణభారతి జూనియర్ కళాశాల ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం ఫేర్‌వెల్ డే వేడుకలుఘనంగా నిర్వహించారు. స్వర్ణభారతి విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇంటర్మీయెట్ దశ కీలక దశ అని భవిష్యత్తు ఉన్నత చదువులకు మైలురాయి అని అన్నారు. రానున్న పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి నియోజకవర్గస్థాయిలో ప్రథమంగా నిలబడాలని కొనియాడారు.

## ఎన్నికల విధుల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు




ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ టి.ఇమ్మాన్యుయెల్ రాజు చెప్పారు. టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సర్కిల్ పరిధిలో గల టౌన్, రూరల్ మరియు కవిటి పోలీస్‌స్టేషన్ల పరిధిలో గల రౌడీ షీటర్లకు, చెడు నడత కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. మంచి ప్రవర్తన కలిగిన వారికి రౌడీ షీట్లు రద్దు చేస్తామని చెప్పారు. జనజీవన స్రవంతికి విఘాతం కలిగిస్తే కొత్తగా షీట్లు కూడా ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై వెన్ను సత్యన్నారాయణ, రూరల్ ఎస్సై లక్ష్మణరావు, కవిటి ఎస్సై రాము, తదితరులు పాల్గొన్నారు.

## కంచమ్మతల్లి భవన నిర్మాణ కార్మికుల నూతన సంఘం

కంచిలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



కంచమ్మతల్లి భవన నిర్మాణ కార్మికుల సంఘం నూతన కార్యవర్గం ఎంపిక జరిగింది. ఆదివారం కంచిలి బల్యాపుట్టుగ గ్రామం వద్ద కంచిలికి చెందిన ప్రజాప్రతినిధులు, కార్మికుల సమక్షంలో నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పువ్వల సత్యన్నారాయణ, ఉపాధ్యక్షులు కళ్లా రంజిత్, కార్యదర్శులుగా కళ్లా భగీరధి, పప్పు సింహాచలం, క్యాషియర్‌గా బుదియా దుర్యోధన, తాలాడ సాయికుమార్, సింహాద్రిలను ఎన్నుకున్నారు. వీరికి జెడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, తదితరులు అభినందనలు తెలిపారు.

emptY file:Layout 1 1/1/02 6:50 AM Page 1



# నందమూరి నటవారసుడు కొత్త లుక్!



'నటసింహ' నందమూరి బాలకృష్ణ నటవారసుడిగా మోక్షజ్ఞ ఎంట్రీ ఎపుడా అని అభిమానులు వెయిట్ చేస్తున్నారు.. ఈ విషయం ఎప్పటికపుడు సస్పెన్స్ క్రియేట్ చేస్తూనే ఉంది.. కాగా 'ఆదిత్య 999 మ్యాక్స్' అనే చిత్రంలోమోక్షజ్ఞ తెరంగేట్రం ఉంటుందని గతంలో ప్రకటన వచ్చింది. ఆయన స్లిమ్‌లుక్‌లోకి మారి కొన్నాళ్ల క్రితం ఫ్రెష్‌గా కన్పించేసరికి అసలైన ప్రిపరేషన్ మొదలైందని నందమూరి అభిమానులు సంబరంలో ఉన్నారు.. అంతేకాదు ఆయన నటన, డ్యాన్సులు, ఫైట్స్‌లో శిక్షణ పొందుతున్నారని టాక్ వచ్చింది కూడ. తాజాగా మోక్షజ్ఞ లుక్ మరింత షార్ప్‌గా క్రిస్పీగా కన్పించ టంతో ఇపుడు ఇక సమయం ఆసన్నమైందని భావిస్తున్నారు. మోక్షజ్ఞ కొత్త లుక్ ఇపుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారు తోంది.. ఇది బాలయ్య సినిమా సెట్స్‌కి వచ్చినప్పటి ఫొటోనా? లేక ఏదైనా ఫంక్షన్ నుంచిక్రాప్ చేసిన ఫొటోనా? అన్నది తెలియాల్సి ఉంది.



మెగాస్టార్ చిరంజీవి తన బిజీ షెడ్యూల్‌లో కొంత విరామం తీసుకుని భార్య సురేఖతో సమయాన్ని ఆస్వాదించటానికి వెకేషన్ కోసం అమెరికా వెళ్లారు.. ఆ ఇద్దరూ కలిసి దిగిన ఓ సెల్ఫీని కూడ షేర్ చేయటం అభిమానుల్లో ఆనందం నింపింది.మెగా ప్రాజెక్టు విశ్వంభర షూటింగ్‌కు తిరిగి వస్తాననని, అభిమానులకు భరోసా ఇసూనత అందరికీ మెగాస్టార్ ప్రేమ, ఉత్సాహాన్ని పంచుతూ ప్రేమికుల దినోత్సవ శుభాకాంక్షలు కూడ తెలిపారు.. ఇంతలోనే ఇపుడు మరోకొత్త ఫొటోను షేర్ చేశారాయన.. ఇందులో తన భార్యనుద్దేశించి అద్భుతమైన కవిత రాశారు.. 'నా జీవనరేఖ .నా సౌభాగ్య రేఖ.. నా భాగస్వామి సురేఖ!.. అంటూ చిరు ఎమోషనల్‌గా పోస్ట్‌చేశారు.. నా జీవితరేఖ నా శక్తిని గొప్ప మూలస్తంభం సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు . మెనీ మెనీ హ్యాపీ రిటర్న్స్ అంటూ.. హార్ట్ ఈమోజీని షేర్ చేశారు. ఇటీవల చిరు షేర్ చేస్తున్న ప్రతిఫ్యామిలీ ఫొటో అభిమానుల్లో వైరల్ అవుతున్న సంగత తెలిసిందే.. ఇదిలా ఉండగా, 'విశ్వంభర' విడుదల తేదీని 2025 జనవరి 10గా నిర్ణయించారు.. మీనాక్షి కీలకపాత్రలో నటిస్తున్న ఈచిత్రంలో త్రిష ఉన్నికృష్ణన్, తమన్నా భాటియా, శ్రీలీల కూడ నటిస్తున్నారని తెలిసింది. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈచిత్రానికి 'ఆస్కార్' గ్రహీత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.



## శ్రీమతి పుట్టిన రోజున 'చిరు' కవిత

# 'రాబిన్‌హుడ్' కీలక షెడ్యూల్



హీరో నితిన్, టాలెంటెడ్ మేకర్ వెంకీ కుడుములతో చేస్తున్న చిత్రంలో 'రాబిన్ హుడ్'గా అందరినీ అలరించ బోతున్నారు.ఈ సక్సెస్‌కాంబోయూనిక్ క్రేజీ ప్రాజెక్టుతోరాబోతోంది.. టైటిల్ గ్లింప్స్ అందరి దృష్టిని ఆకర్షిం చింది.. నితిన్ పాత్రను పరిచయం చేసిన గ్లింప్స్ ఫన్నీగా ఉంది.. ఇదే అదే సమయంలో కాన్సెప్ట్, ప్రజెంటేషన్ పరంగా సరికొత్తగా ఉంది.. విజయవంతమైన నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ ఈ ప్రాజెక్టును నిర్మి స్తోంది..రాబిన్‌హుడన కీలక షెడ్యూల్ తాజాగా మున్నార్‌లో పూర్తయింది.. ఈ షెడ్యూల్‌లో ముఖ్యమైన టాకీ పార్ట్స్, నితిన్, ఇతర నటీనటులపై భారీ యాక్షన్ బ్లాక్ చిత్రీకరించింది. త్వరలోనే సినిమా తదుపరి షెడ్యూల్ ప్రారంభం కానుంది.. నితిన్ సరికొత్త పాత్రలో కన్పించ నున్న ఈసినిమాలో ట్రెండీ లుక్‌లో అలరించ నున్నారు.. నటకిరీటి రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిశోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈచిత్రానికి అత్యున్నత సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత జీవి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# పదిరెట్లు ఎక్కువే: బన్నీ



క్రేజీ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో జాతీయ ఉత్తమ నటుడు అల్లు అర్జున్ హీరోగా రూపొందుతున్న పుష్ప2పై రోజురోజుకీ అంచనాలు పెరిగిపోతున్నాయి.. పుష్ప1 సినిమా పాన్‌ఇండియా రేంజ్‌లోభారీ విజయం సొంతం చేసుకోవటంతోపాటు మ్యూజిక్ అంతర్జాతీయ స్థాయిలో సోషల్‌మీడియాలో ట్రెండ్ అయిన సంగతి తెలిసిందే. అయితే పుష్ప2 కోసం అల్లు అర్జున్ చాలా కష్టపడుతున్నారు. దర్శకుడు సుకుమార్ ఏడాది పాటు ప్రీ ప్రొడక్షన్ వర్క్ నిర్వహించి షూటింగ్ స్టార్ట్ చేశారు.. ఆగస్టులో ఈ సినిమా విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు కూడ.. సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది..ఇదిలా ఉంటే తాజాగా 74వ బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అల్లు అర్జున్ పాల్గొన్నారు.. ఆ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అల్లు అర్జున్ పుష్ప2పై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. పుష్ప 1తో పోల్చితే పుష్ప2లో పుష్పరాజ్ పాత్ర ఓ రేంజ్‌లో ఉంటుందని, 10 రెట్లు ఎక్కువ అన్నట్టుగా క్యారెక్టర్ స్కేల్, ప్రజెం టేషన్ ఉంటుందని బన్నీ తెలిపారు. పుష్ప ది రూల్..లో తన పాత్ర చాలా కొత్తగా ఉంటుందని, పుష్ప ది రైజ్..తో పోల్చితే చాలా విభిన్నంగా ఉంటుందని అల్లు అర్జున్ వ్యాఖ్యానించారు. పాత్ర స్వభావం పూర్తిగా మార్చి కథను రూపొందించినట్టు తెలిపారు. పుష్ప1లోని నటనకు గాను అల్లు అర్జున్ జాతీయ ఉత్తమ నటుడు అవార్డును సొంతం చేసుకున్న విషయం విదితమే. ఇందులో బన్నీ పాత్ర పార్ట్1 కంటే పది రెట్లు ది బెస్ట్ అన్నట్టుగా ఉంటుంది కనుక వసూళ్లు కూడ అదేస్థాయిలో ఉండే అవకాశాలున్నాయని అంటున్నారు. మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించగా, ఫాహద్ ఫాజిల్ కీలకపాత్రలో కన్పించనున్నారు.

## చీరలో 'బుట్టబొమ్మ' అందం

జడలో మల్లెల చెండు.. సన్నజాజి నడుమునకు అందమైన వడ్డాణం.. పసుపు రంగు కోకా రవికెలో.. అందంగా వేషధారణ చూస్తుంటే మతి చెడకుండా ఉంటుందా?... చూడగానే బుట్టబొమ్మ అనే సాంగేసుకోకుండా కుర్రకారు ఉండగలదా?.. ఆ అందాల బుట్టబొమ్మ పూజా హెగ్డే...అమె సొగసైన అందం యువతరం గుండెల్లో గుబులుపెంచేలా ఫోజులిచ్చింది. కొన్ని ఫొట్లో అయితే బ్యాక్‌లెస్ ఫోజులతో మరింత అగ్గి రాజేసింది. ప్రస్తుతం పూజాహెగ్డే ఫొటోషూట్ ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. అమ్మడి కెరీర్ పరంగాచూస్తే ఇటీవల తెఉగు సినిమాలకు సంతకాలు చేయటం లేదని ఒకింత టాక్ విన్పిస్తోంది.. అయితే ఈ విషయాన్ని అమ్మడు ఖం డించింది. ఏళ్లతరబడి తన గురించి చాలా రాశారంటూ ఆమె పేర్కొంది.. తాను ప్రైవేట్ జెట్ కొన్నానని రాశారని, ఆ విషయాన్ని అమ్మడ చదివి అది నిజమేనా? అని అడిగిందని అంటూ తేలికగా నవ్వేసింది. నేను మాత్రం సినిమాల గురించి ఉఉత్సాహంగా ఉంటేనే ఎంపిక చేసుకుం టానని, ఎందుకంటే నన్ను సెట్స్‌కి బలవంతంగా లాగటం ఇష్టం లేదని చెప్పింది.. ఒక ఆర్టిస్టుగా నేను విభిన్నమ పనులు చేయటానికి ఇష్టపడతానని, ప్రేక్షకులు, అభిమానులను ఎగ్జయిట్ చేసేలా ఏదైనా చేయాలనుకుంటున్నాను.. అని చెప్పింది.. కొన్ని కథలను విన్నానని, కానీ అవి నాకు నచ్చలేదని, కాబట్టి వేచి ఉండి సరైన చిత్రాన్ని ఎంచుకుంటానని ఈ 'బుట్టబొమ్మ' చెప్పుకొచ్చింది.

# ఇండియన్ సినిమాలో తొలి ఎ1 లిరికల్ వీడియో

శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ భూతద్దం భాస్కర్ నారాయణ.. అద్భుతమైన ప్రమోషనల్‌న కంటెంట్‌తో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేస్తోంది.. స్నేహాల్, శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈసినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు.. డిఫరెంట్ కంటెంట్ కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్ మంచి స్పందన రాబట్టుకుంది. ప్రేక్షకుల్లో ఈచిత్రంపై క్యూరియాసిటీని పెంచేసింది.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం టైటిల్ సాంగ్ వైరల్ అయ్యింది.. మార్చి 1న చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈచిత్రం నుంచి శివ ట్రాప్ ట్రాన్స్.. పాటనురిలీజ్ చేశారు. ఆస్కార్ విజేత కీరవాణి ఈ పాటను లాంచ్ చేశారు. శ్రీచరణ్ పాకాల కంపోజ్ చేసిన ఈ పాట గూస్ బంప్స్



తెప్పించింది. ఇండియన్ సినిమాలో మొదటి ఎ1 జెనరేటెడ్ లిరికల్ వీడియో ఇదే కావటం విశేషం.. హీరో సుహాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. దర్శకుడు విజయ్ కనకమేడల, హీరోయిన్ వర్ష బొల్లమ్మ పాల్గొన్నారు. హీరో సుహాస్ మాట్లాడుతూ, నిర్మాతలు స్నేహాల్, శశిధర్, కార్తీక్ గారికి, దర్శకుడు పురుషోత్తం రాజ్‌కు అభినందనలు అని తెలిపారు. ప్రొడక్షన్ వాల్యూస్ చాలా అద్భుతంగా ఉన్నాయన్నారు.. శివ జెన్యూన్ పర్సన్ అని, రాశి చాలా మంచి నటి అని అన్నారు. తప్పకుండా ఈచిత్రాన్ని అందరూ చూడాలని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు కనకమేడల విజయ్, హీరో వర్ష బొల్లమ్మ, హీరో శివ కందుకూరి, దర్శకుడు పురుషోత్తమ్ రాజ్, రాజ్‌కందుకూరి, హీరోయిన్ రాశిసింగ్, సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల, నిర్మాతలు స్నేహాల్, శశిధర్, కార్తీక్ మాట్లాడుతూ, ట్రైలర్ అద్భుతమైన స్పందనతో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసిందన్నారు. ఈపాటను లాంచ్ చేసిన కీరవాణి గారికి కృతజ్ఞతలు అని తెలిపారు..మార్చి 1న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు. అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు.

# మరణం నుంచి తప్పించుకున్నాం: రష్మిక పోస్ట్




ఇటీవల యానిమల్ మూవీతో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న నేషనల్ క్రష్ రష్మికమందన్నా ప్రస్తుతం పుష్ప2 సహా చేతినిండా పలు ప్రాజెక్టులతో బిజీగా ఉంది. సౌత్‌తోపాటు నార్త్‌లో మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది.. బాలీవుడ్ లో వరుస ఆఫర్స్ దక్కించు కుంటోంది.. తాజాగా ఈ భామ ప్రమాదం నుంచి తృటిలో బయటపడింది .ఇటీవల ఓసినిమా షూటింగ్‌లో పాల్గొనేందుకు ముంబయికి వెళ్లింది. అయితే ముంబయి నుంచి హైదరాబాద్‌కు ఓ విమానంలో బయలుదేరింది.. ఆ సమయంలో ఆమెతో మరో నటి శ్రద్ధాదాస్ కూడ ఉంది.. వారిద్దరూ ప్రయాణిస్తున్న ఎయిర్ విస్తారా విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది.. దీంతో ఒక్కసారి విమానం షేక్ అయ్యిందట.. ఇద్దరు హీరోయిన్లతోపాటు ప్రయాణి కులం తా భయా నక అనుభవం ఎదుర్కొ న్నారు.. బయలు దేరిన అరగంటలోనే మళ్లీ ఆ విమానం వెనక్కి తిరిగి ముంబయికి చేరుకుంది. ఈ విష యాన్ని రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ లో ఒక పిక్ షేర్ చేస్తూ పంచుకుంది.. ఈ రోజు మరణం నుంచి తప్పించు కున్నాం.. అంటూ కాస్త వ్యంగ్యం గా పోస్ట్ పెట్టింది. కాగా ఆమె ఫాన్స్ ఏమైందో అని ఒకింత కంగారు పడ్డారు.. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు ప్రకటించంతో అంతా ఊపిరి పీల్చు కున్నా రు. మరికొందరైతే థాంక్ గాడ్.. మా బ్యూటీకి ఏం కాలేదంటూ.. పోస్టులు పెట్టారు.




# వేదిక సస్పెన్స్ థ్రిల్లర్ 'ఫియర్'

హీరోయిన్ వేదిక లీడ్‌రోల్‌లో నటించి చిత్రం ఫియర్.. ఈచిత్రం షూటింగ్ పూర్తయింది.. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్‌పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి, సామ సురేందర్‌రెడ్డి కో ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు.. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు హరిత గోగినేని ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు.. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కన్పించనున్నారు. చిత్రీకరణ పూర్తయిన సందర్భంగా ఈసినిమాకు గుమ్మడికాయ కొట్టారు. షూటింగ్



ప్రారంభించుకుని సింగిల్ షెడ్యూల్‌లో పూర్తిచేసుకోవటం విశేషం.. డైరెక్టర్‌గా మొదటి సినిమా అయినా హరిత గోగినేని ఎంతో క్లారిటీతో ఫియర్ చిత్రాన్ని తెరకెక్కించారు.. వేదిక కోఆపరేషన్, ఇతర ఆర్టిస్టుల సపోర్ట్ మూవీ టీం పక్కా ప్లాన్ చేశారు కాబట్టే ఇంత తక్కువ సమయంలో షూటింగ్ కంప్లీట్ చేయగలిగారు.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు స్టార్ట్ అయ్యాయి.. సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చిందని, త్వరలో థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తామని మేకర్స్ తెలిపారు.

# సూపర్ ఉమెన్ మూవీ 'ఇంద్రాణి'



యానీయా భరద్వాజ్, కబీర్ దుహాన్‌సింగ్ ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం ఇంద్రాణి. అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో వినూత్నమైన టైమ్ ట్రావెల్ కాన్సెప్టుతో తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈమూవీ రూపొందుతోంది.. ఈ మూవీ ద్వారా స్టెఫన్ పల్లం దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. వెరోనికా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై స్టాన్లీ సుమన్‌బాబు నిర్మాణ సారధనయంలో సుధీర్ వేల్పుల , కెకె రెడ్డి, జైసన్ సహా నిర్మాతలుగా వ్యవహరిస్తు న్నారు.. సాయి కార్తీక్ సంగీత దర్శకత్వం వహించారు.. ప్రనయిత జిజిన, గరీమా కౌశల్, ప్రతాప్‌సింగ్, అజయ్, సప్తగిరి తదితరులునటించారు.. ఇప్పటికే విడుదలైన టీజర్‌కుమంచి స్పందన వచ్చింది.. తాజాగా మూవీ ట్రైలర్‌ను హైదరాబాద్‌లో ప్రదర్శించారు.. మెలోడీ బ్రహ్మ మణిశర్మ , ప్రముఖ నిర్మాత అనీల్ సుంకర ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. మణిశర్మ మాట్లాడుతూ, ఇంద్రాణి ట్రైలర్ చాలా బాగుందన్నారు. సాంగ్స్ కూడ బాగున్నాయనితెలిపారు. టీంకు ఆల్‌దిబెస్ట్ విషెస్ అని తెలిపారు. ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ, అమెరికాలో ఉంటూ కూడ ఇక్కడ మూవీ నిర్మించిన కెకె రెడ్డి, ఆయన మిత్రులకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. సినిమా మీద ప్యాషన్ ఉంటే తప్ప ఇది సాధ్యం కాదన్నారు. వారు నామిత్రులు అనిచెప్పుకోవటానికి గర్వపడుతున్నానని అన్నారు. ఇంద్రాణి పేరులోనే క్రియేటివిటీ ఉందన్నారు. పోస్టర్‌ను చూడగానే డైరెక్ట విజన్ అర్ధమైందన్నారు. ఏప్రిల్ 5న రిలీజ్ చేస్తున్నామని అన్నారు.

# సేవలో ఆయనకు ఆయనే సాటి



శృంగవరపుకోట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించడంలో ఆయనకు ఆయనే సాటి పేదలకు ఉచిత వైద్యంతో పాటు ఉచిత భోజనం అవసరం మేరకు ఉచిత వసతి సౌకర్యాలు అందించంలో ఆయనకు భగవంతుడు ఇచ్చిన ఒక వరం. ఆయనే ఎస్.కోట చెందిన డాక్టర్ పి.శ్రీనివాసరావు. ఎస్.కోటలో శ్రీనివాసరావు అమ్మ సహాయ సేవా చారిటబుల్‌ట్రస్టును ఏర్పాటు చేసి నిరుపేదలకు ఎన్నో ఏళ్ళుగా ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. అవసరమైతే విశాఖ నుంచి ప్రత్యేక వైద్యులను తీసుకొచ్చి పేదలకు మరింత వైద్య సేవలు అందిస్తున్నారు. అంతేకాకుండా గత ఏడాది ఎస్.కోట నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. విశాఖకు చెందిన అనిల్ నీరుకొండ, ఎస్.ఆర్.ఐ ఆసుపత్రులకు చెందిన వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేదలకు వైద్య సేవలు అందించారు. ఒకరకంగా ఆయన పేదలకు అరాధ్య వైద్యుడుగా వెలుగోందుతున్నారు ఇలా శ్రీనివాసరావు నిరంతరం అమ్మ సహాయం సేవా చారిటబుల్ ట్రస్టు ద్వారా నిరుపేదలకు వైద్య సేవలు అందించడంలో ఆయనకు ఆయనే సాటి అని చెప్పుకోక తప్పదు.

# తీర్థ మహోత్సవాలు ఆకట్టుకున్న గుర్రాలు, ఎడ్ల పోటీలు

వేపాడ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండలంలో జాకేరు గ్రామంలో వెలసిన శ్రీ చిన్నమ్మతల్లి పేరంటాలు పరస, బానాది పంచాయీ శివారు ఎం.సింగవరం గ్రామంలో శ్రీ వీరాంజనేయస్వామి తీర్థ మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. జాకేరు గ్రామంలో టీడీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు పర్యవేక్షణలో గ్రామ సర్పంచ్ దంపతులు బుద్ద చిన్నమ్మలు అప్పలనాయుడు ఆధ్వర్యంలో గుర్రాల పరుగు పోటీలు ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన గుర్రాల యజమానులకు మొదటి బహుమతిగా 15 వేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా 12 వేలు, తృతీయ బహుమతి పది వేల రూపాయలు చొప్పున అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న గుర్రాలు యజమానులు ప్రోత్సహకంగా నగదు బహుమతులను అందజేశారు. ఎం సింగవరం గ్రామంలో మాజీ సర్పంచ్ గొంప వెంకటరావు, ఎంపిటిసి గొంప తులసి ఆధ్వర్యంలో ఎడ్ల పరుగు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన ఎడ్ల జతల యజమానులకు మొదటి బహుమతిగా 12 వేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా పది వేలు, తృతీయ బహుమతిగా ఎనిమిది వేల రూపాయలు చొప్పున నగదు బహుమతులను అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న మిగతా ఎడ్ల జతల యజమానులు ప్రోత్సహకంగా నగదు బహుమతులను అందజేశారు. కాగా నగదు బహుమతులను స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, గ్రామ పెద్దలు చేతుల మీదుగా అందజేశారు. అలాగే రాత్రింభవళ్ల పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

# సారా కేసులలో సీజ్ చేసిన వాహనాలు బహిరంగ వేలం

సాలూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



సాలూరు మండలం చుట్టు పక్కల గ్రామాలలో అక్రమంగా నాటుసారా రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాలను జిల్లా సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు బహిరంగ వేలం వేయడం జరుగుతుందని రూరల్ ఎస్.ఐ వెంకటరమణ స్థానిక విలేకర్లకు తెలిపారు. ఆదివారం ఆయన చెప్పిన వివరాలు ప్రకారం పలు నాటుసారా కేసుల్లో సీజ్ చేసిన సుమారు 12 వాహనాలను ఈ నెల 2వ తేదీ బుధవారం ఉదయం రూరల్ పోలీస్‌స్టేషన్ ఆవరనలో వేలం వేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు వేలంపాటలో పాల్గొని తమకు నచ్చిన వాహనాలను దక్కించుకోవాలని కోరారు.

# ఘనంగా పోర్ట్‌సిటీ పాఠశాలలో వార్షికోత్సవ సంబరాలు

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త




పోర్ట్‌సిటీ పాఠశాలలో 12వ వార్షికోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ వార్షికోత్సవంలో ప్రారంభమైన రెండు రోజులు విద్యార్థినీ విద్యార్థులు నృత్యాలు, నాటికలు, యోగ, పిరమిడ్, తైక్వాండో, కోలాటం తదితర అంశాల్లో తమ ప్రతిభను కనబరిచి ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించే నృత్యాలతో పాటు మన దేశంలో గల కొన్ని రాష్ట్రాల వేషధారణ, సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన నృత్యాలు ప్రదర్శించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోర్ట్‌సిటీ పాఠశాల చైర్మన్ కె.ఎ.పి.రాజు మాట్లాడుతూ నృత్యాలు, నాటికలు చూస్తున్నంత సేపు ప్రపంచమంతా ఒక్కసారి తిరిగొచ్చినట్లు అనిపించే విధంగా విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చారని తల్లిదండ్రుల గొప్పతనాన్ని తెలిజేసేలా విద్యార్థుల నాటికల ప్రదర్శనల ద్వారా చూపించారని కొనియాడారు. తమ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనలు, వైజ్ఞానిక ప్రదర్శనలు వివిధ సంస్థల వారు నిర్వహిస్తున్న వివిధ రకాలైన పోటీలు తదితర అంశాల్లో తమ ప్రతిభను కనబరిచారన్నారు. 2022-23 సంవత్సరానికి గాను అకడమిక్ టాపర్స్‌కు సెక్షన్ల ప్రకారం ఎక్కువ మార్కులు సాధించిన వారికి శతశాతం హాజరు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ డాక్టర్ రోహిణ ఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమలు వార్షికోత్సవం విజయవంతం కావడానికి శిక్షణ ఇచ్చి కృషి చేసిన పాఠశాల సిబ్బందికి ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలుగు యువత సమావేశం

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



నా మొదటి ఓటు సిబిఎన్ అనే కార్యక్రమం ద్వారా నూతనంగా ఓటు హక్కు పొందిన యువతీ, యువకులు ప్రతీ ఒక్కరినీ కలిసి వారి ఓటును అవశ్యకతను, రాష్ట్రంలో ప్రస్తుతం యువత ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అవగాహన పెంచడం, యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలంటే వారికి మంచి భవష్యత్ ఉండాలన్న నారా చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఎంత ముఖ్యమో తెలియజేసేలా వారిలో చైతన్యం తెచ్చేలా ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్ళాలని తెలుగు యువత కమిటీ సభ్యులు అందరికీ నియోజకవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితిగజపతిరాజు సూచించారు. అందుకుతగ్గ ప్రణాళికలను ఆమె యువతకు తెలియజేశారు. ఈ విధంగా పని చేస్తే తప్పనిసరిగా విజయం సాధిస్తామని అనే భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత సభ్యులు కూడా పాల్గొన్నారు.

# ఘన సన్మానం

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



ఇటీవల కాలంలో మైనారిటీశాఖ ఎగ్జికూటివ్ డైరెక్టర్ పదవీ బాధ్యతలు చేపట్టిన ఆర్.ఎస్.జాన్‌ను స్థానిక సిబిఎం చర్చి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆదివారం కావడంతో ఆయనకు సంఘం సభ్యులంతా దీవెనలు అందజేశారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మైనారిటీలకు న్యాయం చేసేలా కృషి చేయాలని సంఘసభ్యులంతా సూచించారు. వారి సూచనలను అందుకున్న జాన్ ఆ దేవుని కృపవలన మీరు చెప్పినట్లు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గం అధ్యక్షుడు తాలాడ ఆనందరావు, వైస్ ప్రెసిడెంట్ వరప్రసాద్, జాయింట్ ట్రజరర్ ఎ.కె.కుమార్, జిల్లా క్రిస్టియన్స్ సంఘం అధ్యక్షురాలు ఆశాజాన్ తదితరులు పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డికి అభినందనలు తెలిజేసిన సిరిసహస్ర



విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజ్యసభ్యుడు విజయసాయిరెడ్డిని కలిసి సంసద్ రత్న అవార్డు పొందినందుకు విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ కుమార్తె, చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షరాలు సిరిసహస్ర కలిసి అభినందనలు తెలియజేశారు. భగవంతుడు మీకు ఆయురోగ్య ఐశ్వర్యాలు ప్రసాదించి మరెన్నో అవార్డులు పొందాలని, శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మజ్జిశ్రీనివాసరావు పాల్గొన్నారు.

# గొలగాం రమేష్ యాదవ్‌ను సస్పెండ్ చేసిన జిల్లా బిజెపి అధ్యక్షుడు

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

విజయనగరం పట్టణానికి చెందిన గొలగాన రమేష్‌యాద్ అనే వ్యక్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు జిల్లా బిజెపి అధ్యక్షుడు నడుకుదిటి ఈశ్వరరావు వెల్లడించారు. గతంలో సస్పెండ్ చేసినప్పటికీ బిజెపి పార్టీ పేరు చెప్పుకుని ఇటీవల అయోధ్య ప్రయాణానికి సంబంధించి టిక్కెట్లు పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్లు పార్టీ దృష్టికి రావడంతో విషయాన్ని పరిశీలించిన మీదట ఖచ్చితమైన సమాచారంతో ఆయనను జిల్లా పార్టీ సస్పెండ్ చేశామని తెలిపారు. అదేవిధంగా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన లోన్ల పేరుతో అమయాకుల నుంచి అక్రమ వసూలు చేస్తూ అంతేకాక రుణాలను ఇప్పిస్తామని ప్రజలను మోసగిస్తున్నట్లు బిజెపి పార్టీకి దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయమై చట్టపరమైన చర్యలు కోసం పోలీసు వారికి ఇప్పటికే ఫిర్యాదు చేశామని పార్టీ అధ్యక్షుడు పేర్కొన్నారు. బిజెపి పార్టీకి సంబంధం లేని అటువంటి వ్యక్తి పార్టీకి చెందిన వ్యక్తులు గాని బయట వ్యక్తులుగాని పార్టీకి సంబందించి ఆర్థికపరమైన లావాదేవీలుగాని జరిపినచో బిజెపి పార్టీకి ఎటువంటి సంబంధం లేదన్నారు.

# శిష్టకరణాలను మరింత అభివృద్ధి చెందే దిశగా కృషి చేయాలి

## రాష్ట్రస్థాయి నాయకుడు అక్కుమహంతి రాజా

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



శిష్టకరణాల అభివృద్ధిలో తెలుగుదేశంపార్టీ కృషి ఎంతో ఉందని అక్కుమహంతి రాజా అన్నారు. ఆదివారం ఆయన విజయనగరం శిష్టకరణాలు సంఘ సభ్యులతో తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరోసభ్యుడు, మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజును కలిసి తమ సంఘం అభివృద్ధికి తమవంతు కృషిని అందజేయాలని కోరారు. అలాగే గతంలో కూడా చంద్రబాబునాయుడు శిష్ట కరణాలు అభివృద్ధికి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అదేవిధానాన్ని కొనసాగించి శిష్టకరణాలను అన్ని రంగాల్లోను అభివృద్ధ చెందే విధంగా తమ వంతు కృషిని అందజేయాలని కోరారు. అందుకు ఆయన మీ సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారమయ్యే విధంగా తమవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో త్యాడ రామకృష్ణ, ఎంపిజి ఈశ్వరరావు, పలువురు శిష్టకరణాలు సంఘ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# బొబ్బిలి కొటను సంధిర్శించిన మాజీ ఉపరాష్ట్రపతి భార్య

బొబ్బిలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



వీరబొబ్బిలి చరిత్ర ఎవరికైనా తెలుసుకోవాలన్న తపన ఉంటాది .దానిలో మన భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి పద్మవిభూషన గ్రహీత డాక్టర్ ఎం వెంకయ్యనాయుడు సతీమణి ఉష ఇటీవల బొబ్బిలి కోటకు వచ్చి సందర్శించుకున్నారు. బొబ్బిలి యుద్దం నాటి చరిత్ర తోపాటు ,అప్పటివీరులు ఉపయోగించే యుద్ద సామాగ్రిని చూసి పులకించిపోయారు. బొబ్బిలికోటలో ఉన్న పరివారం ఫ్యామిలీ మ్యూజియంను చూసి ఆహా అలనాటి చరిత్రి ఇలా ఉంటుందా అని అన్నారు. అనంతరం బొబ్బిలి చారిత్రక కట్టడాలు, గెస్ట్‌హౌస్ మొదలగు చరిత్ర ప్రిసిద్దిగాంచినవి చూసి సంతోషం వ్యక్తంచేసారు. వీటినిఅన్ని బొబ్బిలి యువరాజు ఆర్‌విఎస్‌కెకెరంగారావు (బేబినాయ) వారిని సాధరంగా స్వాగతించి అథిది మర్యాదలు గావించారు.ఉపరాష్ట్రపతి సతీమణి విచ్చేయడం పై బేబినాయన హర్షం వ్యక్తం చేసారు.

# డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు నిరసన కొనసాగుతుంది



విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ఐఆర్, డిఎ, జీపిఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఆదివారం ఏపి ఎన్జీవో భవనంలో జరిగిన ఏపి జెఎసి సమావేశంలో పలువురు వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విజయనగరం జిల్లాలో గల అన్ని జెఎసి బాగస్వామ్య పక్షాల సంఘ నాయకులు పాల్గొన్నారు. 20వ తేదీన జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు పెద్దఎత్తున జరిగే ర్యాలీ, దర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొని మన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ఉద్యమంలో భాగం కావాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఎంత విజయవంతం చేస్తే అంత బాగుంటుందని వక్తల అభిప్రాన్ని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఏపి జెఎసి చైర్మన్ జి.వి.ఆర్.ఎస్ కిశోర్, కార్యదర్శి సురేష్, ప్రభూజీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.వి.రమణ, ఎపి ఎన్జీవో నాయకులు, పంచాయతీ ఉద్యోగుల మురళీ ఆనందకుమార్, శ్రీనివాసరావు, శ్రీదర్‌బాబు, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు పెద్దింటి అప్పారావు, మహిళ శిశు సంక్షేమ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# అశోక్‌ను విమర్శించే స్థాయి మీది కాదు!

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



నీతినిజాయితీలకు మారుపేరైన తెలుగుదేశం పోలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు విమర్శించే స్థాయి స్థానిక ఎమ్మెల్యేకు లేదని విజయనగరం పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ ప్రదాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు అన్నారు. ఆదివారం స్థానిక అశోక్‌బంగ్లాలో తెలుగుదేశంపార్టీ, జనసేనపార్టీల నాయకులు ఉమ్మడిగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ విజయనగరం శాసనసభ నియోజకవర్గంలో కళ్లకు కట్టినట్లు అవినీతి కనిపిస్తుంటే దీనిని పక్కదారి పట్టిస్తున్నారని ఎమ్మెల్యే అని విరుచకుపడ్డారు. అన్ని రంగాల్లో కూడా అవినీతి బంధుప్రీతి రాజ్యమేలుతోందని అన్నారు. నగర పాలక సంస్థ డెప్యూటీ మేయర్‌గా దళితులకు ఇవ్వాల్సిన ప్రాధాన్యతను స్థానిక ఎమ్మెల్యే కుమార్తెకు పట్టం గట్టడం ఏ మేరకు సమంజసమని జనసేన పార్టీ నాయకులు ప్రశ్నించారు. రాష్ట్రస్థాయిలో ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత అంతా మత్తుకు బానిసలు అవుతున్నా విషయాలు నిజం కాదా అని వారు ప్రశ్నించారు. గుంకలాం లేఅవుట్‌లో ఎంత అవినీతి జరిగింది సాక్ష్యాలతో సహ నిరూపిస్తామని సవాల్ విసిరారు. ఈ విషయాలపై చర్చకు సిద్ధమా అని స్థానిక ఎమ్మెల్యే తెలియజేయాలని బాగస్వామ్య పక్షాలైన తెలుగుదేశం, జనసేన నాయకులు నిలదీశారు. ఇప్పటికైనా అవాకులు, చవాకులు మాట్లాడకుండా ఉండాలని హితవు పలికారు. లేనిచో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ సరైన సమాధానం చెప్పడం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షుడు బొద్దుల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలినాయుడు, పట్టణ అద్యక్షుడు ప్రసాదుల లక్ష్మీ ప్రసాద్, జనసేనపార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.

# అభ్యుదయ ఉచిత నేత్ర వైద్య శిభిరానికి స్పందన

బొబ్బిలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త




అభ్యుదయ పౌండేషన్ విద్యా సంస్థల ఆద్వర్యంలో శంకర్ పౌండేషన్ ద్వారా నిర్వహించు ఉచిత నేత్ర శిబిరానికి విశేష స్పందన లబించిందని అభ్యుదయ కరస్పాండెంట్ ఎం రామూర్మినాయుడు తెలియ జేసారు. ఈకార్యక్రమానికి 100 మంది హాజర్యారు. 45మంది శస్త్ర చికిత్స పడుతుందని డాక్టర్లు నిర్ధారించారు.వారికి శంకర్ పౌండేషన్‌వారు తో శస్త్ర చికిత్స నిర్వహిస్తామని తెలియజేసారు. ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. కళ్ళఅద్దాలు అవుసరమైనవారికి ఉచితంగా అందజేస్తామన్నారు.ఈకార్యక్రమం విజయవంతం చేసినందుకుప్రిన్సిపాల్ డబ్ల్యూహెచ్‌ఆర్‌సి మహిళ అద్యక్షులు చింతా శారధ , సహయస్పూర్తి అద్యక్షులు యస్‌వై వి సాయికుమార్, జిసాయికుమార్, రేవంత్ యుం అభిహసన తదిరులు కు ఆమె కృతజ్ఞతలు తెలియజేసారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

# గిరిసీమలలో టీడీపీ సూపర్ సిక్స్ కార్యక్రమం

కురుపాం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



మండలంలోని గుజ్జువాయి పంచాయతీ గిరిసీమలైన ది కొత్తగూడ, ఎస్.కొత్తగూడ, యు.కొత్తగూడ గొరంజన్‌గూడ, బుగన్నగూడ గ్రామాలలో శంఖారావం బాబు సూపర్ సిక్స్ కార్యక్మమం తెలుగుదేశంపార్టీ నాయకులు చేపట్టారు. కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి, బూత్ ఇన్‌చార్జి, యూనిట్ ఇన్‌చార్జి, క్లస్టర్ ఇన్‌చార్జిలతో కలిసి ఇంటిఇంటికి వెళ్ళి తెలుగుదేశంపార్టీ మేనిఫెస్టో సూపర్‌సిక్స్ ఉపాధి అవకాశాలు లేదా నెలకు మూడు రూపాయల నిరుద్యోగభృతి స్కూల్‌కి వెళ్ళి ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు ప్రతి రైతుకు యేటా 20 వేల రూపాయల ఆర్థిక సాయం ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ప్రతి 18 సంవత్సరాలు నిండిన స్త్రీకి నెలకి 15వందల రూపాయలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కొండయ్య, యూనిట్ ఇన్‌చార్జి నాగేశ్వరరావు, గుడారి వెంకటరమణ, బిడ్డిక కడాయి, సర్పంచ్ సుబ్బలక్ష్మి, మల్లేసు, బాలరాజు, వెంకటరమణ, గవరయ్య, గౌరి, బాస్కరరావు, రమేష్ పాల్గొన్నారు.

# జనసేన కమిటీ పేర్లుపై అభ్యంతరాలు



మక్కువ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండలంలోని ఇటీవలే జనసేన పార్టీ మంల కమిటీ ప్రకటించిన పేర్లుపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది జనసేన కార్యకర్తలతో పాటు వైసిపి కార్యకర్తలు పేర్లు ఉండటాన్ని పలువురు ఖండిస్తున్నారు. తమకు తెలియకుండా కమిటీల్లో పేర్లు ఎలా చేరుస్తారని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని దబ్బగడ్డ పంచాయతీ విజయరాంపురం వాలంటీర్‌గా పని చేస్తున్న దబ్బగడ్డకు సంబందించిన కర్రి వినోద్ పేరును జనసేన రపచార కమిటీ చేర్చడంపై ఆయన ఖండిస్తున్నారు. నన్ను సంప్రదించకుండా కమిటీలో చేర్చిన పేరు తొలగించాలని లేకుంటే జనసేన పార్టీ మండల నాయకత్వంపై చర్యలు చేపడతామని వినోద్ ప్రభాతవార్తకు తెలిపారు.

# 858 లీటర్ల నాటుసారా ధ్వంసం

కురుపాం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



ఎల్విన్‌పేట సర్కిల్ పరిధిలో దాడులు నిర్వహించి 22 నాటుసారా క్యాన్‌లలో ఉన్నప 858 లీటర్ల నాటుసారాను ఆదివారం ద్వంసం చేశారు. పాలకొండ డిఎస్పీ జీవి కృష్ణారావు ఆధ్వర్యంలో ఎల్విన్పఏట సర్కిల్ పరిధిలో కురుపాం ఎల్విన్‌పేట నీలకంఠాపురం మూడు స్టేషన్లకు సంబందించి 22 నాటు సారా క్యాన్లలో 857.6 లీటర్ల నాటు సారా ధ్వంసం చేశారు. రూ.64,710లకు నాలుగు వాహనాలు వేలం కురుపాంలో నాటుసారా కేసుల్లో పట్టుబడిన నాలుగు వాహనాలకు వేలం పాట కురుపాం పోలీస్టేసన్‌లో ఆదివారం నిర్వహిచంఆరు. ఇందులో 64,710 రూపాయలకు వేలం పాట జరిగినట్లు కురుపాం ఎస్.ఐ ఎస్.షణ్ముఖరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్విన్‌పేట సిఐ పి.సత్యనారాయణ, ఎల్విన్‌పేట ఎస్.ఐ బి.శివప్రసాద్, నీలకంఠాపురం ఎస్.ఐ నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలు చించితే కఠిన చర్యలు : సిఐ జీడిబాబు



సాలూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

పట్టణంలో ఇటీవల గత వారం రోజుల నుంచి కొంత మంది వ్యక్తులు కొన్ని రాజకీయ పార్టీలకు చెందిన బ్యానర్స్‌ని అకారణంగా చించి వేయడం జరుగుతుందని అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పట్టణ సిఐ జీడిబాబు హెచ్చరించారు. ఆదివారం ఆయన చరవాణి ద్వారా స్థానిక విలేకర్లకు ప్రెస్‌నోట్ విడుదల చేసిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజకీయ బ్యానర్లు చింపే వేయడం వల్ల రాజకీయ పక్షాల మధ్య విబేదాలు పెరిగే అవకాశం ఎక్కువగా ఉందని తెలిపార. అంతేకాకుండా లా అండ్ ఆర్డర్ ప్రొబ్లమ్స్ వచ్చే అవకాశం ఉన్నందున ఇక నుంచి ఎవరైనా సరే వారి అనుమతి లేకుండా బ్యానర్లు చించివేసిన పాడుచేసిన వారిపైన పోలీసుశాఖ చట్టపరమైన క్రిమినల్ కేసులు తీవ్రంగా తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# పలు గ్రామాల్లో ముమ్మరంగా వరి ఉభాలు



గరుగుబిల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రస్తుత రబీ సీజన్‌కు సంబంధించి ముమ్మరంగా రైతులు వరి ఉభాలు చేపడుతున్నారు. గడచిన కొద్ది రోజుల క్రితం తోటపల్లి ప్రాజెక్టు కుడి ప్రదాన కాలువతో పాటు పాత రెగ్యులేటర్ పరిధిలోని కుడి, కాలువల ద్వారా ఈ ఏడాది రబీసీజన్‌కు సంబందించి ఇరిగేషన్ అధికారులు సాగునీరు విడుదల చేయడంతో వరి ఉభాలు చేపట్టేందుకు రైతులు దమ్ములు ప్రారంభించారు. దమ్ములు చేపట్టిన రెండు మూడు రోజులు అనంతరం వరి ఉభాలు చేపట్టనున్నామని అన్నదాతలు అంటున్నారు. ప్రస్తుతం ట్రాక్టర్లతో ఆయా గ్రామాల్లో ముమ్మరంగా దమ్ములు చేపడుతున్నారు. ఈ మేరకు మండల పరిధిలోని రావుపల్లి, కొత్తపల్లి, కొత్తూరు, శివ్వాం, చిలకాం, కారివలస, దత్తివలస, నాగూరు, తదితర గ్రామాల్లో ప్రస్తుతం ముమ్మరంగా వరి ఉభాలు చేపడుతున్నారు. అదేవిధంగా విద్యుత్ బోరుబావులు సహయంతో వ్యవసాయం చేస్తున్న పలువురు రైతులు వరి పంటలు పండిస్తున్నారు. మరి కొంత మంది రైతులు వేసవి నువ్వులు పంటను వేశారు.

# జనసేన టీడీపీ ఉమ్మడి అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

గరుగుబిల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ జనసేన ఉమ్మడి అభ్యర్థి విజయానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాబు పాలూరు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని రావుపల్లి, పెద్దూరు గ్రామాల్లో ఆదివారం జనసేన జెండాను ఆవష్కరించారు. కురుపాం నియోజకవర్గంలో టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి విజయానికి నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. కురుపాం నియోజకవర్గానికి రెండు దఫాలు శాసనసభ్యులుగా పని చేసిన పాముల పుష్పశ్రీవాణి నియోజకవర్గ అభివృద్ధికి కనీసం పట్టించుకోలేదన్నారు. ఎన్నో గిరిజన గ్రామాలకు ఎంతో ఉపయోగమైన పూర్ణపాడు లాబేసు వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు కృషి చేయలేదన్నారు. అదేవిధంగా టీఈపీ జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రావుపల్లి రహదారి పనులతో పాటు పెద్దూరు బురద వెంకటాపురం రహదారులు అభివృద్ధి చేసేందుకు తొలుత ప్రాధాన్యతను ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కద్రక మల్లేషుతో పాటు జనసైనికులు తెలుగుదేశంపార్టీ నాయకులు జి.సింహచలం తదితరులు పాల్గొన్నారు.

# 9 మంది పేకారాయుళ్ళు అరెస్టు

పాచిపెంట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండలంలో విశ్వనాధపురం గ్రామంలో శివారులో ఆదివారం జూదం ఆడుతుండగా తొమ్మిది పేకాటరాయుళ్ళను పాచిపెంట పోలీసులు పట్టుకుని వారి వద్ద నుంచి 5680 రూపాయలను స్వాదీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ నారాయణరావు విలేకర్లకు తెలిపారు. ముందుస్తు సమాచారం మేరకు ఆ గ్రామాన్ని వలపనీన వారిని పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో పేకాట ఆడిన, మద్యం, గంజాయి, ఖైనీ, అ్కరమ సారా రవాణా చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు.

emptyp file:Layout 1 1/1/02 7:22 AM Page 1



# మూడో టెస్టులో టీమిండియా గ్రాండ్ విక్టరీ




## 434 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి

## టెస్టు సిరీస్‌లో లీడ్ సాధించిన భారత్

**రాజ్‌కోట్, ఫిబ్రవరి 18:** భారత్ ఇంగ్లండ్‌లమధ్య జరుగుతున్నఐదు టెస్టుల సిరీస్‌లో మూడో టెస్టులోకూడా భారత్ ఢంకామోగించింది. టీమిండియా నిర్దేశించిన 557 పరుగుల లక్ష్యఛేదనలో ఇంగ్లండ్ 122 పరుగులకే కుప్పకూలింది. దీనితో 434 పరుగుల భారీ తేడాతో టీమిండియా విజయకేతనం ఎగురవేసింది. అంతకుముందు తొలిఇన్నింగ్స్‌లోభారత్ 445 పరుగులుచేసింది. ఇంగ్లండ్ 319 పరుగులకే పరిమితం అయింది. రెండో ఇన్నింగ్స్‌ను టీమిండియా 430/4 స్కోరువద్ద డిక్లేర్‌చేసింది. యశస్విజైస్వాల్ 214 పరుగులు చేసి డబుల్‌సెంచరీ హీరోగా రికార్డు సాధించాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్ 2-1 లీడ్‌సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లప్రదర్శన చేసిన రవీంద్రజడేజాను ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు వరించింది. మ్యాచ్‌లో శుభ్‌మన్‌గిల్‌కూడా 91 పరుగులతో రాణించాడు. తొలి టెస్టు ఆడిన సర్ఫరాజ్‌ఖాన్ ఇదే టెస్టులో రెండో అర్థసెంచరీ నమోదుచేసాడు. 72 బంతుల్లో 68 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. భారత బానయటర్ల దెబ్బకు ఇంగ్లండ్ బౌలర్లు జోరూట్ 111, రెహాన్ అహ్మద ̄108 పరుగులు సమర్పించు కున్నారు. నాలుగో టెస్టుమ్యాచ్ ఫిబ్రవరి 23నుంచి రాంచీ మైదానంలో జరుగుతుంది. ఓడినా, గెలిచినా ఇంగ్లండ్ దూకుడైన బ్యాటింగ్‌తో ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించేందుకు యత్నిస్తుంది. కానీమూడో టెస్టులోభారీ లక్ష్యంతో ఛేదనను ప్రారంభించిన ఇంగ్లండ్ బ్యాటర్లు వేగంగా ఆడేందుకు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. బజ్‌బాల్‌క్రికెట్‌ను పక్కనపెట్టేసి మరీ ఇంగ్లండ్ బ్యాటర్లు నెమ్మదిగా ఆడటం గమనార్హం. రనౌట్‌తో ఇంగ్లండ్ వికెట్లపతనం ప్రారంభం అయింది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ సెంచరీచేసిన బెన్‌డకెట్ నాలుగుపరుగులుచేసి అనవసర ప్రయత్నాలుచేసి రనౌట్‌గా క్రీజును వీడాడు. తర్వాత జాక్‌క్రాలే 11ను బుమ్రా ఎల్బీచేసాడు. డిఆర్ఎస్‌కు వెళ్లినా ఫలితం ఇంగ్లండ్‌కు సానుకూలంగా రాలేదు. ఓలిపోప్ మూడు ,జోరూట్ ఏడు, జానీ బెయిర్‌స్టో నాలుగు పరుగులుచేసి సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. కెప్టెన్ బెన్‌స్టోక్స్ 15 పరుగులేచేసి జట్టును కాపాడలేకపోయాడు. బెన్‌ఫోక్స్ 16, టామ్ హార్ట్లీ 16 పరుగులుచేసి కాసేపు పోరాటంచూపించారు. చివరిలో మార్క్‌వుడ్ 33 పరుగులుచేసి దూకుడుగా ఆడి ఓటమి అంతరం మాత్రం తగ్గించాడు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో ఆతడే టాప్ స్కోరర్. రవీంద్రజడేజా 41 పరుగులిచ్చి ఐదు వికెట్లతీసి సొంతమైదానంలో చెలరేగిపోయాడు. జడేజా ఐదు వికెట్లు,కుల్‌దీప్‌యాదవ్ రెండు, బుమ్రా, అశ్విన్ చెరోవికెట్‌తీసారు. వ్యక్తిగత అత్యవసర కారణాలతో మ్యాచ్‌మధ్యలోనే చెన్నైకి వెళ్లిన రవిచంద్రన్ అశ్విన్ నాలుగోరోజు టీబ్రేక్ సమయానికి జట్టుతోపాటు చేరాడు. అయితే ఎలాంటివ ఎనాల్టి టైమ్ లేకుండానే నేరుగా మ్యాచ్‌లోకి వచ్చాడు. బౌలింగ్‌కూడాచేసి ఒక వికెట్ తీసాడు. ఆతడిపై ఎలాంటిపెనాల్టీటైమ్‌లేకుండా ఉండటానికి ఐసిసి నిబంధనలే కారణం. ఎవరైనా క్రికెటర్ సహేతుకమైన కారణంతోమైదానం వీడి మళ్లీజట్టులోకి వచ్చినతర్వాత ఎలాంటిపెనాల్టీ టైమ్ విధించనవసరంలేదు. ఫీల్డ్ అంపైర్లు ఆకరాణాన్ని అంగీకరించనిపక్షంలోనే పెనాల్టీపడే అవకాశం ఉందని ఐసిసి రూల్స్ చెపుతున్నాయి. స్కోర్‌కార్డుపరంగా భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 445పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 430/4 సాధించి ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది.అలాగే ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో పది వికెట్లనష్టానికి 319 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో పదివికెట్లుకోల్పోయి 122 పరుగులుచేసింది.



# ఒకే సిరీస్‌లో 545 పరుగులు చేసిన యువబ్యాటర్

## 12 సిక్స్‌లతో డబుల్ సెంచరీ పూర్తిచేసిన యశస్విజైస్వాల్

**రాజ్‌కోట్:** ఇంగ్లండ్ భారత్‌లమధ్య జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లోమూడో టెస్టులో భారత్‌యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ డబుల్‌సెంచరీతో విధ్వంసం సృష్టించాడు. 14 ఫోర్లు, 12 సిక్సులు బాదిన జౌఇస్వాల్ 236 బంతుల్లో 214 పరుగులతో అజేయంగా నిలిచాడు. జైస్వాల్ బాదుడుకు అరంగేట్ర ఆటగాడు సర్ఫరాజ్ 72 బంతుల్లో 68 పరుగులుచేసి ఆతడి దూకుడు కూడా తోడు కావడంతో 430/4 వద్ద రెండో ఇన్నింగ్స్‌ను భారత్ డిక్లేర్‌చేసి ఇంగ్లండ్‌ముందు భారీ లక్ష్యం ఉంచింది. ఇంగ్లండ్ వెటరన్ బౌలర్ జేమ్స్ ఆండర్సన్ బౌలింగ్‌లో జైస్వాల్ కొట్టిన హ్యాట్రిక్ సిక్స్‌లు నాలుగోరోజు ఆటలో హైలైట్‌గా చెప్పాలి. 42 ఏళ్ల ఆండర్సన్ తన 20 ఏళ్ల టెస్టు కెరీర్‌లో ఒకే ఓవర్‌లో మూడు సిక్సులు ఇచ్చుకోవడం ఇది రెండోసారి మాత్రమే. వరుసగా రెండో టెస్టులో డబుల్‌సెంచరీ నమోదుచేసిన జైస్వాల్ ఇంగ్లండ్‌పై ఈ ఘనత సాధించిన తొలి భారత బ్యాటర్‌గా రికార్డుసాధించాడు. రెండో ఇన్నింగ్స్‌లో 12 సిక్సులు బాదిన యశస్వి ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సులు కొట్టిన ఆటగాడిగా పాక్ దిగ్గజ క్రికెటర్ వసీం అక్రమ్ సరసన చేరాడు. రెండో ఇన్నింగ్స్‌లో భారత బ్యాటర్లు 18 సిక్సులు కొట్టారు. ఒక ఇన్నింగ్స్‌లో భారత బ్యాటర్లు ఇన్ని సిక్సులు కొట్టడం ఇదే తొలిసారి. ఈసిరీస్‌లో యశస్వి ఇప్పటివరకూ 22 సిక్స్‌లు బాదాడు. 146 ఏళ్ల టెస్టుక్రికెట్‌చరిత్రలోమరే ఆటగాడు ఒక సిరీస్‌లో ఇన్ని సిక్స్‌లు కొట్టలేదు. జైస్వాల్ సిక్సర్లమోతతో ఓ సిరీస్‌లోభారత్ అత్యధిక సిక్స్‌లు బాదినట్లయింది. ఇంగ్లండ్‌తో మూడో టెస్టునాటికే టీమిండియా బ్యాటర్లు 48 సిక్స్‌లు కొట్టారు. 2019లో దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో 47 సిక్స్‌లు కొట్టడమే ఇప్పటివరకూ భారత్ తరపున రికార్డుగా ఉంది. ఇంగ్లతండ్‌తోజరిగిన తొలి టెసుప్టలో 80 ఒకసారి, 15 మరోసారిచొప్పున పరుగులుచేసిన జౌస్వాల్ రెండో టెస్టులో 209 ఒకసారి 17 మరోసారి పరుగులుచేసాడు. మూడో టెస్టులో పది పరుగులు, 214 పరుగులుచొప్పున చేసిన జైస్వాల్ ఆరు ఇన్నింగ్స్‌లో కలిపి 109 సగటుతో 545పరుగులుచేసాడు. ఈ క్రమంలో 50 ఫోర్లు బాదడంతోపాటు 22 సిక్స్‌లు కొట్టాడు. ఓటెస్టులో భారత్ తరపున అత్యధిక పరుగులుచేసిన లెఫ్ట్ హ్యాండర్‌బ్యాటర్‌గా యశస్వి రికార్డుసాధించాడు. 2007లో సౌరవ్‌గంగూలీ పాకిస్థాన్‌తోచేసిన సిరీస్‌లో 534 పరుగులే ఇప్పటిరకూ రికార్డుగా ఉంది. ఇపుడు యశస్వి ఆరికార్డును అధిగమించాడు.

## ఆసియా ఛాంపియన్‌షిప్‌లో పసిడితోమెరిసిన భారత్




**కౌలాలంపూర్:** బ్యాడ్మింటన్ ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్స్ ఆసియా విభాగంలో భారత మహిళలు సత్తాచూపించారు. ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళలు రికార్డు సృష్టించారు. మలేసియాలో జరుగుతున్నఈ టోర్నీలో దేశానికి తొలి పసిడిపతకం అందించారు. ఈ టోర్నీ చరిత్రలో ఫైనల్‌చేరిన మొదటిసారే భారత బృందం స్వర్ణం సాధించడం గమనార్హం. ఆదివారం థాయిలాండ్‌తోజరిగిన ఫైనల్‌లో 3-2తో గెలిచింది. 17 ఏళ్ల అనెట్మల్ ఖార్బ్ సంచలన ఆటతో పోర్న్‌పిచా చోయకీవాంగ్‌ను చిత్తుచేసి భారత్‌కు చారిత్రక విజయం అందించింది. లీగ్‌దశలోనే చైనా గోడను బద్దలుకొట్టిన భారత షట్లర్లు క్వార్టర్‌ఫైనల్‌లో హాంకాంగ్‌ను ఓడించారు. కీలకమైన సెమీఫైనల్‌లోనూ తమ ప్రతాపంచూపిస్తూ జపాన్‌క్రీడాకారులను ఓడించారు. దాంతో బ్యాడ్మింటన్ ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్స్ టోర్నీలో తొలిసారి భారత్ ఫైనల్‌లోకి ప్రవేవించింది. అయితే ఆదివారం జరిగిన ఫైనల్‌లో ఒలింపిక్ మెడలిస్ట్‌పీవీ సింధుతోపాటు గాయత్రి గోపిచంద్, ట్రెసా జాలీలు సింగిల్స్‌లో విజయఢంకా మోగించారు. సెమీస్‌లో ఖంగుతిన్న సింధు టైటిల్ పోరులో సత్తా చాటింది. సుపనింద కటెథాంగ్‌ను 39 నిమిషాల్లోనే 21-12, 21-12తో చిత్తుచేసిభారత్‌ఖు 1-0తో ఆధిక్యంలోనిలిపింది. ఆ తర్వాత గాయత్రి, ట్రెసాలు అద్భుత విజయంతో టీమిండియా 21-0తో థాయలాండ్‌పై పైచేయి సాధించింద.ఇ ఇక విజేతను నిర్ణయించే డిసైడర్ మ్యాచ్‌లో యువకెరటం అన్మోల్ అసాధారణమైన ఆటతో ప్రత్యర్థికి చెక్‌పెట్టింది. హోరాహోరీగాసాగిన పోరులో పోర్న్‌పిచాను 21-14, 21-19తో మట్టికరిపించింది. దాంతో ఈ టోర్నీ చరిత్రలో తొలతిస్వర్ణంతోమువ్వన్నెల జెండాను రెపరెపలాడించింది.

## పాయింట్లపట్టికలో ఆసీస్‌ను వెనక్కి నెట్టేసిన భారత్

**రాజ్‌కోట్:** ఇంగ్లండ్ భారత్ జట్లమధ్య జరిగిన మూడో టెస్టుతో ఇంగ్లండ్ చిత్తుగా ఓటమి కావడంతో ప్రంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలో తిరిగి రెండో స్థానానికిచేరింది. గత వారం న్యూజిలాండ్ స్వదేశంలో దక్షిణాఫ్రికాపై వరుసగా రెండు టెస్టులు గెలిచి అగ్రస్థానం దక్కించుకోగా ఫస్ట్‌ప్లేస్‌లో ఉన్న ఆసీస్ రెండోస్థానానికి పడిపోగా భారత్‌మూడోస్థానానికి పరిమితమయింది. కానీ తాజాగా ఇంగ్లండ్‌ను 434 పరుగులు భారీ తేడాతో ఓడించిన రోహిత్‌సేన ఆస్ట్రేలియాను వెనక్కినెట్టిరెండోస్థానానికిచేరింది. మూడో టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో మొదట రోహిత్‌ఝడేజాలు సెంచరీలతో కదం తొక్కగా అనంతరం సిరాజ్ విజృంభణతో ఇంగ్లండ్‌ను కట్టడిచేసాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో యశస్విజైస్వాల్ డబుల్‌సెంచరీకి తోడు గిల్, సర్ఫరాజ్‌ఖాన్‌లు అద్భుతంగా రాణించి భారత్‌కు తిరుగులేని ఆధిక్యాన్ని అందించారు. భారీచేదనలో ఇంగ్లండ్‌ను రవీంద్రజడేజా మరోసారి తన స్పిన్ మాయాజాలంతో ముంచెత్తడంతో బెన్‌స్టోక్స్ సేన అవమానకరమైన ఓటమి చవిచూసింది. ఈ విజయంతో భారత్‌ఐసిసి డబ్ల్యుటిసి పాయింట్ల పట్టికలో 59.52శాతంతో రెండోస్థానంలో నిలిచింది. అగ్రస్థానంలో ఉన్న న్యూజిలాండ్ 75శాతంతో ఉండగా 55శాతం పాయింట్లతో ఆస్ట్రేలియా మూడోస్థానంలో ఉంది. బంగ్లాదేశ్, పాకిస్తాన్, వెస్టిండీస్, సౌతాఫ్రికాలు తదుపరిస్థానాల్లో ఉన్నాయి 21.88 శాతంతో ఇంగ్లండ్ 8వస్థానంలో ఉంది. పాయింట్లపట్టికలో శ్రీలంకచివరిస్థానంలో ఉంటే దక్షిణాఫ్రికా తొమ్మిదోస్థానంలోఉంది. డబ్ల్యుటిసి 2023-25లోభాగంగా ఏడు మ్యాచ్‌లు ఆడిన భారత్ నాలుగు గెలిచి రెండింట్లో ఓటమి పాలయింది. ఒకటి డ్రాచేసుకుంది. కివీస్ నాలుగు మ్యాచ్‌లు ఆడి మూడు గెలిచి ఒకటి ఓడింది. ఆస్ట్రేలియా పది టెస్టులు ఆడి ఆరు టెస్టుల్లో గెలిచి మూడు ఓడి ఒకటి డ్రాచేసుకుంది. ఈసైకిల్‌లో ఇంగ్లండ్ 8 టెస్టులు ఆడి మూడింటిలోమాత్రమే గెలిచి నాలుగింట్లో ఓడి ఒక మ్యాచ్‌ను డ్రాచేసుకుంది.

ఆట




## బాహుబలి షాట్‌పుటర్ సెన్సేషన్ రికార్డు

**టెహ్రాన్:** భారత్ స్టార్ షాట్ పుటర్‌తేజిందర్‌పాల్‌సింగ్ తూర్ సెన్సేషన్ రికార్డు సృష్టించాడు. 19 ఏళ్లరికార్డునుబ్రేక్‌చేసాడు. టెహ్రాన్‌లోజరుగుతున్న ఆసియన్ ఇండోర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్స్ 2024లో పసిడిపతకం సాధించాడు.ఫైనల్‌లో 19.72 మీటర్ల దూరం విసిరి టైటిల్ నిలుపుకోవడమే కాకుండా 19 ఏళ్ల రికార్డునుబ్రేక్‌చేసాడు. ఇక వికాస్‌గౌడ్ 19.60 మీటర్ల దూరంతో 2005లో ఈరికార్డుసాధించాడు. ఈ టోర్నీలోస్టార్ అథ్లెట్ ఎర్రాజీ జ్యోతి 60 మీటర్ల హర్డిల్స్‌పోటీలో నేషనల్‌రికార్డుబ్రేక్‌చేసి పసిడిపతకం సాధించింది. 1500 మీటర్ల ఫైనల్‌లో హర్మిలన్ బైన్స్‌మొదటిస్థానంలో నిలిచిదేశానికి గోల్డ్‌మెడల్ తెచ్చింది. గత ఏడాది ఇంటర్‌స్టేట్ సీనియర్‌అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఒకేసారిఆసియా, జాతీయస్థాయి రికార్డులుబ్రేక్‌చేసిన విషయం తెలిసిందే. భువనేశ్వర్‌లోనికళింగ స్టేడియంలో ఆతడు షాట్‌పుట్‌ను ఏకంగా 21.77 మీటర్లదూరం విసిరాడు. దాంతో ఆగస్టులో బుడాపెస్ట్‌లోజరగనున్న వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ పోటీలకు తేజిందర్ అర్హత సాధించాడు.

# ఆర్థిక భద్రత కోసమే హోమ్‌లోన్‌కు బీమా

**ముంబై, ఫిబ్రవరి 18:** భారతదేశంలో సొంత ఇల్లు అనేది ప్రతి మధ్యతరగతి ఉద్యోగి కలగా ఉంటుంది. ఈ కలను నెరవేర్చుకోవడానికి కచ్చితంగా తమ పొదుపుతో పాటు హోమ్స్‌లోన్స్‌ను ఆశ్రయిస్తారు. అయితే ఇంటిని కొనుగోలు చేసేటప్పుడు రుణగ్రహీతలు గృహ యజమానితో ముడిపడి ఉన్న సంభావ్య ప్రమాదాల నుంచి రక్షణ కల్పించడానికి వివిధ బీమా ఎంపికలను ఉపయోగించుకునే అవకాశం ఉందని చాలా




మందికి తెలియదు. గృహ రుణాల కోసం దరఖాస్తు చేసుకునే వారికి ప్రాపర్టీ ఇన్సూరెన్స్ వంటి నిర్దిష్ట బీమాలు తప్పనిసరి అని గ్రహించడం చాలా అవసరం. అయితే హోమ్ లోన్ ఇన్సూరెన్స్ వంటి ఇతరాలు ఎన్నుకోదగినవని గుర్తుంచుకోవాలి. రుణ ఒప్పందం యొక్క నిబంధనలు, షరతులను క్షుణ్ణంగా పరిశీలించే విషయంలో కూడా రుణగ్రహీతలు కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఇది అవసరమైన బీమా రకాలను నిర్ధారించడానికి, అలాగే ఆస్తిలో వారి పెట్టుబడిని రక్షించడానికి అనుబంధ కవరేజ్ ఎంపికలను అన్వేషించడానికి వారిని అనుమతిస్తుంది. హోమ్‌లోన్ ఇన్సూరెన్స్, తనఖా బీమా లేదా తనకా రక్షణ బీమా అని కూడా పిలుస్తారు. మరణం వంటి ఊహించని పరిస్థితుల కారణంగా వారి రుణ చెల్లింపులకు ఇబ్బందులు ఎదుర్కొనే గృహ యజమానులకు ఆర్థిక రక్షణను అందిస్తుంది. ఈ బీమాను గృహ రుణం తీసుకునే సమయంలో లేదా లోన్ వ్యవధిలో ఎప్పుడైనా కొనుగోలు చేయవచ్చు. లోన్ మొత్తం, లోన్ టర్మ్, రుణగ్రహీత వయస్సు, ఆరోగ్యం, ఎంచుకున్న కవరేజ్ రకంతో సహా అనేక అంశాలపై ఆధారపడి బీమా ఖర్చు మారుతుంది. అయితే గృహ రుణ బీమా తప్పనిసరి కాదని గమనిం చడం ముఖ్యం. రుణ దాతలు గృహ రుణం పొందే షరతుగా పాలసీని కొనుగోలుచేయమని రుణ గ్రహీతలను బలవంతం చేయలేరు. భారతదేశంలో గృహ రుణాలకు ఆస్తి బీమా తప్పనిసరి. అయితే రుణగ్రహీతలు ఈ కవరేజీని పొందే బీమా కంపెనీని ఎంచుకునే స్వేచ్ఛను కలిగి ఉంటారు. ఎస్‌బిఐ హోమ్స్‌లోన్స్ పోర్టల్ ప్రకారం టర్మ్ ఇన్సూరెన్స్ ఉత్పత్తులను ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫర్ చేస్తుంది. ఈ ఉత్పత్తులు పాలసీదారుకు నిర్దిష్టకాలానికి ఆర్థిక కవరేజీని అందిస్తాయి. పాలసీ వ్యవధిలో బీమా చేయబడిన వ్యక్తి మరణించిన సందర్భంలో మరణ ప్రయోజనం లబ్ధిదారునికి చెల్లించబడుతుంది. టర్మ్ ఇన్సూరెన్స్ అయితే ఐచ్ఛికమని గమనించాలి. మరోవైపు ఎస్‌బిఐ జనరల్ ఆస్తి బీమాను అందిస్తుంది. ఇది ప్రైవేట్ నివాసాలను కవర్ చేస్తుంది. ఊహించని నష్టాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి వారిని కాపాడుతుంది. ఎస్‌బిఐలో గృహ రుణాలకు ఆస్తి బీమా తప్పనిసరి.

## స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్‌ల్లో పెరిగిన ఫండ్స్ పెట్టుబడులు

**ముంబై, ఫిబ్రవరి 18:** మ్యూచువల్‌ఫండ్‌లు మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ వాల్యుయేషన్‌లపై విశ్లేషకుల హెచ్చరికలను ధిక్కరించి తమ వాటాలను పెంచుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఏస్ ఈక్విటీస్ డేటా ప్రకారం డిసెంబర్ 2023 త్రైమాసికంలో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీలలోని దాదాపు 70శాతం స్టాక్‌ల్లో మ్యూచువల్ ఫండ్లు పెట్టుబడులు పెట్టాయి. 2023లో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచి 46శాతం పెరగ్గా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచి 55.6 శాతానికి పైగా పెరిగాయి. డిసెంబర్ త్రైమాసికంలో అవి 14శాతం, 19శాతానికిపైగా పెరిగాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ 100లో ఫోర్టిస్ హెల్త్‌కేర్‌లో మ్యూచువల్ ఫండ్ల హోల్డింగ్‌లో 6.55శాతం పెరిగింది. పెట్రోనెట్ ఎల్ఎన్‌జిలో 5.08శాతం పెరిగాయి. మ్యాన్‌కైండ్ ఫార్మా, వోల్టాస్, అపోలో టైర్స్, అరబిందో ఫార్మా, బ్యాంకు ఆఫ్ ఇండియా ఒక్కొక్కటి 3శాతానికిపైగా పెట్టుబడులు పెరిగాయి. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100లో కంప్యూటర్ ఏజ్ మేనేజ్‌మెంట్‌లో మ్యూచువల్ ఫండ్ వాటా పెరిగింది. త్రైమాసికంలో 3.78శాతం నుంచి 11.25 శాతానికి పెంచాయి. ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్, గ్రాన్యూల్స్ ఇండియా, కరూర్ వైశ్యా బ్యాంకు, బిఎస్ఇ లిమిటెడ్‌లో 3శాతానికిపైగా పెట్టుబడులు పెరిగాయి. కళ్యాణ్ జ్యుయెల్లర్స్ ఇండియా లిమిటెడ్ వరుసగా ఎనిమిది త్రైమాసికాల్లో మ్యూచువల్ ఫండ్ వాటాలు కొనుగోలు చేశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ సంబంధించి ఫెడరల్ బ్యాంకు, పెర్సిస్టెంట్ సిస్టమ్స్, అశోక్ లేలాండ్, టాటాకెమికల్స్, ఇండియన్ హోటల్స్‌లో మ్యూచువల్ ఫండ్లు పెట్టుబడులు తగ్గించాయి. తమ వాటాలను ఒక శాతానికిపైగా తగ్గించుకున్నాయి. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్‌లో ఎంసిఎక్స్ ఎంఎఫ్ 4.4 శాతం వాటాను తగ్గించింది. తర్వాత సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్, నాట్కోఫార్మా, బిర్లాసాఫ్ట్ వరుసగా 3.4శాతం, 2.5శాతం, 2.2 శాతం వాటాను తగ్గించాయి.




## ఐటిసిలోనూ తప్పని వాటా విక్రయం

**ముంబై, ఫిబ్రవరి 18:** ఐటిసి స్టాక్‌లో గత కొద్ది రోజులుగా పతనం కనిపిస్తోంది. దీంతో పెట్టుబడిదారులు ఆందోళన చెందుతున్నారు. ఐటిసి కంపెనీలో అతిపెద్ద వాటాదారు అయిన బ్రిటీష్ అమెరికన్ టొబాకో (బ్యాట్) త్వరలో 4శాతం వాటా విక్రయం జరగబోతోందని మార్కెట్ ఆందోళన చెందడంతో ఐటిసి షేర్లు రూ.400 మార్క్ దిగువన 10 నెలల కనిష్టానికి పడిపోయాయి. ఐటిసిని ట్రాక్ చేస్తున్న విశ్లేషకులు, వ్యాపారులు ప్రతిపాదిత వాటా విక్రయం ప్రాథమిక చిత్రాన్ని మార్చదని, అయితే సరఫరా ఓవర్‌హాంగ్ కారణంగా స్వల్పకాలంలో స్టాక్‌పై ఒత్తిడి ఉండవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఐటిసిలో బలమైన బ్రాండ్ ఉనికి, దాని ఎఫ్ఎంసిజి వ్యాపారంలో వృద్ధి అవకాశాల కారణంగా ఇది పెట్టుబడిదారులకు ఆకర్షణీయమైన కొనుగోలు అవకాశాన్ని కూడా సృష్టించగలదని భావిస్తున్నట్లు బ్రోకింగ్ సంస్థ జెఫరీస్ ఇటీవల స్టాక్‌ను కొనుగోలు నుంచి హోల్డ్ డౌన్‌గ్రేడ్ చేసిందని తెలిపింది. బ్యాట్ ఐటిసిలో తన వాటాను 29.03 శాతం 25శాతానికి తగ్గించాలని యోచిస్తోంది. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం రూ.20వేల కోట్ల విలువైన దాదాపు 50 కోట్ల షేర్లను విక్రయించాలని భావిస్తోంది. ఇంత పెద్ద మొత్తంలో షేర్ల లభ్యత అంటే, పెద్ద మొత్తంలో కొనుగోలు చేయాలనుకునే కాబోయే పెట్టుబడిదారులు దానిని బహిరంగ మార్కెట్ నుంచి కొనుగోలు చేయనవసరం లేదు. దీంతో ధర పడిపోయే ప్రమాదం ఉంది. హోటల్స్-టు-సిగరెట్‌తో కలగలిసిన తన వాటాను తగ్గించడంలో సహాయం చేయడానికి బ్యాంకు ఆఫ్ అమెరికా, సిటి వంటి వాల్ స్ట్రీట్ బ్యాంకులను బ్యాట్ ట్యాప్ చేసింది. ఐటిసిలో 4శాతం వాటాను ఆఫ్‌లోడ్ చేయడంలో బ్యాట్ ఎదుర్కొనే ఒక కీలకమైన సవాలు పొగాకు సంస్థలలో విదేశీ యాజమాన్యంపై భారతీయ రిజర్వ్ బ్యాంకు విధించిన నియంత్రణ అడ్డంకులు ఐటిసి షేర్లను ఉపసంహరించుకోవడం సులభం ఏమీ కాదు. 'మా వాటా గురించి ఏదైనా చర్య తీసుకోవడానికి సంబంధించి నిర్దిష్ట ఆర్‌బిఐ ఆమోదాలు అవసరం. ఇది అదనపు బ్యూరోక్రసీక గణనీయమైన స్థాయిని జోడిస్తుంది' అని బ్యాట్ సిఇఒ చెప్పారు. ఐటిసిలో వాటాలు కొనుగోలు చేసేందుకు బీమా కంపెనీలు, మ్యూచువల్ ఫండ్స్, సావరిన్ వెల్త్ ఫండ్స్, యూనిలీవర్ లేదా నెస్లే వంటి గ్లోబల్ ఎఫ్ఎంసిజి దిగ్గజాలు, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు వంటి పెద్ద దేశీయ సంస్థలు కూడా సిద్ధంగా ఉన్నాయని ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ బిగుల్ సిఇఒ అతుల్ పరాఖ్ చెప్పారు.

ITC Limited

వాణిజ్యం

## సైబర్ నేరాల్లో రికవరీకి కీలకం 'గోల్డెన్ అవర్'

**ముంబై, ఫిబ్రవరి 18:** సాంకేతికత అభివృద్ధి చెందుతున్నా కొద్దీ మోసాలు కూడా అదే స్థాయిలో పెరిగాయి. సైబర్ అటాక్స్ ద్వారా అమాయకుల ఖాతాల్లో నగదును మాయం చేసేందుకు కొత్త కొత్త ముఠాలు పుట్టుకొస్తున్నాయి. గతంలో విదేశాల నుంచి ఆపరేట్ చేసే కేటుగాళ్లు ఇప్పుడు ఏకంగా ఇండియాలోనే తిష్ఠ వేసి అందినకాడికి దోచుకుంటున్నారు. వీటికి చెక్ పెట్టేందుకు పోలీసులు 'గోల్డెన్ అవర్'పై అవగాహన కల్పిస్తున్నారు. హైదరాబాద్ వాసుల నుంచి ప్రతిరోజు సగటున సైబర్ నేరగాళ్లు కోటి రూపాయలు కొల్లగొడుతున్నారని తెలుస్తోంది. 2023లో సైబర్ నేరాల వల్ల 140 కోట్ల వరకు నష్టపోగా 44కోట్లు ఫ్రీజ్ చేశామని, ఇందులో కేవలం 2 కోట్లలోపే తిరిగి బాధితులకు అందచేయగలిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. బాగా చదువుకున్న వారే అత్యాశతో సైబర్ నేరగాళ్ల వలకు చిక్కుతున్నట్లు విశ్లేషణలు వెల్లడిస్తున్నాయి. అయితే తాము మోసపోతున్నామని గ్రహించిన 2 గంటల్లోపు 1930కు కాల్ చేసి సహాయం పొందాలని పోలీసులు సూచిస్తున్నారు. సైబర్ క్రైమ్‌లో మొదటి రెండు గంటల వ్యవధి చాలా ముఖ్యమంటున్నారు. నేరస్థుడి ఖాతాను స్తంభింపజేసే డబ్బు రికవరీ చేసేందుకు ఈ 'గోల్డెన్ అవర్' ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు. పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, ట్రేడింగ్, కొరియర్స్ పేరిట ఫ్రాడ్స్ విపరీతంగా పెరిగాయినట్లు ఆందోళనలు వెలువడుతున్నాయి. పోలీసుల పేరిట ఫోన్లుచేసి, డీప్‌ఫేక్ వంటి ఆర్టిఫిషియమ్ ఇంటిలిజెన్స్‌నుటెక్నాలజీ ఉపయోగించి విడియో కాల్స్‌లో యూనిఫామ్‌లో కనిపించి బురిడీ కొట్టిస్తున్నట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో సమస్యల



పరిష్కారానికి త్వరలో బ్యాంకర్లు, సోషల్ మీడియా నిర్వాహకులతోనూ పోలీసులు సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవసరమైతే సినీ తారల సహాయం కూడా తీసుకోవాలని భావిస్తున్నారు.

## కార్పొరేట్‌లో ఫ్రెషర్స్‌కు గుడ్‌న్యూస్

**ముంబై, ఫిబ్రవరి 18:** ఫ్రెషర్లకు ఈ యేడాది మొదటి ఆరు నెలల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. కంపెనీలలో ఫ్రెషర్ల నియామకాల ధోరణి 6శాతం పెరిగినట్లు టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ తెలిపింది. 2023 మొదటి ఆరు నెలల్లో ఫ్రెషర్ల నియామకాల ధోరని 62 శాతంగా ఉంటే, 2024 మొదటి ఆరు నెలలకు సంబంధించి 68శాతానికి పెరిగినట్లు పేర్కొంది. ఇక క్రితం యేడాది ద్వితీయ ఆరు నెలల కాలంలో పోలిస్తే 3శాతం వృద్ధిచెందింది. ప్రస్తుత యేడాది మొదటి ఆరు నెలలకు సంబంధించి కెరీర్ అవుట్‌లుక్ నివేదికను టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ విడుదల చేసింది. అన్ని రకాల విభాగాల్లో ఉద్యోగుల నియామకాల ఉద్దేశ్యం ప్రస్తుత యేడాది జనవరి-జూన్ కాలానికి స్వల్పంగా పెరిగి 79.3శాతానికి చేరింది. ఈ స్థిరమైన వృద్ధి రానున్న నెలల్లో ఫ్రెషర్ల నియామకాలకు సంబంధించి సానుకూలతను సూచిస్తున్నట్లు టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ నివేదిక తెలిపింది. ఫ్రెషర్లను ఉద్యోగాల్లోకి తీసుకునే విషయంలో ఇ-కామర్స్ అండ్ టెక్నాలజీ స్టార్టప్‌లు 55శాతం, ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 53శాతం, టెలీ కమ్యూనికేషన్స్ 50శాతం కంపెనీల్లో ఉద్దేశ్యం వ్యక్తమైంది. ఇక ఐటి రంగంలో మాత్రం గతేడాది మొదటి ఆరు నెలలతో పోలిస్తే, ఈ యేడాది మొదటి ఆరు నెలల్లో ఫ్రెషర్లను తీసుకునే ఉద్దేశ్యం తగ్గుముఖం పట్టింది. 49శాతం నుంచి 42శాతానికి తగ్గింది. మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో 3శాతం, ట్రావెల్ అండ్ హాస్పిటాలిటీలో 4శాతం చొప్పున ఈ యేడాది మొదటి ఆరు నెలలకు సంబంధించి నియామకాల ధోరణి తగ్గింది. గ్రాఫిక్ డిజైనర్, లీగల్ అసోసియేట్, కెమికల్ ఇంజినీర్, డిజిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లకు సంబంధించి ఫ్రెషర్లకు డిమాండ్ నెలకొంది. ఎస్ఎల్‌పి, మొబైల్ యాప్ డెవలప్‌మెంట్, ఐఒటి, రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్, మెటావర్స్ ప్రముఖ డొమైన్ నైపుణ్యాలుగా ఉన్నట్లు టీమ్‌లీజ్ ఎడ్‌టెక్ తెలిపింది. బెంగళూరులో ఫ్రెషర్లకు 69శాతం ఎక్కువగా అవకాశాలు రానున్నాయి. ఆ తర్వాత ముంబైలో 58శాతం, చెన్నైలో 51శాతం, ఢిల్లీలో 51శాతం చొప్పున ఫ్రెషర్లను తీసుకునే విషయంలో కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయి. జెనరేషన్ ఏఐ ప్రభావం ఫ్రెషర్ల నియామకాలపై ఏ మేరకు ఉంటుందన్న దానిపైనా ఈ నివేదిక దృష్టిసారించింది. సాఫ్ట్‌వేర్ డెవలపర్, ఫైనాన్షియల్ అనలిస్ట్, హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్, గ్రాఫిక్ డిజైనర్, మార్కెట్ రీసెర్చ్ అనలిస్ట్, టెక్నికల్ రైటర్లు, లీగల్ అసిస్టెంట్ల ఉద్యోగాలపై ప్రభావం ఉంటుందని గుర్తించింది. ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీలను నేర్చుకోవడం, వాటిని అమలు చేయడం అన్నవి ఫ్రెషర్లకు ఉపాధి అవకాశాలను పెంచుతాయని తెలిపింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.